గణపతిముని
ఉమా సహస్రమ్

—వ్యాఖ్య : శ్రీ అ. న. శర్మ

1994

ఈ గ్రంథము తి.తి. దేవస్థానం
ఆర్థిక సాయముచే ముద్రించబడినది.

ప్రథమ ముద్రణ :
డిసెంబరు 1994

ప్రతులు : వెయ్యి

వెల : 50/-

1035
Cat-
9944.52

ప్రాప్తిస్థానము :
శ్రీ సాయిధామ్ ట్రస్టు (రిజిష్టర్డు)
సాయికృపాలయం.
28.9బి, నూనెవల్లి (P.O.),
నంద్యాల - 518503.

45729

ముఖచిత్రం :
బాపు

ముద్రణ :
పద్మావతి ఆర్ట్ ప్రింటర్స్
1.1.517/బి/1, న్యూ బాకారం,
గాంధీనగరం, హైదరాబాద్ - 500 380.
ఫోన్లు : 611413, 600547.

ప్రకాశకుల నివేదన

ఈ శతాబ్దపు తొలిదశాబ్దంలో రచింపబడిన 'ఉమాసహస్రము' నాయన గారి సర్వతోముఖ ప్రతిభకు గీటురాయి. విశ్వ సాహిత్యంలో మకుటాయమాన మనదగిన ఈ స్తోత్ర కావ్యం ఆంధ్ర ప్రజలకు అందుబాటులో నుండాలని పూజ్య శ్రీ శ్యామ్ శ్రీచరణులు ఆదేశించారు. ఇది కార్యరూపం దాల్చాలని ఆరాటపడిన వారు కీ॥శే॥ చందమామ (బి.ఎస్.) రామారావు గారు. "ఉమ వస్తుంది ఎప్పుడు ఎట్లా రావాలో అట్లా వస్తుంది" అన్న బాబా మాటలు - నాలుగు సంవత్సరాలుగా సాగుతున్న ప్రయత్నం, ఆవరోధాలు తొలగి, నేటికి ఈ రూపంగా వెలువడింది.

ఈ మహా యజ్ఞానికి తోడ్పడిన వారిపై అమ్మ అనుగ్రహం తప్పక ప్రసరిస్తుందనేది నిర్వివాదం. ఆంధ్ర సరళవ్యాఖ్య గావించిన శ్రీ ఆ. నరసింహ శర్మగారికి, వ్యాసునికి గణపతివలె శ్రీ శర్మగారిని అనుసరించి వ్రాతప్రతి సిద్ధం చేసిన సోదరులు శ్రీ వూడిపెద్ది లక్ష్మణమూర్తి గారికి, చక్కని ముఖచిత్రం సంతరించిన శ్రీ బాపుగారికి, ఆర్థికసాయం అందజేసిన టి. టి. దేవస్థానం వారికి, చక్కని ముద్రణకు మరొక పేరుగా వెలసిన వద్మావతి ఆర్ట్ ప్రింటర్సు అధినేత శ్రీ పి. శ్రీనివాస్‌గౌడ్ గారికి, సిబ్బందికి కృతజ్ఞతలు.

శ్రీ శ్యామ్ శ్రీ చరణుల ఆశీస్సులతో —

హైదరాబాదు,
శ్రీ రమణుల జన్మదినం,
30.12.94.

శ్రీ సాయి శ్యామ్ ట్రస్టు సభ్యులు
శ్రీ రామభారద్వాజ
"[illegible]"

అయ్యల సోమయాజుల గణపతిశాస్త్రి (1878 - 1936)

వాసిష్ఠ గణపతిముని ఆని, కావ్యకంఠు డని ప్రఖ్యాతిని ఆర్జించిన వండితుడు; విశాఖ జిల్లా కలువరాయి గ్రామములో ఆయన జన్మించెను. తండ్రి పేరు నరసింహశాస్త్రి; తల్లి పేరు నరసమాంబ. వారతనిని కొన్ని దివ్య నిదర్శనముల వలన గణపతి దైవాంశ సంభూతునిగా నెంచి, ఆతనికి 'గణపతి' యను పేరుం చిరి. పదేండ్ల వయస్సు వచ్చుసరికి ఆయన మూడు కావ్యములు ముగించి కవిత్వ మల్ల జొచ్చెను. జ్యోతిశ్శాస్త్రమూయీడునకే వశమై పంచాంగ గణనమందొక నూత్న పద్ధకమును కూడ రచించి ఆయన గురువునకు గురువు కాగల్గెను. పది యవ యేటనే ఆతనికి మాతృవియోగము కలిగెను. ఆయనకు పండ్రెండవ యేటనే వివాహమయ్యెను. అప్పుడాయన భార్య నుద్దేశించి 'భృంగ సందేశమ్' అను సరస కావ్యమును మందాక్రాంత వృత్తములలో రచించెను. పదునారవ యేడు దాటుసరికి కావ్య శాస్త్రేతిహాస పారగుడును, ఉజ్జ్వల ఆశుకవియునై తండ్రికరగైకొనిన మహామంత్ర దీక్షలచే తపస్సు సల్పుటకు నానిక, భువనేశ్వర దివ్యక్షేత్రములకు వెడలెను.

ఇరువది సంవత్సరముల వయస్సు నిండు సరికి గణపతి కవిత్వ ప్రజ్ఞ యందు పూర్వకవులకు గల ప్రాభవమును గడించి, 1900వ సంవత్సరములో విజిగీషతో నవద్వీప విద్వత్పరీక్షలకు వెళ్ళెను. అక్కడ సభలోని పరీక్షక వర్గము వారు గణపతి పండితుని కవిత్వ ప్రజ్ఞా ప్రదర్శన కలరి 'కావ్యకంఠ' బిరుదము నిచ్చి ఆతనిని అభినందించిరి. 1903 వ సంవత్సరములో చెన్నపురమందు నారా

యణ సుదర్శనునితో పోటిలో నెగ్గి ఆరు నిమిషములలో కావ్యకంఠుడు ఇరువది యైదు శ్లోకములను రచించి బంగారు కడియమును బహుమానముగా గ్రహించెను. 1902 వ సంవత్సరములో అరుణాచల క్షేత్రమేగినపుడు ఆయన హరుని సహస్ర శ్లోకములచే స్తుతించి యచట నధ్యాపక వృత్తిలో నొక సంవత్సరముండి, పిమ్మట వేలూరులో తెనుగు పండిత పదవిని దాదాపు నాలుగేండ్లు నిర్వర్తించి, తుదకు 1907 లో దాస్య వృత్తికి స్వస్తిచెప్పి, యరుణాచల మేగెను. అచట నచంచల తపోదీక్షతో చిరకాలమునుండి మౌనియై యున్న బ్రాహ్మణ స్వామి (రమణ మహర్షి) అను తేజస్సంపన్నుని వానిష్ఠుడు దర్శించి, తపస్సును గురించి యతనికి అనుభవ వేద్యమైన వాక్యములచే నుపదేశింప వేడెను. ఆ స్వామియొక్క కంఠనాళము ఎండిపోయి బద్ధమైయున్నను, వానిష్ఠ దర్శనము వలన ఆర్ద్రమై అతని వాగ్రథము కదలగా వెడలిన ఉపదేశ వాక్కుచే తపఃపదమునకు తృప్తికరమగు నిర్వచనము లభ్యమై సంతృప్త హృదయుడయ్యెను. ఆ గురువువలన గణపతి 'నాయన' యని పిలువబడుటచే అతనికి ఆ ఉపనామము సిద్ధమై సర్వవ్యాప్తమైనది.

అటు పిమ్మట వానిష్ఠుని సిద్ధ గురూపదేశ భాగ్యమును లభింపజేసిన యీశ్వరుని స్తుతించుచు 'ఉమా సహస్ర' మను గ్రంథమును రచించెను. తద్ద్వారమున మంత్ర, జప, తంత్ర యోగసాధనములు ఆ నవ్యోపదేశముచే సంస్కరించబడిన తీరును వివరించెను. స్మృత్యుపనిషత్కావ్య శైలుల మూడింటిని కవి ఆ గ్రంథమున మేళవింపజేసి, రసవంతములగు మధుర వృత్తముల తోడను, అలంకారముల తోడను భక్తి నుత్తేజ మొనర్చు స్పందముల తోడను, నూత్న మార్గమున గ్రంథమును నిర్మించినవా డయ్యెను. అటు తరువాత, తపస్తత్త్వమును సూచించు విజ్ఞాన మథనోపాయమై యున్న ఆ ఉపదేశమునకు పూర్వ ఋషులు ఒక మంత్ర వచనమును కూడ కల్పించియుందురని వానిష్ఠునకు తోచి, యట్టి మంత్రము విదితమగుటకు తపస్సు నాచరించి, రేణుక యను దేవత కృపచే దాని దర్శనమును పొందెను. నాటి నుండి తన శేష జీవితమును వేదార్థ మథనమునకు వినియోగించి తన దర్శనానుభవము లోకమున కందించుటకు ఎన్నో గ్రంథములను రచించెను. తపస్సు నందు క్రమాభివృద్ధిచే ఆయన కపాలభేదన సిద్ధిని జీవించి యుండగానే సాధించి వేదర్షి వలె ప్రకాశించెను. అనుభవ వేద్యములైన అతని గ్రంథములలో స్తోత్రములు, సూత్రముల కూర్పులు, విమర్శలు

కూడ కలవు. ఋగ్వేదము నుండి విదితమైన భారత చరిత్రాంశములను నిరూపించు ఆ పండితుని భారత విమర్శ యను గ్రంథము ఉపనిషత్తులకు, బ్రహ్మ సూత్రములకు మించిన సత్యావిదర్శిని వంటిది. డెబ్భదియైదు వరకునున్న ఆతని గ్రంథములలో నాలుగైదు మాత్రమే ముద్రణము నందినవి.

ఈయన 1924 లో కాంగ్రెసులో చేరి, తమిళ రాష్ట్ర కాంగ్రెసు కమిటికి అధ్యక్షుడయ్యెను. కాని, కాంగ్రెసు నుండి ఆ సంవత్సరమే విరమించుకొనెను. సంఘ క్షేమముకొరకు అస్పృశ్యతా నివారణమును ఆయన సమర్థించి, దానిని శాస్త్రీయ దృష్టితో పోషించుటకు 'పంచజన చర్చ' యను వ్యాసమును రచించెను.

తుద కాయన ఫరగ్ పూర్‌లో శిమ్యుల మధ్య 1936 లో తన లౌకిక దేహమును విడెను.

—గుంటూరు లక్ష్మీకాంతం

ఓం శ్రీమాత్రేనమః
ఓం శ్రీగురుభ్యో నమః

భూ మి క

శ్రీ శంకర భగవత్పాదాచార్యుల వారికి షణ్మత స్థాపనాచార్య అనే బిరుదు ఉందని ప్రతీతి. ఈ ఆరింటిలో శాక్తాద్వైతము కూడ ఒకటి. సౌందర్యలహరి ఈ మత స్థాపనకు నిదర్శనము. ఇదంతా సత్యమా కాదా అనే చారిత్రక దృష్టి ఇక్కడ పరిశీలింపను. శంకర పీఠాలలో శ్రీ విద్యోపాసన, సౌందర్యలహరి యందు ఆదరణ, అద్వైతులకు శాక్తాద్వైతము నందు ఆదరణ ఉంది అని నిదర్శనము. దీనివల్ల భాష్య వ్యాఖ్యలలో శాక్తాద్వైత సూచనలు చోటు చేసుకున్నాయి. అంచేత, రెంటికి ఉన్న సమానత్వం కన్న తక్కువయైన భేదాలను తెలిసికోవలసిన అవసరం ఉంది. కాబట్టి, ఆ భేదాలను సంక్షేపంగా వివరిస్తాను.

	అద్వైతము	శాక్తాద్వైతము
1.	ఆత్మ బ్రహ్మము-పర్యాయములు. బ్రహ్మము ప్రత్యగభిన్నము	ద్రష్ట - ఆత్మ అణోరణీయః అతని చూపు బ్రహ్మము - మహతో మహీయము. అదే మూల ప్రకృతి - అదితి. ద్రష్ట-కశ్యపుడు (పశ్యకుడు) "కశ్యపః పశ్యకో భవతి."
2.	మాయ - మాయ సదసద్వి లక్షణము యయా అనన్తం వశ్యతిసా మాయా-అని పరిభావము.	మాయ సంవిదకు మారు పేరు. ఇది సద్రూపము. శక్తికన్న అభిన్నము. వైచిత్రియే మాయ.
3.	జగత్తు మిథ్య - అసత్యము. జగత్తునకు సృష్టియే లేదు. కాబట్టి ప్రళయము లేదు.	జగత్తు వికారము అనిత్యము - అసుఖము. అల్ప సుఖమున్న అంతవంతము. సృష్టి ప్రళయాలు జగత్తుకు కలవు.
4.	జగత్తు రజ్జువునందు సర్పము వలె భ్రాన్తిచే భాసించునది.	జగత్తు మృత్తికయందు ఘటమువలె, సువర్ణమందు భూషణముల వలె వికారరూపంతో భాసించేది.

	(రజ్జు సర్పభ్రాంతి శ్రీగౌడ పాదాదుల వారి ఉపజ్ఞ. ఈ దృష్టాంతము అతఃపూర్వం ఉన్నట్లు కనవడదు) వది ఉపనిషత్తులలోను లేదు. యోగ వాసిష్ఠంలో కనిపిస్తుంది.	(రజ్జు సర్ప దృష్టాంతముగాని, మిథ్యా పదము గాని, పది ఉపనిషత్తులలోను లేదు.)
5.	లోకాలు మిథ్యలు.	సత్య తపో లోకాలు నిత్యములు. వీనికి లోకవ్యవహారము భాక్తము. మిగిలిన లోకాలు ప్రళయాంతాలు.
6.	పంచభూతాలు వికృతులు.	ఆకాశవాయువులు ప్రకృతులు. మిగిలినవి వికృతులు.
7.	అవస్థలలో వైశ్వానర, తైజస, ప్రాజ్ఞులు భోక్తలు,	ఈశ్వరుడు అవస్థాత్రయ సాక్షి.
8.	కాలము, దిక్కు - ఇవి మిథ్యలు	కాలము, దిక్కు శక్తికి పర్యాయ పదాలు.

ఈ భేదాలు సౌందర్య లహరిలోను, లక్ష్మీసహస్రము సప్తశతి, దేవీ భాగవతము మొదలైన వానిలో స్పష్టంగా గోచరిస్తాయి. భగవద్గీత కూడ శక్తిని పరాప్రకృతిగ చెపుతుంది. "జీవభూతః మహాబాగోయయేదం ధార్యతే జగత్." అంతేకాదు. "మమయోనిః మహద్బ్రహ్మ" అని బ్రహ్మమును శక్తిగానే వివరించింది.

ఈ విషయాలన్నీ స్తోత్రగ్రంథాలలాగే ఉమాసహస్రము కూడా చెపుతుంది. ఉమాతత్త్వాన్ని మొదటి స్తబకంలోను 37 వస్తబకంలోను స్పష్టంగా ఈ గ్రంథం నిరూపిస్తూంది. అంచేత, అది శాస్త్రసమ్మతమని కవి స్పష్టంగానే చెప్పేడు. ఈ సిద్ధాంతం అతిగభీరం కాబట్టి ఆచార్య ఉపదేశగ్రాహ్యము. ప్రత్యేక మతం కాబట్టి అద్వైతవిరోధం చెప్పవలసిన అవసరం లేదు. ఇక్కడ శంకర భాష్య వైవిధ్యం కనిపిస్తూంది. పది ఉపనిషత్తులు ప్రమాణము కాబట్టి, శాక్తాద్వైతము వైదికము ఆ సమన్వయము గురుముఖతః తెలియవలసినది.

కాబట్టి, గాయత్రీ మంత్రోద్ధారము, కేనోపనిషత్తు, బ్రహ్మవిద్యలు, ఓంకారము ఈ ఉమాసహస్ర గ్రంథమందు నిరూపింపబడ్డాయి. ''త్రయో అవసథాః'' అని తెలిపిన ఐతరేయము, ''విద్యాంచ అవిద్యాంచ'' అను ఆరుణికి శ్రుతి-వీని సమన్వయము కూడ ఉమాసహస్రములో కనిపిస్తుంది.

సవ్రతతియందు చెప్పిన మూడుశక్తుల యొక్క మహత్వము సవ్రమాతృకల తత్త్వమున్ను, దశమహావిద్యల స్వరూపము సంక్షేపతః ఇందులో వివరింపబడ్డాయి.

కర్మకాండలో బాహ్యయాగములను తిరస్కరించలేదు. కాని, అగ్నిష్టోమము మొదలకు క్రతువులు ఆంతర్యాగమైన విధము ఇందు నిరూపింపబడింది. ఇలాగే, అనేకములైన యాగములు ఆంతర్యాగములుగా వివరింపబడ్డాయి. అవి వ్యాఖ్యానంలో సూచించబడ్డాయి. మానసిక పూజలు ఆంతర్యాగములు కావు. తాన్త్రికశాక్తములో ఋషి దర్శనములైన ఏకాక్షర మంత్రములు మూడు, పంచదశాక్షరి మొదలగునవి స్పష్టంగా ఈ కావ్యమందు ఉద్ధరింపబడ్డాయి. తాన్త్రికశాక్తము నుండి రూపారాధన, స్తోత్రము, పూజ, దేవీపీఠముల యొక్క వర్ణన ఇందు వివరింపబడ్డాయి.

తాన్త్రికానికి వైదికానికి గల భేదము ఈ విధంగా సంక్షేపంగా వివరిస్తాను.

వైదికము	తాన్త్రికము
వికారములైన నామ రూపములు అగ్రాహ్యములు. వానికి ఆరాధన లేదు.	నామరూపములకు ఆరాధన ఉంటుంది.
వైదికోపనిషత్తులలో వంశబ్రాహ్మణము, గురు సంప్రదాయము వేదములతో పాటు అనూచానంగా ప్రవచనము ఇవి ఉంటాయి.	ఇందులో అవి అనుషంగికాలు.

బాదరాయణుల వారు చర్చకు గ్రహించుట వైదికత్వ ద్యోతకము. మిగిలినవి తాన్త్రికోపనిషత్తులు అనుకోవచ్చును.

తాన్త్రికములో బీజాక్షరాలు మంత్రంగా ఉంటాయి. వీనిని సంకేత భాషలో చెపుతారు. అభిధాన పటలము సంకేతాన్ని వివరిస్తుంది.

శిష్టసమ్మతమైన తాన్త్రికములు గ్రాహ్యములని సంప్రదాయము. ఇందలి మన్త్రములు నాదప్రథానములు. యన్త్రము (చక్రము) వీటికుంటుంది. ఉమా సహస్రంలో చక్ర అర్చనావిధానము మాత్రము వివరింపలేదు. కాని, కవికి దాని యందు ఆదరము కలదనుటకు కవిచే రచింపబడిన నిత్యక్లిన్నాదుల స్తవము నిదర్శనము.

మానసికపూజ ఇందు వివరింపబడింది. వామాచారము నాయన హర్షించ లేదు. కాని, ''అత్రనయాగో దూషణ భాజీ'' అని యాగము శాస్త్రీయమనే అంగీకరించారు. ద్రవ్య సంగము మాత్రము దుష్టమైనదని చెప్పారు. అయితే, మగువ నారాధించుట కూడా వైదికమతంలో ఉంది. వామదేవ్య వ్రతంలో లబ్ధమైన స్త్రీని విడుచుట వ్రతభంగహేతువు. యజ్ఞమందు పశుహింసవలె వ్రత మందు వ్యభిచారము స్త్రీ పురుషులకు దోషావహము కాదు. కాగా, పుణ్యహేతువు. ఇది వేదసమ్మతము. అదే భంగ్యంతరంగా వామాచారంలో ఉంది. దీనిని కూడ విడువవలసినదని "నైవ మహన్తః సత్వసమృద్ధాః సర్వమదేష్వపి అంబ చలన్తు" అని ప్రార్థించారు.

ఈ విధంగా వైదిక-తాన్త్రిక సారమై జీర్ణమైన శక్తాద్వైతానికి సంపూర్ణ మైన రూపాన్ని ఈ కావ్యము అందిస్తూంది. శుద్ధోపాసన జీవన్ముక్తి సాధనమని, మన్త్రోపాసనము, భక్తి దేవమార్గాన్ని సుగమం చేస్తాయని దేవీరూపమే దేవమార్గ మని ఈ స్తవము చెపుతోంది. ఇందలి కవితావైభవము కవి చరిత్ర చదివి ఆనందించేవారికి ప్రత్యేక వివరణ అనవసరము. సౌందర్యలహరి, లక్ష్మీ సహస్రము కంటే ఇది దేవీతత్వాన్ని స్పష్టముగా చెప్పుట దీని ప్రత్యేకత.

ఉమా మందహాసము ప్రత్యేకించి వర్ణిస్తూ ప్రతి స్తబకంలో ఒక శ్లోక మందు, ఆమె హాసమునే వర్ణిస్తూ ప్రత్యేక స్తబకం కూడా ఉంది. ఆ హాస తత్వాన్ని కవి ఈ విధంగా చెప్పారు - ''ప్రీతివికాసే స్వల్పతమః'' అని ప్రీతిని సూచిస్తుంది. అంతేకాదు- ''యస్యాః తత్వం మహాః సూక్ష్మం ఆనందవేతి సంశయః'', అనగా ఇంద్రాణీశక్తి, ఆనంద స్వరూపత్వము- ఈ రెండు ఆ హాస తత్వములని కవి నిరూపించారు. అదే అభీష్ట సాధకము.

దేశక్షేమాన్ని కోరి ఈ స్తోత్రం వ్రాశారు. ఎందుకంటే, ఔపనిషద దర్శనంలో మతం కాక సాంఘికంగా ప్రతి ఒక్కనికి అయిదు విషయములు ప్రాథమిక హక్కుగా సంఘం గుర్తించి తీరాలి. ఇది ఉపనిషద్సమ్మతము. అందులో మొదటిది - వసతి. ''న కిఞ్చన వసతా ప్రత్యాచక్షీత'' (ఎవనికి వసతి లేకుండ చేయరాదు.)

రెండవది - నీరు. పూర్తములలో వాపీకూప తటాకాలు ఈ సమస్యకు పరిష్కారంగా ఉంటాయి.

మూడవది - ఆహారము. అన్నదానము, ఆరామము ఈ సమస్యను పరిష్కరిస్తాయి.

పురుషార్థ సాధకము, ఇహపరసాధకము (4) అయిన విజ్ఞానాన్ని (5) దేవాయతనం తీరుస్తుంది. ఈ విధంగా పూర్తములు సంఘ బాధ్యతలను సాంఘిక స్మృతితో తీరుస్తాయి.

ఈ తుది బాధ్యత తీర్చుటలో అన్ని వర్ణములవారికి వేదాధ్యయన అర్హత, ఉపనయనము ఉండాలని నాడు బాదరి వాదించాడు. కాని, నాటి సమాజము ఆతని మాటను పాటించక వర్ణాశ్రమ ధర్మాలను పరిగ్రహించింది. ఆతడివలె తరువాత ఆనేకులు ప్రయత్నించి కూడా విజయం సాధించలేదు. సాంఘిక స్మృతి శిథిలమై సమాజము బాధ్యతలను నిర్వహించలేదు. కాబట్టి, కవి (నాయన) ఆవేదనపడి, పరదాస్యముతోపాటు, సంఘ దైన్యాన్ని తొలగించ వలసినదని ''జయతు భరత క్షోణీ ఖండం విషాద వివర్జితమ్'' అని దేవిని ప్రార్థించారు.

ఈ విధముగా ఉమా సహస్రము కవితా వైభవముతోనే కాక, అన్ని రంగాలలోను సాంఘిక ఔన్నత్యాన్ని, స్మృతిని ఉత్తేజపరచింది. ఇందలి కవితా వైభవములు పూర్వ పీఠికలలో ఉన్నాయి. ఇంతటి మహత్తర గ్రంథాన్ని లోకానికి ప్రసాదించిన శాస్త్రి కవికి మా నమోవాకములు.

జేగీయతాం కావ్య కంఠన్య భారతీ॥

సర్వతన్త్రస్వతన్త్రస్య, వేదాన్త దేశిక
అయలసోమయాజుల నరసింహ శర్మ

నాయనగారి ఉమ

—శ్రీ శ్యామ్ శ్రీ చరణ్ బాబా

శ్రీ గణపతి.ముని, శ్రీ రమణుడు.మహర్షి వారిద్దరి సమాగము జరిగినది అరుణగిరిపైన. మన నాయన నడచివచ్చి నయనానందకరముగ ఆ మౌన స్వామిని మౌనము నుంచి విడిపించి 'నాయనా' అని పిలిపించుకొని మనలను తరింపజేసినది ఆ క్షణము నుండే!

అంతవరకు అంతు దొరకని, అర్థం కాని ఆదేదో తెలియని మౌనం - అందే నిశ్శబ్దంలో వుండిన దొక ఆకారము. దానికే "భగవాన్ రమణ మహర్షి" అని ఆ తర్వాత నామకరణము జరిగింది.

అఖండ ప్రజ్ఞావంతుడైన నాయనకు ఒక్క క్షణమున తనను గురించి తానెరుగదలంచినవేళ తను అంతవరకు నేర్చినది తృణప్రాయమని గ్రహించి సత్యాన్వేషణతత్పరుడై అరుణగిరిని చేరి అందు జంగమస్వరూపముగనున్న లేఖోమూర్తిని చూచి శరణాగతతత్పరుడై అహంకార మమకార వగైరాదులను వీడి సాష్టాంగ ప్రణామ మొనర్చి వినయశీలుడై వివేకోదయము కొరకు, ఆత్మోన్నతికొరకు తానెవరో తెలిసికొనుటకై పరితాపముతో తన ఆంతరంగిక బాధను వెడలగ్రక్కినాడు.

అప్పుడు మౌనస్వామి కంఠమును సవరించుకొని ఒక చిన్న వాక్యముతో "మంత్రనాద మెక్కడ పుడుతుందో చూడ"మన్నాడు అంతే. అదే మరువలేని మధురాతి మధురమైన క్షణం. మంజుల సుందర సమ్మోహన దృశ్యం. దానిని చూడగలిగి, చూచినవారెవరైనా వుండి వుండే ధన్యులు. ఆ క్షణంలో మానవు లెవ్వరూ లేరక్కడ. మహాసిద్ధ పురుషులు, అర్ధనారీశ్వరుడు మిగిలిన దేవాది బృందములు ఉండి వుండవచ్చునేమో!

నిశ్శబ్దము నుండి శబ్దము మంద్ర స్వరముగా వెలువడింది. శబ్దజాల మయమున కాలచాలముగా పిలువబడిన (నాయన) శబ్దము నిశ్శబ్దముగా నిలిచి పోయినది. ఇట్టి స్థితి కల్పించిన దేవికి కృతాజ్ఞతాపూర్వకముగా వ్రాయబడిన గ్రంథమే ఉమా సహస్రము ఉపనిషత్ ప్రసిద్ధమగు దేవత ఉమ. ఈ గ్రంథము ఉపనిషత్ క్రమమును బొందుచున్నందున ఉమాసహస్రము నామము సార్థకము.

26.11.1907 న ప్రారంభమై 15.12.1907న ముగిసినది. కవి గ్రంథస్థ విషయమును తెలుపుచూ "శ్రీరమణ మహర్షి యొక్క మితాక్షరవాక్యములచే నెంతవరకు దర్శనమయ్యెనో పూజ్యుడైన తండ్రి యుపదేశము వలన నెంతవరకు తెలియబడినదో ప్రాచీనుల ఆచారశాసనముల నుండి తంత్ర శాస్త్రమునుండి ఎంత అవగతమయ్యెనో పుణ్యపురుషుల సభలందెంత శ్రుతమయ్యెనో భారతేతిహాసాది గ్రంథముల విలోకనము వలన వివిధ విషయములెంత విదితమైనవో విపుల తపస్సు వలన నెంతవఱకు చూడబడెనో భువనముల కధీశ్వరియైన మహామాయ నుద్దేశించి నేనీ స్తోత్ర ప్రసంగములందా సమస్తమును ప్రదర్శించితి"నని ప్రకటించినారు.

గుంటూరు లక్ష్మీకాంతంగారు ఇట్లు వ్రాసినారు: "కావ్యలక్షణములైన ఓజస్సు ప్రసాదము మాధుర్యము మున్నగు వానిని కవి శబ్దార్థములచే పోషించి రసిక జనులను రంజింపజేసెను. ఆద్దే స్తోత్రసాహిత్య రసమును మందులతోనిచ్చు మధురానుపానమువలె సమకూర్చి వేదాంత యోగతంత్రాది కటు విషయముల నాస్వాదయోగము గావించెను. కవి తన భారతి నీ ప్రసాదమువలన ఆనర్గళముగా వెడలిన యీ గుణగణాలంకారము లామె ప్రతాపములే."

చివరి దినమున అర్ధరాత్రి ముగిసిన పిమ్మట నాయన ఆశువుగా చెప్పి చివరి 200 శ్లోకములును రమణుని సన్నిధిని పరిసమాప్తి చేసిరి. బాహ్య సమాధి నుండి మేల్కొనిన రమణుడు ''నాచే చెప్పబడినదంతయు వ్రాసికొంటిరా?" యని ప్రశ్నించి అందరిని ఆశ్చర్య చకితుల గావించిరి. నాయన మాత్రము ఆశ్చర్య పడక "చిత్తము. నేను దానినంతను శ్రద్ధగా గ్రహించి చెప్పి యిప్పుడే గ్రంథమును ముగించితి"నని బదులువల్కెను. ఆది విని "సరి మంచి"దని భగవాన్ ఆశీర్వదించిరి.

ఇంతటి ప్రాశస్త్యము గల గ్రంథమును శ్రీ ఆయ్యల సోమయాజుల నరసింహ శర్మ వ్యాఖ్యతో వెలువరించుటకు నాలుగు సంవత్సరాలుగా ప్రయత్నము ఇప్పటికి విధముగా నెరవేరినది. ఈ యజ్ఞంలో పాల్గొనిన వారందరూ ధన్యులు.

చివరిమాట

"జిహ్వాకోరుచి - పుత్రైకోత్పత్తి" అనెడి నానుడిని మనమందరమెఱిగినదే!

ఈ ఉమాసహస్రమునందు అంతర్లీనముగాని విషయములు ఏవియును లేవు. ప్రణాంతచిత్రముతో ప్రాపంచికముగ, పారమార్థికముగ జీవించుటకును, ఆవాఙ్మానస గోచరమగు భగవచ్ఛక్తి అవగాహనమగుటకును, జీవులు సంకల్ప సంస్కారములనుండి విడివడుటకును, పుట్టినదాదిగ మరణ పర్యంతమువరకు నిరంతరము జరిగే సోహం ప్రక్రియలో ఎదురౌ అనేకానేక సందేహములకు, సందిగ్ధములకు, జటిల సమస్యలకు, ఒడిదుడుకులకు - కీలకములు, సమాధానములు, మార్గములు, ఉపదేశములు, ఆదేశ సందేశములు - ఉమాసహస్రముతో తాదాత్మ్యత చెంది పారాయణ మొనరించినచో ఆయా జీవుల అర్హత యోగ్యతల ననుసరించి జీవాత్మ పరమాత్మలో లయమగు మార్గములు సుగమము లగును.

భాషల కందని భావనతో - భావన కందని అవగాహనతో - అవగాహన కందని ఆచరణతో - ఆచరణ కందని అనుభవముతో - విశ్లేషణ, విచక్షణ, విదారణల కందని తన అమృతమయమగు వడిలోనికి అమ్మ ఉమ మనలను చేర్చుకుని శాశ్వతత్వమును అనుగ్రహించుగాక!

సర్వేజనా సుఖినో భవన్తు!
లోకాస్సమస్తా సుఖినో భవన్తు!!

ఇత్యభివాదః.

భగవాన్

శ్రీ రమణ మహర్షి



అరుణగిరి ముపేతం సచ్చిదానందమూర్తిం
రమణ ఇతి పృథివ్యాం విశ్రుతం జ్ఞానసూర్యం
గహన హృదయ విద్యాం లీలయాబోధయంతం
సతత మహ మమేయం సద్గురుం సంస్మరామి

ఓం శ్రీమహాగణాధిపతయే నమః ఓం శ్రీమాత్రే

ఉమా సహస్రము

ప్రథమ శతకము నందరి మొదటి స్తబకము

అఖిల జగన్మాతోమా తమసా తాపేన చాకులానస్మాన్।
అనుగృహ్ణాత్వనుకంపా సుధార్ద్రియా హసితచన్ద్రికయా॥ 1

శ్రీమాతా! అఖిల జగన్మాతా! ఉమా! తనుస్తవములు మమ్ములను తల్లడింప చేస్తున్నాయి. నీ కరుణామృతంతో నిండిన వెన్నెలవంటి నగవు మమ్మనుగ్రహించుగాక!

నిఖిలేషు ప్రవహన్తీం నిరుపాధివిమర్శయోగదృశ్యోర్మిమ్।
అజరామఖామమేయాం కామపి వన్దే మహాశక్తిమ్॥ 2

అజరము అమేయము అయిన శక్తి విశ్వవ్యాప్తంగా ఉంది. నామరూపాలను విసర్జించి విమర్శదృష్టితో చూచేవారికి ఆ శక్తితరంగము విదితమౌతుంది.

సాత్వతః సమన్తాత్ సత్యస్యవిభోస్తతా తపశ్శక్తిః
లీలామహిలావపుషా హైమవతీ తనుషు కుణ్డలినీ॥ 3

సత్యపురుషుని తపశ్శక్తియే ఆది. ఆదియే అర్ధనారీరూపము. అదే హైమవతియను పేరుతో లోకానుగ్రహము కొరకు లీలారూపం ధరించింది అది ఆధిదైవిక రూపము. మన శరీరములో అదే కుండలినీగా ఉంది. అదే ఆధ్యాత్మ రూపము.

పరమః పురుషోనాభిర్లోకానాం సత్య ఉచ్యతే లోకః।
పరితస్తతః సరస్తీ సూక్ష్మా శక్తిస్తపో లోకః॥ 4

పరమపురుషుడే లోకనాభి. అదే సత్యలోకము. దానిచుట్టూ వ్యాపించి ఉన్న సూక్ష్మశక్తియే తపోలోకము. ఈ సత్యతపములే చిన్మయ దృశ్యము, శక్తుడు శక్తి అని వ్యవహారంలో ఉన్నా ఇండిండికి స్వరూపంలో భేదం లేదు వ్యవహార మాత్రమే ఉంది.

అన్తర్మూఢార్థానాం పురుషాగ్నేర్ధూమకల్ప ఉద్గారః।
శక్తిజ్వాలాః పరితః ప్రాన్తేష్వభవజ్జనో లోకః॥ 5

ఆ పురుషుని తపోగ్నిచే ప్రాంతములందు ఉద్గారము బయలు వెడలింది. ఇదే జనోలోకము. (సత్యము, తపస్సు, జనలోకము.)

అతిసూక్ష్మధూమకల్పం లోకంతతమాఖ్య యాన్యయానాకమ్।
ఏతం తతోఽపి సూక్ష్మా వ్యాప్తాన్తరతః పరాశక్తిః॥ 6

అతి సూక్ష్మము ధూమకల్పము అయిన లోకమునకే (నాకము) స్వర్గము అని వ్యవహారము. ఆ లోకమంతట అతి సూక్ష్మమైన పరాశక్తి వ్యాపించి ఉన్నది. ఈ మూడు లోకాలకే సత్-చిత్-ఆనందపును వ్యవహారములు. దుఃఖము లేనిదే నాకము (న + ఆకము).

ధూమన్తరోష్మకల్పా శుద్ధజ్వాలోపమాచయాశక్తిః।
తాం దివమాహుః కేచన పరమం వ్యోమ మపరేప్రాహుః॥ 7

శుద్ధ జ్వాలవంటి ఆ శక్తి తపఃకణగా ఉంది. దానినే స్వర్గమని కొందరు, శుద్ధాకాశమని కొందరు అంటారు.

ఉద్గీర్ణ ధూమకల్పో యోఽయమపారో మహాన్ జనోలోకః।
వ్యోమాన్తరిక్ష ప్రభృతిభిరభిధాభిరాహూస్తమ్॥ 8

ఉద్గీర్ణధూమకల్పము అనంతము అపారము అయిన ఈ జనోలోకానికే వ్యోమము అంతరిక్షము గగనము మొదలగు నామములు కలిగినవి.

ప్రాన్తేమ కోఽశక్తేః పృథగాత్మా వియదుపాధిసఙ్గేన।
పరమాత్మనో విభక్తః స్వయమభిమన్తా వినిశ్చేదే॥ 9

తపోలోక జనోలోక సంధిప్రదేశములందు ఆకాశోపాధి సంగముచేత అహంభావము కలిగి, పరమాత్మ అను సత్యపురుషునికన్న భిన్నవ్యక్తి ఆవిర్భవించాడు. ఆకాశ శరీరాభిమాని కాన వేరైనట్టున్న పురుషుడు అధ్యక్షుడై విశ్వ జన్మాదికారకుడయేడు.

దక్షః పరోక్షముదితః పన్థా ఏషత్విషాం జనోలోకః
తద్గర్భే లబ్ధాత్మా కథితా దాక్షాయణీ శక్తిః॥ 10

'పరోక్షప్రియాహిదేవాః' అని మన్త్రములలో పరోక్షంగా కొన్ని సత్యాలు వివరింపబడతాయి. దీనినే "నిద్యావదాపి" అని అంటాపు. అలా ఆవిర్భవించిన ఆద్యశక్తి వ్యక్తికే దక్ష అను నామము. వానిలో ఆవిర్భవించిన శక్తికే దాక్షాయణి అని పేరు. జ్వాలలతో నిండిన ఆకాశమంటైన శక్తికి దాక్షాయణి అని పేరు. జ్వాలాలోకానికే దక్షుడని ప్రసిద్ధి.

సత్యాః ప్రాగపిశక్తేః ప్రాదుర్భావః సంకీర్త్యతే ప్రథమః।
ఈశాభిమానమయ్యాః పృథగభిమానిత్వ నిష్పత్యా॥ 11

ఆ శక్తి పూర్వమూ ఉన్నది కాననే సతీవ్యవహారము; ఈశాభిమానముచే నభివ్యక్తికే జననమని పేరు.

ఆకాశస్య సుతైవం లక్షణయా వస్తుతః ప్రసూః శక్తిః।
అదితేర్దక్షో దక్షాదదితిరితి శ్రుతిరబాధైవమ్॥ 12

'అదితేః దక్షః అజాయత దక్షాత్ అదితిః పరి' అని వేదము. కాన తపో రూపముననున్న వ్యక్తి జనోలోకకారణమైనది. అందుచేత, అదితి వలన దక్షుడు జనించెనండురు. దక్షుని వలన అదితి జనించెనని చెప్పుట ఉపపన్నమగుచున్నది.

జగతాం మాతాపితరౌ సతీ-భవౌ కేఽపి పండితాః ప్రాహుః।
అదితి-ప్రజాపతీ తావపరేషాం భాషయా విదుషామ్॥ 13

ఈశాభిమానమే ఈ శక్త్యావిర్భావము కాన, కొందరీ దంపతులను సతీభవులని అందురు. కొందరు అదితి - కశ్యపప్రజాపతి అని అందురు. వీరే జగములకు పితరులు. (పశ్యకుడే కశ్యపుడు.)

దివ్యపుమాకృతిమీశేబిభ్రతి లీలార్థమస్యరమజాయ।
దివ్యవనితాకృతిం సా బభారమాతాచ భువనానామ్॥ 14

ఆ పురుషుడు లీలకై దివ్యపుమాకృతిని (దివ్యపురుషాకారమును) ధరించెను. ఆతని క్రీడకు దాక్షాయిణి దివ్యవనితాకృతిని ధరించెను.

భాసుర హేమాభరణాం బహుశోభామీశ్వర ప్రమోదకలామ్।
మూర్తిం, పావనకీర్తిం, తాం హైమవతీ ముమామాహుః॥ 15

ప్రకాశించు దివ్యాభరణములు కలిగి అఖిలోక సౌందర్యముతో నీశ్వరుని ప్రమోదకలారూపము నందిన ఆ పావనమూర్తికే హైమవతి, ఉమ అను వ్యవహారములు.

తస్యాప్రథమః సాక్షి భువనజుషాం నయనభాలినాం మధ్యే
వపుషఃకిలాదిసుదృశో నిరుపమపుణ్యో నిలిమ్పపతిః॥ 16

ఆమె దివ్యరూపమును మొదట చూచినవాడు నిరుపమ పుణ్యరాశి దేవాధినాథుడైన ఇంద్రుడు.

పల్లవమృదు వేదిగతజ్వలనపవిత్రం మహార్హమణికాన్తమ్।
నవచన్ద్రిఖణ్డసౌమ్యం శివసుదృశః తన్మ్మరామివపుః॥ 17

ఆమె దేహము చిగురులువలె సుకుమారము. వేదిగతాగ్ని (యజ్ఞ వేదిక మధ్యనున్న అగ్నిహోత్రము) వలె పవిత్రము. రత్నకాన్తివలె కాన్తివంతము; చంద్రఖండమువలె సౌమ్యము. అట్టి శివకామేశ్వరీ తనువును సదా స్మరించెదను.

కేచన గౌరీందేవీం శీతాద్రేర్దేవతాత్మనోజాతామ్।
కథయన్తిస్త్రియముత్తమలావణ్యాస్వాదితో గణ్యామ్॥ 18

దేవతాత్మయైన హిమవంతుని పుత్రికగ ఆమెను కొందరు చెప్పుదురు. సౌందర్యవతులలో నామె మొదట తెలుపవలసిన లావణ్యవతి అని అందురు.

సత్యైవ భవతు సేయంకథా తథాపి ప్రభాషితాం భక్తైః।
తాం మూర్తిమాదిసదృశో జానీయాత్కమపి తేజోంశమ్॥ 19

ఆ కథలు, భక్తుల గాథలు సత్యములు కావచ్చును. కాని, ఆమె ఆది శక్తి యొక్క అనిర్వచనీయ తేజోంశజాత అని భావిస్తాను.

మన్యన్తే కేఽపి మనంపర్వతముక్తం నిగూఢయా వాచా।
ప్రాదుర్భవతి గభీరధ్వనిరవిషహ్యో యతఃశక్తిః॥ 20

పర్వతపుత్రి నగకన్య అని కొందరి భావము. మరికొందరు పర్వత శబ్దానికి మేఘమని వేదవ్యవహారము (నిరుక్తం), ఆ మేఘమునుండి ధ్వనితో ఆవిర్భవించిన విద్యుచ్ఛక్తి పార్వతీశబ్దార్థమని అందురు (ఇది వైదికమతము).

ఆకాశే గోలేభ్యో యద్వితరతి నిజరజశ్చాయాదన్నమ్।
నేశాయ కీర్త్యతే సా సంసారే దక్షయాగ కథా॥ 21

ఆకాశమునుండి సమస్త గోళములకు రజోసముదాయమనే అన్నం అందుతుంది. కాని ఆది ఈశున కందలేదు. ఇదీ దక్షయాగ కథాసారము.

ఈశ్వరుడే సర్వపోషకుడు కాబట్టి ఆతడికి ఆహారము అసవసరము.

వ్యాప్తాఽపి యన్నిగూఢా బహిరీక్షక బుద్ధ్యపేక్షయా నష్టా।
శక్తిర్యాగే తస్మిన్నవసానం తదుదితం సత్యాఃు॥ 22

శక్తి సర్వత్ర వ్యాపించి ఉంది. కాని, బాహ్యదృష్టికి కానరాదు. ఆదే దక్షయాగంలో సతీనిర్యాణముగ చెప్పబడు.

పర్వతనామ్నో వైదిక భాషాయాం యదియమతిబలాశక్తిఃు।
ఘనతో భవతి వ్యక్తా తదభిహితం పార్వతీజననమ్॥ 23

పర్వత శబ్దానికి వేదభాషలో మేఘమని పేరు. దానినుండి పుట్టిన అతి బలమైన విద్యుదావిర్భావమే ఆమె ఆవిర్భావమని కొందరి నిర్వచనము.

లేజోంశతః శివావిహ హిమాచలేఽనుగ్రహాయ భూమిజుషామ్।
దత్తో యత్సాన్నిధ్యం లీలాచారిత్రమన్యదిదమ్॥ 24

భూమివాసుల ననుగ్రహింపదలచి హిమవంతుని కన్యగ లీలాదేహము దాల్చెను. పరమేశ్వరుడు నామెను పరిగ్రహించెను. ఇది లీలాచరితము. ఇది వారి తేజోంశల ప్రభావము

ఏతాసామార్యాణాం జానన్తః శాస్త్రసమ్మతం భావమ్।
జానీయుర్భవమహిషీం భువనానామంబికాం దేవీమ్॥ 25

ఈ శ్లోకాలలోని శాస్త్రమర్యాదల ననుసరించిన దేవీతత్త్వాన్ని ఎవరు గ్రహిస్తారో వారు ఉమాదేవి భవాని ఆదిశక్తి అని గ్రహిస్తారు.

ఇతి ప్రథమఃు స్తబకఃు
ఇది మొదటి స్తబకము.

శాస్త్ర గమ్య అగు ఉమా నిరూపణము

రెండవ స్తబకము

సహాదరేణ యోవలక్ష పారిజాతమాలయా
గలస్థలీ విభూషయా ధ్వనిం వినైవభాషతే।
మహేశపుణ్యమోషితో మనోజ్ఞహాసవీష, మే
విభూతయే ప్రకల్పతాం విధూతయేచ పాప్మనామ్॥ 1

గండస్థలమందు ధరించిన తెల్లని పారిజాతమాలతో ఆదరంగా మౌన సంభాషణము జరుపుతున్న మహేశసుందరీహాసము మాకు సంపదను పాప విధూతిని కలిగింపవలసినది.

నిరన్తరశ్రితే సదా కృపారసప్రవాహినీ।
విలాసినీ తనుర్విభోః పుమాకృతేర్విమోహినీ।
సుధాతరజ్ఞ కల్పహాస భాసురానన శివా।
పదాబ్జలంబినో ధునోతు పాప్మనః ఫలం మమ॥ 2

ఆశ్రితులకు కృపారస ప్రవాహము, పరమేశ్వరునకు మోహజనకము, అమృతవీచిక వంటి మందహాస సుందరమైన ముఖము కల జగన్మాత పాదము లంటి ఉన్న నా పాపాలను తొలగించు గాత!

కరోతియా బిభర్తియా నిహన్తియా జగత్త్రయమ్
సమన్తతో విభాతియా నదృశ్యతే క్వచిచ్చయా।
అతీవగుప్తరూపిణి గురూపదేశమన్తరా
న శక్యతే బుధైశ్చ బోద్ధు మన్ధకారిసున్దరీ॥ 3

సృష్టి స్థితి సంహారాలను జరుపుతూ అంతటా వ్యాపించి ఉన్నా ఎవరికీ కనపడని గుప్తరూపము కల శివకామిని గురూపదేశము లేకుండా తెలియ శక్యము కాదు.

మహాన్ధకారబన్ధురస్య భూతనిశ్చయస్యయా
వినిద్రితస్య సర్వబీజధామ్ని మౌనముద్రితే।
సమన్తతో విజృంభణాయ భాసనాయచా భవన్
మహద్విధాయ చేష్టితం మమేయ మిష్టదేవతా॥ 4

ప్రళయాస్త్రమున మహానిద్ర చెందిన సర్వభూతములను మహాకార్య కరణమునకు. సర్వజగద్భాసనకు నీవు మహత్కార్య రూపము దాల్చినావు. అట్టి జగజ్జననియగు ఉమాదేవియే నా యిష్టదేవత.

మహేశగర్భితః సమస్త భూత బీజ కోశతః
కిరన్త్యశేషవిశ్వమప్యపార దివ్యవైభవా।
విచిత్ర చేష్టయాఽఽద్యయా విభూతనాథ నిద్రయా
జగన్మాతా జయత్యసావనాది శక్తిరద్భుతా॥ 5

ఓ మహేశ్వరుని దాల్చు దేవీ! కారణ రూపాకాశమునుండి కార్యదశను చెందుటకు సర్వజగద్బీజములను నిర్ణయింపచేసి విచిత్ర చేష్టచే విభుని యోగ నిద్రను తొలగింపచేసి అపార వైభవముకల అనాదియైన అద్భుత శక్తియే ఈ ఉమాదేవి. ఆమెను స్తుతింతును.

భవం భణన్తి తాన్త్రికా స్త్వదాశ్రయం తమవ్యయమ్
సమామనన్తి వైదికాः సదర్చితే సదాహ్వయమ్।
న కశ్చిదర్థభేద ఏతదాఖ్యయోర్ద్వయోర్భవే
ద్భిదేయ మాదిమం పదం పుమాన్వరం నపుంసకమ్॥ 6

ఓ మాతా! నీకు ఆశ్రయమైనవానిని 'భవः' (భవుడు) అని తాన్త్రికులు చెప్పుదురు. 'సత్' అని వైదికులు చెప్పుదురు. మొదటిది పుంలింగ పదము. రెండవది నపుంసకలింగ పదము. కాని రెండింటికి అర్థము అస్తిత్వమే కాన భేదము లేదు.

నచేద్భవోఽభిధానతో భవాన్యసి త్వమవ్యయే
సమీర్యతే స సద్యది త్వ మంబ భణ్యసే సతీ।
నతేఽస్తి భావతా న శక్తిరూపిణి హి విద్యతే
నవేద్మి కాలికే! కథం సతోఽసతశ్చ భిద్యసే॥ 7

ఆశ్రయపురుషుడు "భవः" అయితే నీవు భవానివి. అతడు సత్ అని వ్యవహరింపబడితే నీవు సతీశబ్దవాచ్యవు. నీవు అభావము (లేకుండుట) లేదు. నీవు సదా శక్తిరూపముతో నున్నావు. నీవు సదసద్విలక్షణమైన దానివని కొంద రందురు. సదా భానించు నీకు అభావమే లేదు కాన నారు ఆ వాక్యము సమ్మతము కాదు.

జగద్విధానకార్యతః పురా సురాసురస్తుతే!
త్వమంబ! జీవితం భవస్య భావమూలవాదినామ్।
వికల్పవర్జితామతిః ప్రబోధమూలవాదినామ్
రసోఽనపేక్ష ఉత్తమః ప్రమోదమూలవాదినామ్॥ 8

జగమునకు అభావము కారణము అని భావించేవారి మతములో నీవు ప్రాణము అను వ్యవహారములో నుందువు. చిత్స్వరూపమైన సత్తు జగత్కారణ మనువాదు నిన్ను చిత్ అని వ్యవహరిస్తారు. ప్రమోదమూలవాదులు నిన్ను 'ఆనంద రూపిణి' అని అంటారు. అదే రసరూపము.

భవత్యసావతో భవాన్యనాదిరంత వర్జితా
జగన్తిమాతి నిత్యమో రసౌ తదభ్యుదాయ్యుమా।
రసాత్మకోశ్యతేఽఖిలైరసౌతతః శివోచ్యతే
పరైవ మీశితుశ్చితిస్త్రిధా బుధైరుదీర్యతే॥ 9

ఆద్యంతాలు లేని ఈ శక్తి సదా ఉంటున్నది కాన 'భవానీ' అని వ్యవహారము. "ఉ" శివవాచకము. వానినుండైన జగమును ఈమె గ్రహింపగలదు. (లెక్కింపగలదు) కాన "మాతిమా" (కొలుచునది) అని కాగా ఉ + మ = ఉమ అన్న పేరు సిద్ధించినది. (టీ: శివస్యమానశక్తిః మా.) రసాత్మకురాలై అందరి చేత ఆస్వాదింపబడుచున్నది. అందుచేత "శివ" అని వ్యవహారము. (వశధాతువు నుండి వర్ణవ్యత్యాసముచే శివ శబ్దము సిద్ధము.)

చితిః పరైవ కామనా రసేన కేన చిద్యుతా।
చితిః పరైవ సర్వదాఽప్యనన్త్య జస్యతు క్రియా।
చితిః పరైవ గోచరావ భాసికామతిః స్మృతా
త్రితైవ మన్యథా చితేశ్చిరన్త నైరుదీర్యతే॥ 10

ఏదో ఇచ్ఛలోకూడిన చిచ్ఛక్తి కామనగా భాసించును. అజుని ప్రాణనమే చిత్తుప్రాణము అను క్రియ అగును. విషయప్రకాశకమైన మతియు చిత్తుయొక్క రూపమే ఈ విధంగా కామన, ఆసనము, స్మరణము అను మూడు వ్యాపారము లంచే నీకు త్రిత్వము తెలుపబడింది.

చికీర్షతి ప్రభౌ జ్వలత్త్వదీయకీలసన్తతే
ర్వికీర్ణ ధూమజాలమేత దమ్బరస్థలం తతమ్।

విసృష్టితః పురాఽసి యా శివప్రభుత్వరూపిణీ
పృథక్ప్రభుశ్చలక్షితాఽసి సా సవిత్రి! పుష్కరే॥ 11

ఈ సృష్టికి పూర్వమందు నీవు ఈశ్వరునియందు ఈశ్వర శక్తిగ నుంటివి. సృష్టికి తరువాత నీ జ్వాలలచే ఆకాశమంతయు నిండి, నీ రూపము ఈశ్వరునికన్న భిన్నముగ కూడ కనబడుతూ ఉన్నది.

పునర్విపాకతో ఘనీభవద్భి రక్షిగోచరై
స్తత స్తతః సముజ్జ్వలైః స్వసూక్ష్మరేణుగోలకైః।
అజాణ్డవృక్షకోటి కన్దవృన్దవద్వ్యదాః పురా
మహేశదృష్టిమయ్యుమేఽమ్బ మణ్డలాని భాస్వతామ్॥ 12

పరమేశ్వరుని చూపె నీ రూపము. అలా ఆకాశంలో విజృంభించిన అణు రూపములైన రేజములు ఘనీభవించి కంటి కగపడు గోళాకారములైనవి. బ్రహ్మాండ వృక్షానికవి మూలములు. దానిచేనైన మొదటి మండలమును సూర్యుడు అంటారు

తపోఽగ్ని ధూమజాలకే భవన్తి తైజసాణవో
భవన్తి జీవదానవో భవన్తి పార్థివాణవః।
క్రమేణ తద్విసృష్టిరీశశక్తిపాక వైభవే
సహస్రభానుమణ్డలంతు గోచరాది గృహ్యతామ్॥ 13

తపోగ్ని ధూమజాలమునుండి తైజసాణువులు, వానినుండి జీవనాణువులు, వానినుండి పార్థివాణువులు క్రమంగా ఉత్పన్నమైనవి. ఆ శక్తిపాక వైభవంతో మొదటి ఆవిర్భావము సూర్యమణ్డలము.

మయూఖమాలిమణ్డలే నిధాయ పాదముగ్రయా
మయూఖశక్తిరూపయా త్వయాఽమ్బ చేష్టమానయా।
ఖ కోశతః సమాహృతై పునస్త్రిరూపరేణుభి
ర్వ్యదాయి మజ్జలాదిభిః సహాగ్రహైరియం మహీ॥ 14

ఓ జననీ! నీవు సూర్యమండలమందు పాదము మోపి కిరణశక్తితో పూర్వమువలె పాకము జరుపగా ఆకాశమునుండి గ్రహింపబడిన రేణోంబన్నాత్మక రేణువులు త్రివృత్కరణముచే కుజాదిగ్రహములతో కూడిన భూమి ఆవిర్భవించినది.

విసర్జనేన భూయసాఽపి దేవ్యతృప్తయే యతా
విచేష్టితం విలక్షణం పునర్వ్యధీయతత్వయా।
ఇహాన్తరే వసున్ధరా - మయూఖమాలి బిమ్బయో
రముష్య కర్మణః సవిత్రి। చన్ద్రిమణ్డలం ఫలమ్॥ 15

సర్గమందలి కాంక్షచే ఇంకనూ విలక్షణ చేష్టలచే భూమి, సూర్యుడు వీరి అంతరమందు చంద్రావిర్భావము కలిగెను.

వధూ - పుమాకృతీ తతో బభూవథుర్యువాం శివే।
త్వమీశ్వరశ్చలీలయా విహర్తు మత్ర విష్టపే
అహో। ప్రభుం నభస్తనుం త్వదీయ గర్భసంభవా
దృణన్తి కాలి। తత్రచిత్రభాషణా స్త్వదాత్మజమ్॥ 16

ఈ విశ్వంలో దివ్యస్త్రీపురుష వ్యవహారంతో నీవు శివుడు విహరించిరి. ఆకాశ శరీరము కల ప్రభుచ్ఛను నీయం దావిర్భవించిన పుత్రునిగ కూడ చమత్కరించుచు పలుకుచున్నారు.

పుమానథో సబిమ్బితో హిరణ్మయో దివాకరే
ధియోఽపినైవ కేవలం హిరణ్మయేన వర్ష్మణా।
ఇదంతు కార్యరూపమన్యదుచ్యతే బుధైః ప్రభో
రిహాన్తరే నృణాం పునర్వపుస్తదంబ బిమ్బితమ్॥ 17

సూర్యమండలంలో ఆదిపురుషుని ప్రతిబింబము కలదు.

ఆది జ్ఞానవంతము. హిరణ్మయాకారము కలది. వీనినే కారణరూపుడు అని అంటారు. వాని ప్రతిబింబమే మానవ హృదయాలలో ప్రతిబింబించిన కార్యరూపము.

స్వయంచ కాఞ్చన ప్రకాశ వర్ష్మణా ప్రభాకరే
తథాఽన్తరే నృణాంచ తస్య బిమ్బితాఽసి సన్నిధౌ।
రనస్యదేవతాఽసి దేవి। పుష్కరే దివాకరే
మయూఖదేవతాఽసి భోగదేవతాఽసి దేహిమ॥ 18

ఓ దేవి! నీవును వానిలో ప్రతిబింబించి ఉన్నావు. ఆకాశమున రసాధిదేవతా రూపముగను, సూర్యమండలమున రశ్మిదేవతా రూపముగను, మానవులందు అగ్నిశక్తి స్వరూపముగను ప్రవేశించి ఉన్నావు.

విసర్జనేన భూయసా నభస్యముత్ర భాస్కరే
మహీషు చాంబికే యువాం విధాయ దేహినో బహూన్।
క్షితేః సుధాకరంగతాన్ పిత్ర్యాన్వినేతు మవ్యయే!
తనూచ తత్ర బభ్రథుః ప్రపంచరాజ్ఞి! మాయయా॥ 19

ఆకాశము, సూర్యమండలము, భూమి అను మూడింటియందు అనంత సృష్టిని నింపి వారి పాలన జరిపించిరి. భూమినుండి చన్ద్రలోకమునకు పోవుచున్న పితృదేవతలను రక్షించుటకు మాయతో మీరు తనువు ధరించి ఉన్నారు

నభోఽన్తరే హిరణ్మయం విధుం ప్రచక్షతే హరమ్
దినేశబిమ్బ బిమ్బితం భణన్తి పద్మజాసనమ్।
క్షహాన్మదన్తరాలయం వదన్తి విష్ణుమచ్యుతమ్
సవిత్రి! జన్మనామియం 'త్రిమూర్తి' వాది ధోరణి॥ 20

నభమునందగు నతడు హిరణ్మయుడైన హరుడని, సూర్యమండలమందు బ్రహ్మ అని, మానవ హృదయాంతరాలమందగు వానిని విష్ణువని త్రిమూర్తి వాదులగు ప్రాచీను లందురు.

నభోఽన్తరే ప్రచక్షతే హిరణ్మయాఙ్గ మీశ్వరమ్
దినేశ బిమ్బపూరుషం హిరణ్యగర్భమాఖ్యయా।
విరాజమాన మక్షరం విరాజమన్తరే నృణామ్
సవిత్రి! తత్త్వవేదినా మియంతు నామకల్పనా॥ 21

ఆకాశమున ప్రతిబింబము ఈశ్వరుడని, సూర్యాన్తర్వర్తి హిరణ్యగర్భుడని, మానవ హృదయమందగువాడు అక్షర రూపుడని తత్త్వవేత్తలందురు. (అక్షరుడే విరాట్పురుషుడు.)

హిరణ్మయాఙ్గమంబరే వదన్తి సోమ మమ్బికే!
దివాకరస్యమణ్డలేతు బిమ్బితం పురన్దరమ్।
శరీరిణా మిహాన్తరేఽగ్ని మాలపన్తి భాసురమ్
చిరన్తనోక్తి దర్శనామియం శివే ప్రణాలికా॥ 22

వైదికులు నభోంతరమున సోముడు, సూర్యమండలమున ఇంద్రుడు, మానవ దేహములందు అగ్ని అని-హిరణ్మయ రూపములతో ప్రతిబింబించిరని అందురు.

సరోరుహాక్ష వాగ్వధూమనోహరౌతు పూర్వవత్
సుధాంశుబిమ్బ పూరుషస్తు రుద్రసంజ్ఞకః శివే!।
హిరణ్మయోఽన్తరిక్షజాత ఈశ్వరః సదాశివః
సదేవవస్తు కాఞ్చనాద్రి! పంచమూర్తి వాదినామ్॥ 23

బ్రహ్మ విష్ణు రుద్ర మహేశ్వర సదాశివులు పంచమూర్తులు. వారి భావనలో మానవ దేహములందు విష్ణువు, సూర్యమండలవాసి - బ్రహ్మ, చంద్ర మండలవాసి - రుద్రుడు, అంతరిక్షమున మహేశ్వరుడు, పరబ్రహ్మ - సదా శివుడు అని అందురు. ఇది పంచమూర్తివాదుల భావన.

ప్రభోః ప్రమాఽదిత స్తతః ప్రమావతీ స్వయం పృథగ్
విహాయసా శరీరిణీ ప్రభౌ తతో హిరణ్మయే।
హిరణ్మయాద్ధ నాకృతిర్నభోఽన్తరేచ భాస్కరే
తథా న్తరేషు దేహినాం మహేశ్వరీ జయత్యుమా॥ 24

సృష్టికి పూర్వంలో మొదట జ్ఞానవతి. ఆది ప్రమారూపము (చిత్). సర్గ నిమిత్తమగు శక్తి రెండవ రూపము. ఆకాశ శరీరము మూడవది. అన్తరిక్షమున హిరణ్మయాంగనగను, సూర్యమండలమున ఉమగాను, మానవ హృదయము లలో మహేశ్వరిగను ఉన్నది.

మదీయ మమ్బికాఖిలస్య విష్టపస్య దుష్టధీ
రవిష్ఠ పాదపఙ్కజా ధునోతు కష్టజాలకమ్।
ఇమేచకోమలైః పదైరమూల్య తల్పశాలిన
స్తదీయ మఞ్చరూపతాం భజన్తు పంచచామరాః॥ 25

యోగిజనవేద్యయు, పాపులకు దుర్లభయు అయిన ఆ శక్తి మా కష్టము లను తొలగించుగాక! ఈ పంచచామరాలు నీకు మంచములై శయ్యాసౌఖ్య మిచ్చుగాక. (ఈ స్తబకము పంచచామర వృత్త నిబద్ధము.)

ఇతి ద్వితీయః స్తబకః
ఇది రెండవ స్తబకము.

ఈశ్వరుడు శక్తి సృష్టి ఆధ్యాత్మము ఆధిభౌతికము
ఆధిదైవికము అయిన మూర్తిభేదాల వివరణము.

మూడవ స్తబకము

భుభ్రస్మితలేశో మాతుర్మరుతాన్నః।
అస్తస్తిమిరాడా మస్తం విదధాతు॥ 1

దేవమాతయొక్క స్వచ్ఛమగు మందహాసము అస్తస్తిమిరాలను అంత మొందించుగాక!

అద్యో భువనానాం మాతాపితరౌ తౌ।
దేవాసుర మర్త్యైర్వన్ద్యా వివనన్ద్యౌ॥ 2

సకల భువనాలకు ఆదికారకులైన ఆ జగత్పితరులు దేవాసురవన్ద్యులు. అనిందృచరిత్రులు.

బ్రూతే పృథగేకస్తౌ విగ్రహవన్తౌ।
ఆహైక శరీరం ద్వన్ద్వం కవిరన్యః॥ 3

శివశక్తులను ఒకడు భిన్నశరీరధారులైన దంపతులు అనును. మరియొకడు ఏకదేహులైన ద్వంద్వమని చెప్పను.

శక్తిం తను భూన్యా, ఈశంచపుమాంసమ్।
వక్తిప్రమదాయాం సన్దేహయుతోఽన్యః॥ 4

ఈశ్వరుడు శరీరధారి. శక్తి తనువు లేనిది అవి ఒక డనును. శక్తికి వేరుగ ఆత్మత్వము లేదని ఒకరి సందేహము.

ఈశంచ తమేకే సన్మాత్రముశన్తి।
బ్రహ్మైక మథాఽన్యే గాయన్తి న శక్తిమ్॥ 5

ఈశ్వరునకు దేహము లేదు. ఆతడు సన్మాత్రుడని కొంద రందురు. మరి కొందరు శక్తి నంగీకరింపరు; ఒక్క పరబ్రహ్మ రూపమునే అంగీకరించుదురు.

కేచిత్తనుహీనం ప్రజ్ఞాయుత మీశమ్।
శక్తిం విదురస్య ప్రజ్ఞామవికుణ్ఠామ్॥ 6

తనువులేని ప్రజ్ఞాయుతుడు ఈశ్వరుడు; వాని ప్రజ్ఞయే శక్తి అని కొంద రందురు.

ఉక్తం దధతస్తైః కేచిత్పున రాహుః।
మాయా తను జన్తం నాథస్య న శక్తేః॥ 7

మరికొందరు ఈశ్వరునకు మాయాకల్పిత శరీరము నంగీకరించెదరు. శక్తికి మాత్రము శరీరమును వీ రంగీకరింపరు.

నిత్యం సశరీరౌ ఏషాం పితరౌ తౌ।
ఏకోఽప్యథవాతాన్ ప్రత్యాహ నిసర్గః॥ 8

నిత్య శరీరధారులు జగత్పితరులు అని కొందరు దంపతులకు నిత్యత్వము తెలుపుదురు. కొందరు ఈశ్వరునికే నిత్యత్వము తెలుపుదురు. వారికి ప్రకృతియే సమాధానము చెప్పను. నానురూపాలు, వికారాలు నశించునవి అని నిరూపించునని భావము.

మాతాపితరౌ యత్ తావేకశరీరౌ।
చిత్రప్రథనార్థా సాకాచనలీలా॥ 9

ఆదిదంపతులు ఒకే దేహం ధరిస్తే అది వారి వైభవానికి సరియగు లీల.

సన్మాత్రకథానాం కార్యేమనుజాదౌ।
ధీస్వాన్త వికాసః స్యాత్ కారణహీనః॥ 10

సన్మాత్రయే జగత్కారణమని అంటే కార్యమందగు మానవులలో బుద్ధి, మనస్సు మొదలగువాని విశేషము కారణహీనమైనదగును.

అద్వైతిభిరన్యా మాయాశ్రయజీయా!
శక్తేరతిరిక్తా సా కింకిమువాదైః॥ 11

అద్వైతులు మాయావాదాన్ని అంగీకరించుదురు. కాని శక్తికన్న భిన్న మైన మాయ లేదు.

నస్యాత్పృథగాత్మా శక్తేః కిముపాధేః।
చక్షుశ్చితచిత్తే ర్విశ్వాకృతి తావా॥ 12

విషయి విషయాలకు మూలము చిత్తు. అందు భేదము లేదు. విశ్వాకారముగా పరిణమించిన చిత్తునకు వృథగ్భావము కలదు. లేకున్న విషయి విషయము అను భేదమే ఉండదు. కాన ఉపాధియైన శక్తి కన్న ఆత్మ భిన్నంగా ఉంటుంది.

(ఈశ్వరుని ప్రజ్ఞయే శక్తి అనే మతానికి సమాధానము.)

ఏకాన్త విదేహా తౌ చేదతి సూక్ష్మౌ।
లీలా తను బన్ధా శక్తావభిదేయా॥ 13

అతి సూక్ష్మస్వరూపులైన ఆ దంపతులు శరీరబన్ధము లేనివారైన శరీర ధారణకు వారికి శక్తిలేదనవలసి ఉండును.

భక్తాననుగృహ్ణన్ దివ్యాద్భుతలీలః।
త్వద్విగ్రహ బన్ధో బోద్ధ్యాలసదర్థః॥ 14

భక్తులను అనుగ్రహించుటకు దివ్యాద్భుత లీలలు కలవారికి శరీర బంధము వ్యక్తప్రయోజనము కలది.

స్త్రీత్వం యది నేష్టం పుంస్త్వం కుత కష్టమ్।
నావా కిము నారీ నస్యాదనుమేయా॥ 15

స్త్రీత్వము కాన అంగీకరింపరాదు అన్నచో పుంస్త్వము మాత్రమేల అంగీకరించాలి?

తస్మాత్పితరౌ తౌ వాచ్యౌమతిమన్తౌ।
సూక్ష్మావపి భూయో లీలాతను మన్తౌ॥ 16

కాబట్టి పార్వతీపరమేశ్వరులు సూక్ష్మస్వరూపులు, జ్ఞానవంతులు, అరూప లైన శరీరధారులు - భిన్నాత్ములు.

నాస్మత్తనుపత్తే శక్తీశ్వరమూర్తీ।
ఏకామృతరూపా త్వన్యా ప్రణవాత్మా॥ 17

ఆ దంపతులు మానవులవలె శరీరధారులు కారు. అందు శక్తి అమృత రూప. శక్తుడు - ప్రణవాత్మ. అమృతము ప్రణవము - వారి దేహములు.

దివ్యం ఘనతేజః కుర్వత్ ధ్వని మన్తఃా
సంపశ్యదశేషం మూర్తిః ప్రణవాత్మా॥ 18

అందరిలోను ధ్వనిని కల్పిస్తూ జగమును పీఠించు దివ్యమగు తేజమే ప్రణవాత్మ. బ్రహ్మాండములో అవ్యక్తనాదమును కలిగిస్తున్న తేజమే ప్రణవము. అదే వారి దేహము.

దివ్యో ఘనసోమః స్యన్దన్ రసమన్తఃి
భుఞ్జన్భువనౌఘం పీయూష శరీరమ్॥ 19

అంతటా రసమును స్యందింప చేస్తూ ఆనందరూప రసాన్ని ప్రవహింప చేస్తూ విశ్వాన్ని అనుభవించు దివ్యమైన సోమమే అమృతమూర్తి.

బోధోఽనవలమ్బో దివ్యం ఖలు తేజఃి
మోదః పరిశుద్ధో దివ్యఃి ఖలు సోమఃి॥ 20

ఆలంబనము లేని (నిరుపాధికమగు) దివ్యబోధ తేజస్సు, పరిశుద్ధమగు మోదమే సోమము. (మోదమనగా ఆనందము)

సోమాంశ మహోంశౌ యాతో ఘనభావమ్ఃి
పిత్రోర్భువనానాం సంకల్పమహిమ్నాఃి॥ 21

జగన్మాతాపితరుల సంకల్ప మహిమచే సోమాంశ మహోంశలు ఘనభావము నందినవి. సోమాంశ చంద్రుడు మహోంశ సూర్యుడు అయిరి.

ఆరాధయసీశం తం చిన్మయ కాయంఃి
ఆనందమయాజ్ఞే త్వం దేవి కి లేయంఃి॥ 22

చిన్మయ శరీరుడైన ఈశ్వరుని ఆనంద రూపము గల నీవు ఆరాధించు చున్నావు.

దివ్యం తవకాయం దివ్యే తవవస్త్రేఃి
దివ్యాని తవాంబఃి స్వర్ణాభరణానిఃి॥

ఓ దేవీ! నీ దేహము, వస్త్రములు, ఆభరణాలు అన్నీ దివ్యములే

యద్దేవీ విలోక్యాస్య ప్రాకృతకాయాఃి
యుక్తిఃి సమతీతా సేయం తవ మాయాఃి॥

ఆ దివ్య శరీరాదికము ధరించిన నీవు మాకు చూచుటకు అర్థమైనదానవు. నీ మాయాప్రభావము అటువంటిది.

నవ్యాస్తనుమద్యాఃి ప్రత్నాం తను మద్యామ్ఃి
విద్వత్సదసీమాఃి సమ్యక్ ప్రథయన్తుఃి॥

చాలా పెద్ద ముత్తైదువ ఆ కాన్తను విద్వత్సభలో ఈ తనుమధ్యా వృత్తములు ప్రకాశింప చేయుగాక!

(ఈ స్తబకము 'తనుమధ్య' అను వృత్తనిబద్ధము. ఈ వృత్తము గాయత్రీ ఛందమున పుట్టినది.)

ఇతి తృతీయః స్తబకః

ఇది మూడవ స్తబకము.

శక్తి పురుషుడు వీరి తత్త్వప్రదర్శనము.

నాల్గవ స్తబకము

అమృతాంశు బిమ్బసారాద్ ధ్రువోఽపి విగతో భృశం సూక్ష్మః।
సారో గౌరి వదనాద్ దరహాసో హరతు దుఃఖజాలం నః॥ 1

చన్ద్రసారమగు రసరూపము కంటె సూక్ష్మమగుచు, మరల ఆ గౌరి వదన నిర్గతమైన దరహాసము మా ఖేదములను హరించుగాక!

కులకుణ్డే ప్రణవన్తీ చేతన్తీ హృది సమస్త జన్తూనామ్।
మూర్ధని విచిన్తయన్తీ మృత్యుఞ్జయమహిషి! విజయతే భవతీ॥ 2

ఓ మృత్యుంజయమహిషీ! మూలాధారమున పరావాక్కుగ నుండి, హృదయమందు చేతనకలదానివై, శిరసునందు ధ్యానరూపముసంది "మహా త్రిపురసుందరి"గా నీవు ప్రకాశించుచున్నావు.

(ఛాందోగ్య శ్రుతి ప్రమాణము ననుసరించి తేజము - జలము - అన్నము - వీటి సారములగు వాక్-ప్రాణ-మనస్సులకు వరుసగా మూలాధార - హృదయ - శిరస్సులు లక్ష్యస్థానములని తెలుపుచున్నాడు.)

తేజోజలాన్నసారైస్త్రయోఽణవో మూల-హృదయ-మస్తేషు।
పాకాత్తే నిష్పన్నాస్త్రైలోక్యవ్యాపికేఽమ్బ దేహవతామ్॥ 3

తేజము, జలము, అన్నము వీని సారములే మూడు అణువులు నీ పాకశక్తి వలన వీర్యవి ప్రాణులకు దేహమందు మూలాధారము - హృదయము - శిరస్సు అను ప్రదేశములందు భాసించుచున్నది.

పూర్ణే శరీరశిల్పే ద్వారేణ బ్రహ్మరన్ధ్ర సంజ్ఞేన।
నాడీపథేన గత్వా తైజసమణుమావిశన్య మేయబలే॥ 4

పూర్ణమగు దేహశిల్పమున బ్రహ్మరంధ్రమను ద్వారమున ప్రవేశించి నాడీ పథమున తైజసాణువును ఆవేశించుచున్నావు. (ఈ నాడీ పథమే సుషుమ్న పథము.)

అంశేనావిశ్యాదౌ యాసి పునస్త్వం తతశ్చ నిర్యాసి।
మార్గాభ్యాం ద్వాభ్యాం త్వం నాడ్యాః పశ్చాత్ పురశ్చ
సిద్ధాభ్యామ్॥ 5

మూలాధారమున ప్రవేశించి మరల ఇంకొక నాడీమార్గమున మీదకు వచ్చు చున్నావు. శిరస్సునుండి పశ్చాన్నాడి మార్గమున మూలాధార ప్రవేశము. అచ్చటనుండి పురోనాడి ద్వారముగ నిర్గమనము అని వివేకము. రెండింట బ్రహ్మ రంధ్రము సమానము.

యాతాయత విహారే మాతస్తస్మిన్నవత్యుపాధిస్తే।
ఆరభ్య మస్తకస్థల మామూలాధార మస్థిపంజరికా॥ 6

ఆ యాతాయాతములందు మస్తకము మొదలు మూలాధారమువరకు నైన అస్థిపంజరము ఉపాధి యగును.

నృతనుమచిహర స్తీం త్వాం ఉపాధి పీఠాకృతేర్ధగన్మాతః।
సాదృశ్యాత్ కుండలినీం పరోక్షవాదప్రియాః ప్రభాషన్తే॥ 7

మానవ శరీరములో నీవు ప్రసరించు నాడీపథాన్ని కుండలిని అని అంటారు. మూలాధారము మొదలు శిరస్సువరకు అస్థిపంజరము పీఠాకారము. వంకరగ సర్పములె నున్నదికాన పరోక్షవాద ప్రియులు (అనగా ఏ విషయ మైనను గూఢముగా చెప్పుట కిష్టపడెడు దేవతలు) కుండలిని అనికూడ అందురు.

నభసః శీర్షద్వారా ప్రవహన్తీం య ఇహ విగ్రహే శక్తిమ్।
అనుసన్ధాతి నిత్యం కృతిన స్తస్యేతరైరలం యోగైః॥ 8

ఆకాశమునుండి శిరస్సువైపును, అందుండి శరీరములో మూలాధారము వరకు వ్యాపించుచున్న శక్తిని ఎవడు సదా పరిశీలించునో వానికి ఇతర యోగ ములు వ్యర్థము.

సర్వేషు విశసితుల్యం, నిర్గచ్ఛసితుల్యమంబ! భువనానామ్।
జ్ఞాతాచేదసిశక్త్యై నజ్ఞాతాచేద్ భవస్యహంకృత్యై॥ 9

మానవు లందరియందు సీవు యాతాయాతాములు నిత్యము సై రీతిని జరుపుచున్నావు. కాని వరిశీలించి తెలిసినవాడు శక్తుడగును. లేనివాడు అహంక రించి దేహాభిమాని యగును.

అవతరణం ధ్యాతంచేదారోహణ మద్భుతం భవేచ్ఛక్తేః।
యస్మిన్నిదం శరీరం భవతి మహద్వైద్యుతాగ్ని
యన్త్రమివ. 10

శిరసునుండి మూలాధారమునకు చేరుచున్న శక్తిని ఎవడు గ్రహిస్తాడో వానికి ఆరోహణమున మహాశక్తి అద్భుత ప్రవాహము తెలియకలదు. ఆ సమయ మున ఈ శరీరము విద్యుత్ప్రవాహముచే నిండిన యంత్రమువంటి దగును.

ఆరోహణ మధ్యాతృషు హృదయేఽహంకార మాత్ర నిష్పత్యై।
తదను శరీరమిదం స్యాత్ సుఖాయ దుఃఖాయ వా
యథాలోగమ్॥ 11

ధాన్యం చేసేవాడు ఉదాసీనుడైతే ఆ శక్తి ప్రవాహము కేవలము మలినాహం కారానికి అవుతుంది. అంచేత ఆలసత్వం మాని శుద్ధోపాసన చేయాలి. అలా చేయకపోతే పామరునివలె సుఖదుఃఖాలు అనుభవిస్తాడు.

యా వ్యక్తితా జనిమతా, మహజ్జ్యోతిః సకల భేద ధీభూమిః।
పృథగివ తవాంబికే సా సత్తైవోపాధి సంశ్రయాద్భాస్తి॥ 12

జన్మించిన మానవులలో నేను - నాది అనే భావము భేదభావ వినిశితము. ఓ అంబికా! అది నీ శక్తి పరిపాక జనితము.

ఏతామాహురవిద్యాం బీజం సంసార వృక్ష రాజస్య।
సర్వరస ఫలయుతస్య ప్రారబ్ధ జలేన దోహదినః॥ 13

ఈ భేదభావమునే అవిద్య అని అంటారు. ఇదే సంసార వృక్షము. దీనికి ప్రారబ్ధమే జలము. సుఖదుఃఖానుభవములే ఫలములు.

వ్యక్తిత్వార్పకదేహే నిమ్నేకుల్యేవ నిజమతాం మాతః।
ప్రవహత్యనారతం తే శక్తి శ్చిత్రాణి దేవి తన్వానా॥ 14

తన వ్యక్తిత్వాన్ని అర్పణము చేసిన మేలగువాని దేహంలో వల్లమునకు నీరువలె నీ శక్తి ప్రవహించి, విచిత్రములగు అనుభూతులను కలిగించును.

సారమపామణు భూతం హృదయస్థం సూరయో విదుశ్చిత్తమ్।
శ్రేష్ఠం ప్రాణం కేచన షడ్వాన్నిలమూలభూతమాహురిమమ్॥ 15

జలమయాణువుల సారమే ప్రాణమని కొందరందురు. కొందరు చిత్త మందురు. కొందరు దీనిని పంచానిలమూలమని అందురు. ప్రాణాపానాదులు ఐదు పంచానిలాలు.

మన ఏవ చిత్త సంజ్ఞం వ్యవహరతాం విభజనా నభిజ్ఞానామ్।
కవిలోక వ్యవహార స్త దీదన స్తత్త్వ ధీర్భవత్యన్యా॥ 16

కవులు మనస్సు, చిత్తము అని పర్యాయాలుగా వాడుతారు. కాని, చిత్తము మనస్సు కన్న భిన్నము. మనస్సు సంకల్పకాత్మకము. చిత్తము హృదయగత మైన తత్త్వవివేకాత్మకము.

తదనాహతస్య విలసద్ దక్షిణతో దహరనామకగుహాయామ్।
చిత్తం కులకుడ్డాత్తే కాఽ ప్యనుగృహ్ణాతి దేవి। రశ్మికలా॥ 17

అనాహతమునకు దక్షిణముననున్న దహర గుహయందున్న చిత్తము మూలాధారమందున రశ్మికలచే ననుగ్రహింపబడును.

చిత్తమనుశ్లిష్టంతే కలయాంగుష్ఠ ప్రమాణ మివభాసా।
దర్పణ మమలబ్రహ్మప్రతిబిమ్బాకర్షకం శివే। భవతి॥ 18

చిత్తమున సీకల శ్లిష్టమగును. అట్టి చిత్తదర్పణమున శుద్ధబ్రహ్మము ప్రతిఫలించును.

అన్తరమావర్తాభం ప్రతిబిమ్బమకాయ మేతదీశస్య।
అంగుష్ఠాభం ప్రాహుర్మేనోపాధి చైత్తభాస న్తే॥ 19

ఆవర్తము వంటి అంతరమందు ఈశ్వరుని దేహము లేని ప్రతిబింబ మగును ఉపాధి చిత్తము కాన దాని ప్రమాణముచే అంగుష్ఠమాత్ర పురుషుడను వ్యవహారము కలిగెను.

దమ్పత్యోర్వాం రూపప్రతిబిమ్బౌ చక్షుషోః శివే। భవతః।
కులకుడ్డే హృదయే చాప్యరూపయోరేవకశ్చిదుల్లాసః॥ 20

దేవీ! నేత్రములందు మీ దంపతుల ప్రతిబిమ్బములగును హృదయమందు మూలధారమున ఆరూప భాసలగును.

చిత్తమణీయో విత్తం య ఇదం మూల్యే ప్రపంచతోఽప్యధికమ్।
హృదయ గుహాయాం నిహితం జానీతే స విజహాతి

బహిరాశాః॥ 21

చిత్రము దహరాకాశమున అణురూపమున నున్నది. అది ప్రపంచాధిక మూల్యము కలది. దానిని తెలిసినవాడు విశ్వమును వీడి సంపూర్ణకాముడగును.

ఆప్రాప్తా మూర్ధానం హృదయాత్ సమ్ప్రస్థితా ధృతానాడ్యా।
త్వద్రుచి రుక్తాబుద్ధిస్త్వయి నిష్ఠా భవతి దేవి! తన్నిష్ఠా॥ 22

హృదయము నుండి బయలుదేరి మనస్సును చెందక ప్రాణనాడి యందున్న నీ తేజమునకు బుద్ధి అని పేరు. అందు నిలకడ చెంది ఉండుట నీయందు నిష్ఠ అగును.

అన్నమయాణుం ప్రాప్తం ధీజ్యోతిశ్చన్ద్రి మార్క-మివ తేజః।
పరిభాష్యతే మహేశ్వరి! మన ఇతి సఙ్క-ల్ప సమ్భవ
స్థానమ్॥ 23

ధీ జ్యోతి హృదయము నుండి బయలుదేరి శిరసునందగు అన్నమయాణువును చెంది మనస్సు అగుచున్నది. అదే సంకల్పస్థానము సూర్యకాన్తి చంద్రునిపై వడి చల్లవడినట్లు ఆంతరజ్యోతి మనసుని చేరి చల్లబడును. దానితో అహంకారము మనోగతమగును.

సంజ్క-ల్పే సంజ్క-ల్పే చిచ్ఛక్తిం మనసి విస్ఫురన్తీం త్వామ్।
య ఉపాస్తే సజనస్తే గృహ్ణాతి మహేశవల్లభే! చరణమ్॥ 24

మనసునందగు సంకల్పాలకు మూలజ్యోతిని ఎవడు ధ్యానము చేయునో వాడు నీ పాదముల నాశ్రయించును. సంకల్పాలను విడిచి తన్మూలమును ధ్యానం చేయాలి.

ఆధారచక్రశయనే, మమేహ నిద్రాం విహాయ విచలన్తీం।
గీతయ ఏతాః పరమా ముపతిష్ఠన్తాం జగద్విభోః కాన్తామ్॥ 25

మూలాధారమున నిద్రను వీడి ప్రచోదితమై సంచరించుచు జగన్మాతను ఈ గీతములు సేవించుగాక!

ఇతి శ్రీమహర్షి రమణ భగవత్పాదాన్తేవాసినో వాసిష్ఠస్య నరసింహసూనోః
గణపతిమునేః

కృతావుమాసహస్రే చతుర్థ స్తబకః సమాప్తః
ప్రథమం శతకం సమాప్తమ్.

సర్వతన్త్ర స్వతన్త్ర ఆయలసోమయాజుల నరసింహశర్మ రచించిన
సరళాంధ్ర వివరణము సమాప్తము.
ఇందలిసి స్వరూప వివరణ

రెండవ శతకము - మొదటి స్తబకము

శ్రీఖండ చర్చామివ కల్పయన్తో ముహుః కపోలేషు సఖీ జనస్య।
శ్రీకంఠకాన్తాహసితాఙ్క రాజ్ఞాం శ్రీమన్తికుర్వన్తు జగన్తి
భాసః॥ 1

పరమేశుని కాంతాహాసభాసలు సఖీజనుల కపోలాలకు చందన చర్చను కలిగిస్తూన్నవి. ఆ హాసభాసలు జగత్సంపదకు కావలసినవి. (అనగా జగతీ బృందమును సౌభాగ్యాన్విత మొనర్చుగాక!)

కీర్తిర్వలక్షా కుసుమాయుధస్య
స్వర్ణాద్రికోదణ్డ జయోన్నతస్య।
దరస్మితశ్రీర్ధ్వరదాస్యమాతు
ర్భాగీయసీం వో వితనోతు భూతిమ్॥ 2

మేరుధన్వుడైన ఈశుని జయించుటకు సన్నద్ధుడైన కుసుమాయుధుని కీర్తి వలె తెల్లనైన గజాస్యమాతయొక్క దరహాస సంపద లోకులకు ఉన్నతమగు భూతిని (సంపదను) కలిగించుగాక!

ప్రమథ్యమానామృతరాశి పీచి
ప్రోద్గచ్ఛ దచ్ఛచ్ఛ తుషారకల్పాః।
యుష్మాక మిచ్ఛాం విదధత్వామోఘామ్
విఘ్నేశమాతుర్దరహాస లేశాః॥ 3

మథించుటచే కల్లోలరహితమైన క్షీరసాగర తరంగ పీచివలె తెల్లనగు విఘ్నేశ మాతయొక్క దరహాసలేశము మీ కోరికలను సఫలమొనర్చు గాక!

చన్ద్రాశ్రితపః కళ్పన సమ్భ్రిసన్నో
మహేశనేత్రాతిథి తర్పణోనః।
మనోభిలాషం సఫలీకరోతు
మహేశ్వరీ హాసలవప్రకాశః॥ 4

ప్రసన్నమైన చంద్రకాంతివలె నుండి మహేశుని నేత్రపర్వమైన మహేశ్వరీ హాస్రప్రకాశము మా మనోభిలాషలను సఫలము చేయుగాక!

వలక్షవక్షోజ పటాఞ్చ లేన
చలేన సార్ధం కృతకేలయోనః।
పురత్రయారాతి కలత్రహాస
భాసో నిరాసం విపదాం క్రియాసుః॥ 5

చలించు క్షీరాబ్ధి వస్త్రముల కాంతివలె మెఱయుచున్న త్రిపురాంతకుని వట్టమహిషీహాసభాసలు మీ ఆపదలను తొలగించు గాక!

భూయాసురాయాసహరాణి తాని
స్మితాని భూతేశ మృగీదృశోనః।
యేషాం త్విషో బిభ్రతి దిగ్వధూటీ
గణ్డేషు కర్పూర పరాగ లీలామ్॥ 6

ఏ దేవీ హాస్రకాళలు దిగ్వధూటి గండములందు కర్పూరపరాగ లీలను ధరించుచున్నవో ఆ భూతేశపత్నీహాసము మా శ్రమలను తొలగించుగాక!

కుర్వన్తుకామం సఫలం త్వ(మ)దీయమ్
కులాద్రికన్యా హసితాని తాని।
ఏషాం మయూఖైః క్రియతే సితాద్రే
రుద్యానవాటీషు నవోవసన్తః॥ 7

ఏ పర్వతరాజపుత్రికా హాసభాసలు మంచుకొండమీది ఉద్యానములందు నవ వసంతాన్ని కలిగిస్తున్నాయో ఆ ఉమాహసితము మా కోరికలను సఫలము గావించవలసినది (హాస పుష్పాలలో పుష్పాలవలె ఉంది).

ఆమ్రేడితం భూషణ చంద్రభాసాం
నాసా విభూషా మహసాం "ద్విరుక్తిః"।
పురారినారీ స్మితకాన్తయోమే
పూర్ణాని కుర్వన్తు సమీహితాని॥ 8

పురారినారీస్మితభాసలు చూడాచంద్రకాంతులకు ద్విరుక్తులు. నాసా మౌక్తిక కాంతికి ఆమ్రేడితములు. ఆ కాన్తులు మా అభీష్టములను పూర్ణము గావించవలసినది.

నిర్మాయ విశ్వాలయమమ్బ! శర్వ
స్త్వయాసమం శిల్ప విదా స శిల్పీ

విహర్తుమిచ్ఛన్నయి! వోడుమైచ్ఛ
నారింభవన్తీం పురుషోభవంస్త్వామ్॥ 9

ఇల్లు కట్టుకొని పెళ్ళి చేసికొన్న తీరున మహాశిల్పియైన వరమేశ్వరుడు శిల్ప చాతుర్యము కల నీ సహాయంతో విశ్వభవనాన్ని నిర్మించి, అందు నీతో విహరింప నెంచి వివాహ సంకల్పము గావించెను.

దివ్యం దుకూలం ధవలం దధానా
వేద్యా ఫణీన్ద్రోపమయా లసన్తీ।
ప్రపుల్ల రాజీవ విలోచనాత్వం
ప్రపంచ భర్తుర్న యనాన్యహార్షీః॥ 10

దివ్యమైన తెల్లని పట్టువస్త్రములు ధరించి, మహానాగమువలె దీర్ఘమగు జడనల్లుకొని వికసిత పద్మపత్రనేత్రవగు నిన్ను గాంచి హరుడు నేత్రపర్వముగా నెంచెను.

ప్రత్యఙ్ముబన్ధం జ్వలదుత్తమం తే
భుజఙ్గరాజోపమ వేణి-రూపమ్।
ఆత్మైక నిష్ఠస్య చ విశ్వభర్తు
రారాధయామాస విలోచనాని॥ 11

సర్వలక్షణ లక్షితావయవ సౌష్ఠవముగల నీ సౌందర్యము. సర్పరాజో పమ వేణిబంధము ఆత్మనిష్ఠుడైన వరమేశ్వరుని నేత్రములచే నారాధింపబడినవి.

ఆభూస్త్వమాద్యస్య మనోముదాయ
స చాపి తే ప్రీతిపదం బభూవ।
న కేవలం వాం సకలస్య చాసీద్
దామ్పత్య బన్ధస్య తదమ్ప! బీజమ్॥ 12

ఆదిదేవునకు నీవు ప్రేమాస్పదురాలవైతివి. ఆతనిని నీవును ప్రేమించితివి. మీ ఆదిదంపతుల దాంపత్యమే లోకమున దాంపత్యబంధమునకు మూలమైనది.

తవాతికాన్తా నయనాన్తవృత్తి
ర్వాసః పురారేశ్చ నవేన్దుహారీ

ఉభౌ వివాహోత్సవ పూర్వరఙ్గం
నిర్వర్తయామాసతు రాదిరామే॥ 13

నీ కడకంటి చూపుం విలాసము అత్యంత కమనీయము. పురారియగు ఈశ్వరుని హాసము బాలచంద్రునివలె మనోహరము. ఈ రెండును మీ వివాహోత్సవమునకు పూర్వరంగము నిర్వర్తించినవి.

దాతుం ప్రభుః సౌన్వయితుం సమర్థః
కర్తుంక్షమ స్తర్జయితుం చ శక్తః।
సంరక్షతాన్మాం తవ సర్వవన్ద్యే
కరస్తుషారాంశు భృతా గృహీతః॥ 14

సర్వేశ్వరుడు భక్తాభీష్టములను ఇచ్చుటకు వారిని సాంత్వనము చేయుటకు, కార్యములు సిద్ధింప చేయుటకు. భయము - భక్తి కలిగించుటకు సమర్థుడు. అట్టి సర్వేశ్వరునిచే గ్రహింపబడిన నీ హస్తము మమ్ములను రక్షించుగాక!

స్రష్టుం నశక్యా పరమే పరైస్త్వం
న చాన్యయా చిన్తయితుం నశక్యః।
త్వమేవశర్వస్య స ఏవతేఽమ్బ
దాంపత్యమేవం యువయోస్తు సత్యమ్॥ 15

ఓ పరమేశ్వరీ! నిన్ను తాకుటకు ఎవరికీ శక్యము కాదు. అందులకు పరమేశ్వరుడే సమర్థుడు. అట్లే పరమేశ్వరుడును నీచే తక్క- ఇతరములచే నచిన్త్యుడు కాన మీ దాంపత్యము నిత్యసత్యము.

నిజాద్వతం నేన్దుత ఇన్దుమన్య
ముత్పాద్యతే శంభురదా ద్వతంసమ్।
మూర్తామివాసౌ శుభగాత్రి! రాత్రిం
ప్రాప్య త్వదీయాం కంబరీం చకాసే॥ 16

పరమేశ్వరుడు తన భూషణమైన చంద్రఖండమునుండి మరియొక చంద్రఖండమును సృష్టించి నీకు అలంకారముగ నిచ్చెను. నీ కబరీభారము రాత్రివలె నుండగా ఆ చంద్రఖండము అందు భాసించెను.

బభూవిదాగేన్ద్రి గృహే యదా త్వం
స చేశ్వర స్తత్ర చకార వాసమ్।

విలోకమాన స్తవ దేవి! విద్యుత్
పాఞ్చాలికాయాం కమనీయ భావమ్॥ 17

ఓ పర్వతరాజపుత్రీ! నీవు నీ తండ్రిగారి ఇంటివద్దనుండగా వరమేశ్వరుడు విద్యుత్పాంచాలిక వంటి (అనగా మిక్కిలి ప్రకాశముగల మెఱుపుతో చేయబడిన ఆటబొమ్మవలె నున్న) నీ దేహ సౌందర్యాన్ని చూస్తూ, ఆరాధిస్తూ అక్కడే వాసం చేసేడు.

సిద్ధం న వాం సాధయితుం ప్రవృత్తో
యోగం ప్రదగ్ధో మదనస్య కల్పే।
'వశీ'తి కీర్తిం గిరిశస్య భర్తుం
తుభ్యం 'త్వపర్ణే'తి యశశ్చ కర్తుమ్॥ 18

శ్రీమాత! శివశక్తుల బంధము నిత్యసిద్ధము. దానిని సాధించుటకు యత్నించి మన్మథుడు భస్మీభూతుడయేడు. దానివల్ల పరమేశ్వరునకు 'వశీ' అనియు, నీకు 'అపర్ణ' అను కీర్తియు కలిగినవి.

ఘోరం తపశ్చేద్రచితం త్వయాఽపి
ప్రాగ్రూప భర్తుః సమనుగ్రహాయ।
విహాయ యత్నం క ఇహాఖిలాంబ
సమ్బద్ధమప్యర్థ ముపైతు జన్తుః॥ 19

క్రిందటి తనువునందైన భర్తను పొందుటకు నీవు ఘోరమైన తపము చేసి సాధించితివి. ఇంక సాధారణ జనులు యత్నము లేకుండ కార్యసాధనమెట్లు చేసి కొనగలరు?

జ్వలత్ కపర్దో దహనాఙ్క భాలః
కపాల మాలీ, కరికృత్తివాసాः।
భుజంగభూషో భసితాఙ్గరాగः
పుష్ణేమ వైరీ పరుషాట్టహాసः॥ 20

శ్మశానవాసీ పురుషస్త్రిశూలీ
జహార తేచేదనఘాఙ్గ చేతः।
దృష్టాన్తమర్థోఽయమవాపనైవ
ప్రీతిర్బహిः కారణమాశ్రితేతి॥ 21

సంస్కారములేని జ్వలించు జటాజూటము, నుదుట వెలుగు నగ్ని, మెడలో కపాలమాల, రక్తనిక్తమైన గజచర్మధారణము, పాము అలంకారములు, బూదిద అంగరాగము, మన్మథునితో వైరము, పరుషమగు అట్టహాసము, శ్మశాన మందు వాసము, భూతధారణము కల పరమేశ్వరుడు నీ మనస్సును హరించెను. ఈ విషయ పరిశీలన చేయగా ప్రేమ అంతరంగమందగునే కాని బాహ్యకారణ ముల వల్ల ఉద్భవించదనుటకు ఇదే ఉదాహరణము.

రూపంపురారే రభవా తదేతత్
సేయంచ చేష్టా సమయాన్తరేషు।
కాన్తం వపుః కాన్తదరాశ్చలీలా
స్త్వయా సమం బేలి తు మేషదత్తే। 22

పరమేశ్వరుడు కపాలధారణాది రూపము. శ్మశానవాసాది చేష్టలు కలవాడే కాని, ఓ దేవీ! నీతో విహరించుటకు మనోహర రూపము సుందర లీలలు కలిగి విహరించును. అతడు సర్వసమర్థుడు కదా!

ప్రహృష్టయక్షః సమవేతసిద్ధో
నృత్యద్గజేన్ద్రో వికసన్ముసీన్ద్రః।
భూయోఽపియోగో యువయోర్హిమాద్రౌ
బభారమాతర్మహ మద్వితీయమ్॥ 23

యక్షులు సంతోషించిరి. సిద్ధులు లోచనోత్సవముగ కనిరి. ప్రమథులు నాట్యము చేసిరి. మును లుల్లాసము చెందిరి. ఇట్లు మీ దంపతుల సమాగమమున ఆ హిమాద్రియందు అద్వితీయమగు ఉత్సవము జరిగింది.

మహేశ్వరస్త్వాం పరిణీయలేభే
యావాత్మజౌ ద్వావనమాజ్గి! ముఖ్యౌ।
ఏకస్తయోర్భ్రాన్తిమతి విశ్వమత్తుం
భూభృత్త టీరాశ్రయతే బతాన్యః॥ 24

పరమేశ్వరుడు నిన్ను వివాహమాడి చాలా ముఖ్యులగు ఇరువురు పుత్రు లను పొందెను. ఒకడు ఆహారముకొరకు విశ్వమంతా తిరుగుచున్నాడు. రెండవ వాడు గుహావాసియై యోగములో నున్నాడు.

సఙ్కీర్తయన్తో జగతాం జనన్యాః
కల్యాణవార్తాః కమనీయకీర్తేః।
ఇమాః ప్రమోదాయ సతాం భవన్తు
సన్దర్భశుద్ధా ఉపజాతయోనః॥ 25

కమనీయములై కల్యాణ వార్తలను కీర్తించు నీ ఉపజాతులు సందర్భ శుద్ధములగుటకు జగన్మాత సంతోషమున కగునుగాక!

ఇతి పంచమః స్తబకః
ఇతి ద్వితీయ శతకే ప్రథమ స్తబకః
ఇది రెండవ శతకమందలి ప్రథమ స్తబకము
కల్యాణ వార్తలు.

రెండవ స్తబకము

హర్తారః శశికీర్తేః కర్తారో నవభాసామ్।
భర్తారో మమసన్తు స్కన్దాంబా దరహాసాః॥ 1

శశికీర్తిని అపహరించునవి, విద్యుత్కాంతులను ప్రసరింపచేయునవి ఆయిన స్కన్దజనీహాసము మాకు పోషకము లగుగాక!

దిగ్వల్లీష్వతి శుభ్రం కుర్వన్తః కుసుమర్ధిమ్।
భూయాసుస్తవ భూత్యై మమన్మాతుః స్మితలేశాః॥ 2

దిగ్వల్లులందు పుష్ప సమృద్ధిని కలిగించుచున్న మా మాతయొక్క స్మితలేశములు మీ విభూతి కొఱకు అగుగాక! (అనగా మీ ఐశ్వర్యము పుటించుగాక!)

ఏకశ్చేత్ తవశక్తో బ్రహ్మాండస్య భవాయ।
భర్గప్రేయసి హాసః కిం స్తోత్రం తవభూయాః॥ 3

భర్గపురంధ్రీ! ఒక నీ హాసము జగమునే సృష్టించును. అట్టి హాసమహిమను ఎంతని తెలుపగలను?

ఉద్యానే వియదాభ్యే కాలి! త్వాం విహరన్తీమ్।
గోలైః కన్దుకకల్పై రల్పావాక్ కిముమాతి॥ 4

ఆకాశమనే ఉద్యానవనంలో సూర్య చంద్రాది గోళాలనే బంతులతో ఆడుచున్న నీ మహత్వాన్ని నా అల్పవాక్కు ఎట్లు తెలువగలదు?

ఖం క్రీడాభవనం తే కః కార్యాలయ ఏషః।
పృథ్వీయం బహులాన్నా మాతర్భోజనశాలా। 5

ఆకాశం నీ క్రీడావని. సూర్యుడు నీ కార్యాలయము. ఈ భూమి బహుళాన్నమగు భోజనశాల.

బుద్ధీనామసి ధాత్రీ సిద్ధీనామసి నేత్రీ।
వీర్యాణామసి పేటీ కార్యాణామసి ధాటీ॥ 6

నీవు శాస్త్రబోధాది బుద్ధులకు ధాత్రివి. సకల సిద్ధులకు సంపాదకురాలవు. పరాక్రమములకు పేటికవు. కర్మలకు అభ్యాసశక్తివి. (అనగా శత్రువును దుర్బలునిగా చేయుదానవని అర్థము.)

(ధాటీ పదమునకు - అభ్యాసాదనము అర్థమని హేమచంద్రుడు చెప్పెను.)

విద్యానామసి భావో హృద్యానామసి హావః।
దేవానామసి లీలా దైత్యానామసి హేలా॥ 7

విద్యలకు తాత్పర్య మీవే. హృద్యములకు హావము నీవే. దేవతలకు లీలగను, దానవులకు హేలగను (అవజ్ఞ) నుందువు.

గన్ధ్యానామసి చేష్టా స్థాణూనామసి నిష్ఠా।
లోకానామసి మూలం లోకాదేరసి జాలమ్। 8

గతిమంతులలో నీవు చేష్టవు. అచలములలో నీవు నిష్ఠవు. లోకాలకు నీవే మూలము. లోకజన్మమునకు మాయాకారణమైతివి.

దేవి వ్యాపకతేజఃశక్తిస్తత్త్వ విచారే।
అత్యన్తం సుకుమారీ నారీ మూర్తి విచారే॥ 9

సత్యవిచారమున నీవు వ్యాపకతేజోరూపవు. తత్త్వవిచారమున శక్తివి. మూర్తి విచారమున సుకుమార నారివి.

క్వజ్యోతిర్మహతోఽస్మాదాకాశాదపి భూయాः।
తత్సర్వం వినయన్తీ తన్వఙ్గీ క్వనునారీ॥ 10

పెద్దదైన ఆకాశముకంటె పెద్దదగు ఆ దివ్యమగు ఉమాజ్యోతి ఎక్కడ? జగత్కళ్యాణ్ని జరుపు తన్వంగియైన వనిత ఎక్కడ? (ఆశ్చర్యము కదా!)

దేవేన్ద్రాయ విభుత్వం సూర్యాయోష్ణ సహస్రమ్।
ఊష్మాణాం దహనాయ జ్యోత్స్నామోషధిరాజే। 11

వాతాయామిత వీర్యం విస్తారం గగనాయ।
సాన్ద్రత్వం వసుధాయై తోయాయద్రవ భావమ్। 12

మహాభాగ్యమపారం కోటిభ్యో విబుధానామ్
చిత్రాః కాశ్చన సిద్ధీర్లక్ష్యేభ్యోమనుజానామ్। 13

స్థాణుభ్యో ధృతశక్తిం గన్తృభ్యో గతశక్తిమ్।
కస్మాచ్చిన్నిజకోశా దేకాదేవి దదానా॥ 14

ఇంద్రునకు విభుత్వము, సూర్యునకు ఉష్ణతేజము. ఆకాశమునకు విస్తారత్వము, చంద్రునకు వెన్నెలను, వాయువునకు మహాబలమును, భూమికి సాంద్రత్వమును, నీటికి ద్రవభావమును. దేవతలకు మహాభాగ్యము, మానవులకు చిత్రవిచిత్ర శక్తులు, అచల వస్తువులకు ధృతిని, చరశక్తులకు గమన సామర్థ్యము తనలోని ఏ కోశమునుండో ఆ మహాదేవి కలిగించుచున్నది.

ఆశ్చర్యం విదధానా సర్వం వస్తు దధనా।
హన్తత్వం మమ మాతః కాచిత్ కోమలగాత్రీ॥ 15

సర్వ జగమును ధరించుచు ఆశ్చర్యమును కలిగించుచున్న ఆ వ్యక్తి మా తల్లి కోమలగాత్రి. ఆహా!

శ్రోణీభారనతాయాం కస్యాం చిత్తనుగాత్రమ్।
ఈదృశా యది శక్తిః కా వేతో ననుమాయా॥ 16

నితంబభారాలసయైన వనిత కింతటి శక్తియా? ఇదేదో మహామాయవలె నున్నది.

రూపం తే తనుగాత్రం వాణీతే మృదునాదా।
చాపం తే మధురేక్షుః పాణిస్తే సుకుమారః॥ 17

నీ రూపము తనుగాత్రము. (సౌందర్య సంపదచే సుకుమార గాత్రమని భావము.)

నీ మాట మృదునాదము; నీ ధనువు తీయని చెఱకు నీ చేతులు సుకుమారములు.

లోలే! లోచనయుగ్మే భీరుత్వం ప్రకటంతే!
బ్రహ్మాండం త్వదధీనం శ్రద్ధత్తా మిహకోవా॥ 18

చలించు నీ నేత్రములు భీరుత్వాన్ని తెలుపుతున్నాయి. ఈ బ్రహ్మాండము నీ యధీనము. ఎలా నమ్మాలి?

భ్రూభఙ్గం కురుషేచేన్మృగ్దే! గౌరి! ముఖాబ్జే!
భూతాన్యప్యయి బిభ్యత్యే జేరన్నపి తారాః। 19

కోపముచేత నీ కనుబొమలు ముడివడ్డైన వృథివ్యాది భూతములన్నియు భయపడును ('భీషాస్మా ద్వాతః పవతే, భీషోదేతి సూర్యః - బ్రహ్మము భయము వలన వాయువు వీచును సూర్యుడుదయించును' అని శ్రుతి) చుక్కలు రాలును.

శుద్ధాన్తేశ్వరి! శమ్భోరిచ్ఛాచేత్తవ కాఽపి।
మోరోఽగ్నిస్తృణ గర్భాద్ మోరాగ్నేరపి శైత్యమ్। 20

ఓ త్రిపురాంతకనారీ! నీకు ఇచ్ఛ కలిగిన గడ్డిపరకనుండి అగ్ని పుట్టును. అగ్నినుండి చల్లదనము వ్యాపించును. ('అగ్నేరాపః' అను శ్రుతి ప్రసిద్ధమగు తత్త్వము చెప్పబడినది.)

బ్రహ్మం విశ్వమపారం భారస్తేదయితస్య।
కర్తుం కార్యమశేషం శ్రీమాతస్తవభారః॥ 21

జగమును చూచుట నీ భర్త చేయుపని. సమస్త కార్యములు జరిపించుట నీ పని.

సాక్షి కేవల మీశః కర్తుం భర్తుమతాహో।
హర్తుంవాఽఖిలమమ్బ! త్వం సాక్షాద్ ధృతదీక్షా॥ 22

నీ భర్త పరమేశ్వరుడు కేవలం సాక్షి. నీవు జగములను సృష్టించుట, భరించుట, ఉపసంహరించుట చేయుదువు.

కారఙ్కారముమేయద్ బ్రహ్మాండాని నిహంసి।
తన్మన్యే సురమాన్యే బాలైవామ్బ సదాత్వమ్॥ 23

గోళము నాకాశమున సృష్టింతువు. మరల సమయింతువు. ఇది పిల్లల పిచ్చికలగూడుల ఆటవలె నున్నది. కాననే నిన్ను "బాలా" అని అందురు.

లీలోజ్జీవితకామే! రామే! శఙ్కరసక్తే!
త్వత్పాదార్చనసక్తం భక్తం మాం కురుశక్తమ్॥ 24

నీ విలాసచే శంకరనేత్ర దగ్ధుడైన మదనుడు పునరుజ్జీవుతు డయ్యెను. నీ పాదములందు సక్తుడైన ఈ భక్తుని శక్తివంతునిగ చేయుము.

ఏతాః పావనగన్ధాः నర్వేశప్రమదేతే!
హైరంబ్యో మదలేఖాः సన్తోషాయ భవన్తు॥ 25

గణపతి రచించిన ఈ పావన గంధము కల ఈ మదలేఖా వృత్తములు నీ సంతోషమున కగునుగాక!

ఇతి షష్ఠः స్తబకः
ఇది ఆరవ స్తబకము
దేవీ వైభవము.

మూడవ స్తబకము

వాణీసరోరుహ దృశో హయరాజ హంసో
వక్త్రారవిన్ద నిలయావ్ బహిరంగలాయాः।
ఆలాపకాలదరహాస ఇహస్థితానామ్
క్షేమం కరోతు సుతరాం హరసున్దరీయः। 1

హరసుందరి ఆలపించేటవ్వడైన మందహాసము వాణీవాహనరాజమ్ముగ నున్నది. ఆది ఇచ్చటివారల క్షేమమున కగుగాక! (హాసమందు రాజహంస ఆరోపము.)

నాదోఽసి, వాగసి, విభాసి చిదస్యఖణ్డా
ఖండీభవన్త్యపి చిదస్యఖిలేన్ద్రికా నై
తత్తాదృశీం నిఖిలశక్తి సమష్టిమీశే
త్వామన్తరిక్ష పరిక్లుప్తతనుం నమామి॥ 2

జగదీశకాన్తా! నీవు నాదరూపమువు. వాగ్రూపవు. జ్యోతిస్స్వరూపవు. అఖండ చిత్స్వస్వరూపిణివి. ఉపాధివశమున ఖండ చిద్రూపవు. అట్టి సకలశక్తి స్వరూపవును, అంతరిక్ష పరిక్లుప్త తనువుగల దానవునగు నిన్ను నమస్కరించుచున్నాను.

విశ్వప్రసిద్ధవిభవాస్త్రిమ విష్టపేషు
యాః శక్తయః ప్రవిలసన్తిపరః సహస్రాః।
తాసాం సమష్టి రతిచిత్రనిదాన దృష్టిః
సృష్టి-స్థితి-ప్రళయకృద్ భువనేశ్వరి! త్వమ్। 3

ముల్లోకములందు ప్రసిద్ధి చెందిన ఎన్ని శక్తులు ఉన్నవో వాని అన్నింటి సమష్టి రూపమే నీవు. సృష్టి - స్థితి - లయాలు జరిపే భువనేశ్వరివి నీవు.

జానేనయత్తవ జగజ్జనయిత్రి! రూపం
సఙ్కల్ప్యతే కిమపి తన్మనసో బలేన!
సఙ్కల్పితస్య వపుషః శ్రితలోకహన్త్రి!
విన్యస్యతే తవవచోతిగదామనామ॥ 4

ఓ దేవి! వాస్తవంగా నీ రూపం ఎలా ఉంటుందో మాకు తెలియదు. మా మనోబలంచేత రూపం కల్పించుకున్నాము. నీ నామ ప్రభావము వాడామగో చరము. అట్టి ఉమ మొదలగు నామములు. ఆ రూపాలను కల్పిస్తున్నాను.

కామం వదన్తు వనితా మితిహాస దక్షాః
త్వాం సర్వలోకజనయిత్రి! సదేహబన్ధామ్।
సత్యం చ తద్భవతు సా తవకాఒపిలీలా
దివ్యం రజస్తు తవ వాస్తవికం శరీరమ్॥ 5

ఇతిహాసవిదులు నీ రూపము వనితావృత్తిగ నున్నదని చెప్పుదురు నీకు దేహము కలదందురు. అది వాస్తవమే కావచ్చును. నిజముగ దివ్యరజమే నీ వాస్తవ రూపము.

భూజన్మపాంసుభిరగర్హిత శుద్ధరూపా
యాకాఒపి పాంశుపటలీ విపులేఒన్తరిక్షే।

సా తే తనుః సుమహతీవరదే! సుసూక్ష్మా
తామేవ దేవసరణిం కథయన్తి ధీరా। 6

భూపరాగంలో పాంశులము కాని దివ్యరజము శుద్ధమైనది. అంతరిక్షమున కలదు. అదే నీ సూక్ష్మతనువు. దీనినే దేవయానమార్గమని అందురు.

యాదేవీ! దేవసరణిర్భవమగ్న దుర్గా
వైరోచనీతికథితా తపసా జ్వలన్తీ!
రాజీవబన్ధుమహసా విహితాఙ్గరాగా
సా తే తనుర్భవతి సర్వసుపర్వవర్ద్యే॥ 7

సంహర మగ్నులను తరింపవేసే ఓ దుర్గా! ఏది విద్యుద్గమ్యమగు దేవ యాన మార్గమో అదే వైరోచనీదేవి (అనగా ప్రకాశించగల సవిత్ర సంబంధ మైనది.) అదే తపముచే జ్వలించు సౌరతేజమనే అంగరాగము. అట్టి తనువు నీ నిజరూపము.

ప్రాణాస్తవాత్ర హృదయంచ విరాజతేఽత్ర
నేత్రాణి చాత్రశతశః శ్రవణానిచాత్ర
ఘ్రాణానిచాత్ర రసనాని తథాత్వచశ్చ
వాచోఽత్రదేవి! చరణానిచపాణయోత్ర। 8

నీకు అనేక ప్రాణములు, నేత్రములు, త్వక్కులు, శ్రవణములు, ఘ్రాణములు, రసనలు, వాక్కులు, పాదములు, చేతులు కలవు. హృదయము కలదు. అనగా నీ హృదయంలో (ఇది ఏకవచనము. మిగిలినవి బహువచనాలు) విశ్వమానవుల ప్రాణాదులు ఉన్నవి. అన్నీ ఈ రజమందు భాసించుచున్నవి. నీ శరీరములో సర్వమూ ఉన్నదని భావము.

సర్వత్రపశ్యసి, శ్రుణోషిచ సర్వతోఽమ్బ
సర్వత్ర భాదసి, విజిఘ్రసి సర్వతోఽపి।
సర్వత్రచ స్పృశసి మాతరభిన్నకాలే
కః శక్నుయాన్నిగదితుం తవదేవి! భాగ్యమ్॥ 9

ఏకకాలంలో నీవంతటను చూడగలవు. వినగలవు. తినగలవు. వాసన చూడగలవు. స్పృశించగలవు. అట్టి నీ మహాభాగ్యాన్ని ఎవడు వర్ణింపగలడు?

సర్వత్ర నన్దసి విముఞ్చసి సర్వతోఽంబ!
సర్వత్ర సంసరసి గర్జసి సర్వతోఽపి

సర్వత్ర దేవి! కురుషే తవ కర్మజాల
వైచిత్రమీశ్వరి! నిరూపయితుం క్షమః కః। 10

ఏకకాలంలో అంతట సంతోషింతువు. విసర్జింపగలవు. అంతట తిరుగ గలవు, గర్జింపగలవు. నీ కార్యజాలము నంతటను చేతువు. నీ విచిత్రవైభవాన్ని ఎవరు వర్ణింపగలరు?

విశ్వాంబికే త్వయి రుచాం పతయః కియన్తో
నానావిధాబ్ధికలితా ఋతయః కియత్యః।
బిమ్బాని శీతమహసాం లసతాం కియన్తి
నైతచ్చవేద యదికో విబుధో బహుజ్ఞః। 11

ఆన్ని తెలిసిన పండితుడు కూడ నీ ఆకాశతనువులో ఎందరు సూర్యులు, చంద్రు లెందరు, నక్షత్రము లెన్ని, భూతము లెన్ని చెప్పజాలడు. ఆ నీ వైభవము ఎవరు వర్ణింపగలరు?

సప్తమాతృకా తత్త్వము వివరింపబడుతూంది.

అవ్యక్త శబ్దకలయాఖిల మన్తరిక్షమ్
త్వం వ్యాప్య దేవి! సకలాగమ సంప్రణీతే!।
నాదోఽస్యుపాధివశతోఽథ వదాంసి చాసి
బ్రాహ్మీం వదన్తి కవయోఽముక వైభవాం త్వామ్॥ 12

అంతరిక్షంలో నీవు అవ్యక్తశబ్ద కళగా ఉన్నావు. అనగా నాదరూపంగా ఉన్నావు. ఉపాధి నాశ్రయించి వాక్కుగాకూడ నున్నావు. ఈ నీ వైభవాన్ని 'బ్రాహ్మీ' అని కవులు నుతిస్తున్నారు.

నానావిధైర్భువనజాల సవిత్రి! రూపై
ర్వ్యాప్యైక నిష్కలగభీర మహాస్తరంగైః।
వ్యక్తం విచిత్రయసి సర్వమఖర్వశక్తే!
సా వైష్ణవీ తవకలా కథితా మునీంద్రైః। 13

గంభీర శక్తితో జగజ్జాలాన్ని నడుపు ఓ మాతా! అంతటా వ్యాపించి ఉన్న నీ మహాస్తరంగాలచే చక్షుర్గోచరమయ్యే నానారూపాలను కల్పిస్తున్నావు. ఆ నీ మహాశక్తికే వైష్ణవీ అని కవుల వ్యవహారము.

వ్యక్తిత్వమంబ! హృదయే హృదయే దధాసి
వీన ప్రభిన్న ఇవ బద్ధ ఇవాన్తరాత్మా।
సేయం కలా భువననాటక సూత్రభర్త్రీ!
మహేశ్వరీ తి కథితా తవ చిద్విభూతిః॥ 14

ఓ భువననాటకసూత్రభర్త్రీ! నేను,నాది అనే భావము మానవులకు కలుగుతుంది. ఆ వ్యక్తిత్వ భావంచేత మానవుడు ఆత్మకన్న తాను భిన్నుడనిని,సంసార బంధంతో ఉన్నానని అనుకుంటాడు. ఇదే జగన్నాటక మూలసూత్రము. అలాంటి భేదభావాన్ని కలిగించే నీ శక్తికే మాహేశ్వరి అని పేరు.

ఆహారశుద్ధివశతః పరిశుద్ధ సత్వే
నిత్యస్థిరస్మృతిదరే వికసత్సరోజే।
ప్రాదుర్భవస్యమలతత్త్వ విభాసికా యా
సాత్వంస్మృతా గురుగుహస్య సవిత్రి! శక్తిః॥ 15

ఓ సవిత్రీ! ఆహారశుద్ధివలన సత్వశుద్ధినందిన నిత్యాత్మస్మృతి కలుగుతుంది. అట్టి స్మృతికంల హృదయసరోజంలో నీవు ప్రాదుర్భవించి విమలతత్త్వాన్ని విశదీకరిస్తావు. ఆ నీ శక్తినే కౌమారీశక్తి అని అంటారు.

హవ్యం యయా దివిషదో మధురం లభన్తే
కవ్యం యయా రుచికరం పితరో భజన్తే।
అశ్నాతి చాన్నమఖిలోఽపి జనోయయైవ
సాతే వరాహవదనేతి కలామ్బ! గీతా॥ 16

ఓ మాతా! ఏ శక్తిచేత దేవతలు హవ్యమును, పితృదేవతలు కవ్యమును, మానవులు అన్నమును భుజిస్తారో ఆ శక్తికే వారాహీ అని పేరు.

దుష్టాన్ నిహంసి జగతామవనాయ సాక్షా
దన్యైశ్చహతయసి తప్తబలైర్మహద్భిః।
దంభో విచేష్టిత పరీక్ష్య బలాబలాభ్యాం
శక్తిర్న్యగాది తవదేవి! విభూతిరేషా॥ 17

ఓ దేవీ! ఏ శక్తిచేత దుష్టసంహారము, శిష్టరక్షణ చేస్తున్నావో, పరీక్షించి బలవంతులచే చేయిస్తున్నావో ఆ నీ శక్తికే ఇంద్రాణి అని పేరు.

సంకల్పర క్తకణపానవివృద్ధశక్త్యా
జాగ్రత్సమాధికలయేశ్వరి! తే విభూత్యా।
మూలాగ్ని చణ్డ శశిముణ్డ తనుత్రభేత్ర్యా
చాముణ్డయా తనుషదేవి! నకింకృతస్యాత్॥ 18

ఓ దేవీ! మానవుల కులకుండాగ్నియే చండుడు. శిరస్సునందగు శశియే ముండుడు వీని ఆవరణ భేదనమే వారిపురిని సంహరించుట. మూలాధారగ్రంథి భేదముచే శిరసున చంద్రకళ అమృతస్రవము కలిగించును. ఆది చండముండ విమాదనకర్మ అని రహస్యార్థము. గ్రంథిభేదనమునకు సంకల్పములే విఘ్నములు. కాన, సంకల్పములనే రక్తబీజుని సమాధికళచే సంహరించి చండముండ తనువులను భేదించు నీ శక్తియే చాముండేశ్వరీశక్తి దేహమున నీ శక్తికి అసాధ్యమగు పని లేదు.

త్వం లోకరాజ్ఞి! పరమాత్మని 'మూలమాయా'
శక్రే సమస్త సురభర్తరి 'జాలమాయా'
ఛాయేశ్వరాన్తర పుమాత్మని 'యోగమాయా'
సంసారసక్త హృదయేష్వసి 'పాశమాయా'॥ 19

ఓ ఉమా! పరమాత్మయందు నీవు మూలమాయగా నున్నావు. ఇంద్రుని యందు జాలమాయగ నున్నావు. సవితయందు యోగమాయగ నున్నావు. మానవులందు పాశమాయగ నున్నావు.

త్వం భూతభర్తరి భవస్యనుభూతి నిద్రా
సోమస్యపాతరి బిడౌజసి మోదనిద్రా।
సప్తాశ్వబిమ్బ పురుషాత్మని యోగనిద్రా
సంసారమగ్న హృదయేష్వసి మోహనిద్రా॥ 20

ఓ దుర్గా! నీవు ఈశ్వరునందు (పరమాత్మ) అనుభూతి నిద్రగను, సోమపాన తృప్తుడగు ఇంద్రునియందు మోదనిద్రగను (ఆనంద నిద్ర) సూర్య మండలవాసి యందు యోగనిద్రగను, సంసారులందు మోహనిద్రగను ఉన్నావు.

విష్ణుశ్చకార మధుకైటభ నాశనం య
న్ముక్తః సహస్రదలసంభవ సంస్తుతా సా।

కాలీఘనాఞ్జన నిభప్రభదేహశాలి
న్యుగ్రా తవామ్బ భువనేశ్వరి! కోఽపి భాగః। 21
స వ్రశతిలోని దేవీ ప్రథమరూప స్థితి.

బ్రహ్మ నుతించగా యోగనిద్రా ముక్తుడై కేశవుడు మధుకైటభు లను దానవులను సంహరించేడు. బ్రహ్మచే నుతింపబడిన నీలిమేఘశ్యామయగు కాళీదేవి నీ విభూతులలో నొకటి.

విద్యుత్ప్రభామయ మదృష్యతమం ద్విషద్భి
శ్చణ్డప్రచణ్డ మఖిలక్షయకార్యశక్తమ్।
యత్తే సవిత్రి! మహిషస్యవధేస్వరూపమ్
తచ్చిన్తనాదిహ నరస్య న పాపభీతిః॥ 22
(మహిషాసురమర్దినీస్తవము)

ఓ సావిత్రీదేవీ! అతిభీకరము. విద్యుత్ప్రభామయము, మహాశక్తియుతము అగు దుర్ధర్షమైన ఆ మహిషాసుర సంహారము గావించిన నీ రూపాన్ని చింతన చేసిన నరునకు పాపభీతి ఉండదు.

శుమ్భం నిశుమ్భమపియా జగదేకవీరౌ
శూలాగ్రశాన్తమహసౌ మహతీ చకార।
సా కౌశికీ భవతి కాశయశాః కృశోద
ర్యాత్మాజ్గజా తవ మహేశ్వరి! కశ్చిదంశః॥ 23

ఓ మహేశ్వరీ! జగదేకవీరులైన శుంభనిశుంభులను సంహరించి నిర్మల కీర్తినందిన కౌశికీశక్తి నీ దేహమునుండి ఆవిర్భవించిన ఒకానొక చిదంశయే కదా!

మాయే! శివే! శ్రితవిపద్వినివారయిత్రి! మాతః
పశ్యప్రసాదభరశీతలయా దృశామామ్।
ఏషోఽహ మాత్మజ కలత్ర సుహృత్సమేతో
దేవి! త్వదీయ చరణం శరణం గతోఽస్మి॥ 24

నేను మిత్రులు, పుత్రులు, భార్య, భక్తులు - వీరందరితోటి నీ పాదాలను శరణువేడియున్నాను. మాయే! శివే! ఆశ్రితరక్షకీ! మాతా! అనుగ్రహంతో నిండిన చూపులో మమ్ములను రక్షింపుము.

ధిన్వన్తు కోమలపదాः శివవల్లభాయాः
చేతో వసన్తతిలకాः కవికుఞ్జరస్య।
ఆనన్దయన్తుచ పదాశ్రితసాధు సంఙ్ఘమ్
కష్టం విధూయ సకలంచ విధాయ చేష్టమ్॥ 25

కోమల వదములుగల ఈ కవికుంజరుని వసంతతిలకావృత్తాలు పార్వతీ చేతమును సంతోషింపచేయుగాత! ఆమె పాదాల నాశ్రయించిన సజ్జనుల కష్టాలను తొలగించి వాటికి ఆనందాన్ని సమకూర్చును గాక!

ఇతి సప్తమः స్తబకः
ఇది ఏడవ స్తబకము
దేవీ విభూతిమూర్తుల పరిచయము.

నా లు గ వ స్త బ క ము

తమసా మభితోహన్తా చండికాహాసవాసరः।
సతాం హృదయ రాజీవ వికాసాయ ప్రకల్పతామ్॥ 1

చండికా హాసకాన్తి అంతటా తమను (అజ్ఞానము లేక అంధకారము) తొలగించుగాక! సజ్జనుల హృదయ రాజీవవికాస కగునుగాక!

యా నిద్రా సర్వభూతానాం యోగనిద్రా రమాపతేः।
ఈడ్యతాం సా మహాకాలీ మహాకాలసఖీ సఖే॥ 2

జనులకు ఏది విస్మృతిరూప నిద్రయో అదియే విష్ణువునకు యోగనిద్ర. ఓ సజ్జనుడా! నీవు జగన్మాత కాళిని నుతింపుము. నీకు రక్ష జరుగును.

విరించినాస్తుతే! మాతः! కాలిత్వం చేన్నముఞ్చసి।
మధుకైటభ సంహారం కరోతు కథమచ్యుతः॥ 3

ఓ దేవీ! బ్రహ్మ నుతింపగా నీవు విష్ణువును నిద్రనుండి మేల్కొనట్లు చేసితివి. అట్లు నీవు చేయకున్న విష్ణువు మధుకైటభుల సంహారము చేయలేడుకదా!

వాసవः కాళసీకాశ యశోఽజ్కృతదిఙ్ముఖः।
మహోగ్ర విక్రమాద్ యస్మా దాసీదాశౌ పరాఙ్ముఖः॥ 4

తెల్లువాపువలె నిర్మలకీర్తికల మహావిక్రమశాలి ఇంద్రుడు యుద్ధంలో మహోగ్రపరాక్రమం కల మహిషాసురునకు ఓడి పరాఙ్ముఖుడయేడు.

యత్ప్రతాపేన సన్తప్తో మన్యేబాడబరూపభృత్।
భగవాననలోఽద్యాపి సిన్ధువాసం నముఞ్చతి॥ 5

మహిషుని ప్రతాపము చేత ఓడి ఓర్వలేక అగ్నిదేవుడు సముద్రంలో ఇప్పటికిని దాగి బడబాగ్ని రూపంలో ఉన్నాడు.

కుర్వాణో భూతకదనం యస్మిన్విస్మిత చేతసః।
ఏష ఏవాన్తకోనాఽహ మిత్యాదన్తకస్య ధీః॥ 6

ఆభూతయుద్ధము చేయుచున్న మహిషుని చూచి, "వీడే యముడు, నేను కాదు!" అను భావము యమునకు కలిగింది.

రణే యేనా తిరస్కృత్య త్యక్తో రాక్షస ఇత్యతః।
చిరాయ హరిదీశేషు కోణేశః ప్రాప్తవాన్ యశః॥ 7

యుద్ధంలో రాక్షసుడు అనే అభిమానంతో బాధించక (ఆ మహిషాసురుడు) కోణేశుని విడిచినాడు. ఆలా కీర్తి నైజుతి సంపాదించేడు.

యన్నియన్తుమశక్తస్య కుర్వాణ మసతీః క్రియాః।
నియన్తు రసతామాసీ త్పాశినో మలినం యశః॥ 8

దుష్టులను శిక్షించు వరుణుడు ఎన్నోఉపాయములతో ఎదిరించి మహిషుని ఆదుపు చేయలేక ఓడెనో అట్టి విక్రమశాలి మహిషుడు.

బాహువీర్యపరాభూతో యస్య ప్రాయేణ మారుతః।
బభూవ క్షణదా న్తేషు రతా న్త పరిచారికః॥ 9

మహిషాసురుని బాహుబలమునకు ఓర్వలేక ఓడి వాయువు రాత్రులందు మహిషునకు రతా న్తపరిచారకుడై సేవ చేయుచున్నాడు.

నిధీన్యానజితో హిత్వా రాజరాజః పలాయతః।
స్పష్టం బభాణ మాధుర్యం ప్రాణానామఖిలాదపి॥ 10

కుబేరుడు మహిషునకోడి నవనిధులను వీడి పారిపోయాడు. ధనముకన్న ప్రాణము మిన్న అని ఋజువు చేసెను.

యస్మిన్నుత్తరపూర్వస్యా దిశ ఏకాదశాధిపాః।
కుణ్ఠాబభూవు రాత్మీయ కణ్ఠోపమిత కీర్తయః॥ 11

ఏకాదశరుద్రులు కుంఠితపరాక్రములై తమ కీర్తికి తమ కంఠములే దీటుగా మిగిలిరి. (ఏకాదశరుద్రుల కీర్తి తెల్లదనమును వీడి నీలిమ నాశ్రయించినదని భావము.)

నిజశుద్ధాన్త కాన్తానా మాననై రేవ నిర్జితమ్।
లలజ్జేయః పునర్జిత్వా శూరమానీ సుధాకరమ్॥ 12

చంద్రుని జయించిన మహిషుడు తన శుద్ధాంతకాంతల ముఖాలవద్ద ఓడిన వానిని జయించినందుకు సిగ్గుపడెను.

బాలస్యేవక్రీడనకై ఃప్రపీరై ర్యస్య భేలతః।
లీలా కన్దుక దీరాసీద్దేవే దీధితిమాలినీ॥ 13

మహావీరులతో యుద్ధము చేయుచున్న మహిషునకు సూర్యగోళము బంతి వలె భాసించింది.

త్రియామాచరశుద్ధాన్త భ్రూవిలాస నివారణమ్।
విష్ణోః సుదర్శనం చక్రం యస్యనాపశ్యదన్తరమ్॥ 14

అసురస్త్రీల సౌభాగ్యమును తొలగించు విష్ణుచక్రము మహిషాసురుని చేర లేక పోయింది.

మహిషం తం మహావీర్యం యా సర్వసురదేహజా।
అవధీద్దానవం తస్యై చణ్డికాయై నమోనమః॥ 15

అటువంటి పరాక్రమం గల మహిషాసురుని సర్వసురదేహసంజాతయైన చండిక సంహరించింది. ఆ మహాశక్తికి నమస్కారము.

ముఖం తవాసేచనకం ద్యాయం ద్యాయం నిరన్తరమ్।
మృగేన్ద్రివాహే కాలేన మృడస్త్వన్ముఖతాం గతః॥ 16

అత్యంత సుందరమగు నీ ముఖమును చూచుచు శివుడు నీ ముఖరూపము నందెను కాన నా శివునకు సగభాగము చండీముఖము.

కార్తికిచన్ద్రివదనా కాలిన్దీపిచిదోర్లతా।
అరుణామ్భోజ చరణా జయతి త్రిరుచిః శివా॥ 17

కా ర్తికచంద్రవదన, కాంచీపీచిదోర్లత, అరుణాంభోజచరణ అగు రక్త - కృష్ణ - సితకాన్తులచే నొప్పు జగన్మాత సర్వోత్కృష్టమగుచున్నది. ఇచ్చట శ్వేత - కృష్ణ - రక్త ప్రభల గలవనుటవలన శివకాంత త్రిరుచి అయినది.

లోహిత (ఎఱ్ఱని) శుక్ల (తెల్లని) కృష్ణ (నల్లని) యను త్రివర్ణము—

"అజామేకాం లోహిత - శుక్ల - కృష్ణామ్" అను శ్రుతిచేత ప్రతిపాదించ బడిన బ్రహ్మస్వరూపిణి అని తెలుపబడుచున్నది.

యత్ తే కచభరః కాలో యద్బాహుర్లోకరక్షకః।
యుక్తం ద్వయం శివే మధ్యస్త్వసన్నాకో ననాకరాట్॥ 18

నీ కచభరము - కాలము (నల్లనిది దుష్టశిక్షకము), నీ బాహువు - లోక రక్షకము. రౌద్రత - సౌమ్యత రెండును యుక్తమే. నీ నడుమ సన్నాకము.

స్వదేహాదేవ యా దేవీ ప్రదీపాదివ దీపికా।
ఆవిర్బభూవ దేవానాం స్తువతాం హర్తుమాపదః॥ 19

దీపం నుండి దీపము వెలుగునట్లు ఓ దేవీ! నీవు స్తోత్రం చేస్తున్న దేవతల ఆపదలను తొలగించుటకు నీ దేహము నుండి నీ వావిర్భవించేవు.

ధైర్య, చాతుర్య, గాంభీర్య, వీర్య సౌన్దర్యశాలినీమ్।
రత్నం నితమ్బినీజాతౌ మేనిరే యాం సురాసురాః॥ 20

ధైర్యము, చాతుర్యము, గాంభీర్యము, బలము, సౌందర్యము కల నిన్ను చూచి దేవదానవులు స్త్రీ రత్నమని భావించేరు.

యదీయహుఙ్కృత్యనలే ధూమ్రాక్షోఽభవదాహుతిః।
సమాప్తిం భీషణం యావన్నైవావాపవికత్థనమ్॥ 21

ఏ దేవి హుంకారము ధూమ్రాక్షుని నశింపచేసినదో, ఏ దేవి భీషణ శత్రు నాశము పూర్తియగునటుల ఆత్మ శ్లాఘను తగ్గించలేదో ఆ దేవికి నమస్కారము.

చాముణ్డాశివదూత్యోయత్కృతే దారుణ విక్రమే।
భక్షయామాసతుర్మూర్తి కీర్తిభిః సహరక్షసామ్॥ 22

నీ అంశలగు చాముండియు, శివదూతియు రాక్షసుల కీర్తులతో కూడ దారుణ రణరంగమున వారి మూర్తులను భక్షించెను.

యస్యాః భూలే జగామాస్తం యశః శుభ్ర-నిశుభ్రయోః।
నమామి విమలశ్లోకాం కౌశికీం నామతామమామ్। 23

ఏ జగన్మాతయొక్క భూలాగ్రమున శుంభ నిశుంభుల కీర్తియు, మూర్తులును నామావశిష్టములైనవో ఆ విమల చరితయగు కౌశికి అను నీ అంబ విశేషమును నమస్కరింతును.

యశోదాగర్భ జననాద్ యశోదాం గోకులస్య తామ్।
వన్దే భగవతీం నన్దాం విన్ధ్యాచల నివాసినీమ్। 24

యశోదా గర్భమునచే గోకులానికి కీర్తి కలిగించినట్టి విన్ధ్యవాసినియైన నందాభగవతికి నమస్కారము.

ఆమ్బికాముపతిష్ఠన్తాం ఏతాశ్చణ్డీమనుష్టుభః।
ప్రసన్నాః సాధ్వలఙ్కారాః సిద్ధపద్మేక్షణా ఇవ। 25

ప్రసన్నములు, సాధ్వలంకార సహితములు, సుందరులవంటి ఈ అనుష్టుప్ వృత్తాలు అంబికయైన చండిని సేవించును గాక!

ఇతి శ్రీ మహర్షి రమణభగవత్పాదాన్తేవాసినో వాసిష్ఠస్య
నారసింహసూనోః గణపతిమునేః కృతావుమాసహస్రే
అష్టమః స్తబకః సమాప్తః
సమాప్తంచ ద్వితీయం శతకమ్.
సర్వతన్త్ర స్వతన్త్ర ఆయం సోమయాజుల
నరసింహశర్మ రచించిన సరళభావ వివరణము
సమాప్తము.
సప్తశతీస్తోత్రమైన దేవీవిక్రమాది వైభవము

మూడవ శతకము - మొదటి స్తబకము

శారదవలక్షపక్షిణదా వైమల్యశిక్షకోఽస్మాకమ్।
జాగర్తురక్షణాయ స్థాణుపురస్త్రీ ముఖవికాసః॥ 1

శరత్కాల వెన్నెల రాత్రులయందు నైర్మల్యాన్ని బోధించు గురువగు స్థాయిని రాణియొక్క ముఖవికాసము జగద్రక్షణకగుగాక!

వ్యాభ్యానం హర్షస్య ప్రత్యాభ్యానం శరత్సుధాభానోః।
దిశతు హృదయప్రసాదం గౌరీవదనప్రసాదో నః॥ 2

తన సహజ సంతోషానికి వివరణము, శరచ్చంద్రకాంతికి తిరస్కార రూపము అయిన ఉమావదన ప్రసాదము మాకు హృదయ నైర్మల్యాన్ని ప్రసాదించుగాక!

అన్తర్గతస్య హర్షక్షీరసముద్రస్య కల్పన తరంగః।
హాసో హరహరిణదృశో గతపఙ్కం మమకరోతుమనః॥ 3

ఆనంద హృదయమందగు హర్షక్షీరరాశి తరంగమైన హరకాన్తాహాసము మా మనస్సులందైన మాలిన్యాన్ని తొలగించుగాక!

దిశిదిశివిసర్పదంశు ప్రశమితతాపం పరాస్తమాలిన్యమ్।
కుశలాని ప్రదిశతు నః పశుపతిహృదయేశ్వరీ హసితమ్। 4

అన్ని దిక్కులందు వ్యాపించి తాపప్రశమాన్ని కలిగిస్తూ మాలిన్యాన్ని తొలగిస్తూ ఉన్న పశుపతి హృదయేశ్వరీహాసము మాకు కుశలములను కలిగించుగాక!

అన్తర్గతంచ తిమిరం హరన్తి, విహసన్తి రోహిణీకాన్తమ్।
హసితాని గిరిశసుదృశో మమ ప్రబోధాయ కల్పన్తామ్। 5

రోహిణీకాంతుని (చంద్రుని) కాంతిని పరిహసించుచు అంతర్గత తిమిరాన్ని (చీకటిని) కూడా హరిస్తున్న గిరిపురాణి హసితము మాకు ప్రబోధాన్ని కలిగించుగాక!

భూషాతుషార దీధితి దీధిత్యాసహ విహాయసోరఙ్గే।
విచరన్ పురహరతరుణి దరహసోమే హరత్వేనః॥ 6

అవతంసిత చంద్రకాన్తితో కూడ ఆకాశరంగంలో నర్తించుచున్న హర తరుణి మందహాసము మా పాపతతిని హరించుగాక!

రుద్రాణీ దరహసితాన్యస్మాకం సంహరన్తు దురితాని।
యేషాముదయో దివసో భూషాపీయుష కిరణస్య॥ 7

ఓ రుద్రాణీ! ఆవతంసిత చంద్రకాంతికి దివసోదయము వంటి నీ హాస వికాసము మా దురితములను సంహరించుగాక!

స్కన్దజనని ముఖేన్దోరస్మాన్ పుష్ణాతు సుస్మితజ్యోత్స్నా।
మునిమతికైరవిణీనా ముల్లాసకదా యదాయత్తా॥ 8

ఓ స్కందమాతా! నీ స్మితజ్యోత్స్న మునిమతి కైరవములకు (మునిహృదములనే కలువలకు) వికాస హేతువు. అట్టి హాసభాసలు మమ్ములను పోషించు గాక!

కమనీయకణ్ఠమాలా ముక్తామణి తారకావయస్యోనః।
కామాన్ వితరతు గౌరీదరహాసోనామ దవలాంశుః॥ 9

ఓ గౌరీ! నీ దరహాస చంద్రుడు మనోహరమైన కంఠమాల యందగు తారామౌక్తికములకు (మౌక్తిక తారలకు) కాన్తిమిత్రుడు. అతడు మా కోరికలను తీర్చుగాక!

అనవద్యకణ్ఠమాలా ముక్తాపలి కిరణ నివహ సహవాసీ।
హరదయితాదరహాసో హరతు మమాశేషమజ్ఞానమ్॥ 10

కంఠమాలయందలి ముక్తావలీ కిరణములకు సమానమైన హరదయితా దరహాసము మా అజ్ఞానమును పూర్తిగా తొలగించుగాక!

ఇ ఇవజ్ఞ దృశ్య ఉత్తమ ఇలాధరాధీశ నిన్దిసీహాసనః।
పూర్ణం కరోతు మానస మభిలాషం సర్వమస్మాకమ్॥ 11

జ్ఞ యందు ఇ వలె గుప్తముగు పర్వతరాజపుత్రీపరహాసము మా మనోభిలాషలను పూర్తిగ సఫలము చేయుగాక!

ఆలోకమాత్రతో యః శఙ్కరమసమాస్త్ర కిఙ్కరం చక్రే।
అల్పోఽప్యనల్పకర్మా హాసోనః పాతు స శివాయాః॥ 12

ఏ హాసము చూచినంతనె శంకరుని మదనవశుని గావించెనో, అల్పమైన దైనను అనల్ప కార్యసాధకమో అట్టి శివాహాసము మమ్ములను రక్షించుగాక!

స్మరమతరత మీశం యః కరోతి భావప్రసఙ్గ చాతుర్యా।
ద్విజగణపురస్కృతోఽవ్యాత్ స శివాహాసప్రవక్త్రా నః॥ 13

భావ ప్రసంగచాతుర్యముచే ఈశుని స్మరమతరతుని గావించుచు ద్విజగణ పురస్కృతుడు అయిన శివాహాసప్రవక్త్ర మమ్ము రక్షించుగాక!

రదవాససారథీమాం శరీకరైః పాతు పార్వతీహాసః।
పావకదృశం జిగీషోః పఞ్చపృషత్కస్య సేనానీః॥ 14

లలాటనేత్రుని జయింపదలంచిన పంచబాణునకు నీ నగవే సేనాని. ఆ సేనానికి నీ అధరమే రథము. కాన్తులే శరములు. అట్టి నీ నగవు మమ్ములను రక్షింపవలసినది.

శివహృదయమర్మభేదిస్మితం తదద్రీశ వంశముక్తాయాః।
దశనద్యుతి ద్విగుణితశ్రీకం శోకం దునోతు మమ॥ 15

శివహృదయ మర్మభేదకమైన హిమవద్వంశ ముక్తాఫలమగు పార్వతీ హాసము దన్తదీప్తులచే ద్విగుణితశోభ కలిగి మా శోకమును హరించుగాక!

బ్రహ్మాండరఙ్గభాజోనట్యాః శివసూత్రధార సహచర్యాః।
శ్రీవర్ధనోఽనులేపో ముఖస్యహాసః పునాత్వస్మాన్॥ 16

బ్రహ్మాండమే నాట్యరంగము. శివుడు సూత్రధారుడు. నీవు నటివి. నీ ముఖానికి శోభను కలిగించు అనులేపనమే నీ హాసము. ఆ హాసము మమ్ములను పవిత్రము చేయుగాక!

అధరప్రవాళ శయనే నాసాభరణ ప్రభావిలాసిన్యా।
రమమాణో హరరమణీ హాసయువా హరతు నః శోకమ్॥ 17

ఓ దేవీ! నీ హాసమనే యువకుడు నీ అధరప్రవాళశయ్యయందు నాసా భరణ కాన్తి అను విలాసినితో క్రీడించుచున్నాడు. ఆ హాస యువకుడు మా భేదాన్ని తొలగించుగాక!

అధరోష్ఠవేదికాయాం నాసాభరణాంశు శాబకైః సాకమ్।
కులమఖిలమవతు భేలన్వద్రిసుతాహాసబాలో నః॥ 18

అధరోష్ఠవేదికమీద నాసాభరణకాన్తులను బాలురతో ఆడుచున్న నీ హాసమను బాలుడు మా కులమును రక్షించుగాక!

అనులేపనస్య పీప్సా ద్విర్భావః కుచతటీదుకూలస్య।
హరతు హృదయవ్యాధ్యాం మే హసితం హరజీవితేశ్వర్యాః॥19

కుచతటీదుకూలానికి ద్విర్భావము అను లేపనానికి పీప్స (ద్విరుక్తి) అగు హరజీవితేశ్వరీహాసము మా హృదయ వ్యధను తొలగించుగాక!

గిరిశాఙ్గరాగ భసితం స్వాగతవచసాభినన్దదాదరతః।
గిరిజాలీలా హసితం గరీయసీం మే తనోతు ధియమ్॥ 20

పరమేశ్వరుని అంగరాగభసితమును, స్వాగతంతో ఆదరవచనాలు వలుకుతున్న గిరిజాహసితము మాకు గొప్ప సంపద నిచ్చుగాక!

దయితేన సంల్లపన్త్యాః సహ తుహినమరీచి శిఖ కిరీటేన।
వాగమృత బుద్బుదోఽవ్యాదలసో మా మగభువో హాసః। 21

బాలచంద్రకిరీటధారియైన పరమేశ్వరునితో సల్లాపము జరుపుచున్న నగకన్య యొక్క వాగమృత బుద్బుదమైన హాసము మమ్ము రక్షింపవలసినది.

శుద్ధః కుచాద్రినిలయాదపి ముక్తాహారతో హరపురన్ధ్ర్యాః।
వదనశ్రీ ప్రాసాదే విలసన్ హాసోఽవతు మామ్॥ 22

గౌరివక్షమందు మెరియుచున్న ముక్తాహారకాన్తులకంటె శోభావహమగు ఆమె ముఖవద్మమందు ప్రకాశించుచు అలసమగు మందహాసము మమ్ము రక్షింప వలసినది.

వ్యర్థీభూతే చూతే గతవతి పరిభూతి మసితజల జాతే।
అనితే సిద్ధిమళోకే కమలేఽపి గలజ్జయశ్రీకే॥ 23

బహుధా బిభేద హృదయం హరస్య బాణేన యేన సుమబాణః।
తదుమా లీలాహసితం మల్లీసుమమస్తు మే భూత్యై॥ 24

శివజయంలో చూతము, అరవిందము, అశోకము, నీలోత్పలము వ్యర్థము కాగా, ఉమాహసితమనే మల్లీసుమాన్ని సంధించి పంచబాణుడు (మన్మథుడు) విజయాన్ని సాధించేడు. ఆ హసిత మల్లీసుమము మాకు సంపదల నిచ్చుగాక!

అమల దరస్మిత చిహ్నాస్తా ఏతాః సర్వమంగలా ఆర్యాః।
కమనీయతమా స్వసమాముపతిష్ఠన్తాముమాం దేవీమ్॥ 25

కమనీయురాలైన ఉమాదేవిని దరహాస చిహ్నితములైన ఈ ఆర్యావృత్తములు ఉపాసించుగాక!

ఇతి నవమః స్తబకః

ఇది తొమ్మిదవ స్తబకము

దేవీహాస వర్ణనము

రెండవ స్తబకము

సజ్ఞానాయహరితాం విభూతయే
లోకత్రయస్య మదనాయ ధూర్జటేః।
కాత్యాయనీ వదనతః శనైః శనైః
నిర్యన్తి భద్రహసితాని పాన్తు నః। 1

దిక్కులను విమలంగా చేయుటకు, ముల్లోకాలకు సంపదల నిచ్చుటకు పరమేశ్వరుని ఆమోదమునకు అగుచున్న కాత్యాయనీ మందహాసము మనలను రక్షించుగాక!

స్వల్పోఽపి దిఙ్ముఖరణాన్ ప్రసారయన్
మన్దోఽపి బోధమమలం దధత్ సతామ్।
భద్రోఽపి రాగకృదనఙ్గ వైరిణో
హాసః పురాణసుదృశః పునాతు నః। 2

చాలా పెద్ద మొత్తమువ అన ఆమె హాసము స్వల్పమైనదైనా అంతటా కాన్తులను వ్యాపింపచేస్తూ ఉంది. మందమైనదైనా సజ్జనులకు నిర్మల బోధను కల్గిస్తూంది భద్రమైనదైనా పరమేశ్వరునకు రాగాన్ని కల్గిస్తూంది. అట్టి హాసము మనలను కాపాడుగాక!

చేతో హరోఽప్యతి జుగుప్సితో భవేత్
సర్వోఽపి జీవకలయా యయావినా।
సావర్ణ్యతాం కథమపారచారుతా
పీయూష సిన్ధురఖిలేన్ద్రి సున్దరీ॥ 3

జీవనము నిచ్చునది సుమమ్ము కళ. ఇది లేకున్న ఎంత సుందరదేవతైనను జుగుప్సను కలిగిస్తుంది. అట్టి అమృతనాది సిందువైన జగన్మాత వైభవాన్ని ఎవడు తెలుపగండు?

అత్యల్ప దేవవనితాంచ పార్థివైర్
భావైర్వ్యయం తులయితుం నశక్నుమః।
తాం కిం పునః సకలదేవసున్దరీ
లోకాక్షి పారణతను ప్రధాముమామ్॥ 4

సామాన్యమగు అప్సరస గంధర్వాది దేవకాన్తల సౌందర్యాన్ని భూలోక సుందర వస్తువులతో పోల్చి తెలుపుటకు మేము శక్తులము కాము. అట్లాంటిది - దేవ వనితా నేత్రపర్వతమగు ఉమా సౌందర్యాన్ని వర్ణించుట సాధ్యమగునా? అయినా మానలేము కదా!

వర్షాపయోద పటలస్య సాన్ద్రితా
సూర్యాత్మజోర్మిచయ నిమ్నతుఙ్గతా।
కాలాహి భూమిపతి దీర్ఘతాచలే
కేశేషు భర్గభవనేశ్వరి! త్రయమ్। 5

ఓ భర్గభువనేశ్వరీ! నీ కేశములందు వర్షామేఘసాంద్రత, యమునా తరంగముల వంపులు, కాలసర్పమునందలి నిడివితనము ఉన్నాయి.

రుణాన సున్దరి! తవాస్యమణ్డలా
న్నీచైర్నితాన్త మమృతాంశు మణ్డలమ్।
కోవానకీర్తయతి లోష్టషిణ్డకమ్
లోకే నికృష్టమిహ మానవీ ముభాత్॥ 6

మట్టిముద్దకి మానవసుందరీముఖాన్ని పోల్చడం ఎటువంటిదో ఓ పార్వతీ! నీ ముఖంకన్న చంద్రబింబము నికృష్టమనుట అటువంటిదే అవుతుంది.

బిభ్రత్యమర్త్య భువనస్థ దీప్తికా
పఙ్క్తిరుహాణి వదనాయ తే బలిమ్।
నోచేత్ కథం భవతి సౌరభం మహద్
భిన్నే సుమేభ్య ఉరుకేశి! తే ముఖే॥ 7

ఓ దేవీ! స్వర్గలోక దీర్ఘిక (బావి) లందలి పద్మాలు ఓడి నీ ముఖానికి తమ సౌరభాన్ని పన్నుగ ఆర్పిస్తున్నాయి. అంచేతనే నీ ముఖానికి ఆ సౌరభం కలుగుతోంది.

గీర్వాణలోకతటినీ జలేరుహామ్
గన్ధే శుభే భవతు తే మనోరతిః।
లోకాధిరాజ్ఞి! తవ వక్త్ర సౌరభే
లోకాధిరాజ మనసస్తు సమ్మదః॥ 8

ఓ జగన్మాతా! నీకు స్వర్గంగా సరోరుహముల గంధము మనోహరంగా ఉంది. పరమేశ్వరునకు నీ ముఖ సౌరభము మాదకముగా ఉంది.

కో భాషతాం తవ సవిత్రి! చారుతామ్
యస్యాః స్మితస్య ధవలద్యుతిర్భవః।
యస్యాః శరీరరుచినిన్దు వీచయః
శమ్భ్వాలతాః పృథులదీప్తి భూమయః॥ 9

ఓ నగరాజపుత్రీ! నీ సౌందర్యము చెప్పుట ఎవనికి శక్యము? నీ మందహాస లేశమే చంద్రుడు. నీ శరీర లావణ్య నిందు తరంగాలచే దీప్తివంతమైనవే విద్యుల్లతలు.

లోకామ్బికే! నవిలసన్తి కే పురో
మన్దస్మితస్య తవ రోచిషాం నిధేః।
యేతు వ్యదాయిషత తేన పృష్ఠతో
హన్తైమ కాఽపి తిమిరచ్ఛటా భవేత్॥ 10

కాన్తిప్రవాహం కల నీ మందహాస ప్రసారంచేత ముందునున్న వస్తు జాతము ప్రకాశవంతమగును. వెనుతిరిగిన సర్వము తమచ్ఛటా మయమగును. కాన ఆది నీ నిగ్రహానుగ్రహ సామర్థ్యము.

కిం వా రదావలిరుచిర్ముఖస్య కిమ్
సమ్ఫుల్లతా వరధియః కి మూర్మికా।
సన్తోషపాదపసుమం ను శఙ్కర
ప్రేమస్వరూప ముతదేవి! తే స్మితమ్॥ 11

నీ దంత వంక్తియా? లేక వదన వికాసమా? లేక నీ ప్రజ్ఞాపీఠికలా? లేక నీ ఆనందవృక్ష కుసుమాలా? లేక నీ నగవా? ఏది శంకరుడు నిన్ను ప్రేమించుటకు మూలకారణము?

దిశు ప్రకాశపటం వితన్వతా
కోటిప్రభాకర విభక్త తేజసా।
నేత్రేణ తే విషమనేత్ర వల్లభే!
పద్మేరుహం క ఉపమాతి పణ్డితః॥ 12

ఓ ముక్కంటి ముద్దులరాణీ! దిక్కులందు ప్రభాపటలాన్ని చిమ్ముతూ కోటి సూర్యప్రభలను చిమ్ము నీ నేత్రముంతో పద్మాన్ని ఎవడు ఉపమానంగా చెప్పగలడు?

శ్రీకర్ణ ఏష తవ లోచనాఞ్చలే
భాన్త్యా దయాదయితయా ప్రబోధితః।
ఏతం సవిత్రి! మమకఞ్చనస్తవం
శ్రుత్వా తనోతు భరతావనిః శ్రియమ్। 13

దయచే ప్రబోధితమై కటాక్షముచే కాంతివంతమై ప్రకాశించు నీ శ్రీకర్ణము నా ఈ స్తవాన్ని విని భరతావనికి క్షేమము చేయుగాక!

(చెవికి శ్రీ పదము ఆనే వ్యవహార ప్రసిద్ధి చాందోగ్యమున కలదు.)

స్వానాసికా భవతి యజ్జతాం సతాం
సంస్తమ్భినీ చలతమస్య చక్షుషః।
త్వన్నాసికా పురహరస్య చక్షుషః
సంస్తమ్భినీ భవతి చిత్ర మమ్బికే!॥ 14

సాధకుని చపల దృష్టి నాసాగ్రమందు చేర్చిన స్థిరమైనదగును. (నాసికాగ్ర సంప్రేక్షణం అని గీత. ఇదే భూచరీ ముద్ర.) పురహరుని నేత్రములు నీ ముక్కును చూచి చాపల్యాన్ని వీడినవి. ఇది చిత్రము.

బిమ్బప్రవాలనవ పల్లవాదితః
పీయూషసార భరజాద్ గుణాధికః।
గోత్రస్యపుత్రి! శివచిత్తరంజకః
శ్రేష్ఠో నితాన్త మధురాధరోఽపితే॥ 15



బింబము (దొండపండు) ప్రవాళము (పగడము) నవ వల్లవము (ఎఱ్ఱని క్రొంజిగురాకు) - వీనికన్న నీ అధరము అమృతసారధారణచే నధిక గుణము కలది. కాననే అధరాధరము శివరంజక మగుచున్నది.

దోర్వల్లికే జనని! తే తటిత్ప్రభా
మన్దారమాల్య మృదుతాపహారికే।
నిశ్శేషబన్ధదమనస్య ధూర్జటే
ర్బన్ధాయ భద్రచరితే బభూవతుః। 16

నీ బాహువులో మెఱుపుకాన్తి, మందారసుమాల మార్దవము ఉన్నాయి. అట్టి నీదోర్వల్లిక సర్వబంధవిమోచకుడగు శర్వునకు బంధము కల్పించినది.

హస్తాబ్జయో స్తవ మృదుత్వ మద్భుతం
గృహ్ణాతి యే సదయమేవ ధూర్జటిః।
అత్యద్భుతం జనని! దార్ఢ్యమేతయోః
శుమ్భాది దర్పవిలయో యయోరభూత్॥ 17

ఓ జగన్మాతా! నీ కరకమలముల మార్దవము దయతో గ్రహించిన పరమేశ్వరునికే తెలుసును. వాని దార్ఢ్యమునకు శుంభ నిశుంభ హననము సాక్షి. ఇది ఆశ్చర్యము కదా?

రాజన్తుతే కుచసుధాప్రపాయినో
లోకస్య మాత రనఘాः సహస్రశः।
ఏతేమ కశ్చన గణాననः కృతీ
గాయన్తి యం సకలదాయి సత్కరమ్॥ 18

ఓ మాతా! ఈ లోకంలో నీ స్తన్యాన్ని ఆస్వాదించిన వారనేకులున్నారు. కాని సకల దానశీలుడని ఏ కవిని గానం చేతురో ఆ గణపతి ధన్యుడు.

త్వన్నాభికూప పతితాం దృశం ప్రభో
ర్నేతుం వినిర్మలగుణే పునస్తటమ్।
సౌమ్యత్వదీయ హృదయప్రసారితః
పాశः సవిత్రి! తవ రోమరాజికా। 19

నీ నాభియందు మునిగిన శివుని చూపును ఒడ్డునకు చేర్చుటకు హృదయము విసిగిన పాశమువలె నీ రోమరాజి ప్రకాశించుచున్నది.

త్వన్మధ్యమో గగనలోక ఏవచేత్
త్వద్దివ్యవైభవవిదో న విస్మయః।
ప్రాజ్ఞైర్హి సుందరి! పురత్రయ ద్విషః
త్వం దేహినీ త్రిభువనేన గీయసే॥ 20

నీ దివ్యవైభవము తెలిసినవారు నీ మధ్యమముల (నడుమ) ఆకాశము అని అన్న ఆశ్చర్యపడరు కాని, పురారాతికి త్రిభువనములు దేహము కాగల నీవు గృహిణివి కదా! నీ దేహమున అంతరిక్షము నడుము కదా! కాన,ప్రాజ్ఞులకు ఆశ్చర్యము లేదు.

నాభిహ్రదాద్విగలితః కటీశిలా
భఙ్గాత్ పునః పతతి కిం ద్విధాకృతః।
కాన్తోరు యుగ్మమిషతః సవిత్రి! తే
భావారిపూర ఇభశుణ్డయోః సమః॥ 21

నాభి అను హ్రదము (తటాకము) నుండి జారి రెండు భాగములై నశించవలె నీ కటి ఉన్నది. నీ తొడలపులను మిషతో కాని అను జలప్రవాహములు గజహస్తములకు సమానముగా నున్నవి.

జఙ్ఘాయుగం తవ మహేశనాయికే!
లావణ్య నిర్ఝరి జగద్విధాయికే!
అన్తః పరిస్ఫురదగుప్త సుప్రభా
భాధార్య తూణియుగలం రతీశితుః। 22

ఓ లావణ్యప్రవాహవతీ మాతా! నీ జంఘాయుగము పంచబాణుని కాన్తివంతమగు బాణములచే నిండి స్పష్టముగ ప్రకాశించు తూణీరముల (అమ్ములపొదుల జంట) వలె నున్నది.

పుష్పాస్త్ర శాసననిశా న్తరాజ్ఞి! తే
లోకత్రయస్థలకమ్పనం బలమ్।
శ్రోణీ భరేణ గమనే కిల శ్రమం
ప్రాప్నోషి కేన తవ తత్త్వముచ్యతామ్॥ 23

ఓ మదనారినారీ! నీ స్రశోభీవారము ముల్లోకవాసులకు దుష్టులకు కంపన మును కలిగించుచున్నది. కాని, నీవు గమనమందు ఆలసవగుచున్నావు. కారణము తెలియదు.

యత్రైవ నిత్యవిహృతేరభూద్రమా
రాజీవ మన్దిర చరీతి నామతః।
తస్మై సదా భణతు మఙ్గలం శివా
పాదామ్బుసంభవ మమేయ వైభవమ్। 24

ఎచ్చట సదా నివసించుటచేత లక్ష్మికి పద్మవాసిని అను పేరు కలిగినదో- అట్టి శివపాదాంబుజాతము మహావిభవయుతము అగు ఉమాపాదపంకజము మాకు శుభములను వలుకవలసినది.

కేశాదిపాదకమలాన్త గాయినీః
కన్దుప్రశాసననిశాన్త నాయికా।
అఙ్గీకరోతు లలితా ఇమాః కృతీ
ర్గౌరీ కవేశ్చరణ కఞ్జ సేవినః॥ 25

పాద పద్మాల నాశ్రయించిన కవియొక్క ఈ కేశాది పాదాన్తము నుతించు లలితావృత్తాలను మదనారికాన్త అంగీకరించునుగాక!

దశమః స్తబకః సమాప్తః.
పదియవ స్తబకము సమాప్తము.
కేశాది పాదాన్త వర్ణన.

మూడవ స్తబకము

ఋషకేతునా ప్రయుక్తః సమ్మోహన చూర్ణముష్టిరీశానే।
దరహాసో ధరదుహితుః కరోతు భువనం వశేఽస్మాకమ్॥ 1

మదనుడు ఈశ్వరునిపై ప్రయోగించిన సంమోహన చూర్ణముష్టివలె నున్న హరకాన్తా దరహాసము మాకు జగద్వశీకరణము ననుగ్రహించుగాక!

ఉపజీవద్భిః కాన్తైర్లేశాంస్తే జగతి సున్దరైర్భావైః।
ఉపమితుమఙ్గాని తవ ప్రాయో లజ్జేఽమ్బ! యతమానః॥ 2

ఓ మాతా! ఈ జగమందలి సుందర వస్తుజాతము నీ శోభాలవముచే జీవించి శోభావహమౌతూంది. ఆటువంటి వస్తుకాలంతో నిన్ను పోల్చి నేను చాలా లజ్జను పొందుచున్నాను.

ఆవతంస పల్లవతులాం బిభ్రాణం శ్రుతినత్రువః శిరసి।
చరణం వ్రజామి శరణం వామం కామారి లలనాయాఃll 3

శ్రుతి శిరస్సిమంటినీ! శిరమున శోభకై అలంకరించిన పల్లవము వలెనున్న వామపాదమును నేను శరణు పొందుచున్నాను. (దేవి శివుని వామార్ధము కాబట్టి ఆమె వామపాదము వర్ణింపబడినది. కిసలయోపమగు దేవీ పదము వేదశిరస్సు (ఉపనిషత్తు) నంటగు భూషణమగుచున్నది. "సర్వేవేదా యత్పద మామనన్తి" అని కఠోపనిషత్తు చెప్పుచున్నది కదా!)

శంకరనయన్మాదన మతి మధురం భాతి మతిమతా వర్ణ్యే
జంఘాయుగం భవత్యాః కుసుమపృషత్కస్య సర్వస్వమ్ll 4

శంకర నేత్ర పర్వము అతి సుందరము అయిన నీ జంఘాయుగము మన్మథుని సర్వస్వమువలె భాసించుచున్నది అంత ఉద్దీపకము.

ఏకైకలోకనే ద్వయమన్యోన్యస్మరణ హేతుతామేతి।
దేవి భవస్య తవోరు. తుణ్డాచ గజేన్ద్రస్యll 5

పరమేశ్వరునకు ఒకదానిని చూచిన రెండవది స్మరణకు వచ్చును. మొదటిది నీ ఊరువు. రెండవది గణనాథుని శుండము.

నాకోఽవలగ్న మీశ్వరి! కటిరవ నిర్భోగినాం జగన్మాతిఃl
కుక్షౌనకేవలంతే బహిరపి వపుషి త్రయోలోకాఃll 6

ఓ జగన్మాతా! నైన లోకాలు భాసించుటయే కాదు. నీలో మూడు లోకాలు ఉన్నాయి. జఠరమందు నాకమే అవలగ్నము (నడుము). కటియే అవని (భూమి). నాభియే నాగలోకము.

మన్యే మహాకృపాణం తవవేణీ మచలపుత్రి! మదనస్య।
అసి ధేనుకాం విశఙ్కే నిశితతరాగ్రాం తు రోమాలిమ్ll 7

ఓ దేవీ! నీ వేణీబంధమే మదనుని మహాకృపాణము (గొప్ప కత్తి). నీ రోమరాజి వాడియైన ఆతని అసిపుత్రిక (చిన్నకత్తి).

ద్విరద వదనేన పీతం షడ్వదనేనాధ సకల భువనేన।
అక్షయ్యక్షీరామృత మంబాయాః కుచయుగం జయతి॥ 8

ఓ మాతా! మొదట గజాననుడు, పిదప షణ్ముఖుడు. తరువాత సప్తలోక వాసులు నీ స్తన్యపానముచే ధన్యులైరి అట్టి అక్షయక్షీరామృతముల నిచ్చు అంబాకుచయుగము సర్వోత్తమము.

జగదమ్బ లమ్బమానా పార్శ్వద్వితయే తవాగలాద్యాతి।
సాన్ద్ర గ్రథిత మనోజ్ఞ ప్రసూనమాలేవ భుజయుగలీ। 9

కంఠము నుండి రెండు పార్శ్వములందు లంబమానమగు బాహుద్వయము సాంద్రరచితమైన పుష్పమాలవలె నున్నది.

జ్ఞానన్తి శక్తి మసురాః సుషమాంసభ్యో వదాన్యతా మృషయః।
మృదుతాం తవామ్బ! పాణిర్వేద సదేవః పురాం భేత్తా। 10

ఓ మాతా! నీచేతి శక్తిని రక్కసులు, శోభను చెలికత్తెలు, దాతృత్వమును ఋషులు, మార్దవమును పరమేశ్వరుడు తెలిసి ఉన్నారు.

కమ్బుసదృగమ్బ! జగతాం మణివేషోడు ప్రజాకృతా కల్పః।
కణ్ఠోఽనఘస్వరస్తే ధూర్జటి ర్దోర్నయన కర్ణహితః॥ 11

శ్రీ మాతా! నీ కంఠము శంఖమువలె నున్నది. దానిని నక్షత్రములను మణులచే కల్పించిన మాల అలంకరించుచున్నది వాని ధ్వనులు అనఘములు అట్టి కంఠము త్రిపురాంతకుని బాహువులకు కనులకు చెవులకు ఇంపగుచున్నది.

హరకాన్తే! వదనం తే దర్శం వతంస శీతాంశుః।
పూర్ణోఽప్యవాప కృశతాం ప్రాయేణాసూయయా శుష్కః॥ 12

నీకు ఆలంకారమైన చంద్రుడు పూర్ణుడైనను నీ మోమును సదా చూచుచు అసూయచే కృశించెను.

చన్ద్రం రణాయ సకలా చపలాక్షి వదనజాతి రాహ్వయతామ్।
తంతు మహసా ముఖంతే మహేశకాన్తే! జిగాయైకమ్॥ 13

లోకమున సకల స్త్రీ జాతి ముఖసముదాయము చంద్రుని జయించుటకు సిద్ధపడినవి. నీ ముఖ మొక్కటియే సుందరప్రభచే చంద్రు నధఃకరించినది.

పదసరసిజం తవేశ్వరి! కమల జయాద్ధర్షితం సుధాధానమ్।
నిర్జిత్య కమలజాతే రమలం మహదాజహార యశ్చ॥ 14

కమలములను జయించి విజయదర్పంతో ఉన్న చంద్రుని జయించిన నీ ముఖకమలము కమలములను గొప్ప కీర్తిని కలిగించి ముఖోపమత్వమును కల్పించినది.

లావణ్య మరన్ధ్రాభ్రమదృవాలోక బమ్భరం పరితః।
ముగ్ధం ముఖారవిన్దం జయతి నగాధీశనన్దిన్యాః॥ 15

నీ ముఖారవిందము లావణ్యమకరందంతో నిండి ఉంది. పరమేశ్వర దృష్టి అనే భ్రమరము దాని చుట్టూ పరిభ్రమిస్తూంది. అట్టి పరమేశ్వరీ ముగ్ధ మనోహరమైన మోము సర్వ శ్లాఘ్యంగా ఉంది.

శుద్ధేన్దుసార నిర్మితమాస్యార్ధం తే భవాని భాలమయమ్।
సకల రమణీయ సారై ర్నిర్మితమర్ధాన్తరం విధినా॥ 16

ఓ దేవీ! నీ ముఖమునం దర్ధభాగము శుద్ధేందుసార విరచితము ఆదే నీ ఫాలములో మిగిలిన అధర భాగము సర్వసుందరవస్తుసార సంగ్రహముచే నిర్మితము.

వదనం తవాద్రిదుహిత ర్విజితాయ నతాయ శీతకిరణాయ।
ద్వారపదవీం ప్రదదావయ మిహ దరహాసనామధురః॥ 17

నీ ముఖకాన్తిచే జితుడై నతుడైన చంద్రుడు ద్వారపాలక పదవితో నియుక్తుడై నీ దరహాస రూపంతో సేవిస్తున్నాడు.

తేతే వదన్తు సన్తో నయనం తాటఙ్కమాలయం ముకుటమ్।
కవయో వయం వదామః సిత మహసం దేవి! తే హాసమ్॥ 18

పూర్వకవులు చంద్రుడు నీకు నేత్రమని, తాటంకమని (కర్ణభూషణము), ముకుటమని, నివాసమని వర్ణించేరు. నేను నీ హాసమే అమృతకిరణుడు అని వివరిస్తాను.

బిమ్బాధరస్య శోభా మమ్బాయాః కోను వర్ణయితు మీష్టే।
అన్తరపియాప్రవిశ్య ప్రమదపతే ర్వితనుతే రాగమ్॥ 19

ఓ దేవీ! నీ బింబాధరశోభను ఎవడు వర్ణింపగలడు? ఆది పరమేశ్వరుని హృదయంలో ప్రవేశించి, లోపలకూడా రాగాన్ని కలిగిస్తూంది.

గణపతయే స్తనఘటయోః పదకమలే సప్తలోక భక్తేభ్యః।
అదరపుటే త్రిపురజితే దదాసి పీయూషమమ్బ! త్వమ్॥ 20

అమ్మా! గణపతికి స్తనఘటములందు, ఆదరమున పరమేశ్వరునకు, పాదము లందు సప్తలోక భక్తులకు అమృతమును నీవు ఇచ్చుచున్నావు.

దృక్పీయూషతటిన్యాం నాసాసేతౌ వినిర్మితే విధినా।
భాసాం భవతి శివేతే ముభే విహారో నిరాతఙ్కాః॥ 21

ఓ జగన్మాతా! నీ దృష్టి అనేదే అమృత ప్రవాహము. అందు నిర పాయముగ సంచరించుటకు విధాత నీనాస అనే సేతువును నిర్మించేడు.

కమలా విలాస భవనం కరుణాకేలీ గృహంచ కమనీయే।
హరదయితే వినతహితే నయనే జనని! విజయేతే॥ 22

ఓ హరదయితా! నీ నేత్రములు కమలావికాస భూములు, కరుణాకేళీ గృహములు అయి రాజిల్లుచున్నవి.

సర్వాణ్యవ్యఙ్గాని శ్రీమన్తి తవేన్దు చూడకులకాన్తే।
కవి నినహ వినుతపాత్రే శ్రోత్రేదేవి! శ్రియావేవ॥ 23

చంద్రచూడాధరకుంకాన్తా! నీ అవయవాలన్నీ శ్రీమంతమైనవీ, కవుల స్తవాలకు పాత్రమైన శ్రోత్రములు శ్రీస్వరూపాలే. (ఛాందోగ్యంలో సర్వవిద్యలు శబ్దాక్షరాలు అవి శ్రోత్రపేయాలు కాన "శ్రోత్రం సంవత్సర వాచం" అని ఉంది.) ఆకారంలో శ్రీవలె ఉంటూండడం కూడా అంటారు.

అపికుటిలమలిన ముగ్ధస్తవకేశః పుత్రిగోత్రసుత్రామ్ణః।
బిభ్రత్సుమాని కాన్యపి హృదయం భువనప్రభోర్హరతి॥ 24

ఓ దేవీ! నీ కేశములు నల్లనివి, కుటిలములు, ముగ్ధములు. అయినా, కొన్ని పువ్వులను ధరించి పరమేశ్వరుని హృదయాన్ని ఆకర్షిస్తున్నాయి.

చరణాది కున్తలాన్త ప్రకృష్ట సౌందర్యగాయినీ రేతాః।
ఆఙ్గీకరోతు శంభోరంభోజదృగాత్మ జస్యార్యాః॥ 25

చరణాదికున్తలాన్త సౌందర్యాన్ని వర్ణిస్తున్న ఆర్యావృత్తాలను శంకుకాన్త అంగీకరించుగాక!

ఇతి ఏకాదశః స్తబకః.
ఇది పదకొండవ స్తబకము.
చరణాదికేశాన్త వర్ణన.

నాల్గవ స్తబకము

శర్వధైర్య గుణశాతశస్త్రికా శంబరారిజయకేతు పట్టికా।
మన్దహాసకలికా మదాపదం పర్వతేన్ద్రి దుహితుర్వ్యపోహతు॥ 1

పరమేశ్వరుని ధైర్యమును చలింపచేయు శాతశస్త్రికయు (వాడిగల చిన్న కత్తి) మదనుని విజయకేతు పట్టికయు నగు దేవి మందహాసము మా ఆపదలను తొలగించుగాక!

ముక్తభోగి కటకేన పాణినా ముగ్ధగాత్రి! పరిగృహ్యతే కరమ్
ఏకదా శశికిశోరశేఖరః సఞ్చచార రజతాద్రి భూమిషు॥ 2

పరమేశ్వరుడు భోగికటకములను (భూషణమగు పాములను) విడిచిన చేతితో నీ పాదిని పరిగ్రహించి ఒకప్పుడు వెండికొండ ప్రదేశమున సంచరించెను.

తస్య తత్ర పరితః పరిభ్రమన్వల్లభాం వకుల పుష్పచుమ్బినీమ్।
పార్వతి! త్వదలకోపమద్యుతి శ్చఞ్చరీక తరుణోమనోఽ
ధునోత్॥ 3

వకుళపుష్ప మకరందాన్నాస్వాదిస్తున్న మధుకరిని గాంచి తిరుగుచున్న నీ అలకల (ముంగురుల) కాన్తిగల చంచరీక తరుణుడు (భ్రమరయువకుడు) రజతాద్రియందు సంచరించుచున్న హరునిదృష్టిని ఆకర్షించి మనసును చలింపచేసెను.

ప్రేయసీం చపలచారులోచనా ముల్లిఖన్వపుషి శృంగకోటినా।
త్వద్విలోకితని భైర్వి లోకితైః ధూర్జటేరమదయన్మనో
మృగః॥ 4

చపలచారు నేత్రములుగల ప్రేయసిని కొమ్ములతో రాయుచున్న నీ చూపు వంటి చూపులుగల మృగము (మగలేడి) హరుని మనస్సు హరించెను.

మఞ్జుకుఞ్జ భవనాని మాలతీ పుష్పరేణు సురభిః సమీరణః।
పేశలాచ పికబాలకాకలీ మోహమీశ్వరి! హరస్య తేనిరే॥ 5

ఆందమైన లతానికుంజములు (పొదరిళ్ళు),మాలతీ పుష్పపరాగమిశ్రితమైన పిల్లవాయువులు, మృదువగు కోకిల కూజితములు — ఇవన్నీ పరమేశ్వరునకు మోహమును కలిగించినవి

అగ్రతః కుసుమశోభితాలతాః పార్శ్వతస్తమగపాల బాలికే।
సర్వతో మదనశిష్టసీ ధ్వనిః ధీరతా కథమివాస్య వర్తతామ్॥ 6

ఎడట పూచిన లతలు, ప్రక్కన నీవు, అంతట మదనశింజినీధ్వని (మన్మథుని అల్లెత్రాటి చప్పుడు) (ఇక) శివుడెట్లు ధీరుడుగ నుండగలడు!

కీరకూజిత సమాకులే వనే శమ్భుమమ్భ! తవ పార్శ్వవర్తినమ్,
ఆజఘాన మకరధ్వజశ్శరైరర్దయన్త్యవసరేహి శత్రవః॥ 7

కోకిల రుతాలు నిండిన ఆ వనంలో నీ సమీపమందున్న శివుని మదనుడు తన బాణములతో వేధించెను. శత్రువులు సమయం చూచి కొడతారు కదా!

తాడితో మకరకేతునా శరైరంసదేశమవలమ్బ్య పాణినాం।
ఏకహాయన కురఙ్గలోచనాం త్వామిదం కిల జగాద శఙ్కరః॥8

ఆకర్ణాంతము నారి సాంచి మదనుడు బాణప్రయోగం చేసేడు. తాకిడి అనుభవించిన ఈశ్వరుడు ఏకవాయనకు రంగలోచనవగు (ఒక్క ఏడాది వయస్సుగల లేడియొక్క కన్నులవంటి కన్నులుగల) నీతో ఇట్లన్నాడు:

కాకలీ కలకలం కరోత్యసౌ బాలచూతమధిరుహ్య కోకిలః।
వాచముద్గిరనరోజలోచనే! గర్వమున్నత మియం విముఞ్చతు॥

"ఈ కోకిల గున్నమామిడి నెక్కి కలస్వనము చేస్తూన్నది. ఓ పద్మనేత్రీ పార్వతీ! నీవు మాటలాడుము. దాని గర్వమడుగుతుంది.

ఫుల్లకున్ద మకరన్దవాహినో మల్లికాకుసుమధూలిధారిణః।
కమ్పయన్తి శిశవః సమీరణాః పల్లవాని హృదయంచ తన్విమే॥10

ఫుల్లకుంద మకరందమును (వికసించిన మల్లెల తేనియలను) వహించుచు మల్లికాకుసుమ పరాగసహితములగు ఈ పిల్లగాలులు నన్ను ఈ చిగురులతో పాటు కంపింప చేయుచున్నవి.

వర్ణనేన హృత చక్షుషః శ్రియః సుప్రసన్న మధురాకృతిని తే।
అజ్ఞకాని దయితే! భజేఽర్భకః స్వేదబిన్దు హరణేనవాఽనిలః॥

నేత్రములను హరించు చిత్రావయవ సౌందర్యమును వర్ణించుటచే ప్రసన్నములగు అందమైన నీ అవయవాలను ఈ పిల్లవాయువులు స్వేదహరణముచే సేవించునట్లు నేనును సేవించెదను.

తావదేవ మమచేతసో ముదే బర్హ మేత దనఘాజి బర్హిణ।
యావదక్షి పథమేష విశ్లథో గాహతే న కబరీ భర స్తవ॥ 12

నీ విశ్లథమైన (విడిన) కచభారము నా కంటికి అగవడనంత వరకు ఈ బర్హి (నెమలి) పింఛము నా కానందము కలిగించును.

రాగవానధర ఏష సన్తతం నిర్మలద్విజ సమీపవర్త్యపి।
ఏభిరస్య సహవాసతః ప్రియే నేషదప్యపగతో నిజోగుణ॥ 13

నీ పెదవి సహజముగ ఎఱ్ఱనిది. నిర్మలమగు ద్విజ సమూహముతో నున్నను (తెల్లని దంతవంక్తి దరినున్నను), తన సహజ రక్తగుణమును స్వల్ప మాత్రమైనను ఆది వీడలేదు.

చక్షుషః సుదతి తే సగోత్రతా క్షైరవైర్నిశి దినే కుశేశయైః।
కశ్యపై రపి వశిష్ఠబాన్ధవై ర్యూసుపర్వణ ఇవ ద్విగోత్రిణ॥ 14

ఓ సుదతీ! నీ నేత్రములు రాత్రి కలువలతోను, పగలు పద్మములతోను (సగోత్రములగుచున్నవి). రాత్రి కశ్యపగోత్రులతోడను, పగలు వాశిష్ఠులతోను సగోత్రులై న ద్విగోత్ర విత్వంవలె సగోత్రము లగుచున్నవి. "యోస్యాంఽాయతీ పుత్త్రీ సనఃపుత్రో భవిష్యత్" అను నియమంతో కన్యనీయగా వారి సంతతి ద్విగోత్రులై కర్మం నిద్దరకు చేతురు. అట్టివారున్నారు. వారే ద్విగోత్రులు.

అల్పయాప్యతి సమర్థయాస్మిత జ్యోత్స్నయా గగనగం
హర త్తమ॥
కేవలం సువచనామృతం కిరచ్చన్ద్రబిమ్బ మతుషార
మాననమ్। 15

స్మితజోత్స్నచే స్వల్పమైనదై నా అతి సమర్థమైన గగనమందలి చీకటిని హరించుచు వచనామృతాన్ని వెదజల్లుచున్న తుషారము లేని చంద్రుడే నీ మోము.

నిత్యమబ్జముఖి! తే పరస్పర శ్లిష్టమశ్లథపటి కుటీరగమ్।
శర్వరీ భయ వివర్జితం స్థలీ చక్రవాక మిథునం కుచద్వయమ్।

శిథిలము కాని పటవాసమందున్నవి, వరస్పర వియోగము లేని నీ వక్షోజములు రాత్రి వచ్చునను భీతిలేని స్థల (వాస) మందున్న చక్రవాక మిథునము.

లాలనీయమయి! దేవమౌలిభిః కోమలం చరణ పల్లవద్వయమ్।
కచ్చిదద్రిపురుహూత పుత్రికే! న స్థలే తుదతి కర్కశా తవ।

నీ చరణ పల్లవములు దేవమౌళిలాలనీయములు. ఓ పర్వత రాజపుత్రీ! అట్టి నీ మృదుపాదమును కఠిన పాషాణ ప్రదేశముల స్పర్శ బాధింపదా? (ఇది ప్రియుని ప్రశ్నోపచారము).

ఏవమాది వదతి త్రిలోచనే! త్వన్ముఖే లసతి మౌనముద్రయా।
ఆతతాన జలచారికేతనో నర్తనం నగమహేన్ద్ర బాలికే। 18

ఈ విధంగా శివుడు పలుకుచుండగా నీ ముఖము మౌనముద్ర ధరించెను. అప్పుడు మీనకేతనుడు నాట్యము చేసెను.

దేవి! తే పురజితావతంసితః పారిజాతకుసుమస్రజా కచః।
మానసం పురజితోఽమునా హృతం స్మర్యతే క్వ మలినాత్మ
నాకృతమ్॥ 19

వరమేశ్వరు డిచ్చిన పారిజాతముచే నీ కుటిల నీలకుంతలములు అలంక రింపబడినవి. ఆ కుంతలములు హరుని మనస్సు హరించినవి. మలినాత్ముడు ఎవడు చేసిన ఉపకారాన్ని స్మరించడు కదా!

బ్రహ్మచర్య నియమాదచంచలా నాయికా యది బలాయమర్దినీ।
నాయకశ్చ సుమబాణ సూదనః వేదికో రతిరహస్య మేనయోః॥

బ్రహ్మచర్య నియమము నుండి చలించని మహిషాసురమర్దిని నాయకు రాలు. మదనారి నాయకుడు. వారి రతి రహస్య మెవ్వరెరుగుదురు?

లోచనోత్సవవిధౌ విశారదే వారిదావరణ దోషవర్జితే।
మర్దయత్యపి నభోగతం తమః శ్యామికారహిత సున్దరాకృతౌ॥

భాతి శీతకిరణస్త నన్దయే ప్రాణనాయక జటాకుటీ జుషి।
శుభ్రపర్వతతటే శుభాఙ్గి! తే సమ్మదాయ న బభూవకా
నిశా। 22

నేత్రములకు పర్వము కలిగించుచున్నది, మేఘావరణాది దోషములు లేనిది, మచ్చలేని ఈశ్వర జటాజూటవానియైన బాలచంద్ర కాన్తిచే ఆకాశమందలి తమము (అంధకారము) అంతరింపగ, నిర్మలమగు ఆ పర్వత ప్రదేశమున మీ దంపతులకు ఏ రాత్రి సంతోషమునకు కాలేదు? (ప్రతిరాత్రి ఆనందదాయకమే అని భావము)

సన్తు భూషణ సుధాంశు దీధితి వ్యక్తముగ్ధముఖశోభయోర్మిథః।
తాని తాని గిరిజా - గిరిశయోః క్రీడితాని జగతో
విభూతయే॥ 23

భూషణ చంద్రకాంతిచే వ్యక్తమగు ముఖశోభగల ఆ గిరిజా - గిరీశుల క్రీడితములు జగద్విభూతి కగునుగాక!

మోదకాదన పరస్యసృష్టయే క్రీడితం జనని వాం కిమప్యభూత్।
శక్తిభృత్తనయరత్న జన్మనే కిఞ్చిదీశ్వరి బభూవకారణమ్॥24

మోదకాదనుడగు గణపతి జనించుటకు మీ దంపతుల క్రీడ జరిగినది. శక్తిధరుని (సుబ్రహ్మణ్యుని) జననమునకై కించిత్ కారణమైనది.

మాధురీ రసపరిప్లుతా ఇమాః కావ్యకణ్ఠ విదుషో రథోద్ధతాః।
ఆదధత్వచలనాథనన్దినీ మానసే కమపి మోదముత్తమమ్॥ 25

మాధురీరస పరిప్లుతములగు ఈ కావ్యకంఠుని రథోద్ధతా వృత్తములు పర్వత పుత్రి మానసమున మోదమును కలిగించును గాక!

ఇతి శ్రీ మహర్షి రమణ భగవత్పాదాన్తేవాసినో వాసిష్ఠస్య
నరసింహనామ్నోః గణపతిమునేః కృతావుమానవ్రాసే
ద్వాదశః స్తబకః సమాప్తః.
సమాప్తంచ తృతీయం శతకమ్.
సర్వతంత్ర స్వతంత్ర ఆ. నరసింహశర్మ విరచిత
సరళ ఆంధ్ర తాత్పర్యము సమాప్తము.
పార్వతీ పరమేశ్వరుల సల్లాపము.

నాలుగవ శతకము : మొదటి స్తబకము

భవాబ్ధిం తారయతాద్భవస్తం హాసోఽద్భుతః
కుంజరవక్త్రిమాతుః।
యో హస్తిబిమ్బాధరలజ్జనేఽపి వ్యక్తాలసత్వోహరితాంతమాంసి।

దొండపండువంటి అధరమును దాటుటకు కూడ నలసమగు గజాననుమాతృమూర్తి యొక్క అద్భుతహాసము దిక్కులలమస్సును తొలగించుచు, మాకు సంసారతారక మగుగాక!

సక్తః సదా చన్ద్రికలాకలాపే సర్వేషు భూతేషు దయాం దధానః।
గౌరీ కటాక్షో రమణోమునిర్వా మదీయ మజ్ఞాన మపా కరోతు।

సర్వభూత దయావహము అవతంసిత చంద్రకలాసక్తము అగు దేవీ మందహాసము ఆదార్య భగవాన్ రమణ మహర్షివలె నా అజ్ఞానమును తొలగించు గాక!

కృపావలోకో నగకన్యకాయాః కరోతు మే నిర్మలమన్తరఙ్గమ్।
యేనాఙ్కితః శఙ్కర ఏకతత్త్వం విశ్వం లులోకే
జగతే జగౌ చ॥ 3

శంకర భగవత్పాదులవారు దేవీ కటాక్ష మహిమచేతనే అద్వైత సిద్ధాన్తాన్ని లోకానికి ప్రసాదించేరు. ఆ కటాక్షమే నా ఆంతరంగ నైర్మల్యాన్ని సాధింప వలసినది.

కాలీ కటాక్షో వచనాని మహ్యం దదాతు మోచామద మోచనాని।
యత్పాతపూతం రఘువంశకారం నరాకృతిం ప్రాహురజస్య
నారీమ్॥ 4

కాళిదాసు కాళీప్రసాదం చేత రఘువంశాది మహాకావ్యాలను రచించి మహాకవి అనిపించుకున్నాడు. ఆ దేవీ ప్రసాద దృష్టి నన్ను మధురకవిగ చేయుగాక!

యుష్మాక మగ్ర్యాం వితనోతు వాణీ మేణీదృగేషా
గిరిశస్యయోషా।
యస్యాః కటాక్షస్య విసారివీర్యం గిరామయం మే వివిధో
విలాసః॥ 5

ఏ దేవీ కటాక్షము నాయందు కవితా వైభవంగా వ్యక్తమయిందో అదే మీకు వాక్పాటవాన్ని కలిగించు గాక!

నగాత్మజాయాః కరుణోర్మిశాలీ దృగన్త సన్తానదుసీ ప్రవాహః।
భీష్మేణ తప్తైన్భవనామకేన గ్రీష్మేణ యుష్మాంచ్ఛిరీ
కరోతు॥ 6

మండు వేసవి అనే సంసార తాపతప్తులగు మీకు నగకన్యకా కరుణా ప్రవాహము తావళా న్తిని కలిగించుగాక!

అజస్రమార్ద్రా దయయాఽన్తరజ్గే యథాభవో నిమ్నగమో త్త
మాజ్గే।
సన్తాపశా న్తిం భవసుందరీ మే కరోతు శీతేన విలోకితేన॥ 7

ఓ దేవీ! శివుని శిరసున గంగవలె నీ అంతరంగంలో కరుణా ప్రవాహం ఉంది. దానితో చల్లగ చూచి నా తాపశా న్తిని చేయుము.

పుణ్యాసదాపీశ్వర ఏవసక్తా పతివ్రతా సామ్యమితా తవేక్షా।
కులాచలాధీశ్వర కన్యకే మే సంహారమం హో వితతే విధత్తామ్॥

ఓ నగకన్యా! పతివ్రతవలె పుణ్యము, ఈశ్వరసక్తము అయిన నీ కటాక్షము నా పాప సంహతిని సంహరించుగాక!

శర్వస్యరామే నియమేనహీనా శ్యామా తవేక్షా గణికాఙ్గనేన।
నీచేఽపి మర్త్యే నిపతత్యనర్ఘా బిభర్తినాషోడశయః సువర్ణాన్॥ 9

భవపత్నీ! నీ శ్యామేక్షకు ఒకటే నియమం. నీచుడైనా పదునారు సువర్ణాలను ధరించినవానిపై వేశ్యవలె ప్రసరించును. (షోడశాక్షరీ మన్త్రజపపరుడై నీచుడైనా సమ్ముదగు వానిపై నీ దయ కలుగును.)(శ్యామ అనగా యౌవనము కలది. నల్లనిది).

పద్మాయతాక్షి! క్షితిధారికన్యే! కటాక్షనామా తవకాలసర్పః।
యంసన్దసత్యేష జగత్సమస్తం విస్మృత్యబాహ్యే నదధాతి
మోహమ్॥ 10

పద్మలోచనవగు ఓ భూధరకన్యా! నీ కటాక్షమనే కాలసర్పం కరచిన మోహినవాడు జగమును మరచినా మోహాన్ని చెందడు.

ఈశద్విషా శైలమహేన్ద్రికన్యే! కరోతుమైత్రీం విషమాయుధేన
ప్రభాషతే పాతకి నశ్చ పక్షే కుతః కటాక్షో న తవామ్బ ముగ్ధః॥

ఓ మాతా! నీ కటాక్షము ఈశ్వరుని జయింపదలచిన మన్మథపక్షము వహించి వాని కనుకూలముగ నున్నది. ఇది దాని మూర్ఖత్వము కాదా? (రాజ తంత్రము నడుపు ప్రౌఢునివలె మెలగుచున్నది. కాన మూఢత్వము కాదు.)

కృపాన్వితః కర్ణసమీపచారీ శ్రీమాన్సదా పుణ్యజనానుకూలః।
సామ్యం కురూణామధిపస్య శంభోః ప్రాణప్రియే! తే భజతే
కటాక్షః॥ 12

పుణ్యజనానుకూలము. కృపాన్వితము, కర్ణసమీప సంచారియు నగు నీ కటాక్షము కురురాజ సాదృశ్యము నందుచున్నది.

పుణ్యజనులు = పుణ్యాత్ములు.
కృపాన్వితము = దయకలది, కృపాదార్యునితో ఉన్నది.
కర్ణసమీపచారీ = చెవి దగ్గర ఉన్నది. కర్ణుని దగ్గర కందుచున్నది.

కర్ణాన్తికస్థోఽపి న ధర్మవైరీ కృష్ణోఽపి మాతర్న కులం నపాతి।
శీతోఽపి సన్దీపయతి స్మరాగ్నిం హరస్యతే శైలసుతే
కటాక్షః॥ 13

ఓ జననీ! నీ కటాక్షము కర్ణసమీపమందున్నను ధర్మవిరోధి కాదు. కృష్ణ మైనను నకులుని రక్షింపదు. చల్లనిదైనను స్మరాగ్నిని పెంచును. అని విరోధము భాసించును కాని చెవి వద్ద నుండి ధర్మరక్షకగును.

కృష్ణః కులంనపాతీ న = నల్లనిదైనను కులములను రక్షించును.

అయంకటాక్ష స్తవతోయవాహః కారుణ్యకాలే పరిజృమ్భమాణః।
గృహేషు లీనాన్సుఖినో విహాయ నిరాశ్రయాసించతి
విశ్వమాతః॥ 14

విశ్వజననీ! నీ కటాక్షమను మేఘము కారుణ్యకాలమున విజృంభించి ఇంటిలో సుఖంగా ఉన్నవారిని వీడి నిరాశ్రయులను తడుపుచున్నది. వర్షము నిరాశ్రయులను తడుపుట ప్రసిద్ధము. కాని, నీ దయ గృహలంపటులను వీడి సంగత్యాగులను ఉద్ధరించుచున్నది.

కస్యాపివాచా వపుషాబలేన సమస్య సర్వ్వోరపి యన్నిదేశాః।
అమ్భోధివేలాస్వపి నస్ఖలన్తి శంభోః ప్రియేఽయం తవ
దృక్ప్రసాదః॥ 15

వాక్ శరీర బలాదులచే సామాన్యుడైన వ్యక్తి యొక్క ఆజ్ఞలు సముద్ర తరంగాలకును అ్రవతిహతములగును. అది నీ కటాక్ష ప్రభావము (సేతుబన్ధ నము సూచితము.) మానవుల ఆజ్ఞలను సముద్రము మన్నించుట నీ ప్రభావము.

ద్వారేమతేషాం విచరన్తి శూరాః సౌధేషు సారఙ్గ దృశస్తరుణ్యః।
ప్రగల్భవాచః కవయః సభాసు శర్వాణి తే ఏషు కృపాకటాక్షః॥

నీ కటాక్షము ప్రసరించిన వాని వాకిట కత్తులువట్టి భటులు సేవ చేస్తారు. కవులు సభలలో శ్లాఘిస్తారు. సౌధములలో కాంతలు ఆదరిస్తారు.

యత్రామ్బ! తే కోఽపి కటాక్షలేశః సదుర్జయః సజ్జరసీమ్ని
శూరః।
పూర్వం దివం పూరయతి ద్విషద్భిస్తతో యశోభిర్భువ
విన్దుగౌరైః 17

ఎవనియందు నీ కృప కాస్త కలుగుతుందో వాడు మొదట తన శత్రువుల చేత స్వర్గాన్ని, తరువాత కీర్తిచేత భూమిని నింపుతాడు.

యం తారకాకాన్త కలాపకాన్తే! నలోకసేకోఽపి నలోకతేతమ్।
యం లోకసే తేన విలోకితోఽపిశ్రియంసమృద్ధాం సముపైతి
లోకః॥ 18

ఓ చంద్రశేఖరకాన్తా! నీవు చూడకపోతే వానిని ఎవరూ చూడరు. నీ చూపు లక్ష్మి నివాసము. నీవు చూచిన వ్యక్తి చూచినవాడు, కూడా పుష్కలంగా సంపదను పొందుతాడు.

సుధాం హసన్తీ మధు చాక్షిపన్తీ యశోహరన్తీ వనితాధరస్య।
పరిష్కరోత్యస్య కవిత్వధారా ముఖం హరప్రేయసి! లోకసే
యమ్॥ 19

అమృతమును మించి అధరము కన్న మధురమై మధువును చిమ్ము కవితాధార నీ కటాక్ష మున్నవానికి కలుగుతుంది.

సర్వేన్ద్రియానందకరీ పురన్ధ్రీ విద్యానవద్యా విపులాచ లక్ష్మీః।
ఇయం త్రితన్త్రీ పురుషస్య యస్య దుర్గే! త్వయా
దృష్టమిమంతు విద్మః 20

సర్వేన్ద్రియానందాన్ని కలిగించే భార్య, ఆనవద్యమగు విద్య, గొప్ప సంపద ఎవరికిని ఉంటాయో వానిని నీవు అనుగ్రహించే ఉండాలి. నీ దయలేని వాని కివికలుగవు

ముధాక్షిపస్యద్రిసుతే! కటాక్షాన్ కైలాసకాన్తారమహీరుహేమ।
ఇతః కిరేష త్తవ నాస్తి హానిః సిధ్యత్యభీష్టం చ సమస్తమస్య॥

పర్వతపుత్రీ! కైలాస కాంతార వృక్షాలను ప్రయోజన రహితంగా చూస్తున్నావు. ఆ చూపు నాపై ప్రసరించిన ఆనంత శుభములను నేను పొందుతాను. నీకా - నష్టం లేదు.

శీతాచలాధీశకుమారి! శీతః సంరక్షణే సంశ్రితమానవానామ్।
దుర్ధర్ష దుష్టాసురమర్దనేపు నితాన్తముష్టశ్చ తవావలోకః॥ 22

హిమగిరి తనయా! నీ కటాక్షము ఆశ్రితసజ్జన రక్షణయందు చల్లనిది. దుర్జనులను శిక్షించుటలో చాలా ఉష్ణమైనది.

రుషాసమేతం విదధాతి నాశం కరోతి పోషం కృపయా
సనాథమ్।
అమౌషధస్యేవ తవేక్షితస్య యోగస్య భేదేన గుణస్య భేదః॥

మాతా! నీ కటాక్షము రోషయుతమై నాశాన్ని కలిగిస్తుంది. కృపతో కూడి పోషిస్తుంది. కలసిన రోషకృపల యోగంవల్ల ఏ విధంగా యోగ భేదంచే గుణ భేదమును ఔషధము కలిగిస్తుందో ఆలాగే గుణభేదాన్ని కలిగిస్తుంది

నాశాయతుల్యోద్ధత కామ లోభ క్రోధ త్రిదోషస్య భవామ యస్య।
శివప్రియే! పీక్షిత భేషజం తే క్రీడాని భక్త్యా వద భోః కియత్యా॥

వాత పిత్త కఫాంవరె ఉద్ధతములైన కాము లోభ క్రోధాలు భవామయాన్ని (జన్మ అనే రోగాన్ని) కలిగిస్తున్నాయి. దానికి నీ కటాక్షమే మందు. నేను నీవద్ద ఆ మందు సేవించవడంచేను. దానికి ఎంత భక్తిధనం చెల్లిందాలో విశదీకరించు.

అభీప్సతాం చారణసిద్ధసఙ్ఘైః త్రిష్టుబ్విశేషా అపి మర్త్యసూనోః।
కృపాకటాక్షైర్వినతాన్ననానాం కపర్దినః సమ్మదయన్తు
కాన్తామ్॥ 25

కృపాకటాక్షంచేత వినీతులను పవిత్రం చేస్తూన్న సిద్ధసేవ్య ఆగు కపర్ది కాన్తను మానవకృతాలైన ఈ త్రిష్టుప్ వృత్తాలు సేవించును గాక!

ఇతి త్రయోదశః స్తబకః సమాప్తః.
కటాక్షమహిమాను వర్ణనమను వదమూడవ స్తబకము
సమాప్తము.

రెండవ స్తబకము

కారణ మఖిల మతీనాం వారణ మన్తర్లస త్తమసః।
మన్దస్మితం మహేశ్వర సుదృశోమే శ్రేయసో భవతు॥ 1

సకల జ్ఞానములకు కారణములోని అజ్ఞానమును నశింపచేయునది అయిన మహేశ్వరీ హాసము శ్రేయోదాయకము కావలసినది.

విశ్వతను స్తనుగాత్రీ వజ్రమయీ పుష్పసుకుమారీ।
సర్వస్య శ క్తిరబలా కాలీగౌర్యంబికా జయతి॥ 2

ఓ దేవీ! నీ తనువు విశ్వము. అయినా, తనుగాత్రివి (అల్పమగు శరీరము కలదానివి); సర్వశక్తవు; కాని అబలవు. వజ్రస్వరూపవు; కాని సుకుమారివి; కాళివి: కాని గౌరివి; అంబికా! విరోధ మున్నట్లున్నను విచిత్ర స్వభావము కల దేవివి కాన సర్వ సమర్థురాలవు.

తామాహుర్జగదమ్బాం గౌరీం కేచిత్పరే కాలీమ్।
సా గౌరీ మహిలాతను రమ్బరతను రుచ్యతే కాలీ॥ 3

ఆకాశ శరీరం కల నిన్ను కాళీ అని, మహిళా తనువు ధరించిన నిన్ను గౌరీ అని కవులు నుతిస్తారు. అంచేత, ఎలా వ్యవహరించినా ఒకటే.

పాచకశ క్తేః కాల్యాః కేవల లిఙ్గే న భిద్యతే కాలః।
యత్సాకతో గభీరాద్భువనే సర్వేఽపి పరిణామాః॥ 4

పరమేశ్వరుని పాచక శ క్తికే కాళీ అని పేరు. భూతాది వ్యవహార హేతువు కాలము. ఈ రెండింటికి లింగ భేదమే గాని భావ భేదం లేదు. ఈ లోకంలో అతి గంభీర పరిణామాలన్నీ ఈ పాచకత్వం వలననే కలుగుతున్నాయి. పాచకత్వమే కాలము.

సర్వభువనాశ్రయత్వాత్ కాలీ నామ్నా దిగన్యేన।
లోకేతు వ్యవహరణం విదుషాం దిక్కాలయోర్భాక్తమ్॥ 5

సమస్త భువనానికి ఆశ్రయము దిక్కు. అంచేత దిక్కు - కాలము - రెండూ అవిన్నాలు. దిక్కు, కాలము అని భిన్న వ్యవహారము గౌణము. ముఖ్యము కాదు. కాననే, కాళీ కాలః దిక్కు అనునవి దేవీ రూపాలే. సర్వాశ్రయమే దిక్కు.

దిగదితిరగాద్యఖణ్డా పరిణమయిత్రీ స్మృతా కాలీ।
దక్షస్యైకా దుహితా సా ద్వే గుణభేదముద్గదృశామ్॥ 6

అఖండమైన దిక్కే ఆదితి. (ఆదితి అనగా ఖండత్వం లేనిది.) పరిణామం చేసే శక్తి కాళి. దక్షపుత్రిక యైన సతీదేవికే వ్యాపార వ్యవహార భేదంచేత ఆదితి, కాళి అని పేరులు పామరులలో కలిగేయి. సర్వాశ్రయ ఆదితి. పరిణామయిత్రి శక్తి కాళి. తత్త్వదృష్టిలో రెండూ ఒకటే.

దేహేదేహే సేయం కుణ్డలీనామ జగదమ్బా।
సాస్వపితి సంసృతిమతాం యఞ్జానానాం ప్రబుద్ధాస్యాత్॥ 7

ప్రతి దేహమందు ఆదే కుండలిని శక్తి అనే పేరుతో ఉంటుంది. దానిని యోగంచేత స్మృతి కలిగినవానిలో ఆది శక్తికి, ముక్తికి అవుతుంది. లేనివాని దేహంలో నిద్రించి, బంధానికి అవుతుంది.

మూలాధారదగ్నిర్జ్వలతి శిరస్తః శశీ ద్రవతి।
కుణ్డలినీమయి మన్యే వీణాశయనాత్ప్రబుద్ధేయమ్। 8

మూలాధారమందున్న పరావాక్ రూపమైన అగ్ని శక్తి ప్రబుద్ధమై జ్వలిస్తూంది. శిరసునందైన అమృతకల స్రవిస్తూంది. కాబట్టి ఇది కుండలినీశక్తి విజృంభణమని భావిస్తున్నాను. నాలుగవ స్తబకములో 6.8 పద్యములలో చెప్పిన తీరున యోగయుక్తులకు వెన్ననం దగు అస్థిపంజరమే వీణగ రూపకముతో తెలుప బడినది. అందు శక్తి ప్రవాహమే ప్రబోధము. ఇది పశ్చాన్నాడీ ప్రవాహము.

యద్రవతి తత్రకిం త్వం కిం తత్ర త్వమసి యజ్జ్వలతి।
కిము తత్రాసి మహేశ్వరి! యదుభయమే తద్విజానాతి। 9

మూలాధారమందు అగ్నిరూపమున జ్వలించు శక్తి నీ రూపమా? లేక శిరస్సునందుండి సోమరూపమున స్రవించునది నీ రూపమా? లేక ఈ రెండిందినీ తెలియుట నీ రూపమా? ఏది? రెండిందికి హేతువగు దహరాకాశమే నీ రూపము. అదే నీ వాసమా? అన్నిందికి నీ విలాసమనియే భావము.

ఏతా వగ్నీషోమౌ జ్వాలాభిశ్చన్ద్రికాభిరపి।
ఆవృణు తస్తను మనయోర్వ్యక్తి త్వం మే పశుర్భవతు॥ 10

మూలాధారాగ్ని శిరశ్చన్ద్రికలా - రెండూ జ్వాలలచేత. వెన్నెలచేత దేహమన్నంతనీ వ్యాపించి ఉన్నాయి ఆ రెండిందికి భేద భావంచేనైన నా వ్యక్తిత్వం

కారము బలిపశువు కావలసినది. (ఇది అగ్నీషోమములకు అంతర్యాగ సమారాధనము. తత్త్వరూపము. 'అంతర్యాగ సమారాధ్యా' అని లలితా స్తోత్రభావము.)

అగ్నిస్త్వం సోమస్త్వం త్వమదోజ్వలసి ద్రవ స్యూర్ద్వామ్।
అమృతమనయోః ఫలం త్వం తస్య చ భోక్త్రీ చిదమృత్వమ్॥

ఆ జ్వలించు అగ్నివి నీవే! ద్రవించు సోమరూపమూ నీవే! మూలాధారమున జ్వలనరూపంలోను, శిరసున ద్రవరూపంలోను నీవే వ్యవహరిస్తున్నావు. దీని ఫలమే అమృతము దాని ననుభవించునది కూడా నీవే భేదభావంచేనైన వ్యక్త్యహంకారము బలి కాగా, భాసించు భోక్తగా జగన్మాతయే భాసించును. సర్వము ఆమె చిత్కళారూపము.

కిన్ను సుకృతం మయాకృత మఖిలేశ్వరి! కిం తపస్తప్తమ్।
క్రీడయసి మాం ప్రతిక్షణ మానన్దసుదానిదావస్తనః॥ 12

అఖిలేశ్వరి! నేను ఏ సుకృతాలు చేసేనో? ఎంత తపము చేసేనో? ప్రతిక్షణమందును నీ కటాక్షంచేత ఆనందానుభవము కలుగుతూంది.

క్షాంతం కిం మమ దురితం శాన్తం కిం దేవి తే స్వాన్తమ్।
అనుగృహ్ణాసి విచిత్రం మామప్యపరాధినాం ప్రథమమ్॥ 13

నా పాపములు క్షమించినవా? లేక నీ హృదయము శాన్తానురాగముతో నిండినదా? అనేక అపరాధాలు చేసి ఉంటాను. అలాటివారిలో మొదటివాడనైన నాపై నీ విశిష్టానుగ్రహం కలుగుతోంది.

కాలే కాలే సన్ధ్యారూపా నో పాసితా భవతీ!
విచ్ఛిన్నః స్మార్తాగ్నిస్తే తా కుత ఏవ వహ్నినామ్॥ 14

త్రికాలము లందు సంధ్యారూపవగు నిన్నారాధించు సంధ్యావందనమైనను ఆచరించలేదు. వివాహాగ్ని విచ్ఛిన్నమైనది. అగ్న్యారాధన లేదు. ఇక శ్రౌతాగ్ని నారాధించుట ఎలా సంభవము? శ్రౌతస్మార్త కర్మలను నిర్వహింపకుండుట పాపము. అట్టి నన్ను అనుగ్రహిస్తున్నావు.

దాతుం నార్హితమన్నం బహుదేవేభ్యశ్చ భూతేభ్యః।
యత్కిఞ్చిదార్హితం వా కలత్ర పుత్రాన్వితోఽశ్నామి॥ 15

నేను ఇష్టకర్మలు చేయకపోయినా పూర్తకర్మ లాచరించేననే భావం కూడా నీకు వద్దు. నేను బాగా సంపాదించి అన్నదానం చేయలేదు. ఏ కొంచెమో సంపాదిస్తే ఆది ఆలుబిడ్డలతో తినేస్తున్నాను. దేవబలి, భూతబలి విధివిగా చేయ లేదు.

కశ్చిదపి పాపహారీ నపురశ్చరితశ్చ తే మన్త్రః।
కం గుణ మభిలక్ష్యమమ ప్రబుద్ధ్యసేఽన్తర్జగన్మాతః॥ 16

పాపహరమైన నీ మంత్రాలలో ఎదీ పునశ్చరణము చేయలేదు. ఏ విశిష్ట గుణము నాలో లేదు. అయినా, నాతో ప్రబోధము నంది ఆనందింప చేస్తున్నావు. (అనేకంగా మంత్ర జపము చేసినా గణన పునశ్చరణము మొదలగు ప్రక్రియలు చేయకుండుటచే అట్లు కవి పలికినాడు)

తవమయి పృథక్తనూజ్రేమా చేత్పక్షపాతోఽయమ్।
అథవా సతాం నిసర్గః సోయఽం త్వయిదామ్బ! నమ్యావ్యః॥

నేను గణపతిని; నీ పుత్రుడను; అంచేత పక్షపాతమా? ఏమో! భక్తులందు ఆది సజ్జనులకు స్వభావం. అంచేత, నీలోనూ ఆ ఆదరం ఉండవచ్చును (అంతే గాని, నా కర్మ విశేషఫలము ఈ అమృత రసాస్వాద హేతువు కాదని కవి ఆర్ష బుద్ధితో పలికిన వాక్యము.)

లక్ష్యం వినైవ మన్త్రః కిం సిధ్యతి కోటిశోఽప్యుక్తః।
దర్మన్తద్యది లక్ష్యం తవరూపం గలతిహా! మన్త్రః॥ 18

నిజంగా హేతువులైన సాధన విశేషాలను తెలుపుతున్నాడు:—లక్ష్యం లేకుండా మంత్రాలను అక్షర లక్షలు అనే సంఖ్యా పరిగణనతో జపం చేస్తే ఆది సిద్ధినందదు. లక్ష్యం ఉంచి జపం చేస్తే మంత్రము నీ రూపాన్ని ధరిస్తుంది. అలా మూర్తి ధ్యానం చేస్తే మంత్రం మరి సాగలేదు.

సంకల్పానాం వాచా మనుభూతీనాంచ యన్మూలమ్।
యత్రప్రాణోబద్ధస్తల్లక్ష్యం దేవి! తే రూపమ్॥ 19

ఆ రూపం ఇది: వాక్ ప్రాణ మనోనుభూతులకు ఏది మూలమో అదే నీ రూపము. అదే ధ్యేయంగా ఉంది. అదే గమ్యం కూడా.

నైసర్గిక స్వవృత్తే రహఙ్కృతేర్మూల మన్విష్య।
త్వాం కిల సాక్షాత్కురుతే రమణమహర్షేరియం దృష్టిః॥ 20

అహంకృతి సహజవృత్తి. దానిమూలాన్ని అన్వేషించి తెలియుట జీవన్ముక్తి. ఆ సాధననే భగవాన్ రమణ మహర్షి అనుభవంతో శిష్యులకు ఉపదేశించారు.

మన్యే పర్వతకన్యే మమ సేయమహఙ్కృతిర్మహతీ।
అవతరతా వర్షగణై రపి తన్మూలం న లబ్ధమహో॥ 21

నేను అనేక సంవత్సరాలుగా అహంవృత్తి మూలాన్ని అన్వేషిస్తున్నాను. నాకు ఆది లభ్యము కాలేదు. కాబట్టి, నాలో మలినాహంకారము నశింపలేదని భావిస్తున్నాను. (అహంకారము కానరాలేదు. లేదు కాని, ఫలాభావముచేత అహం కారస్థితి ఉపశమింపబడుతూంది) బ్రహ్మ నిష్ఠ వేరు. ఉత్తమ పురుష దర్శనం వేరు. ఉత్తమ పురుష దర్శనం వేరు. ఉత్తమ పురుష దర్శనం చేతనే జీవన్ముక్తి. బ్రహ్మనిష్ఠ జీవన్ముక్తియే ఉత్తరాయణ గమనమని తద్విదుల భావన.

ఏష ప్రౌఢో భగవతి! బహలం గర్జత్యహఙ్కారః।
ఏతస్మిన్నయికాలే భవతీ చాబోధి కుణ్డలినీ॥ 22

నాలో అహంకారము ప్రౌఢంగా గర్జిస్తోంది. ఆ సమయంలోనే కుండలినీ ప్రబోధము జరిగినది. అయినా, అహంకార పూర్తినాశము జరుగలేదు. (పూర్వ శ్లోకంలో వివరణ ఉంది.)

తవ పశ్చాత్యమ్మూతిం జానాతి న సోఽయ మద్యాపి।
ప్రాగివ గర్జతి ధీరం బిభేతి మృత్యోర్ననేదిష్ఠాత్॥ 23

దేవీ స్వరూప నిష్ఠయే బ్రహ్మనిష్ఠ. తదుపరితి సత్యరూప దర్శనము. అది జరుగలేదు కాబట్టి, స్వరూప నిష్ఠకు పూర్వమందు వలె అహంకారము గర్జి స్తూంది. కాని, త్వరలో దాని సంపూర్ణ నాశనము సత్యదర్శనంతో జరుగుతుందని మరణ భీతి లేక అది ఉంది. త్వరలో దాని నాశము జరుగుతుంది.

అతి పుష్టమహంకారం పశుమేతం తుభ్యమర్పయతే।
ప్రమథపతి ప్రాజ్ఞేశ్వరి! గణపతి రేకా స్త భక్తోఽయమ్। 24

ఏకాంత భక్తుడైన ఈ గణపతి అహంకార బలివశువును నీకు అర్పిస్తు న్నారు. ఆ బలి గ్రహించి అనుగ్రహించు.

ఉపగీతయోః గణపతేః ఉపతిష్ఠన్తామిమాః ప్రీత్యా।
ఉత్సవసహస్రలోలా ముకారవాచ్యస్య గృహనాథామ్॥ 25

కుండలిని ప్రబోధ పీఠికలందు సంచరించు ఉమాదేవి నా రచించిన ఈ ఉపగీతులను ఆలకించి ప్రీతురాలు కావలసినది. ('ఉ' - పరమేశ్వరుడు తస్య ఓఃమ్‌వాని వ్యాపారాలను, మామతి కాన ఉమా అని వ్యాఖ్యచేసి ఉన్నారు.)

చతుర్థః స్తబకః సమాప్తః.
ఉపాస్య దేవీ తత్త్వ ప్రదర్శనమను
14వ స్తబకము ముగిసెను.

మూడవ స్తబకము

ఆపదామపహరన్తు తతం నః సమ్పదామపి దిశన్తు సమృద్ధిమ్।
దన్తకున్దరుచిదన్త బలాని వ్యోమకేశ సుదృశోహసితాని॥ 1

(మల్లెల వంటి) దన్తకుంద కాన్తిచే పోషించబడి బలమైన దేవిహాసములు మాకు ఆపదలను తొలగించి సంపదలను నీయవలసినది.

అల్పమప్యధికశక్తి సమృద్ధం మన్దమప్యధికసూక్ష్మ విసారమ్।
సుస్మితం స్మరవిరోధిరమణ్యాః కల్పతాం మమ కులస్య శుభాయ॥ 2

అల్పమైనదైనా మహాశక్తిపంతము. మందమైనదైనా సూక్ష్మప్రసారం గల దేవి మందహాసము మా కులానికి శుభప్రదము కావలసినది.

పుష్కరాద్రివిమతో భువమేతాం భూమి తశ్శశదరం క్రమమాణా।
నైవముచ్ఛతి పదం బతపూర్వం నోత్తరం ప్రజతి నేశపురన్ధ్రి॥

దేవి పాదము మొదట ఆకాశమున న్యస్తము. దానిని వీడకుండానే సర్గాదిలో సూర్యబింబంపై పాద న్యాసం ఉంచింది. దానిని వీడకుండానే భూమి మీద. దానిని వీడకుండా చంద్రమండలం మీద పాదన్యాసం జరిపించింది. ఈ సృష్టిక్రమంలో పూర్వసృష్టి విస్మృతం కాలేదు. ఉత్తర సృష్టి క్రమాభివృద్ధి నందినది. ఈ పదక్రమం లోక విరుద్ధము కాన, ఆశ్చర్య జనకము.

ఉన్నచోట వుండి వెడలుట జరుగదు కదా!

భూషణేష్వివ సవిత్రి! సువర్ణం మృత్తికామివ ఘటేష్వఖిలేమ।
విశ్వవస్తుషు నిరస్త విశేషాం దేవి! పశ్యతి సతీం విబుధస్త్వామ్॥

బంగారు ఆభరణములందు బంగారమువలె, మట్టి పాత్రలందు మన్నువలె ఈ జగమునెంచంతటను స్వరూపము వివర్తోపాదానముగ నున్నది. నామరూప

వికారాంశము పీడి స్వరూప దర్శనమే పాండిత్యము. స్వరూపాన్ని పీడకుండా రూపాంతరం చెందుట వివర్తము. ప్రతి బంగారు వస్తువునందు ఉన్నది బంగారమే కాని దుద్దు, హారము, ఉంగరము అని వ్యవహారం మాత్రము భిన్నము. అట్టి మార్పునకే వివర్తమని పేరు. ప్రపంచము సద్రూపము.

కిట్టభూతమఖిలేశ్వరజాయే! దృశ్యజాతమఖిలం నిజపాకే।
ప్రాణ-బుద్ధి-వచసా మిహవర్గః సారభూత ఇతి సూరిజనోక్తిః॥5

ఈ విశ్వంలో ప్రాణము - జలసారము; బుద్ధి - అన్నసారము; వాక్కు-తేజఃస్సారము. ఈ మూడే సారమైనవి. వీనికే సంస్కారాదులు. మిగిలినదంతా కిట్టము. అశిత మన్నం త్రేధా విధజ్యతే అని ప్రారంభించి అన్నమయం మనఃఆపోమయఃప్రాణఃతేజోమయ వాక్ అని ఛాందోగ్యము వివరించింది.

సారమీశ్వరి! తిలేష్వివత్రైలం విగ్రహేషు నిఖిలేషు నిగూఢమ్।
యే ధియా మథనతో విదురేకం తే భవన్తి విబుధాస్త్వయిలీనాః।6

నువ్వులలో నూనె ఉన్నట్లు శరీరంలో సారమైన నీ తేజము నిగూఢముగా ఉంది. దానిని ధ్యానాదులచేత, తపముచేత ఎవరు తెలుసుకుంటారో వారే నీ నిజ రూపాన్ని తెలిసి తరిస్తారు.

ఆయసం త్రితువనేశ్వరి పిణ్డం వహ్నినేవ తపసా తను పిణ్డమ్।
యస్యచిజ్జ్వలన జాలమయం స్యాత్ తత్తమమ్మ!
సతవాలయభూతః॥ 7

అగ్నితప్తమైన ఇనుము అగ్నిరూపమే అవుతుంది. అలాగే తపాదులచే మానవ శరీరము తత్వమై నీ చైతన్యరూపతను పొందుతుంది అట్టి యోగి ధన్యుడు.

యోఽరణేర్మథనతోఽతి పవిత్రం వీతిహోత్రమివ వీతకలఙ్కమ్॥
ప్రాణముజ్జ్వలయతి స్వశరీరాత్ త్వామసావభయదేర్హతి
యష్టుమ్॥ 8

అరణిలో మథనము వలన పుట్టిన అగ్ని యాగాదికానికి అర్హము. అలాగే ఈ శరీరమే అరణి ప్రణవమే ఉత్తరారణి ధ్యానతపాదులు మథనము.దానివలన నైన నీ రూపమును చూచినవాడే అంతర్యాగాదులు చేయుటకు అర్హుడు ప్రాణ సముజ్జ్వలనమే నీ రూపము.

ప్రాణతా శ్వసితమేవ విచార్యం కుర్వతా కరణమేవ నిభాల్యమ్।
గచ్ఛతా గమనమేవ విశోధ్యం తత్తనౌ మథనమాగమబోధ్యమ్॥

ధ్యాన మార్గాలు వివరిస్తున్నాడు: నడుచునప్పుడు గమనమే ధ్యేయము. శ్వాసించు నప్పుడు శ్వాసక్రియయే ధ్యేయము అనగా, విస్మృతి లేకుండా శ్వాస క్రియను గమనించుట యోగమథనము. వనులు చేసేటప్పుడు క్రియాప్రదాలకమే ధ్యేయం కావాలి. ఈ విధమైన అభ్యాసమే ఆగమనిద్ధమైన మథనము.

యోరసం పిబతి మూర్ధసరోజాద్ సోమపోఽయ మనఘః
ప్రయతాత్మా।
అగ్నిహోత్రమఖిలేశ్వరి! నిత్యం మూలకుండ దహనస్థితి రస్య॥

"విచ్ఛిన్నాః స్మార్తాగ్నేః క్రతా కుతా ఏవ వహ్నినాం" అను దానికి సమాధానము. ఇదే అంతర్యాగము యాగమున సోమపానము చేసినవాడు సోమయాజి దాని తత్వము సహస్రార కమలము నుండి యోగసాధనచే స్రవించు రసమే సోమరసము. దాని నాస్వాదించినవాడే నిజమైన సోమయాజి. ఇది వశిష్ఠమైన వానికే సాధ్యము. మూలాధారాగ్నిని సదా జ్వలించుచున్న దానిని యోగసాధనచే గమనించుటయే నిత్యాగ్నిహోత్రము. దీనికి సంధ్యాది కాలాదులతో సంబంధము లేదు. నిత్యసిద్ధము. నిరంతరము. ఇదే అగ్ని విచ్ఛేదము కాకుండుట.

చిన్మయీ పిబసి సోమమిమకిం సోమ ఏవ కిమసా వసి మాతః।
పీయసేపిబసిచ స్వయమేకా పేయపాతృయుగలం కిముభూత్వా॥

ఓ దేవీ! నీవు పేయమైన శిరమున స్రవించు సోమరస రూపము నందితివా? లేక దాని ననుభవించుచుంటివా? లేక రెండునూ నీ రూపము లగుచున్నవా?

తైజసం కనకమగ్ని విత ప్తం తేజ ఏవ కనకాఙ్గి! యథాస్యాత్।
మోదరూపకలయా తవ త ప్తం తన్మయం భవతి మోదజ పిణ్డమ్॥

అగ్నిచేత తప్తమైన సువర్ణము అగ్నిమయమగును నీ ఆనందరూపకలచే తప్తమైన దేహము ఆనందమయమగును.

కాపి మోదలహరీ తవ వీచిర్నిర్గతా దశశతార సుధాబ్ధేః।
పూర్వయత్యఖిలమమ్బ! శరీరం నేహ వేద్మి పరమే జడభాగమ్॥

ఒకానొక నీ మోదకల నా సహస్రారము నుండి వెడలి శరీరమందంతట వ్యాపించి చైతన్యవంతము చేస్తూంది. నాకు జడభావము గోచరింపలేదు. అంతా చిన్మయంగా భాసిస్తూంది.

సేయ ముత్తమతమా నిపతస్తి శీతలాద్దశశతారపయోదాద్।
ప్రేరితాదఖిలరాజ్ఞి! భవ్యతా బుద్ధినన్యమవతాద్రస వృష్టిః॥ 14

నా సహస్రారమే చేమము అమృతస్రావమే వర్షము. శరీర క్షేత్రమున ప్రబలిన బోధరూపసస్యాన్ని ఆ రసము పోషించు గాక!

దుగ్ధసిన్ధు మథనాదమృతం వా శబ్దసిన్ధు మథనాత్ప్రణవో వా।
లభ్యతే సుకృతిభిస్తవవీచిర్మూర్ధకఞ్జ మథనాద్రస ఏషః॥ 15

పాల సముద్రాన్ని మధిస్తే అమృతం పుట్టింది. అలాగే శబ్దసాగరాన్ని మధిస్తే ప్రణవం ఆవిర్భవిస్తుంది. సహస్రారాన్ని మధిస్తే మోదకల ఆవిర్భవిస్తుంది. పుణ్యాత్ములే ఈ కార్యకరణంలో నిపుణు లౌతారు. అనుభవిస్తారు.

అస్తిమ ప్రవహతి ప్రతివేగం మజ్జసారమమృతం విదధానా।
బిభ్రతీ మదమనుష్ణ మదోషం మూర్ధకఞ్జ నిలయే తవధారా॥

మూర్ధకంజము నుండి స్రవించు నీ సోమరస సంపాతము మజ్జాసారమును అమృతంగా చేస్తూంది నీ బోధను విస్మృతి లేకుండా శీతలంగా దోషరహితంగా స్మృతిరూపంగా చేస్తూ ప్రవహిస్తూంది.

తైత్తరీయకథితో రసలాభः సోఽయమేవ సకలాగమవర్ణ్యే।
ఏతదేవ శశిమణ్డలనాథే! తన్త్రభాషిత పరామృతపానమ్॥ 17

"రసో వై సः" అని తైత్తిరీయము తెలిపిన రసలాభము ఇదే. దీనినే తాన్త్రికులు అమృతపానమని వివరిస్తారు. ఇది ఆంతర్యాగము. వైదికుల సోమ పానము, తాన్త్రికులు చేయు దేవీ నివేదిత సురాపానము బహిరాగ్యము అని భావము.

మూర్ధసోమమజరామరరూపే! యుక్తవీక్షణ కరేణ నిపీద్య।
శమ్భుసుందరి! సునోమి త్వాం ప్రదీప్తకులకుణ్డ నిశాన్తమ్॥

అజరామర రూపిణి! శివసుందరీ మూలాధారమందగు అగ్నిని ప్రబోధింప చేసితిని శిరసునందగు సోమరసమును యోగవీక్షణము చేత స్రవింప చేసితిని. ఆ రసమును మూలాధారాగ్నియందు హోమము చేయుచున్నాను. నీకు తర్పణము చేయుచున్నాను. ఇది అగ్నిసోమమచే అంతర్యాగము

దృష్టిరేవ రవిదీధితి రుగ్రా శీర్షకఞ్జ శశినం ప్రవిశన్తీ।
శీతలామృతమయీఖలు భూత్వా యోగినో ద్రవతి మోదకలాతే॥

యోగదృష్టియే సూర్యతేజము. అది శిరస్సునందగు చంద్రుని ద్రవింపించి చల్లబడి వెన్నెలవలె నగును. అది అమృతమయ రూపంలో శరీరమంతటా ద్రవపింపచును. ఇదే యోగసాధన అదే ఆనందప్రదము.

మూర్ధని ద్రవసి యోగయుతానాం చక్షుషి జ్వలసి శఙ్కరభామే।
తిష్ఠసి స్థిరపదా కులకుణ్డే బాహ్యతః స్ఖలసి నైవ కదాఽపి॥ 20

యోగయుక్తుల శిరసునందుండి సోమరస స్రావము జరుపుచున్నావు. నేత్రములందుండి తేజోరూప మందుచున్నావు. మూలాధారమున స్థిరముగనుండి స్థాలిత్యమునందలేదు. అట్లుండి మూడు తావులందు స్థిరస్థితియే నీ నిష్ఠానితి.

సా యది ద్రవతి మోదకలా స్యాత్ సాయది జ్వలతి
చిత్కలికా స్యాత్।
సా పరా స్థిరపదా యదితిష్ఠ త్యక్షరా భవతి కాచనసత్తా॥ 21

నీవు శిరమునందు ద్రవించి మోదకలగా ఉన్నావు. నేత్రమందు జ్వాలా రూపమున నుండి చిత్కల అని వ్యవహార మందేవు. స్థిరముగ నుండి అక్షర రూపము నందినావు. ఒకే చిత్కల స్థాన భేదంచేత వ్యవహారభేద మందినా చిదానందాత్మకత్వమే నీ రూపము.

పశ్యతా నయన మణ్డల వృత్తిం గృహ్యసేత్వ మచలాధిపకన్యే।
జానతా దశశతార విలాసం స్పృశ్యసే విదితమమ్బ రహస్యమ్॥

నేత్రమండలముల వ్యాపారమును మాత్రము చూచు వ్యక్తికి నీవు గోచర మగుదువు. సహస్రార రసస్రావమును తెలిసిన యోగికి నీవు స్పృశింప నర్హు రాలవు. రూపదర్శనము స్పర్శానుభూతి అను విషయభేదముచే నీవు గ్రహింప బడుదువను రహస్యము తెలిసికొంటిని. వ్యాపక శక్తి నీ ప్రాణము. సూర్యుడు నేత్రము. చంద్రుడు మనస్సు. అట్టి బ్రహ్మాండ శరీరమైన అంబ మానవ దేహ ములో శిరఃకంజ మందును భాసించును.

వ్యాప్త శక్త్యా సుబలేన లసన్తీ భానుబిమ్బ నయనేన తపన్తీ।
చన్ద్రబిమ్బ మనసా విహరన్తీ సా పునర్జయతి మూర్ధ్ని వసన్తీ॥

వ్యాపకత్వంకల ప్రాణశక్తిచే అంతట వ్యాపారవంతురాల వగుచున్నావు. సూర్యబింబమును చూపుచే తపము చేయుచున్నావు చంద్రబింబమును మనస్సుచే విహరించుచు, మానవ దేహమందు సహస్రారమున ప్రకాశిస్తున్నావు.

స్వాగతం సకలలోక నుతాయై స్వాగతం భువనరాజ మహిష్యై।
స్వాగతం మయి భృశం సదయాయై స్వాగతం
దశశతారమితాయై। 24

సకల భువన నుతి పాత్రురాలైన మాతకు స్వాగతము సకలలోక రాజ్ఞికి స్వాగతము. నా సహస్రారమందు నివసించియున్న మాతకు స్వాగతము ఆ దయామయురాలైన అమ్మకు స్వాగతము

సత్క-విశితిభుజో లలితాభిః స్వాగతాభి రనఘాభి రిమాభిః।
స్వాగతం భణితమస్తు భవాన్యై భేలనాయ శిర ఏతదితాయై। 25

నా సహస్రారాన్ని పొంది విలసనము జరుపుచున్న ఆ సకల భువనాధ్యక్షురాలగు ఉమాదేవికి లలితములైన ఈ స్వాగత వృత్తులు స్వాగతాన్ని పలుకుగాక!

దేవీ ధ్యానాది వైభవ స్తావమను వదునైదవ స్తబకము
ఇది చతుర్థ శతకమ్ తృతీయః స్తబకః
ఇది నాలుగవ శతకమందలి మూడవ స్తబకము.

నాలుగవ స్తబకము

మహోవిహత మోహం మహేశమహిలాయాః।
స్మితం వితనుతాన్మే గృహేషు మహమగ్ర్యమ్॥ 1

తేజస్సుచే మోహాన్ని తొలగించు మహేశ్వరీవాసము నా నివాసము లందు ఉత్సవాన్ని చేయవలసినది.

ఇయదృహులగోలం జగల్లఘుదధానా।
పితామహ ముఖైరప్య ఖండిత నిధానా। 2

అనంతమైన విశ్వాన్ని డాలా చులకనగా ధరించుచు బ్రహ్మాదులు కూడ మెచ్చు కార్యజాతకము కల ఉమాదేవి (నాకు బలాన్నిచ్చుగాక!) (5 వ శ్లోకముతో అన్వయము.)

అదుష్ట చరితేభ్యః శుభాన్యధి దధానా।
కులాని మలినానాం హతాని విదధానా॥ 3

సచ్చరిత్ర కలవారికి శుభములను చేయుచు, మలినాత్ముల కులాలను నశింప చేయుచున్న—

దుకూల మరుణాంశుప్రభం పరిదధానా।
హరస్య రజతాద్రిశీతిశతురధీనా॥ 4

అరుణప్రభ కల వస్త్రములు ధరించి రజతాద్రివాసి యైన విభున కధీను రాలైన—

మునీన్ద్ర కృతతన్త్ర ప్రసిద్ధ బహుదానా।
ఉమాబలమలం నస్త్వనోత్వతుల మానా॥ 5

మునీంద్రకృత తంత్రము లందు సర్వాభీష్టము లిచ్చునని ప్రసిద్ధురాలైన ఆ ఉమాదేవి బలమును మాకు సమృద్ధిగ నిచ్చుగాక!

నిరస్త విషయాం యుద్ధదాతి మతికీలామ్।
సమస్త జగదీశే ధృతి స్తవమతేయమ్॥ 6

నిర్విషయమైన మతిజ్వాలయే నీ ధారణ యగును.

శ్రుతా ప్రవణచిత్తం స్మృతా నరమ పాపమ్।
ధృతా హృది విదత్సే గతస్య పరభావమ్॥ 7

నీ గాథలు విన్నవాడు నీ యందు నిలకడ చెందును. నిన్ను స్మరించిన, పాపములను హరింతువు. హృదయమందు ధారణ చేసిన, తను - ఇతరుడు అను భేదభావమును తొలగించి, అఖండాత్మానుభవమును కలిగింతువు.

అహం మతితటిన్యాః సతామవని మూలమ్।
త్వమేవ కిల సేయం మహర్షి రమణోక్తిః॥ 8

అహంకార నదీ మూలాన్వేషణమే నిన్ను తెలుసుకొనుట అగును - అని ఆచార్య రమణ మహర్షుల ఉపదేశము.

అహం మతిలతాయా స్త్వయీశవధు కన్దే।
స్థితోఽమ్బ భువనస్య ప్రవిన్దతి రహస్యమ్॥ 9

అహంకారమును లతామూల కందమున నిష్ఠ చెందినవాడు ఈ జగమున కగు రహస్యమును తెలుసుకొనును. నీ చిద్రూపమే అహంకార మూలకందము.

యదేతదఖిలామ్బ! ప్రసిద్ధమివ దృశ్యమ్।
తవైవ కిలఖాలం గతో భణతి మూలమ్॥ 10

ఈ జగము నిత్య - సత్యమువలె భాసించుటకు నీ మాయాభ్రాంతియే కారణము. నిత్యసత్యమైన నీ నిష్ఠ వలన జగదనిత్యత్వాన్ని కాల్పనికత్వాన్ని తెలుసుకొంటాడు.

ప్రపశ్యతి పరాచీ జగద్వివిధ భేదమ్।
స్వతః కిమపి నాన్యత్ప్రతీచి పురతస్తే। 11

నీవు బయటకు జగము నానా రూపములలతో గోచరమగును. అంతర్ముఖ మైన ఆత్మకన్న భిన్న రూపమే లేదని తెలియును. నీకన్న భిన్నమగునది లేదు.

స్తుతా భవసి శశ్వత్ స్మృతాచ భజనే త్వమ్।
ధృతా భవసి యోగే తతా భవసి బోధే 12

భజనపరులచే నుతింపబడుచున్నావు. స్మృతి యందు తలచిన వారలకగుచున్నావు. (అనగా ధ్యాతలకు స్మృతవు). యోగమున ధారణగ నగుచున్నావు. తత్త్వ బోధయందు విశ్వవ్యాప్తముగ నున్నావు.

స్తుతా దిశసి కామం స్మృతా హరసి పాపమ్।
ధృత్యాస్యధికశక్త్యై తతా భవసిముక్త్యై। 13

స్తుతి చేసిన కోరికల నిత్తువు. స్మరించిన పాపములను హరింతువు. యోగధారణ చేసిన శక్తి నిత్తువు. స్మరించిన భావములను హరింతువు. యోగధారణ చేసిన శక్తి నిత్తువు బోధతో వ్యాప్తవై తత్త్వ జ్ఞానముచే మోక్షమున కగుదువు.

విశుద్యతి యతాశీ, ప్రమాద్యతి న శుద్ధః।
ప్రమాద రహితస్య స్ఫుటే లససి కష్టే 14

ఆహార నియమముచే శుద్ధుడగును. సత్వశుద్ధి నందినవాడు ప్రమాదపడడు. ప్రమాదరహితుని సహస్రారమున నీవు వికసింతువు.

స్ఫుటం యదిసరోజం నటీవ పటునాట్యమ్।
కరోషి యత బుద్ధేర్జగజ్జనని శిష్టే 15

సహస్రార వికాసమున నియత బుద్ధి కల యోగియందు పటి వలె నీవు నాట్యము చేయుదువు. వికాసమును చెంది ప్రవర్తింతువు.

శిరోగతమిదం నః ప్రపుల్లమివ పద్మమ్।
అనల్ప మకరన్దం త్వమమ్బ! భవ భృఙ్గ 16

మా శిరస్సున సహస్రారము వికసితమైనది. అనల్పమగు అందు స్రవించు మధువు నాస్వాదించుటకు నీవు తుమ్మెదవు కావలసినది.

సరోజమతుదన్తీ పిబామ్బ! మకరన్దమ్।
మహా మధుకరి త్వం భజేర్మద మ మన్దమ్ 17

ఓ జగన్మాతా! నీవు మధుపానము చేయునపుడు సహస్రార కమలము లులితము (కంపించేటట్లు, లేక పీడింపబడేటట్లు) కానీయకుము. నీవు మంచి నేర్పరివైన మధుకరివి.

అమఙ్గలమితః ప్రాఙ్మయేశవధు! భుక్తమ్।
ఇతః పరమమేయే! సుఖాన్యనుభవత్వమ్ 18

ఓ దేవి! ఇంతవరకు సహస్రార వికాసము లేదు కాన నేను అనేకములగు సంసార బాధల ననుభవించితిని. ఇక నాకు అనుభవమే లేదు. సమస్త సుఖములను నీవు అనుభవించి మధుపానము చేయుము.

అహంకృతి వశాన్మే చిదీశ్వరి! పురాభూత్।
తవా భవ దిదానీం మమాస్తి న విభుత్వమ్। 19

అహంకార వశముచే నేను అనేకములగు అమంగళముల ననుభవించితిని. ఇక నాకు అహంకారము పోయినది. నాకు విభుత్వమే లేదు. అంతయు త్వదధీనము కాన సుఖానుభవమున కగును

యదాఽభవదియం మే తదాన్వభవదార్తిమ్।
తవేశ్వరి! భవన్తీ ఖనక్తు శమిదానీమ్ 20

ఇది అంతా నాది అని నేను ఇంతవరకు భావించి ఆపదలను అనుభవించితిని. ఇవ్వరదంతా నీ అధీనము. కాన నీవు సుఖములను అనుభవింపుము. నా విభుత్వ మిక లేదు.

కరోత్వియ మహన్తా వివాద మధునాఽపి।
తథాఽపి పురతస్తే మహేశ్వరి! విపీర్యా। 21

అహంకార మింకను నేను - నాది అని తలపిస్తూంది. కాని, నీ ముందర దాని గర్జన ఫలింపదు అది బలహీన వడినది. నీవద్ద మరియు బలహీనము.

ఇయంచ తవ బుద్ధే ర్యతో భవతి వృత్తిః।
క్షమామపి కురుస్వాం క్షమావతి! విరోషా 22

ఈ బుద్ధివ్యాపారము కూడ నీ యధీనమే. నేనర్పణ చేసితినను వ్యాపారము కూడ నీ యధీనము. కాన రోషము చెందక అంతయు సిదిగ స్వీకరించి క్షమతో అనుగ్రహించు.

సుధాబ్ధిరిహమాతః। తరఙ్గ శతమాలీ।
చిదభ్రపురమత్ర ప్రభాపద మదభ్రమ్ 23

ఈ సహస్రారమే క్షీరసముద్రము హృదయమందైన చిదాకాశమే బ్రహ్మ పురమగు దవారము. అమృతాబ్ధి నుండి ఆహారము హృదయ పుండరీకమయిన నివాసము నీ కగునుగాక।

కురుత్వమిదమేకం నిజాలయ శతేషు।
సవిత్రి! విహరాస్మిన్ యదేష్టమయి దేహే 24

నీవు విహరించే దేశాలలో దేవాలయాంలో ఈ దేహం కూడా ఒకటని భావించు. స్వేచ్ఛగా ఇందు విహరించు

కుమారి లలితానాం కృతిర్గణపతీయా।
కరోతు మదమేషా కపర్దిదయితాయాః 25

గణపతి రచించిన ఈ కుమారి లలితా వృత్తములు కపర్దిదయితకు సంతోషాన్ని కలిగించుగాక।

ఇతి శ్రీమహర్షి రమణ భగవత్పాదాన్తేవాసినో
వాసిష్ఠస్య నరసింహసూనోః గణపతిమునేః
కృత వుమాసహస్రే షోడశః స్తబకః సమాప్తః
సమాప్తంచ చతుర్థ శతకమ్.

సర్వతంత్ర స్వతంత్ర అయలసోమయాజుల నరసింహశర్మచే
విరచిత సరళ ఆంధ్ర తాత్పర్యము సమాప్తము.

పంచమం శతకమ్ : ప్రథమః స్తబకః
ఐదవ శతకము : మొదటి స్తబకము

పాపవిధూతౌ నిర్మలగఙ్గా తాపనిరాసే చన్ద్రమరీచిః।
భర్గపురన్ధ్రిహాసకలామే భద్రమమిశ్రం కాఽపి కరోతు। 1

పాపములను తొలగించుటలో నిర్మలగంగయు, తాపమును తొలగించుటలో చంద్రకాంతియు అయిన భర్గురాణి మందహాసము మాకు భద్రములను చేయునుగాక!

శిష్టకులానాం సమ్మదయిత్రీ దుష్టజనానాం నంశమయిత్రీ।
కష్టమపారం పాదజుషో మే విష్టపరాజ్ఞీ సా విధునోతు 2

శిష్టులను రక్షించునట, దుష్టులను శిక్షించునది అయిన ఆ దేవీ ప్రసాదము పాదసేవకుడైన నీని కష్టములను తొలగించుగాక!

నూతన భాస్వద్భిమ్బనిభాజ్ఞి ంశీతలరశ్మిద్వేషి ముఖాఙ్కామ్
ఖ్యాతవిభూతిం పుష్పశరారేః పూతచరిత్రాంయోషితమీడే 3

బాలసూర్యప్రభవంటి పాదకాంతియు, చంద్రకిరణ సదృశమైన ముఖశోభయు వవిత్ర చరిత్రకల మదనద్విమని కాంతను సేవింతును.

ఉజ్జ్వలతారే వ్యోమ్నిలసన్తీ సారసబన్ధౌ భాతితపన్తీ।
శీతలభాసా చిన్తనకర్త్రీ పాతుకులంమే విష్టపభర్త్రీ 4

తారలుకల ఆకాశమందు ప్రకాశించుచు సూర్యమండలమున తపము చేయునట్టియు, చంద్రమండలమున చల్లని కాన్తిచే చింతనము చేయుచున్న జగన్మాత మా కులమును రక్షించుగాక!

ప్రాణమనో వాగ్వ్యాప్త విభూతిర్లోక విధాతుః కాచన భూతిః।
పుష్కరపృథ్వీ పావకరూపా తుష్కమఘం నః సా విదధాతు। 5

ప్రాణమనోవాక్కులను విభూతులు వ్యాపించిన ఈశ్వర విభూతులు. అవే సూర్యచంద్రభూరూపములుగ నున్నవి. ఆ విభూతులచే ప్రకాశించి దేవి మా పాపాంను శమింప చేయుగాక!

ఇష్ట ఫలానామమ్బ! సమృద్ధ్యై కష్ట ఫలానాం తత్క్షణ ధూత్యై।
చేష్టిత లేశోద్దీపితశ క్తిం విష్టపభర్త్రీంత్వా మహ మీడే 6

ఇష్టవలసిద్ధికి, కష్టములను తొలగించుటకు ఉద్దీపిత శక్తిగల ప్రపంచ రాజ్ఞిని ప్రార్థించుదును.

భూమిరుహాగ్ర స్థాపిత భాజ్జాత్ యో మధుపాయం పాయ
మజస్రమ్
విస్మృత విశ్వో నన్దతి మాతః తత్రకిల త్వం ధామ దధాసి 7

యోగి శరీరవృక్షాగ్రమందైన సహస్రార మధుపానముచే విశ్వమును మరచి ఆనందించును. అట్టి ఆ స్థితి ఆంతయు నీస్వరూపమే అగు చున్నది.

కోఽపి సహస్రైరేషమభానాం శీష ఇతీద్ధ్యః పన్నగరాజః।
ఉద్గిరతీదం యద్వచనేభ్యో దేవి! తనోమే తదృతపాసి 8

సహస్రారసుధావిర్భావానికి పూర్వము సహస్ర ఫణములు గల నాగేంద్రుని ముఖమునుండి నిస్సృతమైన విషజ్వాలలను వేదనను నీవు తొలగించి రక్షించితివి. (ఇది కవి అనుభవము.)

పాకమమేయే! దేవి! భవత్యా పాతు మహన్తా యావదుదాస్యా।
తావదియం తాం మూర్ఛయతీశే పన్నగ రాజోద్గారజధారా 9

సహస్రారామృతస్రావ సమయమున నీతో పాటు. అమృతముతో పాటు శేషవిషధారను అనుభవించుటకు అహంకారము ఇష్టపడదో అంతవరకు ఈ విష మూర్ఛనము అవశ్య భోజ్యము.

శామ్యతి చిన్తా జీవితమస్యామిన్ద్రియ సత్తాఽప్యస్తముపైతి।
యాతి నిరుద్ధాహా గలదేశే సంశయమేషా మాతరహన్తా। 10

ఈ విషప్రభావముచే చింతనము శమించును. నేత్రాదీంద్రియాల సత్త ఉడిగిపోవును. ఈ అహంకారము కంఠమున నిరుద్ధమై మృత్యుసంశయాన్ని కలిగిస్తుంది.

గౌరి! మహేశప్రాణసఖీ మాం పాహి విపన్నాం మాత
రహన్తామ్।
సాయది జీవేదీశ్వరి! తుభ్యం దాసజనస్తామర్పయతేఽ
యమ్। 11

అహంకారము శుద్ధమైనచో ఆది దేవికి అర్పించుటకు అర్హము. కాన, కవి విష విజృంభణమున వివన్నమైన అహంభావమును రక్షింపుమని దేవిని కోరినాడు. అది బ్రతికి ఉండిన ఈ దాసుడు దానిని నీకు అర్పించును.

యోగసాధన విశేషము ప్రవర్తించునపుడు ఇటువంటి అవాంతర క్లేశములు కలుగుతూ ఉంటాయి. అలాంటప్పుడు ఈ అహంభావ విలయాన్ని కోరకూడదు. ఎందుకంటే - ఈ అహంత దేవికి సమర్పింప తగినది. ఈ అహంత దుఃఖములందు పతనమైన మరల దుఃఖములు వృద్ధి చెందును. కాబట్టి ఇట్టి అవస్థ కలుగకూడదని కవి అట్లు చెప్పెను.

త్వత్స్మృతిపీర్యాచ్ఛన్తి సమృద్ధాం మాతరహన్తాం
శుద్ధతమాం వే।
ఆత్మ బుజిష్యాం కర్తుమిదానీం శాన్తధియస్తే కోఽస్తి
వికల్పః 12

ఇప్పుడా అహంకారము నీ స్మృతిచే పవిత్రమై శుద్ధమైనది. దానిని నీ కర్పించుచున్నాను. నీవు స్వీకరించి ఆజ్ఞాపింపుము. ఎందుకు నీవు ఉపేక్షిస్తున్నావు?

మన్దరధారీ నామృతహేతుః వాసుకి రజ్జుర్నామృత హేతుః।
మన్దన హేతుస్నాఽమృహేతుః సర్వబలాత్మా
శర్వపురన్ధ్రి 13

మందరపర్వతము అమృత నిష్పత్తికి హేతువు కాదు. రజ్జువైన వాసుకి కారణము కాదు. సర్వబలసంపన్నురాలైన దేవి చేష్ట మధన హేతువు, అమృత హేతువు అగుచున్నది.

ప్రాణి శరీరం మన్దరశైలో మూలసరోజం కచ్ఛపరాజః।
పూర్ణమనన్తం క్షీరసముద్రః పృష్ఠగవీడా వాసుకి రజ్జుః 14

ప్రాణి శరీరమే మందర పర్వతము. మూలాధార పద్మము కూర్మరాజు. హృదయాకాశమే క్షీరసముద్రము. వెన్ను నందగు ఎముకయే వాసుకి అనే రజ్జువు.

దక్షిణనాడీ నిర్జరసేనా వామగనాడీ దానవసేనా।
శక్తివిలాసోమన్థనకృత్యం శీర్షజధారా 15

దక్షిణనాడియే దేవ సైన్యము; వామనాడియే అసుర సైన్యము; శక్తి విలాసమే మందరకృత్యమైన మథనము. శీర్షకమల స్యందమే అమృతస్రావము. ఇదే అమృత రహస్యము.

కణ్ఠనిరుద్ధే భూరివిషాగ్నౌ తైజసలిఙ్గావాసి హరేణ।
తద్బలజాతం స్వాదమృతం కో దేవి! నిపీయప్రేత
ఇహస్యాత్ 16

సహస్రారమున అమృత స్రావ సమయమున పుట్టిన విషమును కంఠమందు నిరుద్ధము చేసి, తైజసలింగవాసియైన ఈశ్వరుడు ఆ విషాన్ని ఆస్వాదించేడు. అప్పుడు దేవీబలం వలన పుట్టిన అమృతాన్ని గ్రోలినవాడు మరణరీతిని పొందడు. కాన, వానికి ప్రేతసంజ్ఞ లేదు.

అరుణాచలమునైన తన అనుభవాన్ని కవి ఇందులో వివరించేడు. షట్ చక్రవాదులు మూలాధారము - అగ్ని, హృదయము-సూర్యుడు; శిరస్సు - చంద్రుడు అని భావిస్తారు.

యేన విభుస్తే మాద్యతిశర్వో యత్ర శివే! త్వం క్రీడసి హృష్టా।
సమ్మదమూలం తం మదమాద్యే వర్ధయపుత్రేఽను
గ్రహపాత్రే 17

ఏ అమృతపానమదం చేత శివుడు మోదంహరినందునో దేనిచే నీవు తుష్టినందుదువో ఆ అమృతధారను నీపు నీ (ఆద్యపుత్రుడగు) జ్యేష్ఠపుత్రుడగు ఈ గణపతియందు వృద్ధి పొందింపుము

యోమద మీ దృఙ్మార్గముపేక్ష్య స్వర్విభుపూజ్యే గర్వసమేతః।
ఆహరతి శ్రీబాహ్య సమృద్ధ్యా నాసురయావా సోఽసుర
ఉక్తః 18

ఏ మానవుడు శీర్షసరోజస్రావాదికమును విడిచి లౌకిక సంపదలచేతను లేక, మద్యాదుల చేతను కాలము గడుపుతాడో వాడే అసురుడు.

తామ్యతి తీవ్రాపేన నిషేపీ క్లామ్యతి సంవిత్పత్ర నిషేపీ।
భ్రామ్యతి హాలాభాణ్డ నిషేపీ శామ్యతి శీర్షద్రావ నిషేపీ 19

నల్లమందు తిన్నవాడు భేదమందును. గంజాయిని సేవించినవాడు గ్లాని నందును. కల్లు త్రాగినవాడు భ్రాంతుడగును ఈ సహస్రార ద్రవ్యరూపమగు అమృతం సేవించినవాడు శాన్తినందును.

అస్తు విరేకే పథ్యమపేనం పత్రమజీర్ణేష్వస్తు నిషేవ్యమ్।
అస్తు హితం తద్యక్ష్మణిమద్యం సంసృతిహారీ దేవి! రసస్తే 20

విరేచన వ్యాధియందు నల్లమందు మందు కావచ్చును. అజీర్ణ వ్యాధిలో గంజాయి మందు కావచ్చును. క్షయరోగికి మద్యము ఔషధము కావచ్చును. సహస్రార మధుసేవచే జననమరణరూప సంసార రోగము తొలగును. వాని యందలి మత్తు కూడ నీ రూపమే.

నైవమహాన్తస్సత్త్వసమృద్ధాः సర్వమదేష్వప్యమ్బ! చలన్తు।
అల్పజనానాం మాదకవస్తు ప్రాశనమీశే నాశనముక్తమ్। 21

మహానుభావులు నల్లమందు, గంజాయి, మద్యము మొదలగు నిషి వస్తువులను సేవింపకుందురుగాక! ఒకప్పుడు వారు వ్యసనాసక్తులు కాకున్నను, విరోధ సామర్థ్యమున్నను లోక సంగ్రహమునకు వారు సేవింపకుందురు గాక! అల్పజనులకు మాదకవస్తుసేవనము నాశనమునకే అగును.

కేఽపియజన్తే యన్మధుమాంసైः త్వాం త్రిపురారేర్జీవితనాథే
అత్ర న యోగో దూషణభాగీ ద్రవ్యససఙ్గో దుష్యతియష్టా 22

కొందరు మధుమాంసాదులతో నిన్ను ఆరాధించుదురు. ఇందు ఆరాధ నమున దోషము లేదు. ఏలనన - నీవు ద్వంద్వాతీతురాలవు కాని, ప్రసాద మను పేరున వాని యందు ఆసక్తుడై యాజకుడు నశించును కాబట్టి, అది యోగ్య మార్గము కాదు.

దక్షిణమార్గే సిధ్యతి భక్తः సవ్యసరణ్యాం సిధ్యతి వీరः।
నేశ్వరి! సవ్యేనాఽపసవ్యే సిధ్యతి దివ్యేత్వధ్వని మౌనీ। 23

సమయాచార మార్గమున భక్తుడు సిద్ధిని పొందును. వీరుడు వామ మార్గమున సిద్ధిని పొందును. (వామ మార్గమనగా కౌలాచారము. మకార పంచ కము వీరి మార్గమున ప్రధానము వారు వీరులు.) సవ్యమార్గమునను, అపసవ్య మార్గమునను కాకుండా, మౌని దివ్య మార్గమున సిద్ధినందును. పశు భావము, వీరభావము దివ్యభావము అని సిద్ధికి మూడును మార్గములు.

నార్చనభారో నాఽపి జపోఽస్యాం దివ్యనరద్యాం భవ్యతమా
యామ్।
కేవల మమ్బాపాదసరోజం నిశ్చలమత్యా మృగ్యమజస్రమ్।24

మౌనికి అర్చనాది భారము లేదు జపహోమాదికము అక్కరలేదు. ఈ దివ్యమార్గమున దేవి పాద సరోజములను సతతము సేవింపవలెను. ప్రమాద రహితమగు ఆ భవ్యమార్గమే మోక్షమార్గము.

కాచిదమూల్యా చంపకమాలా వృత్తనిబద్ధా మంజులమాలా।
అస్తుగణేశస్యేశ్వరకాన్తా కణ్ఠవిలోలా చంపకమాలా। 25

గణేశకవిచే నిర్మింపబడిన ఈ చంపకమాలా వృత్తములు ఈశ్వరకాన్త యొక్క మెడలో చంపకమాలయగుగాక!

స వ్రదశ: స్తబక: సమాప్త:.
పదిహేడవ స్తబకము సమాప్తము.

పంచమ శతకమ్ : ద్వితీయ: స్తబక:
ఐదవ శతకము : రెండవ స్తబకము

ధున్వన్త్య స్తిమిరతతిం హరిత్తటీనామ్
ధిన్వన్త్య: పురమదనస్యలోచనాని
న్యక్కారామ్బా హసితరుచోహన్తు మోహమ్
సాన్ద్రిం మే హృదయగతం ప్రసహ్య సద్య:॥ 1

దిగంతాల చీకటిని వారించేది, పరమేశ్వర నేత్రాలకు ప్రీతిని కలిగించేది ఆయిన మహేశ్వరీ హాసము నా హృదయమందైన మోహాన్ని తొలగించుగాక!

తన్వానా వినతహితం విరోధివర్గమ్
ధున్వానా బుధజన మోదమాదధానా।
సామ్రాజ్ఞీ త్రిదివదరా రసాతలానామ్
రుద్రాణీ భణతు శివాని మత్కులస్య॥ 2

వినత జనులకు హితము చేయుచు విరోధి వర్గమును వణికించుచు, బుధ జనుల మోహాన్ని తొలగించి మోదాన్నిచ్చుచున్న రుద్రాణి మా (భారత) కుల మునకు శుభములను చేయును గాక!

యోఽమ్బ! త్వాం హృది విదధ త్తడిత్ప్రకాశామ్!
పీయూషద్యుతిమదహన్ముఖారవిన్దామ్।
అన్యత్తున్మృతి పథతో ధునోతి సర్వమ్
కామారేః సుదతి! నతస్య భువ్యసాధ్యమ్ 3

ఓ దేవీ! విద్యుత్ప్రభ కలిగినటువంటిన్ని, చంద్రకాంతివలె ప్రకాశించు మోము కలిగినటువంటిన్ని నిన్ను హృదయంలో ఏ మానవుడు సంతతము ధ్యానిస్తాడో వానికి లోకములో అసాధ్యమనేది లేదు.

కాలాభ్రద్యుతి మసమాన వీర్యసారామ్
శక్త్యూర్ధ్వ భ్రమకర శుక్లమోక దంష్ట్రామ్।
యోధీరో మనసి దధాతి భర్గపత్నీ!
త్వామస్య ప్రభవతి సజ్జరేషు శస్త్రమ్ 4

నీల జీమూత సన్నిభయు అసమాన సారయు, భీకరదంష్ట్రా కరాళయు నైన నీ మూర్తిని ఏ ధీరుడు సదా హృదయంలో ధ్యానిస్తాడో వానికి యుద్ధమందు విజయము సిద్ధము ఇందు కాని - వారాహీ రూపములు వివరింపబడ్డాయి.)

యః ప్రాఙ్ముఖ: తరుణ దివాకరోజ్జ్వలాఙ్గీమ్।
తన్వఙ్గీ! త్రిపురజితో విచిన్తయేత్ త్వామ్।
తస్యాజ్ఞాం దధతి శిరస్సు పుల్లజాజీ
మాలాంవా ధరణిజుషో భవన్తః 5

ఓ త్రిపురాన్తకుని కాన్తామణీ! బాలాదిత్యకాన్తి సదృశమైన నీ రూపాన్ని ధ్యానించిన వీరుని ఆజ్ఞలను రాజులు పూలమాలలవలె శిరసున ధరించుదురు.

యో రాకాశశి ధరకాన్తి సారశుభ్రాం
బిభ్రాణాం కరకమలేన పుస్తకం త్వామ్।
భూతేశం ప్రభు మసకృత్ప్ర బోధయన్తీమ్
ధ్యాయేద్వాగ్భవతిశేఽస్య నాకదూతీ। 6

చంద్రబింబమువంటి మోము చేతను పుస్తకము ధరించి గిరీశుని మాటకు ప్రబోధము కలిగించుచున్న నిన్ను ధ్యానించిన వాని వాక్కులను దేవతలుకూడ విందురు. (నిన్నుపాసించువాడు వాగ్వ్యుత్పన్నుడగునని, ఆట్టివాని వాక్కును దేవతలు కూడ విను నట్లొనర్ప గలుగునని భావము).

జానీమో భగవతి! భక్త చిత్తవృత్తే
స్తుల్యం త్వం సపది దధాసి రూపమగ్ర్యమ్।
ప్రశ్నోఽయం భవతి నగాధినాథకన్యే!
రూపం తే మదయతి కీదృశం స్మరారిమ్ 7

ఓ భగవతీ! నీవు భక్తుల భావము ననుసరించి రూపమును ధరింతువు కాని, పరమేశ్వరుని మోహపరచిన రూపమెట్టిదియో మాకు తెలియలేదు.

చారుస్యాదలమితి వక్తు మమ్మ! శక్యమ్
రూపంతే నవదతి కోఽపి కీదృశం వా।
సమ్మోహం పరమురయాన్తి కాన్తి భాజ్ఞే
కామారేరపి నయనాని యత్ర దృప్తే। 8

అమ్మా! నీ రూపం చాలా అందమైనదని అనవచ్చును. కాని, అది ఎట్టిది అని ఎవరును చెప్పజాలకున్నాడు. కాని, ఏ రూపం చూచినతోడనే కామారియు మోహము చెందెనో అది కాన్తి భాండమనవచ్చును.

సజ్కల్పైః కిము తవ భూషణాన్యభూవ
ఞ్ఛిల్పిన్యాద్యైః కిము విదధుర్యథాఽత్రలోకే।
తత్స్వార్థం భగవతి! కీదృశం మణీనాం
కిం రూపం భవతి చ తత్ర యోజితానామ్। 9

ఓ దేవీ! నీ వలంకరించుకొనే భూషణాలు నీ సంకల్ప మాత్రంచేత సిద్ధిస్తాయా? లేక, ఈ లోకంలో వలె వానిని శిల్పులు తయారు చేస్తారా? వానిలో వాడిన బంగారము, మణులు ఈ లోకంలో వాటిలాగే ఉంటాయా? లేక, అక్కడ ప్రత్యేక రూపంలో ఉంటాయా?

యాన్యజ్ఞాన్యఖిల మనోజ్ఞ సారభూతా
న్యే తేషామపి కిము భూషణైరుమే! తే।

ఆహోస్విల్లలితతమాని భా న్తి భూయో
భూషాభిర్వికృత తమాభిరప్యమూని 10

అమ్మా! ఉమాదేవీ! అతిమనోహరసారమ్ములైన నీ అవయవాలకు భూషణాల వలన ప్రయోజనమేమి? అందమైన వానిని కృతకాలైన ఆభరణాలు శోభాతిశయాన్ని ఏలా కలిగిస్తాయి? తమ వికృత కవికృత రూపంలో అంగ ముల సౌందర్యాన్ని అవి వ్యక్తం చేస్తూ ఉంటాయా?

ముక్తాభిర్భవతి తవాంబ! కిన్ను హారః
పీయూష ద్యుతి కరసార నిర్మలాభిః।
ముణ్డై ర్వామలఘులశబ్ద మాదధద్భిః
సఙ్ఘర్షాత్ త్రిభువనసార్వభౌమ భామే॥ 11

నీ మెడలోని హారము అమృతకిరణముల సారముచే నయిన ముత్యములచే నిర్మితమా? లేక రాపిడిచే ఘలఘల శబ్దము చేస్తున్న నరుల పుర్రెలతో రచింప బడినదా? (దక్షిణకాలి ముండమాలా ధారిణి)

వస్త్రం స్యాద్యది తవ సర్వశాస్త్ర గమ్యే!
కార్పాసం దివిచ తదుద్భవోఽను మేయః।
క్షౌమం చేద్భగవతి! తస్య హేతుభూతాః
కీటాస్యుర్గగన జగత్యపీతి వాచ్యమ్। 12

నీవు ధరించు వస్త్రము నూలుతో నేయబడినచో, ఆ నీవు నివసించు లోకంలో ప్రత్తి చెట్లు, ప్రత్తి నేతవారు ఉండితీరాలి పట్టువస్త్రములు ధరించినచో ఆ లోకంలో కూడా పట్టుపురుగుల పరిశ్రమ ఉండాలి కదా!

రుద్రస్యప్రియ దయితేఽదవా సురద్రు
ర్భూషాణాం మణికనక ప్రకల్పితానామ్।
వస్త్రాణామపి మనసే పరం హితానామ్
కామంతే భవతి సమర్పకః సమర్థః। 13

ఓ రుద్రాణీ! స్వర్లోకంలో కల్పవృక్షం ఉంది. నీ మనసునకు ఆనందము నిచ్చు భూషణాలను కనకమణి నిర్మితాలను ఆ వృక్షము తన శక్తిచే నేర్పరచి

నీకు సమర్పిస్తోందా? వస్త్రాలను కూడా ఆదే నీకు మనోహరమైన వానిని ఆర్పిస్తుందా?

సుస్కన్దో బహు విటపః ప్రవాలశోభీ
సమ్పుల్ల ప్రసవ సుగన్ధ వాసి తాశః।
వృక్షః కిం భగవతి! కల్పనామకోఽయమ్
సఙ్కల్పః కిము తవ కోఽపి దేవి! సత్యః 14

ఓ దేవీ! నిజంగా కల్పవృక్షం ఉందా? ప్రవాళమాలవంటి చిగుళ్ళు, కొమ్మలు సుగంధపూరిత దిక్తటాలు కల పూవులు దానికి ఉంటాయా? లేక నీ సంకల్పానికే కల్పవృక్షం అని పేరా? నిజం చెప్పు.

సఙ్కల్పాన్నభవతి కల్పపాదపోఽ న్యః
స్వర్ధేనుర్వా పునరితరాన కుణ్ఠ విన్యాః।
యః కుర్యాద్ ద్వయమిదముద్గతాత్మ వీర్యమ్
కారుణ్యాత్తవ భువిచాస్య నాక భాగ్యమ్। 15

సంకల్పము కన్న కల్పవృక్షము భిన్నము కాదు. కుందలిని కన్న కామ ధేనువు భిన్నమైది కాదు ఎవడు ఆత్మబలంచే కుందలినీ శక్తిని, నిద్ధ సంక ల్పాన్ని సాధిస్తాడో వాని కిలోకమందే స్వర్గసుఖాలు కలుగుతాయి.

ఆపీనం భవతి సహస్ర పత్రక ఖ్యామ్
వత్సోఽస్యాః పటుతరమూల కుణ్ఠ వహ్నిః।
దోగ్ధాఽత్మా దహరసరోరు హోపవిష్టో
మౌనం స్యా త్సురసురభేస్తనూభు దోహః। 16

ఆ కామధేనువునకు సహస్రారమే పెద్ద పొదుగు. దానికి మూలాధార మందు ఉద్దీపితమైన అగ్నియే దూడ అగును. హృదయాకాశమందైన ఆత్మయే దానికి పాలు, మహామౌనమే దోహన వ్యాపారము.

దోగ్ధాస్యైస్తే భగవతి! దోహనేన లబ్ధమ్
వత్సాగ్ని ప్రథమ నిపాన సద్రవాయాః।
దుగ్ధం స్యాద్వమృతమయం పిబన్మమాత్మా
సన్తృప్తో న భవతి దుర్భరోఽస్య కుక్షిః। 17

మూలాధారాగ్ని మొదట ఆస్వాదించుటచే ధేనువు పొదుగు చేపును. అమృతధార ప్రసరించును. దానిని నేను ఆస్వాదించుచున్నాను. ఎంత త్రాగినను నాకు తృప్తి తీరలేదు. నా కుక్షి దుర్భరము.

వత్సోగ్నిః పిబతి దృడాజ్జిరంబ! పశ్చాత్
ఆక్రాన్తం పిబతి దుహన్ పురోఽస్తరాత్మా!
వృద్ధించ వ్రజతి పయః ప్రతిప్రదోహం
దోగ్ధ్యస్తే ద్రవ ఇహ కుణ్డలిన్య పారః 18

మూలాధారాగ్ని అనే వత్సం పాదక్షేపం లేకుండా పయఃపానం చేస్తూంది. ఆత్మకూడా నిరంతరము పాలను పితుకుతూనే అనుభవిస్తూంది. అయినా, ఓ కుండలినీదేవీ! ఎప్పటికీ నీవు విరామము లేకుండా పాలనిస్తూనే ఉన్నావు. నీ క్షీర మపారము. అభివృద్ధినే పొందుతున్నది.

సోమస్య ద్రవమిమ మాహురమ్బ! కేచిత్
దుగ్ధాబ్ధేరమృతరసం గదన్తి కేఽపి
బాష్పం కేఽప్యభిదధతేతు కౌలకుణ్డమ్
పీనోధస్స్రవ మితరే భణన్తి ధేనోః 19

ఈ క్షీరాన్ని కొందరు సోమద్రవమందురు. పాలసముద్రము నుండి పుట్టిన అమృతరసమని కొందరందురు. మూలాగ్నిచేతనైన ఉష్ణాంబువని కొందరందురు. కామధేనుక్షీరమని కొందరందురు.

మూలేత్వం జ్వలదనలప్రకాశరూపా
పీఠాయాం ప్రబల మహామదోష్మరూపా।
శీర్షాబ్జే సతతగల ద్రసస్వరూపా
భ్రూమధ్యే భవసి లసత్తటి త్స్వరూపా 20

ఓ దేవీ! నీవు మూలాధారమున జ్వలించుచున్న నగ్ని ప్రకాశరూపమున నున్నావు. పృష్ఠగపీఠయందు మహామదోష్మ రూపముగా నున్నావు. సహస్రార మున రసస్రావరూపంతో నున్నావు భ్రూమధ్యమున మెఱపువలె భాసించు చున్నావు.

హార్దేచే దవతరసీహ పుణ్డరీకే
ఛాయావత్సకలమపి ప్రపస్యసి త్వమ్
ఆరూఢా దశశతపత్ర మద్రిపుత్రి!
స్యాశ్చేత్ త్వం భణసి జగత్సుధాసముద్రమ్ 21

ఓ నగకన్యా! నీవుదహరసరోజమున నవతరించి చూచున్నప్పుడు ఈ విశ్వము ఛాయవలె నసత్యమై భాసించును సహస్రారమున నుండి చూచిన ఈ విశ్వము సుధాసాగరమువలె భాసించును (ఇది కవి అనుభవము.)

నేత్రా భ్యాం సరసిరుహచ్ఛదాయ తాభ్యామ్
వక్త్రేణ ప్రవిమలహాస భాసురేణ!
ప్రత్యక్షో మమ మనసః పురః పురస్త్రీ
కామారేః పరిణత మస్మదీయ భాగ్యమ్ 22

ఓ కామారికాన్తా! పద్మపత్రవిశాల నేత్రములు, హాసభాసురమైన మోము కల నీ రూపము నా మానసమున ప్రత్యక్షమగుచున్నది. మా భాగ్యము పరిపక్వ మైనదనుట కిది తార్కాణము.

పుణ్యానాం పరిణతి రేవ భూతభర్తుః
సిద్ధానాం ఖలనిధిరేవ కోఽపి గూఢః।
భక్తానాం దృఢతరిరేవ శోకసిన్ధౌ
మగ్నానాం మమ జననీ మహీద్రపుత్రీ 23

ఓ మాతా! నీవు పరమేశ్వరుని తపఃఫలముచే నాతని యర్ధాంగి వైతివి. (పరస్పర తపః సంపత్ఫలాయిత పరస్పరౌ) సిద్ధులకు గుహ్యఖనిధివి ఆపదలందు మునిగిన భక్తులకు శోక తారకమగు దృఢమగు నావవు

ఉద్ధర్తుం వినతజనం విషాదగర్తాత్
సంస్కర్తుం భువనహితాయ యోగయుక్తమ్।
సంహర్తుం ఖలకులముద్ధతంచ దర్పాత్
భర్గస్య ప్రియ తరుణీ సదా సదీక్షా। 24

ఓ దేవీ! వినకుడగు వానిని విషాదము నుండి ఉద్ధరించుటకు, యోగ యుక్తులను లోకక్షేమానికి సంస్కరించుటకు, దుష్టసంహారమునకు నీవు సదా దీక్ష వహించియున్నావు.

మృద్వీకాం మధురతయా సుధాం మహిమ్నా
గామ్భీర్యాత్సురతటినీంచ నిర్జయన్తీ
శర్వాణీ చరిత పరా ప్రహర్షిణీ నాం
శ్రేణీయం జయతు గణేశ్వరేణబద్ధా 25

శర్వాణి చరిత రూపములగు ఈ ప్రహర్షిణీ వృత్తాలు గణపతి ముని విరచితాలు. ఇవి ద్రాక్షకంటె మధురమైనవి. గంగ కంటె గంభీరమైనవి ఈ వృత్తాలు మాతను సేవించి సర్వోత్తమంగా వెలుగుగాక!

అష్టాదశ: స్తబక:

18 వ స్తబకము దేవీ స్వరూప కథనపరము మమాత్రము.

పంచమ శతకమ్ : తృతీయ: స్తబక:
ఐదవ శతకము : మూడవ స్తబకము

ప్రపుల్ల కల్పాదప ప్రసూన సద్యోహరమ్
మహోరుజం ధునోతు తే మహేశసున్దరీ స్మితమ్ 1

వికసించిన కల్పవృక్ష ప్రసూనం కన్న మిన్నయైన మహేశ సుందరీ హాసము మీ వేదనలను హరించుగాక!

ముసీన్ద్రిమూలవేది భూధనఞ్జయ ప్రబోధనమ్।
యతీన్ద్రిహార్ద పేటికా కవాటబన్ధ బేదనమ్ 2

ఓ జననీ! నీ స్మితము యోగుల మూలాగ్నిని జ్వలింప చేస్తుంది. జ్ఞానుల హృదయ పేటికను తెరచి సత్యాన్ని గ్రహింప చేస్తుంది.

యథావిధిక్రియాపర ద్విజాతి చిత్తశోధనమ్।
మమామ్బికాస్మితం భవత్వమ్రతాపరోధనమ్ 3

శాస్త్రోక్తమైన అగ్నిహోత్రాది కార్యముల నాచరించువారి చిత్తశోధన చేయుచున్న అంబికాహాసము పాపనాశమును చేయుగాక!

సువర్ణసాలభఞ్జికా చరేవళోభయోఽధికా।
అతీవ మార్దవాన్వితా నవేవపుష్పితా లతా 4

ఓ దేవీ! నీవు చలించు సువర్ణసాలభఞ్జిక (బంగారుబొమ్మ) వలె మనోహరమైన దానవు. పుష్పసమృద్ధికల నూతనమైన లతవలె సుకుమారవు.

సుపర్వమౌలిరత్నభా విరాజిహేమపాదుకా।
మరాలికా నిమన్త్రిక ప్రశస్తరత్ననూపురా 5

అమ్మా! నీవు దేవకాంతల మౌళిరత్నరంజిత సువర్ణ పాదుకలు కలదానవు. హంసలకు నడకలు నేర్పునట్టి మంజీరనాదయుత నూపురములు (పాదుకలు) కలదానవు.

వలక్షదీధితిప్రభా ప్రవాహకల్ప జఙ్ఘికా।
ముసీన్ద్రి శుద్ధమానస ప్రమేయ పాదసౌష్ఠవా। 6

తెల్లని చంద్రకాంతిని మించిన మనోహర నఖకాంతిని కలిగి ముసింద్రుల మానసములను హరించి వారిచే ప్రమేయమగు (అనగా తెలియదగిన) పాదసౌష్ఠవముకల మాతా! నమస్సులు.

ఘనీభవత్తటిత్ప్రభా ప్రవాహకల్ప జఙ్ఘికా।
మతఙ్గజేన్ద్రినాసికామనోజ్ఞసక్థిశోభినీ। 7

ఘనీభవించిన విద్యుత్కాంతులచే నొప్పు జంఘికలు (పిక్కలు), ఏనుగు తొండమువలె మనోజ్ఞమైన సక్థి దేశము (తొడలు) కలదానవు.

ప్రసూనసాయకాగమ ప్రవాదచఞ్చుకాఞ్చికా।
విశాలకేశి చుమ్బితోల్లసన్నితమ్బ మణ్డలా॥ 8

మన్మథుని శాస్త్రమునకు కర్తవలె నున్న మేఖలయు, విశాలకేశపాశముచే శోభించు నితంబము కలది;

ఆజాణ్డపిణ్డసంహతి ప్రపూర్ణకుక్షిశాలినీ।
అపారదివ్యకాన్తివార్నిధాన నాభిదీర్ఘికా। 9

బ్రహ్మాండముల నిముడ్చుకున్న కుక్షి కలది, అపారకాన్తి ప్రవాహమును సీటికి నిధానమగు దీర్ఘిక (నడబావి) వంటి నాభి కలది.

బిసప్రసూన సాయకచ్ఛురాభ రోమరాజికా।
జగత్త్రయావ సజ్జనోప జీవ్యదుగ్ధ భృత్కుచా 10

మన్మథుని అనిపుత్రిక వంటి రోమరాజియు, ముల్లోకములను భరించు క్షీరమునిచ్చు కుచద్వయము కలది.

మహేశకణ్ఠ బంధకప్రశస్త బాహువల్లరీ
సమస్త విష్టపాభయప్రదాయిపాణి పజ్కజా 11

పరమేశ్వరుని మెడకు పాశమువంటి బాహువల్లరియు, మూడులోకములకు అభయమునిచ్చు పాణిపంకజము కలది.

విలోలహార మౌక్తిక ప్రతాన సంవద త్స్మితా।
విశుద్ధ సున్దరస్మిత ప్రకాశభాసితామ్బరా 12

చలించు ముత్యాలహారముల కాంతి వంటి హాసము కలది. హాసకాంతులచే ప్రకాశించు వస్త్రములు ధరించినది (ఆకాశము కలది).

సుకోమలోష్ఠకమ్పన ప్రభీత దుర్జయాసురా।
సుయుక్త కున్దకుట్మల ప్రకాశదన్త పజ్క్తికా। 13

కోమలమగు పెదవుల కంపముచే భయపడు రక్కసులు కలదియు, మల్లె మొగ్గలవంటి దంత పంక్తి కలదియు.

శరత్సుధాంశు మణ్డలప్రభావిగర్హ్య ఆననా।
సుధామరన్దవజ్జపాసుమోప మాధరాధరా। 14

శరత్కాల చంద్రకాన్తిని తిరస్కరించు కాంతిగల మోము కలది అమృత స్రావము కల జపాకుసుమము (తేనెలూరు మంకెన వూవు) వంటి క్రింద పెదవి కలది.

తిలప్రసూన చారుతాఽప హాసి భాసి నాసికా।
నవీన భాతనాసికా విలమ్బి దివ్యమౌక్తికా 15

నూవు వూవును అపహసించు నాస కలది. నూతనమగు నక్షత్రము వలె మెఱయు నాసామౌక్తికము కలది.

విశుద్ధగణ్డబిమ్బిత స్వరూపరత్నకుణ్డలా।
మహామహా స్తరఙ్గిత ప్రభావళాలిలోచనా। 16

నిర్మల గండములందు ప్రతిఫలించు రత్నకుండలము కలది. గొప్ప కాంతులను వెదచిమ్ము నేత్రములు కలది.

దలా న్తరస్థయామినీ ప్రభుప్రభాలికస్థలీ।
మయూర బర్హ గర్హ్ణ ప్రకృష్టకేశభాసినీ 17

సహస్రార చంద్రకాంతికి సమమగు ఆలిక స్థలము (లలాటము) కలది. నెమలి పింఛమును తిరస్కరించు కేశపాశము కలది.

దివాకరాయతోజ్జ్వలా హిమాంశు లక్ష శీతలా।
తటిత్సహస్ర భాసురా నిరఙ్క చన్ద్రిశేఖరా। 18

పదివేల సూర్యుల కాంతియు, లక్ష చంద్రుల చల్లని కాంతియు, వేయి మెరుపుల తేజము కలిగి మచ్చలేని చంద్రుని శిరోభూషణముగ దాల్చినది.

నభోన్తరాల చారిణీ మహావిచిత్రకారిణీ।
కులాగ్నికుణ్డళాయినీ జగత్కథా విధాయినీ 19

ఆకాశమందగునది, విచిత్రములను చేయునది, కులాగ్నికుండమున నివసించునది జగత్కథలను నడుపునది.

నభస్తలే బలేశ్వరీ ధరాతలే క్రియేశ్వరీ।
దివాకరే విభేశ్వరీ సుధాకరే రసేశ్వరీ। 20

ఆకాశమున బలేశ్వరియు, భూమియందు క్రియా కారిణియు సూర్య మండలమున విభేశ్వరియు, చంద్రమండలమున రసేశ్వరియు ఆయినది.

మహేశవేశ్మదీపికా జగత్త్రయీ ప్రమాపికా।
అశేషశీర్ష భాసినీ సమస్త హృన్నివాసినీ॥ 21

ఈశ్వరదేహ దీపికయు, ముల్లోకములు మానపరిమితిని తెలిసినది, అందరి శిరసులందు సహస్రారమున నుండునది, హృదయములందగు ఆకాశ నివాసము కలది.

గుణస్తవే గుణస్తవే గుణప్రకర్ష దాయినీ।
విచిన్తనే విచిన్తనే విశిష్ట శక్తిదాయినీ। 22

గుణస్తవము చేయగా చేయగా మంచి గుణములను పెంచునదియు, చింతనము చేయగా చేయగా వింత శక్తుల నిచ్చునదియు.

భ్రమాకులేన దుస్తరా భవాలసేన దుర్గమా।
అమన్త్రికేణ దుర్భరా జగత్త్రయేణ దుర్జయా। 23

భ్రమ కలవానికి తలంప శక్యం కానిది, సంసారులకు దుర్గమ, మంత్ర మెరుగని వానికి దుర్భరయు, మూడు లోకములచేత కూడ దుర్జయము యైనది.

సువర్ణచేలధారిణీ సమస్తమోదకారిణీ।
విలాసినీ నిరామయా విచింత్యతాం మనస్వయా 24

బంగారు వస్త్రము దాల్చునది, అన్ని ఆనందముల నిచ్చునది, రోగము లేనిది, విలాసవతియు అగు ఆ జగన్మాతను ఓ మనసా! చింతింపుము.

పదాబ్జవందినః కవేరియం ప్రమాణికావలీ।
మహేశమానసేశ్వరీ గృహే మహోయకల్పతామ్। 25

నీ పాద పద్మముల నాశ్రయించిన కవి రచించిన ఈ ప్రమాణికా వృత్త ములు మహేశసుందరీగేహసుందు ఉత్సవముల కగుగాక!

ఇది అంగ శోభా వర్ణనమను స్తబకము
ఇతి ఏకోన వింశతి స్తబకః
ఇది వందొమ్మిదవ స్తబకము.

పంచమమ్ శతకమ్ చతుర్థః స్తబకః
ఐదవ శతకము నాలుగవ స్తబకము

ప్రీతివికాసే స్వల్పతమో రోషవిశేషే భూరితరః
అద్భుతహాసో విశ్వసువో రక్షతుసాధుం హన్తు ఖలమ్। 1

ప్రీతి వికాసమున స్వల్పము రోషమున అధికము అగు దేవీఅద్భుతహాసము సజ్జన రక్షకము దుర్జన శిక్షకము అగుగాక!

సజ్జన చిత్తానందకరీ సంక్షితపాపవ్రాతహరీ।
లోకసవిత్రీ నాకచరీ స్యాన్మమభూయో భద్రకరీ। 2

సజ్జన చిత్తమున కానందము నిచ్చునది, ఆశ్రితుల పావనకరియు, నాక చరియు,లోకసవిత్రియు అయిన ఆ దేవి మాకు భద్రములను (అత్యధిక కల్యాణము లను) ఇచ్చుగాక!

అర్చనకాలే రూపగతా సంస్తుతికాలే శబ్దగతా।
చిన్తనకాలే ప్రాణగతా తత్త్వవిచారే సర్వగతా 3

పూజ చేయునపుడు దేవి రూపము నంది యుండును. స్తవము చేయునపుడు శబ్దరూపము నందును, చింతన చేయగా ప్రాణగతమగును. తత్త్వవిచారమున నామె సర్వగతము.

ఉజ్జ్వలరూపే నృత్యకరీ నిష్ప్రభరూపే సుప్తికరీ।
గోపితరూపే సిద్ధికరీ గోచరరూపే బన్ధకరీ। 4

ఉజ్జ్వల రూపమున దేవి నృత్యము గోచరించును, వికృత రూపమున నిద్రించును. గుప్తరూపమున (హృదయాకాశము, సహస్రారమరీచియందు) సిద్ధిని కలిగించును. గోచరమగు (కాననగు) రూపమున బంధమును కలిగించును.

అంబరదేశే శబ్దవతీ పావకతాతే స్పర్శవతీ।
కాఞ్చనపీఠ్యే రూపవతీ సాగరకాఞ్చ్యాం గన్ధవతీ 5

ఆకాశమున శబ్దరూపముగను, వాయువునందు స్పర్శరూపముగను, తేజము నందు రూపవతిగను, భూమియందు గంధముగను దేవి భాసించును.

అప్స్వమలానుస్పష్టరసా చన్ద్రవిభాయాం గుప్తరసా।
సంసృతి భోగే సర్వ రసా పూర్ణ సమాధావేకరసా। 6

నిర్మల జలమున రసరూపముగను, చంద్రునందు రసాత్మకముగను, సంసారమున నవరసాత్మకముగను, సమాధియందు ఆనందరూపముగను దేవి ఉన్నది.

చక్షుషి దృష్టి ర్మాతతమా చేతసి దృష్టిశ్చిత్రతమా।
ఆత్మనిదృష్టిశ్శుద్ధతమా బ్రహ్మణి దృష్టిః పూర్ణతమా 7

నేత్రములందు తీవ్రముగను, చిత్తమున దృష్టి చిత్రవిచిత్రముగను, ఆత్మయందు దృష్టి శుద్ధముగను, బ్రహ్మయందు దృష్టి పూర్ణముగను ఉండును. (దేవియొక్క దృష్టి వరిపూర్ణమని భావము.)

శీర్షసరోజే సోమకలా భాలసరోజే శక్రకలా
హార్దసరోజే సూర్యకలా మూలసరోజే వహ్నికలా 8

నవస్రారమున సోమ కళగను, భ్రూమధ్యమున శక్ర కళగను (ఇంద్ర ప్రభయగు విద్యుత్తుగను), హృదయమున సూర్య కళగను, మూలాధారమున అగ్నికళగను దేవి భాసించును.

స్థూల శరీరే కాన్తిమతీ ప్రాణి శరీరే శక్తిమతీ।
స్వాన్తశరీరే భోగవతీ బుద్ధి శరీరే యోగవతీ। 9

స్థూలదేహమున కాంతియు, ప్రాణదేహమున శక్తియు, మానసమున భోగముగను బుద్ధియందు యోగరూపముగను ఓ దేవీ! నీవుందువు.

సారసబన్ధోరుజ్వలభా కైరవబన్ధో స్స్నన్దరభా।
వైద్యుతవహ్నేరద్భుతభా భౌమక్ష్మానోర్దీపకభా 10

సూర్యునందు ఉజ్వల కాంతిగను, చంద్రునందు సుందర తేజముగను, విద్యుత్తునందు అద్భుతముగను, బొతికాగ్నియందు దీపికరూపముగను ఉందువు.

యోధవరాణామాయుధభా యోగిరాజా మీక్షణభా।
భూమిపతీనా మాసనభా ప్రేమవతీనా మాననభా। 11

వీరుల ఆయుధములందు, యోగుల చూపునందు, రాజుల ఆసనమందు, ప్రేమవతుల ఆననమందును నీవు భాసింతువు.

శస్త్రధరాణాం భీకరతా శాస్త్రధరాణాం బోధకతా।
యన్త్రధరాణాం చాలకతా మన్త్రధరాణాం సాధకతా। 12

శస్త్రధరులందు ఘోరత్యయు, శాస్త్రధరులందు బోధక రూపముగను, యంత్రములందు చాలకత్వముగను, మన్త్రిములందు సాధక రూపముగను నీవు ఉందువు

గానపటూనాం రఞ్జకతా ధ్యానపటూనాం మాపకతా।
నీతిపటూనాం భేదకతా ధూతిపటూనాం క్షేపకతా। 13

గాయకులందు రంజకత్వముగను (మానకారకత్వము) నీతివిదులందు భేదకత్వము చాలన చేయువారిలో క్షేపక శక్తిగను ఉందువు.

దీధితిధారా లోకయతాం జీవితధారా వర్తయతామ్।
జ్ఞాపకధారా చింతయతాం మాదకధారా ద్రావయతామ్ 14

చూచువారలలో లేఖో ధారగను, ప్రాణులందు జీవనముగను, చింతన చేయువారలలో జ్ఞావకముగను సహస్రారమును ద్రవింపజేయు వారలలో (యాజకులు) హర్షరూపముగను నీవు ఉన్నావు.

మంత్రపరాణాం వాక్యబలం యోగపరాణాం ప్రాణబలమ్।
ఆత్మపరాణాం శాంతిబలం ధర్మపరాణాం త్యాగబలమ్ 15

మంత్రపరులందు వాక్కుద్ధియు, యోగులలో ప్రాణశక్తిగను, ఆత్మచింతకులలో శాంతరూపముగను, ధార్మికులలో త్యాగరూపముగను ఉన్నావు

సూరివరాణాం వాదబలం వీరవరాణాం బాహుబలమ్।
మర్త్యపతీనాం సైన్యబలం రాగవతీనాం హాసబలమ్ 16

పండితులందు వాదబలముగను, వీరులందు భుజబలముగను, రాజులందు సైన్యబలముగను, ప్రేమవతులలో హాసరూపముగను నీవున్నావు.

వైదికమన్త్రే భావవతీ తాన్త్రికమన్త్రే నాదవతీ।
శాబరమన్త్రే కల్పవతీ సన్తతమన్త్రే సారవతీ 17

వైదిక మంత్రమున భావప్రధానముగను, తాంత్రిక మంత్రమున నాద రూపముగను, శాబర మంత్రమున కల్పప్రధానముగను, హంస మంత్రమున సార రూపముగను ఉన్నావు.

బ్రహ్మముఖాబ్జే వాగ్వనితా వక్షసి విష్ణోః శ్రీర్లలితా।
శమ్భుశరీరే భాగమితా విశ్వశరీరే వ్యోమ్నితతా। 18

బ్రహ్మ ముఖమున సరస్వతిగను, విష్ణు వక్షమున లక్ష్మిగను, హరుని దేహమున అర్ధనారిగను, విశ్వశరీరముగల పురుష దేహమున ఆకాశవ్యాపిగను ఉన్నావు.

భూగ్రహగోలైః కన్దుకినీ విష్టపదానే కౌతికినీ।
యావదనన్తం వైభవినీ ప్రాణిషు భూయస్సంభవినీ 19

భూమి మొదలగు గోళములే నీ బంతులు, లోకధారణమున వేడుకలు కల దానవు. ఆకాశమే నీ వైభవ చిహ్నము. ప్రాణులందు జనన మరణ రూపములో నున్నావు.

కజ్జభవజ్జే మజ్జలిసీ ప్రాణిశరీరే కుజ్జలిసీ।
పామరభావే సల్లలనా పజ్జితభావే మోదఘనా। 20

బ్రహ్మాండమున సూర్యాది మండలరూపము నీది. ప్రాణుల దేహమందు నీవు కుండలినీ శక్తివి. పామరుల చూపులో నీవు వనితవు. పండితుల భావంలో నీవు ఆనందరూపిణివి.

నార్యపి పుంసామూలవతీ తన్వ్యపి శక్త్యా వా ప్తిమతీ।
వ్యా ప్తిమతీత్వే గు ప్తిమతీ చిత్రవిచిత్రా కాఽపి సతీ। 21

నీవు వనితవయ్యు పురుషులకు మూలమైన దానవు. సూక్ష్మ సుందరి వైనను విశ్వవ్యాప్తవు. వ్యాప్తి చెందినను గూఢమైన దానవు. నీవు చిత్ర విచిత్ర స్వరూపురాలవు.

దీధితిరూపా చి త్తమయీ ప్రాణ శరీరాప్యద్వితయా।
బ్రహ్మశరీరం బ్రహ్మవిభా, బ్రహ్మవిభూతిర్బ్రహ్మ పరమ్ 22

జ్యోతిరూపములో చిత్తరూపమున నుందువు. జ్ఞానతేజము లభిన్నములు కాన, ఏకరూపయగును. ప్రాణమే దేహమయినను చిత్రాభిమానురాలు. బ్రహ్మమే పరరూపము - నీ దగును.

విష్టపమాతా భూరికృపా విష్టపరాజ్ఞీ భూరిబలా।
విష్టపరూపా శిష్టనుతా విష్టపపారే శిష్టమితా। 23

జగన్మాత దయకలది. జగదధీశ్వరి శక్తి బలము కలది. జగమే నీ రూప మని శిష్టులు చెప్పిరి. త్రిలోకాంత ప్రళయంలో మిగిలియున్న సద్రూపవు నీవే.

దుర్జనమూలోచ్ఛేదకరీ దీనజనా ర్తి ధ్వంసకరీ।
దీబల లక్ష్మీనాశకృశం పుణ్యకులం నః పాతుశివా। 24

దుర్జనులను సంహరించునది, దీనుల బాధలు తొలగించునది బుద్ధిబలము సంపద లేక కృశించిన మా పుణ్యకులమును రక్షింపుము.

చన్ద్రికిరీటామ్బోజదృశః శాన్తి సమృద్ధం స్వాన్తమిమే
నమ్మదయన్తు శ్రోత్రసుభాః సన్మణిబన్ధాః సూరిపతేః 25

సూరిపతియైన గణపతి కృతములైన ఈ మణిబంధ వృత్తములు శాంతితో నిండిన శర్వాణీ హృదయమును ఆనందపరచు గాక!

ఇతి శ్రీరమణ భగవత్పాదాన్తేవాసినో వాసిష్ఠస్య
నరసింహసూనోః గణపతిమునేః కృతా
ఉమాసహస్రే వింశః స్తబకః సమాప్తః
సమాప్తంచ పంచమం శతకమ్.
సర్వతంత్ర స్వతంత్ర ఆయంసోమయాజుల నరసింహశర్మచే
రచింపబడిన సరళ భావవివరణము సమాప్తము.

షష్ఠమ్ శతకమ్ : ప్రథమః స్తబకః
ఆరవ శతకము : మొదటి స్తబకము

ఇతః పీత్వాకుచం స్కన్దే ప్రసారితకరే తతః।
జయతిస్మిత ముద్భూతం శివయోరేక దేహయోః। 1

ఏకదేహులైన పార్వతీపరమేశ్వరులకు స్కందుడు ఒకప్రక్క స్తన్యము నాని రెండవప్రక్కకు చేతిని చాచుటచే కలిగిన హాసము సర్వోత్కృష్టమగు గాక।

ఏకతో మణిమఞ్జీర క్వాణాహూత సితచ్ఛదమ్
అన్యతోనూపురాహీన్ద్రీ ఫూత్కారకృత తద్భయమ్ 2

ఆ అర్ధనారీశ్వర రూపమున ఒక భాగమున మంజీరమణుల కలకల నాదముచే హంసలు ఆహ్వానింపబడుచున్నవి. మరియొక భాగమున నూపురమగు సర్పసీత్కారముచే హంసలు భయపడుచున్నవి.

గీర్వాణ పృతనాపాలం బాలం లాలయేదేకతః।
ఉత్సఙ్గే గణసామ్రాజమర్భకం బిభ్రదన్యతః 3

ఒకప్రక్క దేవసేనాని - కుమారుడు లాలింపబడుచున్నాడు. రెండవ భాగమున ప్రౌఢుడగు గణనాథుడుత్సంగమైనున్నాడు.

విడమ్బిత బ్రహ్మచారి కోకైక స్తనమేకతః।
కవాటార్థనిభం బిభ్రద్వక్షః కేవల మన్యతః 4

బ్రహ్మచారియైన చక్రవాకము వంటి స్తనమొక భాగమునను కవాటార్థము వంటి విశాలవక్షమొక భాగమునను కలవు.

సేనాన్యాస్వాదిత స్తన్య మనుపూత్కుర్వ తైకతః।
ఫూత్కారముఖరం నాగముగ్రం జాగ్రతమన్యతః। 5

కుమారస్వామి స్తన్యపానము చేయుచు శ్వాసమాదకచేయు సీత్కారమొక భాగమునను, రెండవ భాగమున బుసకొట్టు ఫణీంద్రస్వనము కలవు.

ఏకతో దోర్లతాం బిభ్రన్మృడాల శ్రీ విడమ్బినీమ్
పుష్కరపుణ్డాల పుణ్డాభం చణ్డం దోర్దండ మన్యతః 6

ఒక్కప్రక్క తామరతూడులు వలె మృదువగు బాహువల్లరియు, వేరొక ప్రక్క ఐరావత గజేంద్ర శుండమును (తొండము) బోలుచండ బాహువును కలవు.

కుత్రాప్యవిద్యమానేఽపి వన్దనీయే తదా తదా
పరస్పర్ధ కరస్పర్ధ లోభతో విహితాజ్ఞవి 7

తాము నమస్కరింప వలసిన వ్యక్తి లోకంలో లేడు. అయినా, పరస్పర కరస్పర్ధ లోభంతో మహాత్ములకు దోయిలి వారు గావింతురు.

శక్రనీల సవర్ణత్వాద్భాగయోరుభయోరపి।
ఊర్ధ్వాధరాజ్ఞ సాపేక్ష సన్ధి జ్ఞాన గల స్థలమ్ 8

పరమేశ్వరుని కంఠము నీలము కాకికంఠము నీలము అంచేత, ఏకరూపములు. కాని, గళస్థలమందు గరళ సంబంధములేని క్రిందిభాగము మీది భాగమున తెలుపు ఉండుట సంధిని తెలుపుచున్నది.

ఏకతః కైరవ శ్రేణీ నిద్రా మోచన లోచనమ్
అన్యతః కమలావాసక్షణా ధాయక వీక్షణమ్। 9

ఒక భాగమున చంద్రనేత్రమగుటచే కలువలకు నిద్రను తొలగించి వికాసమును కల్పించునది, రెండవ భాగమున సూర్యనేత్రమగుటచే లక్ష్మీనివాసమగు పద్మములకు ఉత్సవము కలిగించునది అగుచున్నది.

ఏకతశ్చక్షుషాదారు తోరదాదీత విభ్రమమ్।
అన్యతః పాణిపాథోజే బిలతో మృగ బాలతః 10

అందమైన కనీనికలు (కంటిపాపలు) గల నేత్రముంచే, రెండవ భాగమునన్న శివుడు విలాసముగ ధరించిన మృగము (లేడిపిల్ల) నకు నేత్ర విభ్రమము నేర్పబడుచున్నది.

ఏకతో బాలఫలకే కాశ్మీరేణ విశేషితమ్।
అన్యతోఽర్ధేక్షణేనైవ రతిభ్రూ విభ్రమద్రుహా। 11

ఒకప్రక్క నుదుట కాశ్మీర బిందువు కలదు. రెండవ భాగమున సగము చూపుచే మన్మథుని భస్మీభూతము చేసిన అగ్ని ప్రకాశించును.

ఏకతః శీతలాలోకం సాధులోక శివంకరమ్।
అన్యతః ప్రజ్వలత్ప్రేక్షం దుష్టగోష్ఠి భయంకరమ్। 12

ఒక ప్రక్క సాధువులకు శుభములనిచ్చు చల్లని చూపులును, రెండవ ప్రక్క దుష్టులకు భయము కలిగించు ప్రజ్వలించుచున్న దృష్టియును కలవు.

ఏకతో మణితాటఙ్క ప్రభాధౌత కపోలకమ్।
అన్యతః కుణ్డలీభూత కుణ్డలీభూత కుణ్డలి। 13

తాటంక మణుల కాంతులచే ప్రకాశించు కపోలమొక భాగమునను, వేరొక ప్రక్క చెవికి కుండలముల వలెనున్న నాగమును ప్రకాశించుచున్నవి.

ఏకతః కున్తలాన్భ్రిభ్ర దిన్ద్రనీలోపమద్యుతీన్।
అన్యతః పావక జ్వాలా పాటలాంశుచ్ఛటా జటాः॥ 14

ఒక ప్రక్క ఇంద్రనీల కాంతిగల కుంతలములును, వేరొక ప్రక్క అగ్ని వలె భాసించు జడలును కలవు.

ఏకతః కేళపాశేన కీర్ణేనోరసి భాసురమ్।
అన్యతో లమ్బమానస్య భోగినో హరతా శ్రియమ్। 15

ఒక ప్రక్క ఉరముపై వ్రేలాడు కేళపాశమును, రెండవ భాగమున వ్రేలాడు పామును మించు (సర్పశోభను అతిశయించు) కేళపాశము కలదు.

అవతంసిత మమ్లాన పారిజాతస్ర జైకతః।
విమలోల్లోల మాలిన్యా విబుధాపగయాన్యతః। 16

అవతంసిత (అలంకృత) మైన వాడని పారిజాతమాల ఒక ప్రక్కను, రెండవ భాగమున ఉల్లోల కెరటాలు గల గంగానదియు కలవు.

రౌప్యాచలకృతావాసం ప్రాప్యం యుక్తేన చేతసా।
వస్తురామాపుమాకారం హృదిసన్నిదధాతుమే। 17

వెండికొండపై నివాసమేర్పరుచుకొన్న రామాపుమాకారము (అర్ధనారీశ్వర దేహము) నా హృదయమున భాసించుగాక।

కాన్తార్ధవిగ్రహే మాతర్జటార్ధశ్చికురాస్తవ।
దధత్యదభ్ర సద్వ్యాభ్ర యుక్తకాలాభ్ర విభ్రమమ్ 18

ఆర్ధనారీశ్వరీ! శివుని జటాజూట జలతో కలసిన నీ నీలకుంతలములు సంధ్యాకాలమున వర్షామేఘముతో కలసిన ఆందమును హరించుచున్నవి.

దమ్పత్యోర్యువయోరేష లోపో యన్నాస్తి శైలజే!
వామం పార్శ్వం విభుం శేతుం దాతుంతే దక్షిణః కరః 19

ఓ దేవీ! మీ దంపతులకు గొప్ప లోపమున్నది. నిద్రించుటకు ప్రభువునకు వామపార్శ్వములేదు. (ఎడమ ప్రక్కకు తిరిగి పరుండుట శాస్త్ర సిద్ధము. వైద్య ప్రబోధితము) నీకు దానము చేయుటకు దక్షిణ హస్తమును లేదు. ఇదే లోపము.

లోకే స్త్రీ స్తనయుగ్మేన పుష్ణాత్యేకం సుతం నవా
స్తనేనైకేన శర్వాణి! పుష్ణాసి త్వం జగత్త్రయమ్ 20

లోకమున వనిత రెండు స్తనములున్నను బాలుని నిండుగ పోషింపజాలకున్నది. నీవు ఒక్క స్తనముతో ముల్లోకవాసులను పోషించుచున్నావు.

ఖిద్యన్తి యోషితః కుక్షౌ వహన్త్యోర్భక మేకకమ్।
ఆర్భకుక్షౌ దధాసి త్వం త్రిలోకీమంబ! లీలయా 21

స్త్రీలు ఒక్క పిల్లవాని కడుపున భరించి వ్యథ చెందుదురు. నీవర్భకుక్షిలో విశ్వము నంతను భరించుచున్నావు.

అనురూపా శివస్య త్వ మనురూపః శివస్తవ।
అలఙ్కార్యోఽను రూపోవా మలఙ్కారోఽర్భకః శశీ 22

నీవు శివునకు శివుడు నీకును తగినవారు. మీకు అలంకారముగ నుండుటకు చంద్రరేఖయు మీకు తగియున్నది.

తవైవ తవ దేహాంశో హరస్యైవ హరస్య యః।
ప్రాణాస్తు జగతాం ధాత్రి! హరస్య త్వం హర స్తవ॥ 23

నీ భాగము నీది హరుని భాగము హరునిది. కాని, హరునకు నీవు, నీకు హరుడు ప్రాణములు.

అవిభక్తం భవాని! స్వం భవస్య తవచోభయోః।
సకృత్సకరుణం చేతః సఙ్కల్పయతు నః శివమ్ 24

నీవును భవుడు అవిభక్తులు. ఏకదేహులు. మనస్సు ఒక్కటే కాన, మీ దంపతులు ఒక్కసారి మాకు శుభములు కలుగునట్లు సంకల్పింప గోరుచున్నాను.

భవస్య భాగమున్సృజ్య భవానీ భాగమాత్మనః।
భజత్వనుష్టు భామాసాం సృష్టీనాం నారసింహినా। 25

నరసింహపుత్రుడు రచించిన ఈ అనుష్టుప్ వృత్తాలు భవభాగమును వానికి విడిచి భవానీ భాగవర్ణన మాతను సేవించుగాక!

(ఇది అర్ధనారీశ్వర స్తబకము)

ఇతి ఏకవింశ స్తబకః

ఇది ఇరువది యొకటవ స్తబకము

షష్ఠమ్ శతకమ్ : ద్వితీయః స్తబకః
ఆరవ శతకము : రెండవ స్తబకము

అఖిలస్య వికాసకారణం వ్యసవిజ్ఞాన జనావనేషు నః
వితనోతు విశేషతః శివం శిపరాజీవదృశో దరస్మితమ్। 1

అఖిల జగద్వికాస కారణము, జ్ఞానుల రక్షణయందాసక్తము అగు దేవీ మందహాసము మాకు విశేష శుభముల నిచ్చుగాక!

వికలే సకలే సురవ్రజే వ్రజతి శ్యామలిమానమచ్యుతే
జగతస్సదయో హలాహలం చుళికి కృత్యభయం
నునోదయః। 2

హాలాహలమును గాంచి దేవతలు చెదిరిపోయిరి. విష్ణువు విషాదమందెను. అట్టి హాలాహలమును భక్షించి జగమును రక్షించి శివుడు భయమును తొలగించెను.

నిగమైస్తురగీ భువారధీ విధినాసారథిమాన్ని భేదయః।
కనకాద్రిరేణ కార్ముకీ కమలాక్షేణశరీ పురత్రయమ్। 3

వేదములు గుఱ్ఱములు, భూమి రథము, కనకాద్రి (మేరువర్వతము) కార్ముకము (విల్లు), విష్ణువు బాణము కాగా శివుడు త్రిపురములను హరించి లోకమును కాపాడెను.

అజితస్య చ గాఢమత్సరైః కమలాకాన్త పురస్సరైస్సురైః।
పదజాయుధధారయారయా ద్వ్యధమాధత్త జలన్ధరస్య యః। 4

విష్ణువు మొదలగు దేవతలు మత్సరముతో పోరాడి ఎవని ధాటికి నిలువ లేక ఓడిరో ఆట్టి జలంధరుడను రక్కసుని కాలిగోరు ఆయుధముగా చేసి సంహరించి లోకములను శివుడు కాపాడెను.

కమలాసన కజ్జలోచనౌ చలలింగస్య శివోఙ్ఘ్రి వీక్షితుమ్
బత! హంసవరాహభూమికౌ యతమానావపి యస్య
న ప్రభూ। 5

శివలింగమునకు శిరము పాదము తెలియదంచి బ్రహ్మవిష్ణులు హంస వరాహ రూపములు దాల్చి యత్నముచేసి తెలియజాలరైరి. ఆట్టి అనంత వైభవము శివునకు కలదు.

నయనం నిటలాన్తరస్థితం విఘటయ్యేష దివాన్వితో రుషా।
భువనత్రయ నిర్జయోన్నతం మదనంగాఢమదం దదాహయః 6

ముల్లోకములను జయించి మదము వహించి ఈశ్వరునిపై విజృంభించిన మదనుని గాఢ మదమును తొలగించి కన్ను సగము విప్పి శివుడు వానిని బూడిద చేసెను.

సకలే ధవలః కలేబరే హరిసీ లోపలమఙ్గులః క్వచిత్।
అమృతాంశురివా దధాతియః పరమామషిముదం
ప్రపశ్యతామ్ 7

శరీరమంతట చంద్రకాంతి వంటి శోభయు కంఠమున నింద్రనీలమణి శోభయు కలిగి, జగమునకు మాత్రమే పరమప్రీతిని చంద్రుడువలె కలిగించు హరునకు నమస్కారము.

అవతంస తుషారదీధితి ద్యుతిభిర్యస్య యశోభరైరపి।
సమమ చ్ఛతరీకృతో దిశామవకాశస్సుతరాం ప్రకాశతే 8

శివుడు తన నిర్మల యశస్సులోను శిరసున ధరించిన చంద్రకళాకాంతు లోను దిక్కులను నిర్మలముగ చేయుచున్నాడు.

గగనానిల జీవనాన లక్ష్మితిసోమారుణ సోమయాజిభిః।
మహతో బత! యస్యమూర్తిభిర్భువ నంక్రా న్త మిదం
సమన్తతః। 9

ఓ శివా! ఆకాశము, వాయువు, అగ్ని, జలము భూమి, చంద్రుడు, సూర్యుడు, సోమయాజి అను ఎనిమిది మూర్తులచే నీవు లోకాన్ని ఆక్రమించి యున్నావు. (పరమేశ్వరుడు అష్టమూర్తి అని ప్రసిద్ధము.)

సహ తేన ధవేన రాజతే వసుధా ధారిణి కాఽపి రాజతే।
వనితా భవతాపనాశినీ చరణ ప్రేష్య నివేదితాశినీ। 10

తన పదపద్మముల నాశ్రయించిన వారందించిన దానిని ఆనుభవించుచు రజతాద్రియందు అద్రి శివునితో జేగీయమానంగా సంసారతాపమును నశింపచేయు పరమేశ్వరి నివసించుచు వెలయుచున్నది.

వనితా పురుషౌ పురాతనౌ విమలే వ్యోమని దేవదంపతీ।
భువనత్రితయస్యతౌ విభూ రజతాద్రావివాహసిద్ధ దంపతీ। 11

స్త్రీ పురుషాకృతులు ధరించిన ఆ పురాతన దంపతులు చిదాకాశమున దేవ దంపతులుగ నున్నారు. ముల్లోకములకు వారు శాసకులు. ఈ లోకమున కైలాసమందు సిద్ధ దంపతులుగ నున్నారు.

గజచర్మధరః కపాల భృద్గృహనాథో గృహిణీతు కాలికా।
రుధిరావిలముణ్డ మాలినీ కథితౌ తౌ బత! పణ్డితైః శివౌ॥ 12

గజచర్మము ధరించి కపాలము చేతపట్టిన ప్రభువు యజమాని. రక్త సిక్తమైన కపాలములు ధరించిన కాలిక యజమానురాలు ఇద్దరూ శుభంకరులని కవులు గానం చేస్తున్నారు

సకిమిన్దు కలా శిరోమణిః కిమతాశ్లీల కపాల భూషణః।
కిముమే! భవతీ కపాలినీ కిము విభ్రాజిత రత్నమాలినీ॥ 13

ఉమాదేవీ! శివుడు కపాల భూషణుడు. నీవును కపాలమాల ధరింతువు. శివుడు చంద్రచూడా ధరుడు. నీవు విభ్రాజిత రత్నమాలలు ధరింతువు. మీరు అనురూపవేషధారులు. ఇందేది నిజము.

రమసేఒమ్మ! కపాలమాలినీ క్వచిదీశేన కపాలమాలినా।
అతుల ప్రభ నిష్కమాలినా క్వచిదత్యుమ రత్నమాలినీ। 14

నీవు కపాలములు ధరించిన శివునితో కపాలములు ధరించి క్రీడింతువు. అతడు, కాంతివంతములైన సువర్ణభూషణములుధరించిన నీవును రత్నమణిమాలలను ధరించి క్రీడింతువు.

యువయోర్మరుత స్త నూభువో, బలవన్తో భువన ప్రకమ్పనా।
శశిదీధితిహారి యద్యశో నిగమే పావన మమ్బ! గీయతే। 15

మీ దంపతులకు మరుద్గణము పుత్రులు వారి కీర్తిని వేదము నుతించుచున్నది. వారి చరితము పవిత్రము.

గురుము త్తమ మబ్రహచారిణా మసమబ్రహ్మ నిధాన నాయకమ్।
తవదేవి! శివే! తనూభువాం మరుతామన్యతమం ప్రచక్షతే 16

సమస్త దేవతలకు గురువు సకల మంత్రములకు నిధాన నాయకుడు నగు బృహస్పతియు మీ పుత్రులలో నొకడు బృహస్పతి, బ్రహ్మణస్పతి - ఇద్దరు నొక్కరనే వేద వివరణము. పౌరాణికులు వారిని భిన్నులుగ భావించిరి.

ద్విరదంవదనే మహామదం సితదన్త చ్ఛ విధౌత దిక్తటమ్।
ఇతర త్రముభాన్నరాకృతిం విదుర స్యైవ వివర్తమద్భుతమ్ 17

గజముఖము, మహామదము, దంత కాంతిచే దిగంతములందు దీప్తిని కలిగించుచున్న ఆ నర విగ్రహాన్ని అద్భుత వివర్తము కల వానినిగ విజ్ఞులు పేర్కొన్న గణాధిపుడు మీ పుత్రుడు.

"గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనా
ముపమశ్రవస్తమమ్।
జేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనఃశ్రుణ్వ న్నూతిభిః
సీదసాదనమ్"

అను మంత్రము గణపతియే బ్రహ్మణస్పతి యని తెలుపుచున్నది.

అఖిలామరనిర్జయోన్నతః ప్రథనే తారకదానవో బలీ।
హృతవీర్యమదో బభూవ యుద్వనశక్త్యాయుధ తేజసాజ్ఞసా 18

సకల దేవతలను జయించి ఉన్నతుడైన తారకుని యుద్ధమున శక్త్యా యుధము ధరించి సేనానియై జయించిన దేవసేనాధిపతి (కుమారస్వామి) మీ పుత్రుడు.

అమలేహృది నిర్మలాశనాచ్ఛిథిలే గ్రన్థిచయే నరాయయుః।
పరిపక్వధియే ప్రదర్శయే త్తమసః పారమపార వైభవః॥ 19

నిర్మలాహారముచే సత్వశుద్ధి నంది దానిచే ధృవస్మృతి బడసి గ్రంథి భేదము నందిన ఆర్షమగు శిష్యులకు తమః పారమును బోధించు మహామహుడి కుమారుడే. వీనినే సనత్కుమారుడనియు అందరు ఛాందోగ్యమున నారదునకు ఈతడే భూమ విద్య నుపదేశించెను.

ద్రవిడేషు శిశుత్వ మేత్యయో గిరిశశ్లోక విశేషగాయినీమ్।
అమృతద్రవసారహారిణీం నిగమాభాం నిబబన్ధ సంస్తుతిమ్। 20

ఈతడే ద్రవిడదేశమున సంబంధమూర్తిగ అవతరించి బాల్యమందే మధుర కవితా సంపదచే మాత నారాధించి ఖ్యాతినందినవాడు, ఆతని రచన దేవారాఖ్యం అని ప్రసిద్ధి నందెను.

భువి భట్టకుమారిలాఖ్యయా భవమేత్యాధ్వర రక్షణాయ యః।
వరజైమిని భాషితాశయం బహులాభిః ఖలు యుక్తిభిర్దధౌ। 21

ఈతడే కుమారిలభట్టుగ నవతరించి జైమిని సూత్రములను ప్రచారము చేసి యాగరక్షణము గావించెను.

అధునా విదునోతి యస్తమో విబుధ ప్రేషిత మార్గరోధకమ్।
రమణాఖ్యమహర్షి వేషభృచ్ఛ్రిత శోణాచల చారుకన్దరః। 22

ఇప్పుడు మా గురువులు శ్రీ భగవాన్ రమణ మహర్షులుగ నవతరించి దైవనిర్మిత వేదమార్గావరోధములు తొంగించినాడు శోణనగమందు (అరుణాచల మందు) సుందరమైన గుహ నాశ్రయించి తపము చేసినాడు.

స గుహోఽతి మహో మహా మహస్త్రిదశానాం ప్రథితశ్చ
మూపతిః।
జగతామధిరాట్టి! కోఽపితే సుతరాం ప్రీతిపదం కుమారకః। 23

మహామహుడు మహోత్సవుడు దేవసేనాధిపతి అయిన స్కందుడే నీకు చాలా ప్రీతిపాత్రుడైన కుమారుడు

జయతి త్రిపురాభామినీ గణపత్యాది మరుత్ప్రసూరుమా।
తమ సూతసురారిదూతయే త్రిదశానామపియా
చమూపతిమ్। 24

గణపతి మొదలగు మరుత్తులకు తల్లియైన మహేశమహిషి సర్వోత్తము రాలు. ఆమె దేవతలకు విజయసాధనకై సేనాధిపత్యం వహించు కుమార జననియై విరాజిల్లు చున్నది.

స్వకుటుంబ కథాభిధాయినీ ర్గణనాథస్య వియోగినీ రిమాః।
అవధారయతు ప్రసన్నయా నగనాథప్రియనందినీ ధియా 25

తన కుటుంబ గాథలను, పతిని, పుత్రులను, వారి విశిష్టతను తెలుపు చున్న కవిగణనాథుని వియోగినీ వృత్తాలను ఆలకించి దేవి ప్రీతయగుగాక!

ఇది కుటుంబ కథా సంబంధమగు స్తబకము
ద్వావింశ స్తబకః సమాప్తః
ఇరువది రెండవ స్తబకము సమాప్తము.

షష్ఠమ్ శతకమ్ : తృతీయః స్తబకః
ఆరవ శతకము : మూడవ స్తబకము

ఈ స్తబకంలో ప్రతి పద్యమందు మూడవ పాదంలో నాల్గవ వర్ణంగా గాయత్రీ మంత్రము నిబద్ధము.

కిరిదివామృతం కిరణమాలయా
జయతి తత్ స్మితం శివవధూస్మితమ్ 1

కాంతులచే అమృతమును చిమ్ముచున్నట్లున్న దేవి స్మితము సర్వోత్తమంగా ఉంది.

తవ పదం పరే మమ గుహాన్తరే
స్ఫురతు నిర్వదా వికసితంముదా 2

ఓ జనసీ! నీ పాదము నా హృద్గుహలో సదా వికాసంతో భాసించునుగాక!

పదమదోఒమ్బుజాన్నఖిల భిద్యతే।
మదన విద్విషః సదనరాజ్ఞి! తే 3

ఓ మదనారి కాన్తా! నీ పాద కమలము హృదబ్జముకన్న భిన్నము కాదు. ఆది వికసించి భాసించును గాక!

విభుతయోరరీకృత బహూద్భవౌ।
విదధ తుర్ జగత్త్రయమిదం శివౌ 4

ఆది దంపతులగు మీరు విశ్వము వ్యాపించి 'బహుస్యాం' అని భావించుటచే ఈ విశ్వమున నానా రూపావిర్భావము జరిగినది.

తవతు భేలనే నలిన జాణ్డకమ్।
గిరిశవల్లభే! భవతి కన్దుకమ్ 5

ఈ జగము మీచే సృజింపబడినది. ఈ బ్రహ్మాండమంతయు నీకు లీలా కందుకము వంటిది.

సకలమస్త్యమే! సదభయజ్ఞ్-రే।
తవకరేపరే కిమపినోనరే 6

సజ్జనాభయంకరివైన నీయందు జగము అధీనము. మానవాదుల చేతులలో ఏమియు లేదు.

కిమివ వర్ణ్యతాం కళశికుణ్డలా
ఉడుమణిస్రజా ప్రవిలసద్గలా 7

సూర్యచంద్రులు నీ కుండలాలు, నక్షత్రాలు నీ హారాలు. నీ మహిమ ఏమేని వర్ణింప గలను!

భణ నిరన్తరం బహుగుణా ముమామ్।
గతభయం విధేహ్యమలవాణి! మామ్। 8

ఓ దేవీ! నీ నామమగు ఉమ అను పదము గానం చేసిన వానికి భయము లేదు. ముక్తు డగును.

అవ జహేహివా ననుభజామ్యహమ్।
భువన భర్త్రి! తే చరణ మన్వహమ్। 9

నన్ను రక్షించు, విడువు కాని, నేను సదా నీ చరణములను వీడక సేవింతును.

గణపతేః శిరః కమలచుమ్బినీ।
భవతుగోపతి ధ్వజ కుటుమ్బినీ 10

గణపతి శిరమును ముద్దిడు వృషభధ్వజపత్ని రక్షించుగాక! గణపతి శిరఃకమల సంజాత సుధ చుంబనకు శిరఃకమల చుంబనమని తెలువబడినది. ఆదే ఆమెకు లోక్తృత్వము. భక్తులకూ ఆదే లోక్తృత్వము.

దహరమజ్జనం విదధతం జనమ్।
పరమ దేవతే! నయసి ధామతే । 11

హృదయకుహరమందున్న ఆత్మకై మజ్జనము సదా చేయు సాధకునకు ఆత్మజ్ఞానము నీవు కలిగింతువు.

జనని! విజ్ఞతా భవతు ధీమతామ్।
అనభవస్తుతే కరుణయా సతామ్। 12

పాండిత్యము విజ్ఞులకు, వ్యుత్పన్నులకు అగుగాక! కాని, నీ దయ లేనిదే అనుభవము సాధ్యముకాదు. కాన, భక్తితో నీ దయను పొందవలసినది.

అచలయా ధియా హృదిగవేషణమ్।
వృషహయప్రియా నగరశోధనమ్। 13

చలింపని మనస్సుతో హృదయాన్వేషణమే నీ నివాసమును శోధించుట అగును. అనగా నీ నివాసశోధనచే శుద్ధమగువారికి ప్రసన్నవగుదువు.

నవిజహామితే చరణనీరజమ్।
ఆవని ధీమతా మవ నవానిజమ్। 14

బుద్ధిమంతులను రక్షించు భవానీ! నీవు రక్షింపుము, మానుము, నీ పాదసేవ వీడను.

పదముమేమ్యః తే హృది విచిన్వతే।
పలితమస్తకాః పరమదేవతే। 15

నీ పాదమును జూచు నెరసిన వృద్ధులును చింతించుచున్నారు అనగా అంతవరకు చింతించియు సఫలులు కాలేదు. నీ కరుణయే సఫలమగుటకు హేతువు జ్ఞాన వృద్ధులు సేవింతురనియు భావము

స్వయమనామయే సకలదాత్ర్యసి
నిజమహిమ్ని సా త్వమయి తిష్ఠసి 16

నీవు అనామయవు. నీ చింతకులు నిన్ను తెలియనంతవరకు జరాదికము నందుందురు. నీవు మాత్రము స్వస్థితి నుందువు.

స్థితిమసాధయం స్తవపదామ్బుజే।
విధిమధి క్షిపత్యలస ధీరజే 17

నీ పాదస్థితినందుటకు మానవుడు తగు యత్నమును చేయవలయును. అది చేయక నిన్ను (విధిని) నిందించుట తగదు. తగు సాధనచే నీవు ప్రసన్న వగుదువు. నీవు స్వరూపమందే ఉన్నావు.

స్యతు మదాపదం శివవధూ పదమ్।
యద్భుషయో విదు స్త్రి భువనాస్పదమ్। 18

నీ పాదమును ముల్లోకములకు ఆస్పదమని ఋషులు తెలిసికొనిరి. ఆ పాదము నా ఆపదలను తొలగించుగాక।

గుణగణం గృణం స్తవశివే। శివమ్।
గతభయోఽ భవం మదుమితో నవమ్। 19

నీ గుణములను సదా గానం చేసేను. నాకు నూతనానందము కలిగింది. భయము తొలగింది.

తవ కృపావశా త్తదిద మవ్యయే।।
జనని। నఃప్లుతి స్తవ యదఙ్ఘ్రియే। 20

నీ పాదములను పట్టుటకు చేయు మా ప్లుతి అంతా నీ దయ. దానివల్లనే నీ పాదముఖంగా గమనం సాగుతూంది. (ప్లుతి అనగా ఎగురుట)

నయన దృశ్యయోరయి యదన్తరమ్
తదమరస్తుతీ। తవ వపుః పరమ్। 21

చూపునకు దృశ్యమునకు చుధ్యనున్న అవకాశము - అదే నీ దేహము. అదే చిదాకాశము అది చూచి దృశ్యమును చూడకుండుట సాధన అగును. (చూపునే చూచెడి ఋద్ధ యోగులు సిద్ధి నందుదురు. - ఇది అంతర్యాగము.

అహమితిస్మృతిః క్వనువిభాసతే,
ఇతివి చోదయన్మహమలీయతే। 22

అమృత సంజ్ఞకే సుఖచిదాత్మకే।
మతిమదర్థితే జనని! ధామ్ని తే। 23

నేను అనే స్ఫూర్తికి మూలమేది అని విశోధన చేసిన అమృతము, చిదానందము, చిదాకాశము అగు నీ రూపమందే నిలకడ చెందును. (ఇది అంతర్యాగము)

అయి ముదాస్పదం స్పృశతి తే పదమ్।
శ్వసిత యాత్రయా సతతదృష్టయా। 24

శ్వాసక్రియను తెలిసి చేయుట నీ రూపశోధన అగును. శ్వాస విడుచుట, శ్వాసను తీయుట అను రెండింటిని అప్రమాదముగ గమనించుట, లేక శ్వాస మూలమును అన్వేషించి తెలియుట అను అంతర్యాగముచే నీ యందే మానవుడు ఆనందనిష్ఠ చెంది ముక్తుడగును.

దదతు సత్క-వేర్గణప లేరిమాః।
నగభువో ముదం నరమనోరమాః। 25

గణపతి కవి రచించిన ఈ నరమనోరమా వృత్తములు నగకన్యకు ఆనందమును కలుగజేయుము గాక!

గాయత్రీ వ్రతములు, యోగ రహస్యములు
తెలుపు స్తుబకము
ఇతి త్రయోవింశ స్తుబకః
ఇది ఇరువదిమూడవ స్తుబకము.

షష్ఠమ్ శతకమ్ : చతుర్థః స్తబకః
ఆరవ శతకము : నాలుగవ స్తబకము

చన్ద్రికాసితం చణ్డికా స్మితమ్
భూతలే సతాం భాతు భూతయే 1

వెన్నెల వలె తెల్లనైన చండికా హాసము సజ్జనుల సంపదకగు గాక!

భాలచక్షుషశ్చక్షుషాం ఘనమ్,
కిఞ్చిదస్తు మే శస్త వర్ధనమ్, 2

నిటలాక్షుని నేత్రవర్యమగు కాంత నాకు శుభములను వృద్ధి చేయు గాక!

సాధుసన్తతిక్షేమకారిణీ
ఘోరదానవాసీక దారిణీ 3

సాధు జజ్ఞనులకు రక్షకము ఘోర దానవులకు శిక్షకము అగునది.

యోగయుక్త సచ్చిత్త చారిణీ
పాదసేవక ప్రాజ్ఞతారిణీ 4

యోగసాధకుల చిత్తములందు సంచరించునది, పాద సేవకులకు ప్రజ్ఞను పెంచునది.

పుష్పబాణ జిన్నేత్రహారిణీ,
పాతుమాం జగచ్చక్రధారిణీ 5

మదనారినేత్రసుధయైనకాంత జగచ్చక్రమును నడిపించుచు నాకు శుభము లను చేయుగాక!

ద్వాదశాన్త భూజాత శారికా,
సర్వవాఙ్మయస్యైక కారికా, 6

ద్వాదశాంతమందు శారికయు, సర్వశబ్ద ప్రపంచమునకు, వాఙ్మయానికి కారకురాలు. (శబ్ద బ్రహ్మరూప.)

పుణ్యకర్మసు స్వచ్ఛమస్తకా,
యోగశాలిషు చ్ఛిన్నమస్తకా, 7

పుణ్యకర్మలు చేసినవారి మస్తకము నిర్మలమగును. యోగులందు చిన్న మస్తక యగును.

ఆత్మనిస్థితేః సమ్పాదాయికా।
సర్వజన్మనాం నమ్రవర్తికా। 8

ఆత్మస్థితి కలవారికి జన్మరాహిత్యాన్ని, లేనివారికి జన్మ పరంపరను ఆమెయే కలిగించును.

మాం పునాతు సత్పూజ్యపాదుకా।
బాలలోచనప్రాణనాయికా 9

లలాట నేత్రుం రాణి పాదుకలను పూజించు నన్ను రక్షించుగాక!

దానతోయశ్రీ పౌరుషాద్రమా।
సమ్పదోమదః శీలతః క్షమా। 10

దానము వల్ల కీర్తి, పౌరుషం వల్ల సంపద, సంపదవల్ల మదమును (హర్షమును) శీలమువల్ల ఓర్పు నీవల్ల కలుగును.

సత్యతో జగత్యత్ర గౌరవమ్।
యజ్ఞతో దివిస్థాన ముజ్జ్వలమ్। 11

సత్యము వలన ఈ లోకమున గౌరవము, యజ్ఞము వలన స్వర్గము కలుగును.

సంయమా దఘవ్రాత పీతతా।
యోగతో మహాసిద్ధిశాలితా। 12

ఇంద్రియ నిగ్రహము వలన పాపహరణము, యాగమువలన మహాసిద్ధులు కలుగును.

శర్వనారి! తే పాద సేవయా।
సర్వసత్పలా వాప్తిరగ్ర్యయా। 13

శర్వునిరాణి! నీ పాదసేవచే అన్నియు సిద్ధించును.

నోద్యమేనయా సిద్ధిరుత్తమా।
విశ్వనాయికా వీక్షణేన సా 14

అతి ప్రయత్నముచేత కూడా ఏ సిద్ధి సాధ్యంకాదో అది నీ కృపా వీక్షణముచే సాధ్యమగును.

సంపదాం రమా భారతీ గిరామ్।
త్వం శివే। ప్రభుః ప్రాణనంవిదామ్॥ 15

సంపదలకు లక్ష్మి ప్రభువురాలు. వాక్కులకు సరస్వతీదేవి. జ్ఞానక్రియా శక్తులకు నీ వదీశ్వరివి.

చక్షుషా నభో లక్ష్యాధారిణా।
సిధ్యతీవతే దేవి। ధారణా॥ 16

ఆకాశమే లక్ష్యంగా చూచు జనునకు నీ యందు ధారణ సిద్ధించును. (ఇది అక్షిపురుష విద్య-అంతర్యాగము.)

ఆ శిరో దధన్నాభితోఽ నిలమ్।
దేవి। విన్దతి త్వన్మునిర్బలమ్॥ 17

నాభి మొదలు శిరస్సు వరకు ప్రాణవాయువును ధారణ చేసినవాడు బలమును పొందును. (ఇది ప్రాణాయామం చేత గాదు. ధ్యాన బలంచే సిద్ధిస్తుంది.)

వైశ్వానరారాధన

హృద్గుహాన్తరే యద్విశోధనమ్।
తత్సవిత్రి। తే స్యాదుపాసనమ్॥ 18

హృద్గుహలో (చిదాకాశంలో) నీ స్వరూప చింతనము నీ ఉపాసనమగును. (ఇది దహరవిద్య.)

కాఽప్యహమ్మతిర్గోచరం వినా।
లోకదాత్రి। తే రూపభావనా॥ 19

దేహాది వికారభావం లేని 'ఉన్నాను' అనే భావస్థితి నీ యందు నిలకడను కలిగిస్తుంది. (ఇది ఒక రకమైన వైశ్వానర విద్య . అంతర్యాగము.)

అశ్యమణ్డనం కోఽపి విద్యయా।
ఖణ్డనం పరః ప్రాహనాయయా॥ 20

ఒక ఋషి నీవు చిత్రకన్న అవిభక్తవు అనెను. మరియొకడు నీ చిత్రనకు భేద భావము కలదనెను (పై శ్లోకంలో సమాధానం ఉంది.)

మాతరేతయా జీతతేత్వయా।
ఏకయాతనూ భిన్నయాధియా। 21

నీవు శరీరభేదం చేత ఖండ చిత్కలంవని సంసారి భావిస్తాడు. కాని, నీవు ఒక్కదానివే అన్ని దేహాలందు భాసిస్తున్నావు. కాన, అఖండరూపవు.

బాహ్యాదర్మనే విశ్వపజ్కిలా।
అన్యాధాభవస్యమ్బ! కేవలా। 22

బాహ్యదృష్టితో విశ్వమనే నానాత్వమాలిన్యము కలదు. అంతర్దృష్టితో అఖండాకారమున నున్నావు

ఖణ్డవన్నృణాం భాసి లోగినామ్।
అస్యభిన్నచిత్కాపి యోగినామ్। 23

లోకభోగులకు ఖండమతివై భాసించుదువు. యోగులకు అఖండరూపమున భాసింతువు.

ఖన్డ ఏష యద్బాసి ఖండితా।
మోక్ష ఏష యద్బాస్య ఖండతా। 24

ఖండ భావమే బంధము. అఖండ భావమే మోక్షము.

ఏతదీశితుః పత్ని! హృన్ముదే
సౌప్రతిష్ఠసద్గీతమస్తుతే। 25

ఈ సౌప్రతిష్ఠ సద్గీతము ఈశపత్ని చేతోముదమునకు కావలసినది.
(యోగరహస్య ప్రతిపాదకము ప్రకీర్ణము అయినది ఈ స్తబకము.)

చతుర్వింశ స్తబకః సమాప్తః
ఇరువది నాల్గవ స్తబకము సమాప్తము.
ఇతి శ్రీ మహర్షి రమణాన్తే వాసినో వాసిష్ఠస్య
నరసింహసూనోః గణపతిమునేః కృతా
ఉమాసహస్రే చతుర్వింశః స్తబకః
స మా ప్తః.
సర్వతంత్ర స్వతంత్ర ఆయలసోమయాజుల నరసింహశర్మచే
రచింపబడిన సరళవ్యాఖ్యయు సమాప్తము.

సప్తమం శతకమ్ : ప్రథమః స్తబకః
వీడవ శతకము : మొదటి స్తబకము

కన్యాకుమారీ నితరాం వదాన్యా మాన్యా సమస్తైః ప్రకృతే।
రనన్యా।
ఆక్షేపకం సాగర బుద్బుదానాం హాసం విధత్తాం జగతః
సుఖాయ 1

దాన ప్రసిద్ధికం కన్యాకుమారి ప్రకృతికన్న నభిన్నురాలు. ఆమె సాగరబుద్బుదాలకన్న తెల్లనగుహాసములు విశ్వసౌఖ్యాన్ని కలిగించవలసినది.

(పర్వతవర్ధినీదేవి రామేశ్వరము)

రక్షస్వచేతో మదమత్సరాదేర్భిక్షస్వకాలే తనురక్షణాయ।
పిక్షస్వ రామేశవధూపదాబ్జం మోక్షస్వలాభేయతి తేఽభిలాషః॥

ఓ సఖుడా! నీవు మద మత్సరాదులను మనమునకు అంటనీయకుము. జీవించుటకు మాత్రము భిక్షావృత్తిని గ్రహింపుము. పర్వతవర్ధినీదేవి పదపద్మ ముల నాశ్రయింపుము. నీకు మోక్షలాభము కలుగును.

(మధుర మీనాక్షి)

లోకస్య దూరీకృత భక్తశోకం హాలాస్యనాథేక్షణపుణ్యపాకమ్।
భీతిః సఖేచేద్భవతః పవిత్రం జ్యోతిర్విశేషం జలచారినేత్రమ్॥

ఓ సఖా! సంసారభయము తొలగుటకు నీవు భక్తదుఃఖాపహారి సుందరేశ్వరుని పుణ్యపరిపాక ఫలము అగు మీనాక్షిదేవి పాదములను సందర్శించుము. ఆ జ్యోతిర్విశేషము నీ భయాన్ని హరించును.

(మీనముల వంటి నేత్రములు కలది లేక మీనములవలె చూపుచే సంతానమును (ప్రజలను) రక్షించునది.)

(జంబుకేశ్వరము: అఖిలాండనాయిక)

యో లోకతే తా మఖిలాణ్డరాజ్ఞీ మజ్ఞాన విధ్వంసవిధాన విజ్ఞామ్।
అంబాం పరాం జీవనలిఙ్గశక్తిం భూయః సకాయం నభవే
లభేత। 4

అజ్ఞానమును తొలగించుటలో నిపుణురాలు, జీవనలింగశక్తియైన అఖిలాండేశ్వరిని గాంచుము. నీకు జన్మరాహిత్యము సిద్ధించును

(జీవనలింగము : జలమందుగు లింగము ఇది జలలింగమందురు)

(కమలాలయ తిరువారూర్ క్షేత్రము : త్రిపురసుందరీ దేవి)

బిభ్రత్సహస్రంచ ముభానిశక్తో వక్తుం గుణాన్కాఃకమలాలయస్య।
జన్మాఽపి యత్ర ప్రభవే జ్ఞనానాం ముక్త్యై మునీనామపి
దుర్లభాయై। 5

కమలాలయ క్షేత్రమున జన్మించినవాడు ముక్తుడగును. అట్టి మహిమకం క్షేత్రమును, దేవిని శేషుడు కూడ వర్ణింపజాలడు. అక్కడ త్రిపురసుందరిని ఆరాధింపుము.

(చిదంబర క్షేత్రము శివకామేశ్వరీ దేవి)

వ్యాఘ్రాఙ్ఘ్రి వాతాశన పూజితస్య నాట్యస్థలీ నాయిక యా
శివస్య।
నేత్రాద్వభాజా శివకామయావో మిత్రాణికామాఃఫలినో
భవన్తు। 6

వ్యాఘ్రపాదుడు, శేషుడు మొదలగువారిచే పూజింపబడిన నటరాజప్రభుని నాట్యస్థలాధ్యక్షురాలు అయిన శివకామేశ్వరిని గాంచిన మీ వాంఛిత ఫలములు సిద్ధించును. (ఇది ఆకాశలింగము.)

(అరుణాచలంక్షేత్రము : ఆపీతకుచాంబదేవి)

ఓలోకతేఽ పీతకుచామయిత్వా మాలోల చిత్తా మరుణాచలేయఃనిర్వేదవాన్పర్వసుధాంశువక్త్రే సర్వే వశేతస్య భవన్తి కామాఃఽ 7

ఓ విరాగీ! అరుణాచలేశ్వరు నారాధించు - అపీతకుచాంబను గాంచిన నీ కోరికలన్నియు తీరును. (ఇది జ్యోతిర్లింగము ఇక్కడే కవి ఈ గ్రంథమును రచించెను)

(కుండలీపురం (పడైవీడు) : రేణుకాక్షేత్రము)

యః కుణ్డలీపట్టణరాజధానీ మాలోకతే కామపి కృత్తమస్తామ్।
నిస్సారమానన్ద కథా విహీనం సంసారమేతం నజహాతి బుధ్యా 8

కుండలీపురమందైన చిహ్నమస్తయైన రేణుకాదేవిని దర్శించినవాడు ఈ సంసారము నిస్సారమని పీడి సంపూర్ణానందానుభవమును పొందును. ఇక్కడ కవి తపము చేసి రేణుకాగీతాదులు రచించెను)

(ఆదిపురము (తిరువోత్తియూర్) త్రిపురసుందరి)

దృష్ట్వా వధూమాదిపురీశ్వరస్యయో లోచనారోచక మాధునోతి।
తస్యాన్తరఙ్గం ధుతసర్వ సఙ్గం భూయో భవోరోచక
మావృణోతి। 9

ఆదిపురమందలి త్రిపురసుందరీదేవిని చూచినవాడు ఇతర దృశ్య విరక్తుడగును లౌకిక విషయములందు అనాసక్తుడగును. తిరిగి దేహి దర్శన కాంక్షతో పునర్జన్మను తిరస్కరింపడు.

(కాంచీపురము : కామాక్షీదేవి)

కాంచీరమణ్యాః కురుతాం గృహస్థే క్వాజైర్ముదం కామపి
కిఙ్కిణీనామ్।
కాక్ష్మీభువః పుణ్యపురీ యతీన్ద్ర త్వామమ్బికానామరవైర్ధి
నోతు॥ 10

గృహస్థులకు కాంచికింకిణీనాదము ముదము నిచ్చుగాక! కానీ, ఓ యతీ! భూమికికాంచి (మొలనూలు) యైన ఈ క్షేత్రము కామాక్షి అను పేరున ప్రసిద్ధమై, ఆమె నామసంకీర్తనలచే నిన్ను ఆనందింపచేయును. (ఇది పార్థివలింగమని అందురు.)

(ఆంధ్రదేశము-శ్రీకాళహస్తి : జ్ఞానాంబిక)

శ్రీ కాళహస్తి స్థలదర్శనేన కైలాసపీఠాం పునరుక్తి మాహుః।
జ్ఞానం ప్రదాతుం చరదాత్మితేభ్యో జ్ఞానాంబికా యత్ర
నిబద్ధ దీక్షా। 11

శ్రీకాళహస్తి క్షేత్రమును చూచిన కైలాసమును చూడనక్కరలేదు అందురు. ఇక్కడ, పాదాశ్రితులకు జ్ఞానమును నిచ్చుటకు జ్ఞానాంబికాదేవి దీక్ష వహించి యున్నది.

(దత్తమండలమందలి శ్రీశైలక్షేత్రము-భ్రమరాంబిక దేవత)

శ్రీశైల శృంగస్య విలోకనేన సజ్జేనహీనో భవితా మనుష్యః।
ధామాస్తియత్ర భ్రమరాలకాయాః శాస్త్రభ్రమం తద్భ్రమ
రాంబికాయాః। 12

శ్రీశైలము చూచిన మానవుడు నిస్సంగుడగును భ్రమలు తొలగును. అట్టి భ్రమరాంబికా నివాసము గాంచుము.

(పశ్చిమ తీరము గోకర్ణక్షేత్రము : భద్రకర్ణి)

తీరే విపశ్చిద్వరపశ్చిమాబ్ధేర్గో కర్ణగాం లోకయ భద్రకర్ణిమ్।
బుద్ధిం శివాం సర్వమనోరథానాం సిద్ధించ యద్యస్తి
మనోఽధిగన్తుమ్। 13

పశ్చిమాబ్ధి తీరమున గోకర్ణమందగు భద్రకర్ణిని గాంచుము. శుభములైన బుద్ధులు, కామముల సిద్ధియు నీకు కలుగును

(మహారాష్ట్రము - కరవీర క్షేత్రము : పుణ్యాదేవి)

ధామ్ని ప్రసిద్ధే కరవీరనామ్ని పుణ్యాభిధానాం
కృతసన్నిధానామ్।
దేవీం పరాం పశ్యతియో విరక్తో ముక్తేః స
పాణిగ్రహణాయశక్తః। 14

కరవీర ప్రదేశంలో ప్రసిద్ధమైన పుణ్యాదేవిని గాంచినవాడు విరక్తుడై ముక్తికాంతాపాణిగ్రహణము చేయును.

జ్ఞానేదృడా తే యదికాఒపి కాఙ్క్షానాఒనేహ సంమిత్ర!
ముదాఽ్పేమమ్.
సేవస్వ దేవీం తులజాపురస్థాం నైవ స్వరూపాదితరా
కిలేయమ్॥ 15

అనవసర విషయాంతో కాలం వ్యర్థం చేయవద్దు. తులజా పురమందున్న దేవిని సేవింపుము. ఇది దేవీస్వరూపమే కాన నీకు సంపూర్ణజ్ఞానము కలుగును.

(ఉత్కళదేశము - భువనేశ్వరము : భువనేశ్వరీ దేవి)

గోపాలినీవేషభృతం భజస్వ లీలాసఖీం తాం భువనేశ్వరస్య!
ఇష్టం హృదిస్థం తవహస్తగం స్యాత్ కష్టంచ సంసారభవం
నభూయః 16

భువనేశ్వరమున గోపాలినీ వేషమున దేవి యున్నది. ఆమెను గాంచిన, సఖుడా! నీకు పునర్జన్మ భయము లేదు. నీ అభీష్టము లీ జన్మలో సిద్ధించును.

విరజాదేవి

ఆరాధ్యతే వైతరణీ తటస్థా యేనేయమమ్బా విరజోఒభిధానా!
ఆరాధితం తేన సమస్తమన్య త్యారోదరాయా
మయమార్యగీతః। 17

వైతరణీ నదీ తీరమున విరజాదేవి కలదు. ఆమె సర్వదేవతా స్వరూపిణి ఆమె నారాధించిన సర్వమారాధితమగును. ఈ విరజాదేవి ఈ లోక సారమని అందురు

(వంగదేశము - కాళి)

సఙ్గీయమానం స్థలమార్య బృన్దైర్బృన్దారకాణాం సరిత స్తటేఒస్తి
యః కాలికాం పశ్యతి కాలకేశీం తత్రాస్య కాలాదపి నైవ
భీతిః॥ 18

ఆర్యులచే గానము చేయబడుచున్న గంగాతీరమందున్న కాలకేశియగు కాళిని ఎవరు గాంచుదురో వారికి కాలునివల్ల భయము లేదు. ఆమెను గాంచి అభయమును పొందుము.

(కామరూపదేశము - కామరూపాదేవి)

నీలాచలం సిద్ధసమూహ సేవ్యం లీలానికేతం ప్రపదన్తి
యత్యాః।
భద్రా పరా కాచన గుహ్యముద్రా కామేశ్వరీ సా భువనస్య
మూలమ్ 19

గుహ్యముద్ర అన్న దేవియే సర్వజగత్కారణము అని తెలుపు ముద్ర అని తాంత్రికుల సంకేతము. నీలాచలమను పర్వతమున సిద్ధ సేవ్యయైన శివ కామేశ్వరీదేవి యోని ముద్రతో ఇక్కడ విరాజిల్లుచున్నది. ఆమెను సేవింపుము

(మగధయందలి మంగళగౌరీదేవి)

మాంగల్య గౌరీపద ధర్మనస్య కర్తుం భూత్వా సుకృతస్యభర్తా
ఆచారపూతై రధిగమ్యమగ్ర్యం స్థానం ప్రపద్యేత యతో న
పాతః। 20

ఇక్కడ మంగళగౌరీదేవి దర్శనము చేసిన వ్యక్తి ఆచారపూతమగు ఉన్నతమైన తావునంది, తిరిగి పతనము లేకుండ నివసించును.

(కాశీ అన్నపూర్ణాదేవి)

వారాణసీ భ్రుత్రగిరే రనూనం క్షేత్రం పవిత్రం భువనత్రయేఒపి।
అర్థే ప్రజానాం విధృతాన్నపాత్రా గౌరీ స్వయం యత్ర
విశాలనేత్రా। 21

కైలాసము వంటి క్షేత్రము సాటిలేనిది. పవిత్రమైనది. ఇక్కడ గౌరి అన్నపాత్రను ధరించి స్వయముగ ప్రజలకు అన్నము నిచ్చును.

(వింధ్యవాసిని నందాభగవతి)

బృందారకారాధితపాదపద్మాం నన్దామిమామిన్దుసమానవక్త్రామ్।
ఆలోక్య విన్ధ్యాచలవాసినీంనా నాలోచయే త్సంసృతితో
భయాని 22

చంద్రబింబానన, బృందారకారాధితయై నందా భగవతిని వింధ్యాచల వాసమున నున్నదానిని గాంచుము. ఆమెను గాంచిన వానికి భ్రంశము లేదు.

(మాలవదేశము - అవంతీపురాధినాయికా)

ఆనందదేహామిహముక్తి సంజ్ఞాం నారీం పరీరబ్ధు మనామనుష్యః।
దూతీం వృణోతు ప్రమథేశ్వరస్య కాన్తామవన్తీపుర నాయికాం తామ్॥ 23

ఆనంద స్వరూపయగు ముక్తికాంతా పరిష్వంగము కావలెనని కోరిన వ్యక్తి! ఆంతేశ్వరుని, శివుని కాంతయగు శివదూతిని సేవింపుము.

యత్రాచలచ్ఛిద్రకృతా సహాసం భ్రాత్రాముహుః శేలితవా న్వనేమ।
తం సిద్ధదేవర్షినుతం స్మరామి కైలాసమావాసగిరిం జనన్యాః॥ 24

నగ భేదనము చేసిన కుమారస్వామితో నేను (గణపతిని) ఏ నగ ప్రదేశములందాడితినో, దేనిని ఋషులు, సిద్ధులు కీర్తించుదురో, జనని జనకుల నివాసమగు ఆ కైలాసమునకు నమస్కారము. స్మరింతును.

పూర్ణాంబరే శీతకరేఽధికారం బిభ్రత్యగేన్ద్రే దవలే సలీలా।
క్షేత్రేమకాళ్యాదిమ గుప్తభక్తిర్గౌరీన్ద్రవజ్రాసుచ సన్నిదత్తామ్॥25

ఆకాశమున పూర్ణచంద్రుడు ప్రకాశించగా, హిమవంతమున లీలగా విహరించుచు కాళ్యాదిక్షేత్రములందు గుప్తభక్తిగల గౌరీదేవిని ఈ ఇంద్రవజ్రా వృత్తములు సేవించును గాక!

ఇతి పంచవింశస్తబకః

ఇది ఇరువదియైదవ స్తబకము.

సప్తమం శతకమ్ : ద్వితీయః స్తుబకః
ఏడవ శతకము : రెండవ స్తుబకము

ఆగమవిన్మతికైరవిణీనాం బోధమజస్రమసౌ విదధానః।
పాతు మహేశవధూవదనాంశో హాసశశీ సకలాని కులాని 1

ఆగమశాస్త్రము తెలిసినవారికి బోధను సదా చేయుచున్న మహేశ వధూ వదన నిర్గతమగు హాసశశి సకల కుములను రక్షించుగాక!

ఆయతలోచన చుమ్బితకర్ణా దానయశోజిత తోయదకర్ణా।
శోణనగేశ మనఃప్రియవర్ణా నాశయతాబ్జగదార్తి మపర్ణా 2

కర్ణవ్యాపియైన దీర్ఘనేత్రములు దానశక్తిచే కర్ణమేఘాదులను మించినది, అరుణాచలేశ్వరునికి మనోరంజకమును ఆయిన ఆ జగన్మాత జగదార్తిని తొలగించు గాక!

వేదతురఙ్గ విలోచన భాగ్యం వేదశిరోనిచయైరపి మృగ్యమ్।
శోకవిదారి సుధాకిరణాస్యం శోణగిరౌ సమలోకి రహస్యమ్ 3

వేదతురంగుడైన శివుని నేత్రాలకు పండుగ అయినది, ఉపనిషత్తులచే అన్వయింప తగినది, లోక శోకహరణంలో చంద్రకాంతి వంటి ఆ దేవీ ముఖమును అరుణాచలమందు గాంచితిని.

ముఞ్చ సమస్త మనోరథలాభే సంశయమద్యకరామల కాభే।
దృక్పథమాప నగేన్ద్రతనూజా సోఽహమితఃపరమన్తరరాజా। 4

ఓ మనమా! నీవు సందేహమును వీడు. కరామలకము వలెనీ కోరికలు తీరుననుట స్పష్టము. సమస్త లోకహితయైన దేవీ దర్శనమైనది. ఇంక నేను వ్యాదయ పరమేశ్వరాయత్తుడను. వేద నిత్యానంద రంజితుడను.

శిల్పవిదః ప్రతిమాం ప్రవిశన్తి స్వల్పవిదాం తరణాయచకాస్తి।
శోణధరాభృతి సమ్ప్రతి లబ్ధా హన్త! చిరాదియమేవ మమామ్బా। 5

శిల్పాదార్యులు చేసిన దేవీ విగ్రహాదులందు ప్రవేశించి అల్పబుద్ధులు తరించుటకు మార్గమును సూచించుచున్నావు. ఆ జగన్మాతను అరుణాచల క్షేత్రమున దర్శించితిని. నా జన్మ సఫలము.

భారతభూవలయేఽత్ర విశాలే సన్త్వనఘాని బహూనిగృహాణి।
ఆస్యవిగీత సుధాకరబిమ్బా శోణగిరౌ రమతేఽత్ర
మదమ్బా॥ 6

భారతావనిలో దేవీనివాసభూములనేకంగా ఉండవచ్చును. కాని, మాయమ్మ ఈ అరుణాచలక్షేత్రమున ఉల్లాస ప్రసన్నాది ధర్మాలతో ఉంది.

వారిత సంశ్రితపాతకజాలా వారిధిపీచి నిరఙ్కుశలీలా।
వారిజపత్ర విదమ్బననేత్రా వారణరాజ ముఖేనసపుత్రా॥ 7

ఈ దేవి ఆశ్రయించినవారి పాపాలను పారద్రోలును. ఆమె వ్యాపారములు సముద్ర కెరటముల వలె నిత్యనూతనములు. అప్రతిహతములు. గజాననుడే ఆమె పుత్రుడు. ఆ పద్మనేత్రి మాకు శుభము పలుకుగాక!

ఆయత వక్రఘనాసితకేశీ తోయజబాణరిపోర్హృదయేశీ।
కాశసుమాచ్ఛయశాఃపరమైషా పాశభిదస్తువేన్దు విభూషా॥ 8

ఆరాశవక్రదీర్ఘకుంతలయు, కాశనికాశ యశోవిలాసయు, మదనారి పట్ట మహిషియు అయిన ఆ దేవి ధరించిన చంద్రరేఖ మీయొక్క అజ్ఞాన బంధాన్ని తొలగించుగాక!

పఙ్కజసమ్భవ పూజితపాదా పఙ్కవినాశన పావన నామా।
కిఙ్కరకల్పలతా పరమేయం శఙ్కరనేత్రసుధా శరణం నః॥ 9

శంకరనేత్రసుధయు, వంకజాసనాది స్తుతపాదయు, పాపహరనామయు, కింకరకల్పలతయు అయిన దేవి మాకు శరణమగు గాక!

చఞ్చలదృగ్వినతామరవల్లీ పఞ్చషశ్కరాసనయిల్లీ।
కాఞ్చనగర్భముఖప్రణుతేయం పృఞ్చముఖప్రమదా
శరణం నః॥ 10

వినతం పావములు హరించు చంచల నేత్రములు కలదియు మన్మథుని ధనువులైన భ్రువులు కలదియు బ్రహ్మాది సుతయు అయిన మదనహర్త ప్రాణ సఖి మాకు శరణమగు గాక!

అంబ! విధూయ భటాన్మదనాదీన్నూపురనాదభీషిక యైషః।
హన్త! జహారబలేనమనోమే శోణనగాజ్ఞినివేశిని! తేజ్ఞి : 11

నీ పాద మంజీరధ్వని విని మదనాదులు నా వద్దకు వచ్చుటకు భయపడి తొంగిరి. నా మనమును ఆ నీ పాదమే ఈ శోణనగమున హరించినది.

కర్ణపుటే కురుముగ్ధ! మమోక్తిం ముఞ్చాదనాదిమ మానస
సక్తిమ్।
శోణగిరీంద్రవధూపద భక్తిం శీలయ శీలయ యాస్యసి
ముక్తిమ్। 12

ఓ మనసా! నా మాట విను. ధన ధాన్యములందు మనసు వీడుము, ఈ అపీతకుచాంబయందు లగ్నమై, ఆమెను సదా మననము చేయుము. ముక్తి నందెదవు.

జీర్ణతరే జరయాఖిలదేహే బుద్ధిబలం చ విలుమ్పతి మోహే।
హన్త! సవిత్రి! తపన్మతిరన్తే సేవితు మిచ్ఛతి నా చరణంతే

శరీరము జీర్ణమగును. మోహము బుద్ధిబలమును కృశింపచేయును. అట్టి తరుణంలో తపనపది మానవుడు నిన్ను సేవించుటకు ప్రయత్నించును.

తన్త్రవిదో నవయోనితు చక్రం శోణధరాధరరూపమునన్తి।
ఆర్ధమముష్యవపుర్మదనారేరర్ధమగేన్ద్రసుతే! తవ గాత్రమ్। 14

తంత్రవేత్తలు అరుణగిరిని నవయోని చక్రము (శ్రీచక్రము)గా తెలుపు దురు. అందు నాలుగు శివ చక్రములు, ఐదు శక్తి చక్రములు ఉన్నందున ఇందు నీ అర్ధదేహమున్నది.

అస్తు నగేశ్వరనన్దిని! లిఙ్గం తైజసమేతదిహాసి తవాంశః।
పీతగుణస్యవినా తవయోగం దేవి! శివస్యకుతః ఖలు తేజః।15

ఈ నగమందేకాదు - ఇక్కడ నున్న తైజసలింగమునందును నీ అర్ధభాగ మున్నది. నిర్గుణుడగు ఈశ్వరునకు నీ యోగములేకున్న తైజసత్వము సాధ్యము కాదు కదా!

స్థాపితమూర్తి రియం తవ నమ్యా పూజయితుం జగదీశ్వరి! రమ్యా
శోణనగార్ధమిదం తవ రూపం కీర్తయితుం నగజే! ధుతపాపమ్।

శిల్పి చేసిన ఈ ఆపీతకుచాంబమూర్తి పూజకు అర్హమై రమణీయంగా ఉంది. అలాగే నగార్ధభాగము నుతిపాత్రమై స్తవానుకూలంగా ఉంది. మనసునకు రెండూ ఆనందాన్నిస్తున్నాయి.

శోణనగార్ధతనోఽనిశమజ్రే ధారయసేఽయి గుహం రమణాఖ్యమ్।
ఆగతమప్యయి హా! ముహురమ్బా చ్చాటయసే గణపం ననుకస్మాత్। 17

శోణనగార్ధ తనువు కలిగిన అంబా! నీ తటమందున్న రమణ మహర్షిని సదా నివసింపచేస్తున్నావు. వచ్చినప్పటికీ నన్ను మాటిమాటికి దూరం చేస్తున్నావు. ఎందుకు?

అజ్రజుషే రమణాయ నుదాతుం మానవవేషధరాయ గుహాయ।
శోణనగార్ధతనో బహుదుగ్ధం మాతరపీతకుచేహ విభాతి 18

అరుణగిరీశ్వరార్ధాంగీ! మానవ రూపము ధరించిన భగవాన్ రమణ మహర్షికి నీవు స్తన్యాన్ని పూర్తిగ ఇస్తున్నావు. నీ అంకమందుండి అత డాస్వాదిస్తున్నాడు. అందుకే నీ వెక్కడ వెలసితివా? ఆపీతకుచ అని పేరు. (ఆపీతౌ కుచౌ యస్యాఃసా అని విగ్రహము. ఈమెను సేవించిన పునర్జన్మ ఉండదని భావము.)

పూర్ణసమాధివశా త్స్వ పిషిత్వం పీతమపీతకుచేఽమ్బ! నవేత్సి!
అజ్రజుషారమణేన సుతేన ప్రేష్య యథేష్ట ముపోరుహ దుగ్ధమ్।

ఓ మాతా! నీవు పూర్ణసమాధిలో నున్నావు. నీ అంకము చేరి రమణఋషి స్వేచ్ఛగ స్తన్యమును త్రావుచున్నాడు. సమాధి వశమున నీవు తెలియకున్నావు.

జ్ఞానరసాహ్వయ మమ్బ! నిపీయ స్తన్యమసౌ రమజో మునిరాడ్రై
జ్ఞానమయోఽభవదీశ్వరి! నర్వఃపుష్యతి యేన తనుంపా
తదాత్మా 20

ఓ జనసీ! జ్ఞాన స్వరూపమైన నీ క్షీరమును గ్రావి రమణుడు జ్ఞానమయు డయేడు. స్తన్యము జ్ఞానమయము కాన దానిచే పుష్టినందిన ఆతడు జ్ఞానమయు డయ్యెను.

ప్రీతిపదాయ పయోధర కుమ్భాత్ పార్వతి! ధీమయదుగ్ధ
మపీతాత్!
అస్తుగుహాయ శివే బహుదత్తం కిఞ్చిదివేశ్వరి! దారయ
మహ్యమ్ 21

దాతా ప్రీతిపాత్రుడు, కుమారుడు నైన వాని కొఱకు అనేకముగ జ్ఞాన రూపక్షీరములు నిచ్చితివి. కొంచెము నా కొఱకు అనుగ్రహంతో నిమ్ము.

ప్రౌఢమిమం యదివేత్సి తనూజం శైలసుతే! మదవారి
దదానమ్!
మాస్తుపయో వితరానఘమన్నం యేన దదాని మహేశ్వరి!
శక్తిమ్! 22

జ్యేష్ఠుడవు, ప్రౌఢుడవు కాన క్షీరము కాదు అని నీవు భావించిన మదవారి ధరించు ఈ గణపతికి పావరపీతమైన అన్నము నిమ్ము. దానిచే నేను శక్తి ధారణ సమర్థుడనగుదును.

స్వార్జితమేవ మయా యది భోజ్యం నమ్మద ఏవ మమాఖిల
మాతః!
ఆశిషమగ్ర్యతమామయి దత్వా ప్రేషయ యాని జయాని
ధరిత్రీమ్!! 23

"నీవు పెద్దవాడవయేవు, స్వార్జితమే అనుభవించు" అని నీ భావమైన నాకును సమ్మతమే. ఓ మాతా! శ్రేష్ఠమగు నాశిషము (ఆశీస్సు) లనిమ్ము. నేను ఈ భూమిని జయించి అద్దే సంచరింతును. నీ ఆశిషములు నాకు సదా విజ యాన్ని కలిగిందాని.

విద్యుతి విద్యుతి వీక్ష్య విలాసా వీక్షిత కర్మణి లక్ష్యరహస్యా।
పార్వణచన్ద్రముఖీ లలితాఙ్గీ తైజసలిఙ్గసఖీ శరణం నః 24

నిండు పున్నమ చంద్రుని వంటి మోము, లలితాంగములు కల తైజస లింగ సఖీ! మాతా! నీ రూపు ప్రతి విద్యుత్తు నందు కాననగును. చూచుట యందు నేర్పు ఆవసరము. ఆమెయే చూపు కాన చూపునే చూడవలెను. ఆమెయే నాకు శరణమగు గాక!

మాతరపీత కుచేఽరుణ శైలాధీశ్వరి భామిని! భామహనీయే
సాధు విధాయ సమర్పయతే తే దోధకమాల్య మిదం
గణనాథః। 25

గణపతి దోధకమాల్యమాలను రచించి నీ కర్పించుచున్నాడు. కాన, ఓ అరుణాచల వాసినీ! అంబా! తేజోమయీ! అపీతకుచా! తైజసలింగ సఖీ! నా సవర్యను అంగీకరింపుము.

అపీతకుచాంబాతైభవ వర్ణన
ఇతి షడ్వింశ స్తబక
ఇది ఇరువదారవ స్తబకము

సప్తమం శతకమ్ : తృతీయః స్తబకః
ఏడవ శతకము : మూడవ స్తబకము

విధున్వ న్ధ్వాన్తాని ప్రతిదిశ మధర్మం పరిహరం
శ్రియం వ్యాతన్వాన సపది శమయ న్దుఃఖపటలమ్।
సహస్రారామ్భోజే ద్రవమసదృశం మే ప్రజనయన్
ప్రచణ్డాయాశ్చణ్డ్యాప్సిత హసితలేశో విజయతే। 1

అజ్ఞానాన్ని తొలగించేదీ, అధర్మాన్ని, అనర్థాన్ని రూపుమాపేదీ, సంపదలను కలిగించేదీ, దుఃఖములను శాంతింపచేసేదీ అయిన ప్రచండచండీ హసిత లేశము నాకు సహస్రారాంభోజమున సదా అమృతమును స్రవింపచేస్తూ ప్రకాశిస్తూంది.

అరీణాం శీర్షేషు జ్వలితదవకీలీన్ద్ర సదృశం
వినమ్రాణాం శీర్షేష్వమృతకర బిమ్బేన తులితమ్।
విరోధి ధ్వాన్తానాం తరుణతరణి ప్రాభవహరం
ప్రచణ్డాయాశ్చణ్డ్యాశ్చరణ మసతాం హన్తు విభవమ్। 2

శత్రువుల శిరములందు జ్వలించు అగ్నికీలం వంటిది, నమ్మిన శిరములం దమృతకర సేచనము వంటిది, అజ్ఞానావరోధములను చీకటిని తొలగించు టలో సూర్యుని అతిశయించు ప్రచండ చండీ చరణము దుష్టుల సంపదలను హరించుగాక!

భజే భాసాం శాలాం నిఖిల ధిషణానాం జనిభువం
బలానామాధాత్రిం నిఖిల భువనేన్ద్రిస్య దయితామ్।
భజన్తే యాం గీతైర్మదు సమయమాద్య ల్పికవధూ
కలాలాపాహ్వ ద్వైర్వ్యయవదనపఙ్కేరుహ దృశః। 3

విద్యాబుద్ధి ప్రభావాదులకు ఆశ్రయము, జ్యోతికి తావలము, ప్రజ్ఞకు ఆస్పదము అయిన ఏ సకల లోకరాజ్ఞిని వసంత కోకిలవలె మధురాలాపములంచే కిన్నరాంగనలు గానం చేస్తున్నారో ఆ ప్రచండ చండికి నమస్కారము.

జ్వలన్తీ తేజోభిర్మహిషమదనే యా తవతను
ర్లసన్తీ లావణ్యైర్గిరిశరమణే యా తవతనుః।
వినాక్రోధప్రీతీ నకిమపి తయోర్భేదక మభూత్
తయోరాద్యా దుర్గా భవతి లలితాన్యా మునినుతే। 4

మహిషమర్దనమందైన నీ రూపము ప్రతాపతేజోమయమై వినిల్చినది. భర్తని సంతోషింపచేయు నీ రూపము లావణ్యసిందువైనది. మొదటిది దుర్గ, రెండవది లలిత అని మునులు గానం చేస్తున్నారు. క్రోధము - ప్రీతి అను భావ భేదమే తక్క స్వరూపభేదము వీనికి లేదు.

సహస్రం భానూనాం భవతి దివసానామధిపతేః
సహస్రం శీర్షాణాం భవతి భుజగానామధిపతేః।
సహస్రం నేత్రాణాం భవతి విబుధానామధిపతేః
సహస్రం బాహూనాం భవతి సమయే హైమవతి! తే॥ 5

సూర్యునకు వేయి కిరణాలు శేషునకు వేయిపడగలు. ఇంద్రునకు వేయి నేత్రాలు. ఆవసరమగునపుడు నీకు వేయిచేతులు భాసిస్తాయి.

ప్రసన్నో వక్త్రేన్దు ర్నచ నయనయోః కోఽప్యరుణిమా
నకమ్పో బిమ్బోష్ఠే స్మితమపి లసత్కాశ విశదమ్।
సరోజాభః పాణిః కిణవిరహితః కోమల తమః
జ్వలచ్ఛూలం త్వాసీ జ్జనని! తవ శుమ్భాయ భయదమ్। 6

తల్లీ! నీ ముఖము ప్రసన్నము నేత్రములందు ఎఱుపైనను లేదు. పెదవికి కోపచిహ్నమగు కంపము లేదు. చిరునగవు చెదరలేదు. చేయి కమలమువలె కిణములు లేక మృదువుగ నున్నది. కాని, ఆ చేతియందలి శూలము మాత్రము శుంభునకు భయమును కలిగించినది.

వదే శుమ్భస్యాసీత్తవ జనని! యాకాచన తనుః।
దధానాగ్ర్యాః శక్తేః శశికిరణసారోపమరుచిః।
ఇమాం ధ్యాయం ధ్యాయం సర్మహరసఖి! వ్యాకులమిదం
మనోమే విశ్రాంతిం భజతి భజతాం కల్పలతికే!। 7

ఓ జనని! నీవు రక్కసుని ప్రేలాపన విని బ్రాహ్మి మొదలగు శక్తుల రూపమున్నింటిని నీ యందు అంతర్భావము చేసితివి. దివ్యకాంతికల ఆప్పటి నీ తనువు అమృతకిరణసారమయి భాసించినది. సేవక కల్పలతాదేవీ! ఆ రూపము ధ్యానించి ధ్యానించి వ్యాకులమైన నా ఈ మనసు విశ్రాంతి బొందినది.

యది త్వం సంసారే పటురసి నవిత్రి! త్రిజగత
స్తదేత త్త్వాం యాచే నరసిరుహగర్భాది వినుతే!
ఇమే మే పాప్మానో భగవతి! నదన్తో బహువిధా
స్తదేమ ప్రఖ్యాతం ప్రతిభయతమం ధర్మయ బలమ్। 8

ఓ జగన్మాతా! నీవు సంహారమందు అతిశక్తి కలదానవు అని ప్రతీతి. అంచేత, నిన్ను ఒక్క విషయం ప్రార్థిస్తున్నాను. నా పాపములు అతి భయంకరంగా గర్జిస్తున్నాయి! నీ శత్రు సంహార పాటవాన్ని వీనిపై నీవు చూపించు.

బిభేదోరః క్రోధాత్క-నకకశిపో రద్భితనయా
కుదాగ్రా వోల్లిద్ధై రతిశిత శిఖై ర్యః కిలనఖైః।
త్వయా దత్తా శ క్తిన్నరహరి శరీరాయ జగతాం
వినేత్రే పుంసేఒన్మై జనని! రణరజ్జస్థలరమే 9

లక్ష్మీస్తనములనే రాతిమీద పదును చేసిన నఖములతో నరసింహుడు హిరణ్యకశపుని వక్షఃస్థలమును చీల్చినాడు ఆ శక్తి అతనికి నీ వలన సంక్రమించినది. నీవు రణరంగమున క్రీడించుదానవు.

అజేయస్త్రైలోక్యప్రకటిత పతాకః ఫలభుజాం
బిడౌజాయత్కా-రాగృహపరిచయీ పక్ష్మ- వదనః।
సహస్రారం సాక్షాద్ధృత నరశరీరం తమజయత్
తవైవావేశేన ప్రియ పరశురంబ! ద్విజశిశుః। 10

రాక్షసరాజగు రావణుడు ముల్లోకములను జయించి తన ప్రతాపము నంతట నిలిపెను. ఆ రాక్షసరాజు ఎవని కారాగారమందు నివసించెనో అట్టి సహస్రబాహుని - కార్తవీర్యుని నీ ఆవేశము చేతనే పరశురాముడు సంహరించెను.

త్వదీయా సా శ క్తి స్సకలజగదన్తేఒ ప్యనల సా
పురాకార్యస్యాన్తే తనయమయి హిత్వా నృపరిపుమ్।
అవిఘ్న త్కా-కుత్స్థం దశముఖ కులోన్మాథ విధయే
సహస్రాంశుం హిత్వా శశినమివ ఘ్రసే గలతిభా। 11

సకల జగన్నాశమంతను అనిద్రితమైన నీ శక్తి నీ పుత్రుడగు పరశురామునిమీద ఆవేశించి, శత్రు సంహారము చేయించి, తరువాత వానిని విడిచి శ్రీరాముని చెందినది. శ్రీరామునిచే రాక్షసకులమును నశింపచేసి యజ్ఞరక్షణము శిష్టరక్షణము చేసినది. కార్యాస్తమున పరశురాముని వీడి సాయంకాలమున సూర్య తేజము సూర్యుని వీడి చంద్రుని పొందిన విధంగా రామచంద్రుని పొందినది.

హతేలోకత్రాతే భగవతి! భవత్యేవ సపురా
మరిః కీర్తిం లబ్ధుం చతురమతి రాయాతి సమయే।
త్వయాలోకత్రాణే జనని! రచితే రాక్షసవధా
ద్యశోఒవాప్తం విష్ణుర్మిలతిచ కుతోఒప్యేష నిపుణః। 12

నీవు జగమున సంహారము జరుపగా త్రిపురాంతకుడు కీర్తి నందుటకు సమయము చూచి వచ్చును అతడు సంహార కర్త అని కీర్తిని పొందెను. అట్లే, విష్ణువుకూడ నీవు రాక్షస సంహారము జరుపగా నిపుణముగ వచ్చి ఆ కీర్తిని జగ స్థితి కారకుడని ప్రసిద్ధిని పొందును. వాస్తవముగ నీవే ఈ రెండింటికి కారకురాలవు.

స్వరూపం తే వజ్రం వియతి రజసాం సూక్ష్మమహసా
ముపాధిస్తే స్తోమోభవతి చపలా కాఽపి తనుభా।
అరుద్ధా తే వ్యాప్తిర్బలమఖిల దత్తం బలనిధేః
సహస్రాంశః స్వస్యప్రభవసి సమస్తస్య చ శివే 13

ఓ దేవీ! వజ్రము నీ రూపము. ఆకాశమున సూక్ష్మమగు తేజఃప్రసారము నీ రూపము.నీ ఉపాధి అగును. చెవలమగు మెరుపు నీ శరీరకాన్తి. నీ వ్యాప్తి ఆవ్రతిహతము నీ బలనేశము విశ్వమున బలవ్యవహారము నందును. సమస్త బలాధిదేవతవు నీవు.

యతః కాలవ్యాజా త్కచసి భువనం పైద్యుత మహః
ప్రభావా త్కాలీం త్వామయి విదురతః పండితవరాః।
ప్రభోః శస్త్రం భూత్వా దహసి యదరీ న్వజ్రవపుషా
ప్రచణ్డాం చణ్డీం తద్భగవతి! భణన్త్యష్టయబలే!॥ 14

నీవు కాలము అను పేరుతో లోకమును పరిమాణమును కలిగింతువు అట్టి నీ వైద్యుత మహఃప్రభావముచే కాలీ అని పండితులందురు. యుద్ధములందు ఇంద్రుని కాయుధముగ నుండి శత్రుసంహారము గావించుదువు. అందుచే నిన్ను ప్రచండ చండీ అందురు.

అయి త్వామేవేన్ద్రీం కథయతి మునిః కశ్చిదజరే!
త్వయా శస్త్రైక్యం తం భణతితు పరస్తత్త్వ విదృషిః।
యువాం మాతాపుత్రౌ భగవతి! విభాజ్యానభవతః
తతోధీనాం ద్వేధా విబుధ జన గోష్ఠీమ గతయః। 15

నీవే ఇంద్రుడవని ఒక తత్త్వవిదుడైన ఋషి తెలిపినాడు. ఇంకొకడు ఇంద్రుని ఆయుధమగు వజ్రము నీ రూపము అని పలికినాడు. మీరు ఇరువురు తల్లియు కుమారుడును అగుదురు. మీరు అవిభాజ్యులు. అంచేత పండితులు అట్లు భిన్నముగ తెలుపుచున్నారు.

వికుర్వాణా విశ్వం వివిధ గుణ భేదైః పరిణమ
ద్విధున్వానా భావాన్ భువన గతి రోదాయ భవతః।
వితన్వానాశర్వం చలవదచలం కాచిదవితుం
విచిన్వానా జన్తోః కృతలవమపీహా విజయతే 16

వివిధ గుణభేదములచే జగమును సదా పరిణమింప చేయుచు, జగద్వ్యాపారాన్ని ప్రతిఘటించు ప్రతీప రాక్షస శక్తులను నివారించుచు, అచలమగు అక్షరాదికమును కూడ చల జగము వలె పరిణామ చలముగ చేయుచు (అక్షరము అచలము. కాని, దానిని ఆశ్రయించిన జగమున చలనము జరుగుచుండగా అదియు చలన సంబంధముచే చలనము కలదివలె అగును) ప్రాణుల కర్మ ఫలానుభవములకు భంగము కలుగకుండ జరుపుచున్న విచిత్ర శక్తివి నీవు - సర్వోత్తముగ నున్నావు.

ప్రభా భానోర్యద్వ ద్భవసి సకలస్యాపి తపసీ
ప్రచణ్డాశ క్తిః సత్యఖిల భువనేశస్య తపతః।
సుధాంశోర్జ్యోత్స్నేవ ప్రమదయ సి చేతః ప్రవిశతో
భవన్తీ భూతా దేర్దహరకుహరం మోద లహరీ। 17

ఓ జగన్మాతా! సూర్యునకు తపన శక్తి వలె సకల భువనాధిపతికి నీవు ప్రచండ చండీ శక్తిగ ఉండి, జగమున మార్పు కలిగించుచున్నావు. సకల ప్రాణుల దేహమునందు హృదయ కుహరమందు ఆత్మరూపమున ప్రతిఫలించి వెన్నెలవలె ఆనంద రూపమున నున్నావు. నీవు సూర్యునివలె చండ తేజము లోను, చంద్రునివలె ఆనందకళలోను ప్రజలలో భాసించుచున్నావు. ఈభు నందు మోద కలగ నున్నావు.

ప్రచణ్డా గౌరీవా త్వమసి వసురుద్రార్క-వినుతే!
స భీమః శమ్భుర్వా విభురభయదః పాద సుహృదామ్।
తయోరేకం రూపం తవసహ విభోః భేలతి మహా
త్యముష్మిన్నాకాశే ధవల మహసి క్రీడతి పరమ్॥ 18

వసురుద్రార్క-వినుతే! ఓ దేవీ! భక్తులకు ఆదీనుడైన ప్రభువు భీమః - శంభుః' అని వ్యవహరింపబడును. అతడు భీముడైన నీవు ఆకాశమున తేజో

రూపమున పరిహాసము జరుపుచు చండి అని వ్యవహరింపబడుచున్నావు శంభు డైన చంద్రునందు సోమరూపముగ నున్నావు. సూర్యునివలె వెలుగు ఆకాశమున నున్న విద్యుత్తు చండిరూపము సౌమ్యమగు సోమరూపము గౌరి అని భావము.

విభక్తయా ద్వైధా త్వమపి గగనే శీతమహస
స్తథారమ్యే బింబే జ్వలిత లలితస్త్రీ తనువిదా।
తయోర్ప్రూహీశానే జనని! కతమామే జనన భూ:
పురాజన్మన్యాసీ ద్వికటమథవోగై ర్వసుషువే 19

నీ రూపములు రెండు. ఒకటి - ఆకాశమున తీవ్రమగు ప్రచండ చండి రూపము. రెండవది చంద్రమండలమున సుకుమార సుందరమగు లలిత లేక గౌరి రూపము. ఈ రెండింటిలో నా పూర్వజన్మమున (గణపతి దేవతా రూపమున) తల్లియైన నన్ను కన్న రమ్యమగు (వికటమగు) గౌరియే మాతయా? లేక చండియా?

దృశోర్భేదాద్భ్రష్టే ర్నభవతి భిదాఽపి కరయో
ర్నభేదాద్భిన్నం స్యాత్కృత మభివిమానైక్యవశత:।
భిదాతస్త్వోరేవం నభవతి భిదాయై తవ శివే!
వియద్దేశే చణ్డ్యాం సితమహసి గౌర్యాంచ భవతీ॥ 20

రెండు నేత్రములున్నను రెండు నేత్రములు ఒకే వస్తువును చూచును. చూపు అనునది ఒకటిగనే ఉండును. అట్లే, చేతులు రెండున్నను అవి చేయు పని ఒక్కటిగనే ఉండును. అట్లే గగన చంద్రమండల నివాసముకల చండిగౌరి రూపములు భిన్నములైనను వారి కైకత్వము, ఏకక్రియాకారిత్వము (జగదవనము) అందుచే ఏకత్వము సిద్ధించును.

తవచ్ఛిన్నం శీర్షం విదురఖిలదాత్ర్యాగమవిదో
మనుష్యాణాం మస్తై బహుల తపసా యద్విదలితే।
సుషుమ్నాయాం నాడ్యాం తనుకరణ సమ్పర్కరహితా
బహిశ్చక్ర్యాయుక్తా విగత చిరనిద్రా విలసతి। 21

ఆగమవిదులిట్లందురు: బహుళమైన తపోనిష్ఠచే మానవ శిరసు విదళిత మగును. శరీర నాడులలో ఇంద్రియాది సంబంధము లేని నాడి సుషుమ్నానాడి

ఆందురు. అందు ప్రవహించు శక్తి ఈ భిన్న శిరస్సు నుండి బ్రహ్మాండవ్యాపి యైన తేజోరూపశక్తితో కలసి యాతాయాతములు జరుపును ఆ శక్తిచే కపాల భేదమందిన వారిలో ప్రవహించిన శక్తికి చిన్నమస్త అని పేరు. అది ప్రమాదము లేక ఇంద్రియాసక్తి లేక ప్రబోధితమై ప్రకాశించును. అది కుండలిని శక్తియే అగును.

ఇవి కది అనుభవము 'వ్యపోహ్యశీర్షకపాలే' అను తైత్తిరీయ మీ విషయమునే వివరించును

ఉతాహో తన్వ్యాం భృగుకుల విధాత్ర్యాం పితృగిరా
తనూజేన చ్ఛిన్నేశిరసి భయలోలాక్షి నలిఁకే
న్యధాస్తేజోభీమం నిజమయి యదక్షుద్రమనఘం
తదాహుస్తామంబ! ప్రథితచరితే! కృత్త శిరసమ్। 22

పశ్చాంతరము తెలుపుచున్నాడు :

జమదగ్ని భార్య రేణుక. తండ్రియైన జమదగ్ని ఆజ్ఞచే పరశురాముడు తల్లియైన రేణుక శిరమును ఖండించెను. అట్లు కృత్తశీర్షయైన రేణుకను ప్రచండ చండితేజము జగత్కార్యకరణమునకు ఆవేశించెను తానావేశించిన రేణుక చిన్నమస్త కాన ఆ దేవతకు చిన్నమస్త అను పేరు కలిగెను.

హుతం దారాజ్వాలా జటిలచటులే శస్త్రదహనే
తపస్విన్యాః కాయం భగవతి! యదామ్య! త్వమవిశః।
తదా తస్యాః కణ్ణప్రగలదసృజః కృత్త శిరసః
కబన్ధేన ప్రాప్తో భువన వినుతః కోఒపి మహిమా। 23

తపస్విని, శుద్ధచరితయు నగు రేణుకాదేహమున నీవు ప్రవేశించితివి. అంతలో, కబంధమునుండి స్రవించు రక్తధారలకు, కశేబరమునకు ప్రత్యేకత, మహత్వము ఏర్పడినవి. కాన, నేటికి ఆ కబంధమునకు పూజలు జరుగుచున్నవి.

నిదే స్వత్తో హృత్వా భగవతి! సలజ్జే భువి సృజన్
రసక్షోణీర్వాణీ స్తదమల యశస్సౌరభ జుషః।
నృపోద్యానాత్ సూనోత్కర మపహర న్భక్తినటనం
వితన్వాన స్తస్మై ముహురపహరం త్వేవక ఇవ। 24

నీ మహత్వముచే నేర్పబడిన వాగ్విలాసముచే నిన్ను నుతించి నేను కృతి గావించితినని చెప్పుట లజ్జాకరము. అయినను, నేను సిగ్గుపడను. రాజుగారి ఉద్యాన వనమునుండి మంచి సువాసనగల పుష్పములను సేకరించి రాజున కర్పించు సేవకుని వలె నేను సిగ్గుపడక భక్తితో అర్పింతును.

దదానాస్సన్తోషం మనసి సుకవీనా మతితరామ్
దదానాః ప్రత్యగ్రం విబుధ సదసే భావ మలఘుమ్।
కులానా ముత్సాహం సపది విదధానా శివవధూ
పరాణాం శోభన్తాం జగతి శిబిరిబ్యోః గణపతేః। 25

సుకవులకు సంతోషమును, విద్వత్సభలో నూతనములు, అలఘు భావ ములు నర్పించుచు కుటుంబమునకు ఉత్సాహమును కలిగించు నా శివకాంతకు గణ పతి కృతములగు తత్ శిబిరజి వృత్తాలు ఆనందము నిచ్చుగాక!

ఇది ప్రచండ చండీ తత్త్వస్తవరూపము.

ఇతి సప్తవింశ స్తబక:

ఇది ఇరువది ఏడవ స్తబకము.

సప్తమం శతకమ్ : చతుర్థ: స్తబక:
ఏడవ శతకము : నాలుగవ స్తబకము

అన్తర్వలక్షపరిధి భ్రమమాదధానో
వక్త్రస్య పూర్ణతుహినద్యుతి మణ్డలస్య।
హాస: కరోతు భవతాం పరమం ప్రమోదం
శుద్ధాన్త పఙ్క్తజదృశ: ప్రమథేశ్వరస్య॥ 1

దేవీముఖచంద్రునందగు హాసము మండలాంతరమున పరివేషము వలె భాసించుచున్నది. అట్టి శివకామినీహాసము మీకు ఉత్తమానందము నిచ్చుగాక!

సమ్మోహనాని తుహినాంశుకలాధరస్య।
సఞ్జీవనాని సరసీరుహసాయకస్య।
సన్దీపనాని వితనోతు జనేశ్వరస్య:
సంహర్షణాని మమ సన్తు శివాస్మితాని 2

ఆ శివాస్మితములు చంద్రశేఖరునకు సమ్మోహనములు, మన్మథునకు సంజీవని కళారూపములు, భక్తులకు శక్తిని దీపింప చేయునవి నాకు సంతోషాతిశయాన్ని కలిగించునవి కావలసినది.

పాపాని మే హరతు కాచన కృత్తశీర్షా
మాతాపదాంబుజ భుజిష్యవితీర్ణహర్షా।
యా భక్తలోక వరదానవిధౌ వినిద్రా
వాసం కమణ్డలు ధునీపులినే కరోతు। 3

రేణుకాదేవి కమండలు నదీతీరమున నున్నది. (వడ్డీడు) కుండలీపురం అని ఈ నగరం పేరు రేణుకా క్షేత్రము. ఈక్కడే కవి తపముచేసి రేణుకా గీతము రచించేడు. రేణుక పాదాం క్షాళయించిన నా పాపములను ఆ దేవి తొలగించవలసినది. ఆమె భక్తలోకవరదాన జాగరూకురాలు.

షష్ఠావతారజననావని రేకవీరా
భీమా ధునోతు దురితాని గణాధిపస్య।
యా భక్తరక్షణవిధావతిజాగరూకా
పుణ్యే కమణ్డలుధునీపులినే చకాస్తి। 4

పవిత్రమగు కమండలు నదీ తీరమున వెలసిన రేణుకాదేవి భక్తులను రక్షించుటలో మెలకువగల జగన్మాత. భీమా, ఏకవీర అను రూపములు ధరించినది. ఆ దేవి నా కష్టములను తొలగించి సుఖములను చేకూర్చుగాక!

భేదాయ చేద్గత రజా మునిరాదిదేశ
చిచ్ఛేదచే ద్భహు గుణస్తనయ స్సవిత్రీమ్।
దాహ్యం శరీర మఖిల ప్రకురీశ శక్తి
ర్యద్యావివేశ చకథా పరమాద్భుతేయమ్ 5

శాన్తుడైన ఋషి భార్య శిరస్సు చేదింపుమని కుమారుని ఆదేశించుట, ఆతడు తండ్రిమాట దాటకుండ మాతృమూర్తికి శిరచ్ఛేదము చేయుట, ఆట్లు శిరస్సు తొలగిన దేహమున శక్తి ఆవేశించుట అను మూడును మహాద్భుతములు.

పుత్రః ప్రియస్తవ శిరః సహసాచకర్త
కృత్తాచహర్షభరితా భవతీ ననర్త
నోతస్య పాప మపి నో తవకాఽపిహాని
ర్నాశోస్యహో భుజబువా మభవ ద్విపాకః॥ 6

ప్రియమైన పుత్రుడు నీ శిరమును చేదించెను. వానికే పాప కళంకమును లేదు. శిరము ఖండింపబడినను నీవు నాట్యము చేసితివి నీకును హాని లేదు. కాని, ఆ సన్నివేశము దుష్ట క్షత్రియుల నాశనమునకు ఉపయోగపడినది.

అమ్బైవసా సురభిరర్జున భూపతి ర్యాం
వీర్యాజ్జహార సచ భార్గవ ఆజహార।
తస్యాహతేః పర గృహస్థితరేవహేతుః
గన్ధర్వదర్శన కథా రిపు కల్పితైవ। 7

రేణుకయే ఆ కామధేనువు. దానిని బలవంతముగ కార్తవీర్యుడు అపహరించెను. దానిని మరల పరశురాముడు తీసుకొని వచ్చెను శత్రుగృహవాసమే ఆమె శిక్షకు కారణము. గంధర్వాది కథ రిపుకల్పితము. రేణుక శుద్ధ చరిత. కామున్న దేవీ అనుగ్రహము, పూజాచకము అసంభవము.

చిన్నాని నోకతి శరీరభృతాం శిరాంసి
తత్పూజ్యతే జగతి రైణుక మేవ శీర్షమ్।
కృత్తాః కళేబరవతాం కతినాభయోన
చేతో ధినోతి సురభిర్మృగ నాభిరేకః। 8

లోకమున నెందరి శిరములు ఖండింప బడలేదు? అవి పూజ్యము లైనవా? ఒక్క రేణుకాదేవి ఆ గౌరవమును పొందినది. ఎన్ని మృగముల నాభిచ్ఛేదనము జరిగినను కస్తూరికై కస్తూరి మృగము వెతకబడును కదా!

ప్రాణా వసన్తి శిరసారహితే శరీరే
లీలాసరోజతి శిరస్తు కరేఽ స్య కృత్తమ్।
తన్నిమ్న మేతదఖిలంచ ధియైవ ధీరాః
పశ్యన్తు నన్దనగరే తదిదం విచిత్రమ్ 9

శరస్సులేని శరీరమున ప్రాణములు నిలిచి యున్నవి. ఖండింపబడిన శిరస్సు ఆమె చేతిలో లీలాకమలము వలె నున్నది. ఈ విచిత్రము కుండలీ నగరమున జరిగినది. దీని భావమును, ప్రభావమును పండితులు విశేషముగా నాలోచించెదరు గాక!

(ప్రచండ చండి అను దేవీ తత్త్వము దశమహా విద్యలలో వివరింపబడినది, విషయము పిచ్చి కథ అని త్రోసివేయక తత్త్వవిచారము చేయుడు.)

ప్రాణేశ్వరీ విధిపురే లసతః పురారే
రజ్జీకరోతు శరణాగతి మంబికామే
లబ్ధం నిపీయ యదురోరుహ కుమ్భ దుగ్ధమ్
సంబన్ధమూర్తి రభవత్కవి చక్రవర్తీ 10

బ్రహ్మపురమందున్న (శ్రీర్తాళి) జగన్మాతను సంబంధమూర్తి బాల్య మందే ఆరాధించెను. ఆమె స్తన్యము త్రాగి ఆతడు దేవారాఖ్యమైన ప్రబంధమును రచించి కవిచక్రవర్తి ఆయెను.

అప్రాప్య లోకరచనావన పాతనేషు
యస్యాస్త్రయోఽపి పురుషాః కరుణాకటాక్షమ్।
నైవేశతే కిమపి సా జగదేకమాతా
భద్రా పరాప్రకృతి రస్త్వఘనాశినీ నః॥ 11

బ్రహ్మ విష్ణు మహేశ్వరులును ఏ దేవీకటాక్షముచేతనే తమ కార్యములను లోకమున చేయుచున్నారో ఆ మూలప్రకృతియైన జగన్మాత మహత్వము నెవరు తెలుపగలరు? అట్టి పాపనాశినీదేవి మా పాపాలను తొలగించుగాక! (పాపనాశనీ క్షేత్రము.)

రక్తాప్రబోధశినో హృదయోదయస్య
నైకా విపజ్జలనిధౌ పతితం జనానామ్।
వేదధ్వజస్య లలితా త్రిరుచిః పతాకా
కాచిన్మమాస్తు శరణం శివమూలటీకా। 12

(వేదగిరి క్షేత్రమందలి త్రిపురసుందరీదేవి)

హృదయమందావిర్భవించిన ప్రబోధచంద్రికకు రాక (పున్నమి) వంటిది, ఆపదలందు మునుగు భక్తులకు నౌకయైనది, లేఖోంబన్నాత్మకమైన త్రిరుచియైన వేదధర్మ ప్రతిష్ఠానకు పతాకయై, శివమూల టీకయై (అనగా వరమశివుడనే మూల స్వరూపమును ప్రకాశింపచేయునదియై) వేదగిరి క్షేత్రదేవతయైన లలితాంబ నాకు శరణమగు గాక!

మౌలౌ మహేన్ద్రసుదృశస్సు మనోనికాయ
సంశోభితే సదసి మాన్య ఇవాభిజాతః।
రేణుశ్చ యచ్చరణ భూర్భవతేఽగ్ర పీరమ్
త్రాణాయ సా భవతు భూతపతేర్వధూర్నః।। 13

మహేంద్రురాణి శిరసున పుష్పమువలె ధరింపబడుచున్నదో, లేక దేవ బృందముచే ఆదరింపబడుచున్నదో - ఆ శివకాంత పాదరజము ధరించిన వ్యక్తి ఉత్తమ కులజాతుడు, మాన్యుడు గౌరవింపబడిన విధముగా గౌరవింపబడును ఆది మాకు రక్షణమగు గాక!

అంబా వృణోతి పరితోఽప్యయ మన్ధకారో
నాత్మానమేవ మమకింతు కులంచ దేశమ్।
శీఘ్రం మదీయ హృదయోదయప ర్వతాగ్రే
శ్రీమానుదేతు తవపాదమయూఖమాలీ। 14

ఓ జగన్మాతా! అంతటా చీకటి వ్యాపించింది. నన్నేకాదు. విదులను। దేశాన్ని ఆక్రమిస్తూంది. త్వరగ నా హృదయాగ్రమున నీ పాదసూర్యోదయ మగుగాక!

కష్టం దునోతు మమ పర్వతపుత్రికా యాఃl
ప్రత్యగ్ర పఙ్కరుహ బాన్ధవ కాన్తి కాన్తమ్।
అమ్భోరుహాసన ముఖామరమౌలిరత్న
జ్యోతిర్విశేషితగుణం చరణారవిన్దమ్। 15

బ్రహ్మేంద్రాది దేవమౌళి రంజిత రత్నకాంతులచే ప్రకాశించు అంబాపాద సరోరుహము సూర్యకాంతివలె మనోహర కాంతి కలిగి నా కష్టమును తొలగించుగాక!

ఝ్యాశిఞ్జితాని సమరే గిరిశం జిగీషోః
కామస్య హంసనివహస్య నిమన్త్రణాని।
ధున్వన్తు మే దురిత మద్రికుమారికాయాః
పాదారవిన్ద కటక క్వణితాని తాని॥ 16

శివపాద కటక క్వణితములు (అనగా పార్వతీదేవి యొక్క కాలి అందెల ధ్వనులు) పరమేశ్వరుని జయింపదలచిన మన్మథునకు సింజని ధ్వనులు (విందు నారి ధ్వనులు), హంసలకు ఆహ్వానములు అగుచున్నవి. ఆ ధ్వనులు మా పాప సమూహాన్ని, ఆపదలను తొంగింపుగాక!

యః సర్వలోక మథనం మహిషం జిగాయ
యస్యైవకర్మ దమనంచ తదన్తకస్య।
నారీనరాకృతి ధృతో మహసస్తమజ్ఞిమ్
మఞ్జీరనాద మధురం శరణం వ్రజామి॥ 17

యమునకు భయము కలిగించిన ఆ మహిషాసురుని జయించి, సంహరించి దేవకార్యం చేసిందో ఆ నరనారీరూప మహస్సు యొక్క మంజీర నాద సుందర చరణారవిందమును శరణు పొందెదము.

ఆపన్మహోగ్రవిషరాశి నిమగ్నమేతం
దీనం త్వదీయ చరణం శరణం ప్రపన్నమ్।
ఉద్ధర్తు మమ్బ! కరుణాపరిపూర్ణ చిత్తే!
విత్తేశమిత్రకులనారి! తవైవ భారః॥ 18

కుబేర మిత్రకులనారీ! నేను మహాపదలను విషసముద్రమున మునిగి యున్నాను. దీనుడను, నీ పాదములు నందితిని. దయా సముద్రురాలా! నన్నుద్ధరించు భారము నీది.

లోకాధిరాజ్ఞి! పతితం విపదన్ధకూపే
సంరుద్ధ దృష్టి మభితస్తిమిరచ్ఛటాభిః।
మాతః! సముద్ధర కృపా కలితే! మృడాని!
పుత్రం కరేణ జగతామభయప్రదేన॥ 19

ఓ మృడానీ! నీ పుత్రుడను నేను ఆవదలనే అంధకార కూపంలో పడ్డాను. చీకటి అంతటా ఆవరించి కన్ను కనపడలేదు ఓ దయామయీ! నన్ను జగదభయంకరమైన కరముతో ఉద్ధరించు.

అన్య త్వదీయ పదపఙ్కజకిఙ్కరస్య
దుర్భాగ్యపాక విఫలీకృత పౌరుషస్య
ప్రాణేశ్వరీ ప్రమథలోకపతే రుపాయం
వీక్షస్వ తారణ విధౌనిపుణే! త్వమేవ॥ 20

ఓ ప్రమథనాథ ప్రాణప్రియా! నీ పాదకింకరుడనైన నేను దౌర్భాగ్య పాకంచేత పౌరుషము విఫలమై చింతించుచున్నాను. నన్ను తరింపచేయుటకు నీవే ఉపాయాన్ని ఆలోచించు. నన్ను తరింపచేయి. నీవు నేర్పరివి కదా!

మృత్యుఞ్జయోరుమణి పీఠతటే నిషణ్ణే!
తాటఙ్కకాన్తి బహులీకృత గణ్డశోభే!
మాణిక్యకఙ్కణలసత్కరవారిజాతే!
జాతే కులాచలపతేర్దహి పాతకం నః॥ 21

మృత్యుంజయుని అంకపీఠ మధిరోహించితివి. తాటంక కాంతులచే నీ గండకాంతి విలసిల్లుతోంది. నీ చేతుల కంకణాల కాంతులచే హస్తపద్మాలు శోభిస్తున్నాయి. కులపర్వతకన్యా! మా పాపములను నశింపచేయుము.

కింతే వపుర్జనని తప్త సువర్ణగౌరం
కామారిమోహిని! కి మిన్దుకలా వలక్ష్మమ్।
పాకారినీలమణి మేచక కాన్త్యుతాహో
బన్ధూకపుష్పకలికారుచివా స్మరామి॥ 22

ఓ దేవీ! నీ దేహకాంతి తప్తసువర్ణమును పోలినదా? (గౌరి లేక కనక దుర్గ) చంద్రకళా సుందరమైనదా? (సరస్వతి) లేక ఇంద్రనీలమణి కోమల కాంతులు కలదా? (కాళి) బంధూకారుణ శోభ కలదా? (లక్ష్మి) ఏ రూపం కల నిన్ను ధ్యానం చేయాలి? రూపభేదమునే గుణభేదము కలదు కదా!

త్వం సున్దరీ నృపతిజాతిజిత స్త్వమమ్బా
ధూమావతీ త్వ మజరే భువనేశ్వరీ త్వమ్।
కాలీ త్వమీశ్వరి శుకార్భకదారిణీ త్వం
తారా త్వమాశ్రిత విపద్దలనాసి ధారా॥ 28

ఓ మాతా! నీవే త్రిపుర సుందరివి (ఇది శ్రీవిద్య) రేణుకవు. ధూమావతివి. భువనేశ్వరివి కాళివి శ్యామలవు. నీవే తారవు. (దీని భేదములే - నీలా సరస్వతీ ఏకజటా.)

త్వం భైరవీ భగవతీ బగలాముఖీ త్వం
రామాచసా కమల కాననచారిణీ త్వమ్।
కైలాసవాసినయనామృత భానురేఖే
కో వేద తే జనని! జన్మవతాం విభూతీః। 24

నీవే భైరవీరూపవు. బగళాముఖివి నీవే నీవే పద్మాలయవు. (కమలాత్మక.) ఓ కైలాసవాస నేత్రానందకరీ, దేవీ! నీ రూపభేదాలను ఏవాడు తెలియగలడు? వాని మహత్తు ఎవనికి తెలుసు?

ఇవి దశమహావిద్యా భేదాలు (కాళీ, తార, సుందరి, భువనేశ్వరి, భైరవి, ప్రచండచండి, ధూమావతి, బగళాముఖి, మాతంగి, కమలాత్మిక - ఇవి దశమహావిద్యామూర్తులు.)

ధున్వన్తు సర్వవిపదః సుకృతప్రియాణాం
ధున్వన్తు చాఖిలసుఖాన్యమ లాలసానామ్।
ఆవర్జ్య భూరి కరుణం పురజిత్ తరుణ్యా
శ్చిత్తం వసన్తతిలకాః కవిభర్తు రేతాః॥ 25

ఈ వసంతతిలకా వృత్తాలు గణపతి రచితాలు. ఇవి సుకృతుల ఆపదలను తొంగించుగాక! పార్వతీ హృదయాన్ని ఆకర్షించి సత్ఫలితాం నిచ్చుగాక! పాపాత్ములకు దుఃఖకారకము లగుగాక!

(రేణుక, ఇతరవిభూతులు నుతించు స్తోత్రకము సమాప్తము)

ఇతి శ్రీ రమణ భగవత్పా దాన్తే వాసినో
వాసిష్ఠస్య నృసింహసూనోః గణపతి మునేః
కృతా ఉమాసహస్రే
అష్టావింశః స్తోత్రకః సమాప్తః
సమాప్తంచ సప్తమమ్ శతకమ్.
సర్వతంత్రస్వతంత్ర ఆయలసోమయాజి
నరసింహశర్మచే రచింపబడిన
సరళ వ్యాఖ్యయు సమాప్తము.

అష్టమమ్ శతకమ్ : ప్రథమః స్తబకః
ఎనిమిదవ శతకము : మొదటి స్తబకము

ఆయుష్యా భువనానాం చక్షుష్యా త్రిపురారేః।
కుర్వన్తు ప్రమదం నః పార్వత్యాః స్మితలేశాః॥ 1

జగములకు జీవనౌషధములు, శివుని నేత్రాలకు విందు అయిన పార్వతి స్మితలేశము మాకు సంతోషనిచ్చుగాక!

నాత్యర్థాణి నిరర్థం నేతవ్యాని దినాని
అంబాయాశ్చరితాని శ్రోత్రవ్యాన్యనఘాని॥ 2

అతి విలువైన దినాలను వ్యర్థంగా గడపకు. అతి పూజ్యములైన దేవి చరితములను వినుము.

ఉద్యోగం కురుజిహ్వే! సంహర్తుం దురితాని
పూతాన్యద్రిసుతాయాః కీర్త్యన్తాం చరితాని। 3

ఓ జిహ్వా! నీవు ఉద్యోగం చేయి. దానివలన పాప సంహారము జరుగుతుంది. పవిత్రమగు గౌరి నామములను పఠించు. ఓ రసనమా! నీవు వ్యయిస్తిం పుము. నీ దురితము లంతములగును. నగకన్యకా చరితములు గానము చేయుము.

శ్రీస్తకీర్తినివార్యా చిన్తాకాఽపి నకార్యా।
నిత్యం చేతసి ధార్యా దీనానాం గతిరార్యా॥ 4

(మూడు శ్లోకాలు స్మరణము)

దీనులకు దిక్కగు పార్వతిని సదా కీర్తింపుము. సంపదలం దాశగల చింతను వీడుము. సదా అంబను స్మరింపుము.

జ్ఞాతుం యా గదితుం యాశ్రోతుంయా శ్వసితుం యా।
ద్రష్టుం యాఽన్తరశక్తిర్నిష్ఠాత్ర స్మృతి రేషా। 5

తెలియుట, పలుకుట, శ్వాసక్రియ జరుపుట, చూచుట. ఏ పని చేసినను దానికి అంతరశక్తి కావలెను ఆ శక్తి యందు సంతతధారణ చేసిన నీ స్మృతి కలుగును. అదే కావలసినది.నిష్ఠ.

విభ్రాజినశతాభం బిభ్రాణం శిరసీన్దుమ్।
స్మర్తవ్యం జగదమ్బారూపం వా ధుతపాపమ్। 6

(ధ్యానము)

అనంత సూర్యప్రభ కలిగి, శిరసున చంద్రరేఖ ధరించి పాపహరమై నిర్మలమగు దేవీ రూపము ధ్యానము చేయుము.

(మూడు శ్లోకాలు పాదసేవ)

యేషాంస్యా త్కలిత ప్తం ప్రాయశ్చిత్తమాఘేన
రుద్రాణీ పదసేవా ప్రాయశ్చిత్త మమీషామ్॥ 7

పాపములు చేయుటచే ఎవరి మనస్సు తప్తమగునో, వారికి రుద్రాణీ పద సేవయే ప్రాయశ్చిత్తము. (ప్రాయ: అనగా తపస్సు చిత్తమనగా నిశ్చయము.) దేవీ నామస్మరణ, పదసేవ తపములు గాన ప్రాయశ్చిత్తము)

తద్దీప్తం పదయుగ్మం సేవే యత్ర భవన్తి।
అఙ్గుల్యో దశభానోర్భానూనాం శతకాని॥ 8

పది పాదాంగుళులను సూర్యుని పది వందల దీప్తికి సమానము. అంత దీప్తికల దేవీ పాదయుగము సేవించిన పాపములు ఎండిపోవును

నోచేత్కృప్యసి కిఞ్చిద్యాచే వాచమతీతే।
సేవాం మాతరురీకుర్విష్టం మే కురు మావా॥ 9

సేవ

ఓ మాతా! నీవు కోపింపకు నేను నిన్ను ఒకటి అడిగెదను. నీవు నా ఇష్టము చేసినను, చేయకున్నను నీ పాదసేవ చేయుటకు అనుమతింపుము.

అర్చన - శ్లోకాలు రెండు

శర్వాణీ చరణార్చాపీఠం పీవరకాణామ్।
వధ్యస్థాన మిదం స్యాదుగ్రాణాం దురితానామ్। 10

శర్వాణీ పాదసేవ బలిపీఠము. మహోగ్ర దురితములకు, బలిసిన పాప ములకు ఇది బలిపీఠము

స్కన్దామ్బా పదపీఠ స్పృష్టం చేద్బలమాప్తమ్।
ఏకైకం సుమమంహ స్సోవకైకం కులిశం స్యాత్॥ 11

దేవీ పాదార్చనలో పుష్పము పాద పీఠ స్పర్శనందిన మాత్రముచే అట్టి స్పర్శనందిన వూవు ఒక వజ్రాయుధమై పాపములను సంహరింప శక్తమగును.

ఏడు శ్లోకాలలో వందనము

అమ్లోఢోపమ మజ్ఞ్యం శమ్భోః పట్టమహిష్యాః।
అంహస్సంహతిముగ్రాం సంహర్తుం ప్రణమామః। 12

భయంకరమగు పాపములను తొలగించుటకు శంభురాణి పాదపద్మము లకు వందన మాచరించి వూజించెదము.

యే కాలీ పదవేషం నాలీకం ప్రణమన్తి
సైషాం కిఞ్చిదశక్యం నాలీకం మమ వాక్యమ్। 13

కాళీపాదరూపమును ధరించిన దానిని (శిల్పాదికము) శ్రద్ధతో కపటము లేక ఎవరు అర్చన చేయుదురో వారికి ఈ లోకమున అసాధ్యమనునది లేదు ఈ నా మాట సత్యము.

వాసస్తేత్ర సమాప్తః పఙ్కేతో వ్రజదూరమ్।
కాలీం శఙ్కరనారీం కాలేఽస్మిన్ప్రణమామః। 14

ఓ పాపమా! నీకు నేటితో నావద్ద నుండుట సమాప్తి నందినది. నేనిప్పుడే శంకరు నారీపాదములకు వందనము చేసితిని.

ఆళారే తదవస్థా భూభాగానటతస్తే।
కామానాం క్వనుపారః కామారేర్మమ నారీమ్। 15

మానవా! ఆళాపాళ బండితుడవై దేశాటనము చేసి అలసి తృప్తిలేక ఉండుట ఏల? మదనారి నారి నాశ్రయించి పదసేవ చేయుము. శాంతి లభించును.

ధన్యాస్తే తుహినాద్రేః కన్యాం యే ప్రణమన్తి।
అన్యానున్నత శీర్షాన్మన్యే వన్యలులాయాన్॥ 16

ఏ వారు మదనారి మహిషికి తలవంచి నమస్కరించుదురో వారు ధన్యులు. మిగిలిన ఉన్నత శీర్షలు అడవి దున్నలు.

పాదామ్భోజముమాయాః ప్రాఙ్ఞా స్సమ్ప్రణమన్తః।
గృహ్ణన్తి శ్రియమస్మిన్ రాజస్తీం నిజశక్త్యా॥ 17

దేవీ పాదాంభోజములకు నమస్కరించిన ప్రాజ్ఞులు అందు భాసించు నిజ భక్తిని గ్రహింపగలరు దేవీ నమస్కారము చేసినవాడు దానిచే నైన భక్తిని గ్రహించి దివ్యసంపద నందును.

మన్దారాద్రి సుతాఙ్ఘ్రి దాతారౌసదృశౌ స్తుతౌ।
ఉత్కణ్ఠైః ఫలమాద్యా దన్యస్మాన్నత కణ్ఠైః 18

దేవ మందారము (కల్పవృక్షము) దేవీ పాదము - ఈ రెండును భక్తుల కోరికలను తీర్చును. మందారము ఉన్నత దృష్టిగల వారికి సాధ్యము. దేవీ పాదము నతులకు గ్రాహ్యము.

కాలస్యాపి విజేతుః శర్వాద్యాశ్చరణస్య।
ఏషోఽహం కవిలోకశ్మాపాలోఽస్మి తుజిష్యుః॥ 19

యముని కూడ జయించిన దేవీ పాదమును నేను సేవించితిని. ఈ కింకరుడు కవిలోక ప్రభువాయెను. (ఇది దాస్య భక్తి.)

(నఖము)

రక్తే దర్శయ రాగం రుద్రాణీ పదపద్మే।
చేతః పుష్యతి శోభాం సారస్సారనతోఽగ్రే। 20

ఓ సఖుడా! రక్తమైన (ఎఱ్ఱనిదగు) రుద్రాణీ పదములందు నీ రాగమును చూపుము నీ చిత్తము శోభను పొందును. సారవంతాల వద్ద సారప్రదర్శన శోభకగును కదా!

(రాగ-రక్తపద శ్లేష గమనింపదగినది రక్తవర్ణము అను రాగము.)

సంశోద్యాగమజాలం సారాంశం ప్రవదామః।
స్కన్దామ్బాపదభక్తి ర్ముక్తై రాప్యథముక్తైః॥ 21

సమస్తాగమాలు శోధించి చెపుతున్నాను. స్కందమాత పాదములందు భక్తి ఇహపరసాధకము భుక్తిని ముక్తిని కూడ నిచ్చును.

వాత్సల్యం గతిహీనే స్యాయుష్యం సుకృతస్య।
భూయోభిః సహసఖ్యం శ్రీ హేతుస్త్వీహముఖ్యమ్। 22

దిక్కులేనివారియందు వాత్సల్యము (పుణ్యములందు జీవిక), గతిలేని వారియందు ప్రీతి, అనేకులంతో స్నేహము ఈ లోకంలో సంపదకు కారణాలు. (భక్తునకు ఇవి అవసరమని భావము.)

శ్లాఘ్యం పుష్యతి కామం ప్రేమాస్వప్రమదాయామ్।
శర్వాణీ పదభక్తి ర్నిత్యాయ ప్రమదాయ॥ 23

స్త్రీ రతి కామ సార్థక్య హేతువు. ఆపురుషార్థ సిద్ధికి ఇది అగును. శర్వాణీపదభక్తి నిత్యానందానికి అగును.

ఏకైవం బహు భేదా భిన్నత్వాద్విషయాణామ్।
రత్యాఖ్యాద్రుతిరన్తః సాసూతే ఫలభేదాన్॥ 24

ప్రేమ అనునది విషయ భేదముచే భిన్న వ్యవహారముల నందును. వాత్సల్యం, ప్రేమ, భక్తి మొదలగువానిచేత సుకృతము శ్లాఘ్య కామ్యము నిత్య ప్రమదము కలిగించును.

హర్షం కఞ్చన మాతుః మత్తో భక్తిభరేణ।
తన్వన్నేషవిరత్రాం హేరమ్బోమదలేభాః। 25

భక్తిభావంతో నవవిధ భక్తుల వివరణంతో రచించితిని. ఈ గజాననుమదలేఖలు దేవీముదమునకగుగాక!

ఇతి ఏకోనత్రింశ స్తబకః
ఇది ఇరువది తొమ్మిదవ స్తబకము.

అష్టమమ్ శతకమ్ : ద్వితీయః స్తబకః
ఎనిమిదవ శతకము : రెండవ స్తబకము

కృతేన సా నిసర్గతో ధృతేన నిత్యమాననే
సితేన శీతశైలజా స్మితేన శంతనోతుమే। 1

స్వభావసిద్ధమై సదా శివ వధూ ముఖమున భాసించు హాసము మాకు భద్రముల నిచ్చుగాక!

అ న్తరపూజ - అంతర్యాగము - దాని విధములు.

ప్రతిక్షణం వినశ్వరా నయే! విసృజ్యగోచరాన్!
సమర్చయేశ్వరీం మనో వివిచ్య విశ్వశాయినీమ్॥ 2

దృశ్యము నశించేది. అవే విషయాలు. వాని మీద దృష్టిని మళ్లించి దానికి ఆశ్రయము, భాసకము అయిన స్వరూపమందు మనస్సు నిలుపుము. అదే ధ్యానము.

విశుద్ధ దర్పణేన వా విదారితే హృదామ్బ! మే।
అయి ప్రయచ్ఛ సన్నిధిం నిజేవపుష్యగాత్మజే!॥ 3

ఓ దేవీ! అద్దమందు ప్రతిబింబమువలె నిర్మలమగు నా హృదయమున ప్రతిబింబించి నాకు గోచరమగుము. ఇదే ఆవాహనము.

పురస్యమద్యమాశ్రితం సితం యదస్తి పఙ్కజమ్। ·
అజాణ్డమూల్యమస్తు తే సురార్చితే! తదాసనమ్। 4

సురవంద్యురాలా! నీవు విశ్వసదృశమగు నా హృదయమున నున్న పద్మమునందు (హృదయారవిందమున) కూర్చొనుము. అదే నీకు ఆసనము. 'బ్రహ్మాండే యావదిస్తే హృది తానచ్ఛ విద్యతే' అను సూక్తిచే హృదయాకాశ మున విశ్వమున్నది. అదే హృదయగుహా చిదాకాశము స్వస్వరూపము.

అఖణ్డధార యాద్రవన్నవేన్దు శేఖరప్రియే!।
మదీయ భక్తి జీవనం దదాతు తేఽమ్బ! పాద్యతామ్। 5

అఖండముగా ప్రవహించు నా భక్తినదీప్రవాహము ఓ దేవీ! నీ పాద్యమగు గాక!

దివ్యాసనౌఘ మానస ప్రసాదతోయ మమ్బ! మే।
సమస్తరాజ్ఞి! హస్తయోరనర్ఘ్యమర్ఘ్యమస్తు తే। 6

ఓ మాతా! నా మనస్సు వాసనారహితమై నిర్మలోదకముగ నున్నది. ఇది నీకు హస్తములందు అర్ఘ్యము కావలసినది.

మహేన్ద్రియోని చిన్తనాత్ భవన్నవస్య వల్లభే!।
మహారసోరసస్త్వయా నిపీయతాం విశుద్ధయే। 7

ఇంద్రయోని చింతనముచే కలుగు మహారసమే నీకు శుద్ధాచమనీయమగు గాక! ఇంద్రయోని అనగా గొంతులో నుండు కొండనాలుక. "సేంద్రయోనిః.... వ్యపోహ్యశీర్షకపాలే' అను తైత్తిరీయ శ్రుతి దీనినే వివరించింది. దీనికే లంబికా యోగమందురు. అక్కడ ధ్యానించువారలకు రసస్రావము జరుగునని యోగవిదులందురు. ఆది సుషుమ్నానాడీమార్గమున నున్నది.

సహస్రపత్రపద్మ-జద్రవత్సుధాజలే నసా।
సహస్రపత్రలోచనా పినాకినోఽభిషిచ్యతే। 8

ఓ జగన్మాతా! నా సహస్రారము నుండి స్రవించు అమృతరసముచే నీకు అభిషేకము జరుగుగాక!

మమార్జితం యదిన్ద్రియైః సుఖం సుగాత్రి! పంచభిః।
తదమ్బ! తుభ్యమర్పితం సుధాఖ్య పఞ్చకాయతామ్। 9

నేత్రాది పంచ జ్ఞానేంద్రియములచే నేను పొందిన ఆనంద జలము నీకు పంచామృతస్నానమునకగు గాక!

వసిష్ఠగోత్ర జన్మనా ద్విజేన నిర్మితం శివే!।
ఇదం శరీరమేవమే తవాస్తు దివ్యమంబుకమ్ 10

తపోబలముచే లౌకిక దేహము నుండి వేరయి దివ్యదేహము సిద్ధమగును. అట్టి దివ్యదేహము నాచే నిర్మితము. అట్టి ఈ దేహము ఓ జగన్మాతా! నీకు వస్త్ర ద్వయమగుగాక! లౌకిక దేహము ఉపలక్షకము.

విచిత్ర సూక్ష్మతన్తు భున్మమేయ మాత్మనాడికా।
సుఖ ప్రబోధ విగ్రహే! మఖోపవీత మస్తుతే। 11

ఓ చిదానంద మయీ! దేవీ! నా హృదయం నుండి సహస్రారము వరకు నైన సూక్ష్మమగు బ్రహ్మనాడి కలదు. హృదయమునుండి జ్ఞానతేజము నానాడి ద్వారా సదా సహస్రారమున ప్రవహించును ఆ సూక్ష్మనాడీ తంతువులే నీకు యజ్ఞోపవీత మగుగాక! (ఇదంతా ఆంతర యాగము.)

మహద్విచిన్వతో మమ స్వకీయ తత్త్వ విత్తిజమ్।
ఇదంతు చిత్తసౌరభం శివే తవాస్తు చందనమ్। 12

ఓ జనని! సదా ఆత్మతత్త్వము నన్వేషించు నా ధ్యాన బలముచే నేర్పడిన చిత్రసౌరభము నీకు దివ్యచందన మగుగాక!

మహేశనారి! నిశ్వసంస్తథాఽయముచ్ఛ్వసంస్తదా।
తవానిశం సమర్చకో మమాస్తు జీవమారుతః। 13

ఓ మహేశ్వరనారీ! నాచే సదా పరిశోధింపబడుచు (అందుచే పూజార్హములు) యాతాయాతములు జరుపుచున్న ఈ శ్వాస వాయువులు నీకు పూజా పుష్పములగుగాక!

విపాకకాల పావక ప్రదీప్త పుణ్యగుగ్గులుః।
సువాసనాఖ్య ధూపబృద్ధవత్వయం మమామ్బికే। 14

నా జ్ఞానాగ్ని పరిపాక వృద్ధాగ్ని యందు నా పుణ్యసముదాయము గుగ్గులము వలె అర్పితము ఆ ధూప సుగంధము నీకు ఆమ్రాణమునకు అగుగాక!

గుహావతారమౌనినా మయేశ్వరి! ప్రదీపితా।
ఇయం ప్రబోధదీపికా ప్రమోదదాయికాఽస్తుతే 15

షణ్ముఖావతారమూర్తియైన భగవాన్ రమణ మహర్షిచే దీపితమైన నా ఈ జ్ఞానదీపము నీకు దీపమగు గాక!

ఇమామయి ప్రియాత్ప్రియాం మహారసా మహఙ్కృతిమ్।
నివేదయామి శుజ్యతామియం త్వయా నిరామయే! 16

అత్యంత ప్రియము మహారస రూపాహంకారమును ధ్యానాదిచే శుద్ధమగు దానిని ఓ నిరామయవగు జనని! నీకర్పించుచున్నాను. ఆరగింపుము (ఇది నివేదనము.)

(అహంకారము శుద్ధము చేయబడినది. తపాదులు కారణము. ఆమె నిరామయ (అనగా నిరోగ) కాన శుజింప కలదు.)

సరస్వతీ సుధాయతే మనోదధాతి పూగతామ్।
హృదేవ పత్రమమ్బికే! త్రయం సమేత్య తేఽర్ప్యతే। 17

నా స్తుతివాక్యాలే సుధ (సున్నము) అగును. నా మనస్సే పోక చెక్క అగును. నా హృదయమే నాగవల్లి దళము (తమలపాకు) ఇట్లు మనోవాక్

హృదయంచేనైన తాంబూలమును పరిగ్రహింపుము. (హృదయార్పణమే ఇక్కడ కర్మ)

విసీల తోయదాన్తరే విరాజమానవిగ్రహా।
నిజావిభూతిరస్తుతే తటిల్లతా ప్రకాశికా 18

ఓ మాతా! నేను, నీలమేఘ మధ్యమందు ప్రకాశించు మెఱుపులతో లక్ష్యమగు నీ రూపమును నాలో ధ్యానించెదను. ఆ రూపమే నీకు నీరాజనమగు గాక!

తటిల్లతారూపము అనాహతమునకు క్రిందను నుండునని కొందరు తెలిపిరి. ఆజ్ఞాచక్రమునకు మీద నుండునని మరి కొందరి భావము. "తటిల్లతాసమరుచిః షట్చక్రోపరి సంస్థితా" అని నుతి కలదు. (ఇది నీరాజనము.)

స్వరోఽయ మన్తరంబికే! ద్విరేఫవత్స్వరం స్తదా।
మమాభిమన్త్ర్యిదీసుమం దదాతి దేవి! తేఽఙ్ఘ్రయే। 19

నాలో సదా ఆంతరనాదము తుమ్మెదవలె ధ్వనించుచున్నది. ఆ అవ్యక్త నాదాన్ని బుద్ధి అను పుష్పంతో మేళవించి నీ పాదాలకు అర్పిస్తున్నాను. అవ్యక్త నాదమే ప్రాణస్వరూపము ఉద్గీథమని దీని నందురు. "ఉద్గీథః ప్రణవో యేషాం న్యాయ్యో త్రిశిరుదీరణం", "యస్య నిశ్వసితం వేదాః" అనునవి ఈ విషయాన్ని తెలుపుతున్నాయి. ఇది సర్వశబ్ద మూలము. సృష్టి మూలము.

తవార్చనం నిరన్తరం యతో విధాతు మస్మ్యహమ్।
న విశ్వనాథపత్ని! తే విసర్జనం విధీయతే 20

ఓ విశ్వనాథపత్నీ! నీ పూజను నేను సదా ఆచరింతుదును. కాన, నీకు ఆవాహనమే కాని విసర్జనము చేయను.

వియోగ ఇన్దుధారిణా న చేహ విశ్వనాయికే।
మదమ్బ! సోఽత్ర రాజతే తటిల్లతాశిఖాన్తరే। 21

నా వద్ద బంధింపబడుటచే శివ వియోగము కలుగునని శంకింపకుము. సహస్రారమే చంద్రుడు. వానిని ధరించినవాడు హృదయాకాశమందుండువాడు. నాభికి మీదనున్న తటిల్లతా శిఖాంతరమున నాతడు సదా జ్వలించుచునే ఉన్నాడు కదా! వియోగ మెట్లగును? చంద్రశేఖర వియోగము పూజా విచ్ఛేదమూలము. కాని, నీ పూజకు విచ్ఛేదము లేదు.

"సి వారభూకవత్ తస్వి పీతా భాస్వత్", అను మంత్రవర్ణము ఇచట పూర్తిగ సమన్వయించుట యుక్తము. "తస్యాః శిఖాయే మధ్యే పరమాత్మా వ్యవస్థితః" ఇత్యాది.

ఇదం శరీర మేకకం విభావ్య నవ్య మన్దిరమ్।
విహారమత్రసేశ్వరా భవాని కర్తు మర్హసి॥ 22

ఈశ్వరీ నివాసము సహస్రారము. ఈశ్వర నివాసము హృదయము. మీ రిద్దరూ కలసి ఈ నా దేహమును నూతన భవనంలో విహరింప వలసినది.

జడేష్వివాలసేష్వివ ప్రయోజనం న నిద్రయా।
విహర్తుమేవ యాచ్యసే హృదీశ పద్మరాజ్ఞి! మే॥ 23

ఈశ్వర గేహినీ! అలసుడు, జడులు మొదలగు వారియందు వలె నిద్రా రూపమున, మోహరూపమున నా దేహమున స్తబ్ధవు కాకుము. చైతన్యవంతు రాలవై మెలకువతో మహానిద్రను తొలగించుచు విహరింపుము.

అయం తవాగ్రిమః సుతః శ్రితో మనుష్య విగ్రహమ్।
తనూజవేశ్మ సౌష్ఠవం మృడాని పశ్యకీదృశమ్॥ 24

నీ జ్యేష్ఠపుత్రుడు మానవ రూపము ధరించి ఉన్నాడు. వీని గృహసౌష్ఠవాన్ని నీవు విహరించుచు చూడుము.

గణేశితుర్మహాకవే రసౌ ప్రమాణికావలీ।
మనోముజే మహేశ్వరీ ప్రపూజనేషు శబ్ద్యతామ్॥ 25

మహేశ్వరీ పూజా సమయములందు కవియైన నాచే రచితములైన ఈ ప్రమాణికావృత్తములు పూజక చిత్తములందు ఉత్సవములను చేయుగాక! ఉచ్చరింపబడు గాక!

త్రింశః స్తబకః సమాప్తః
ముప్పదియవ స్తబకము సమాప్తము.

అష్టమం శతకమ్: తృతీయః స్తబకః
ఎనిమిదవ శతకము: మూడవ స్తబకము

నామ మహిమ

దరస్మిత శ్రీ కపటాసుపర్వ స్రోతస్వినీ పర్వతజాస్యజాతా।
పఙ్కం మమ క్షాలయతాదశేషం సంసారమగ్నే హృదయే
విలగ్నమ్। 1

దేవి ముఖమున మందహాసమనే మిషతోనున్న దేవ నదీ ప్రవాహము నా మనస్సునందైన వంకమును తొలగించి ప్రసన్నము గావింపవలసినది.

హరాట్టహాసేన సమం మిలిత్వా పిత్రేవ పుత్రో గురుణేవ శిష్యః।
విభ్రాజీమానో మమ శంకరోతు హాసాఙ్కురః కేసరి వాహ
నాయాః 2

గురువుతో శిష్యుడు వలెనూ, తండ్రితో పుత్రుడు వలెను పరమేశ్వరుని అట్టహాసముతో కలసి మెలగుచున్న సింహవాహనాదేవి మందహాసము నాకు శుభ ములను చేయుగాక!

నమశ్శివాయై భణత ద్విపాదో యుష్మాకమగ్ర్యాం ధిషణాం
దదత్యై।
ఆధారచక్రే శితురమ్బికాయై బ్రహ్మాండ చక్రస్య విధాయి
కాయై॥ 3

రెండు పాదములను ధరించిన వ్యక్తులారా! మూలాధార మందు నివసిం చుచు బ్రహ్మాండ చక్రాన్ని నడుపుచున్న దేవిని తలచి 'నమశ్శివాయై' అని పలుకుడు.

నదన్తిగావోఽపి విశిష్టకాలేష్వమేతి యోనాహ్వయతేసకింనా।
లక్ష్యం పునః ప్రాణవదస్తు సర్వం సర్వస్యచాన్తర్హి పరాఽస్తి
శక్తిః। 4

అందరిలోను ప్రాణశక్తిగ జగన్మాత కలదు కాననే, ఆ శక్తియే అంబ అనుటకు లక్ష్యము. గోవులు ఈ విషయాన్ని తెలిసి అంబారవంతో జగన్మాతనే

ఆహ్వానిస్తున్నాయి. పాలు పితుకు సమయంలో ఆ పిలుపు జగన్మాతకు చెంది నది. ప్రత్యేకమైన సమయాలలోనైనా జగన్మాతను ఆహ్వానింపని మనుజుడు మానవుడు కాడు.

ఆత్మన్యుతాన్యత్ర విధాయలక్ష్యం తాం శక్తి మాద్యామభిలేమ సుప్తామ్।
యావత్ప్రబోధం ముహురాహ్వయన్వ ప్రబుధ్యతేసాయదికిన్వ సాధ్యమ్। 5

తనయందుగాని లేక దేవింక్ష్యములనదగు వానియందు గాని దృష్టినుంచి సదా దేవిని ఆహ్వానింపుము. ఆది అంతటా సుప్తముగ నున్నది. ప్రబోధము జరుగు వరకు ఆహ్వానింపుము ప్రబుద్ధమైన శక్తి నీకు సర్వమును ప్రసాదించును. విషయాసక్తిచే మానవుడు శక్తిని గమనింపలేడు విషయాసక్తిని వీడి శక్తిని గమనించిన ఆదే ప్రబోధమును చెందును.

యేనామశాన్తిం పరమాం వహన్తో నామాని శీతాచలపుత్రికాయాః
సఙ్కీర్తయన్తో విజనేవసన్తి జయన్తతాతాదపితే జయన్తి। 6

ఎవరు ఆన్నీ విసర్జించి పరమశాంత చిత్తంతో దేవినామ సంకీర్తనము చేయుదురో వారు ఇంద్రుని కన్న మిన్నయైన ఆనందాన్ని పొందుతారు.

నామాని సఙ్కీర్తయతాం జనానాం కారుణ్యవత్యాః
కరివక్త్రమాతుః
పునర్జననాన్యా జరరే నివాసాదాయాసవత్రా భవతీతి మిథ్యా। 7

కరుడా సముద్రురాలు గజానన మాత ఆమె నామ మిలను ఎవడు కీర్తన చేస్తూ ఉంటాడో వాడు పునర్జన్మను పొందడు.

పాపైస్సమన్తా త్సమభిద్రుతోఽపి విశ్వస్యతే విక్రమమస్మి ధీరః।
నచేద్రసజ్ఞే। భవతీ బ్రవీతి నామాని
శీతాంశుబృతోహతోఽహమ్। 8

అనేక రకాలైన పాపాలలో ఇరుక్కొని ఉన్నను, ఓ మాతా! నీ నామ సంకీర్తనం చేసినవాడు తరిస్తాడు. ఎంచేతనంటే - నీకు ఆ పాపాలను హరించే

శక్తి ఉంది. ఈ విషయం తెలిసి నామసంకీర్తనం చేసినవాడు తరిస్తాడు. కాని, సంకీర్తనం చేయకుండే అతి కష్టమే కదా!

దేహీతి సమ్పల్లవదర్పితానాం ద్వారేషు మోషం కురుషే
పరేషామ్।
భవాని! భద్రే! భువనామ్బ! దుర్గే! పాహీతినాయాతి కిమమ్బ!
జిహ్వే॥ 9

స్వల్పసంపద కలదని గర్వించినవారి ఇంటి ముంగల అమ్మా అని అడుగుట పాటులకు చేటు. ఆ పాట్లు మాని ఓ జగజ్జననీ! అమ్మా! అని ఆమెను లక్ష్యం చేసి సదా నామసంకీర్తనం చేయి. ఆమె విశ్వాధిరాజ్ఞి! ఓ జిహ్వా! నామ సంకీర్తనం చేయి

వాక్యాని వక్తుం యదితేరసజ్ఞే! రసోజ్జ్వలాని వ్యసనం గరీయః।
కిం వా నమోన్తాని సుధాం కిరన్తి నామాని నో సన్తి
కుమారమాతుః॥ 10

రసవత్తర వాక్యాలు వలుకాలని ఓ జిహ్వా! నీకు వేడుక ఉన్న నీకు కావలసినన్ని దేవీ నామాలున్నాయి. కాన, చతుర్థ్యంతములకు "నమః" చేర్చి పలుకుము. ఆనందరసము సిద్ధించును.

యద్గీయతే శైలసుతాభిధానం తదేవబోధ్యం సుకృతం
ప్రధానమ్।
అజ్ఞానిలోకస్య కృతే భణన్తి యజ్ఞాది పుణ్యాని పరాణి విజ్ఞాః॥

యజ్ఞములు మొదలగు కర్మలు సుకృతములవి చేయుదురు. కాని, పండితులు స్కందమాత యొక్క నామములను కీర్తించుట మహాసుకృతమని భావింతురు. యజ్ఞం కన్న నామకీర్తనము మిన్న.

సామ్నా ప్రయుక్తేన జగద్వశేస్యాన్నామ్నాసదోక్తేన
జగద్వినేత్రీ।
వేదోభయం సమ్యగిదం కృతీయో భవే భయం
తస్యకుతోఽపి నస్యాత్॥ 12

మంచి మాటంతో జగము వశమగును. సదా నామసంకీర్తనంచే జగన్మాత సంతోషించును. ఈ రెండు విషయాలు తెలిసినవాడు లోకమున దేని వలనను భయము చెందడు.

సత్కీర్తనాత్ తుష్యతి శర్వయోషా తుష్టా త్వభీష్టం
నదదాతినైషా।
ఇమం త్వవిజ్ఞాయ జగత్యుపాయం వ్రజన్త్యపాయం బహవో
మనుష్యాః॥ 13

నామసంకీర్తనంచే స్కందమాత సంతోషించును. ఆమె సంతోషించినచో అభీష్టములు పూర్తిగా సిద్ధించును. ఈ ఉపాయ మెరుగనివారు లోకమున అపాయములను చెందుచున్నారు.

భాషే భుజంగాభరణప్రియాయా నామాని కామానితరాన్విహాయ
అపి ప్రపఞ్చాతిగ ఘోరకృత్యం కరోతు కింమాం
తరణేరపత్యమ్॥ 14

ప్రపంచంలో అతి భయంకర కృత్యమును చేసినా దేవీ నామసంకీర్తనం చేసిన వానిని యముడు కూడ ఏమీ చేయజాలడు.

యజ్ఞేన దానైః కఠినవ్రతైర్వా సిద్ధిం య ఇచ్ఛేత్స గృహీతు
మిచ్ఛేత్।
మాతుః శయానోఽఙ్కతలే శకాఙ్కం మహేశ్వరీం కీర్తయ
తస్తు సిద్ధిః॥ 15

తల్లి ఒడిలో ఉండి చంద్రుడు కావాలని కోరిన బాలుని కోరిక ఎట్టిదో (అది అసాధ్యమని బాలునికి తెలియక అడుగును) ఇతర పుణ్యకర్మల నాచరించి దేవీనామసంకీర్తనం చేసినవారు పొందే స్థితిని కోరుట అటువంటిదే అగును. యజ్ఞము, గోదాన, భూదానాది దానాలు చాంద్రాయణాది వ్రతాలు చేసినవారు పొందే సుకృతంకన్న దేవీనామసంకీర్తన సుకృతం గొప్పది.

రహస్యతన్త్రాణి వివిచ్యదూరం వ్యాజం విముచ్య ప్రవదామి
సారమ్।
నామైవకామారి పురన్ధ్రికాయాః సిద్ధేర్నిదానం నమతో
నదానమ్॥ 16

అనేక శాస్త్రాలు, తంత్రాలు చూచి వాని సారము చెపుతున్నాను. కామారి పురంధ్రికానామ సంకీర్తనమే సిద్ధికి మూలము యజ్ఞదానాదులవల్ల ఆది సాధ్యం కాదు.

పీయూషమీషన్మధురం భణన్తి యేనామరామాధరపానలోలాః
కామారిరామాహ్వయగానలోలాః కవీశ్వరాః కాఞ్జకమాలపన్తి 17

వనితాధరపానలోలులు అమృతము చప్పగ ఉంది అందురు. కామారి రామానామ సంకీర్తనము చేయువారు. ఆ ఆనందాన్ని గంజికన్న హీనమైనదని అందురు. ఆ దేవీనామము అతి మధురము.

సుధాఘటః కోఽప్యధరో వధూనాం కవిస్సుధాతోయధరో
ధిదేయః।
అయం సుధావీచి వితానమాలీ నామప్రణాదో నగకన్యకాయాః

స్త్రీల అధరమందు అమృతభాండమున్నది. కవి వాక్కులందు సుధావర్షాధరము కలదు. దేవీనామ సంకీర్తనమున సుధాతరంగములు గల సముద్రమున్నది. ఈ తారతమ్యము నెరిగి నామ సంకీర్తనపరుడవుకమ్ము.

సురాలయే భాతితరాం సుధైకా సుధాపరా వాచి మహాకవీనామ్।
బిమ్బాధరే కఞ్జదృశాం సుధాన్యా సుధేతరానామని
లోకమాతుః॥ 19

దేవలోకంలో సుధ ఉంది. కవి వాక్కులందు ఇంకొక సుధ ఉంది. వనితాధరమున నింకొక సుధ ఉంది దేవీనామ సంకీర్తనమున వేరొక సుధ ఉంది. ఆది పీటన్నిటికన్న మిన్నయైనది.

మాధుర్యమాభాత్యధరే వధూనాం చకోరబన్ధోః శకలే ప్రసాదః।
త్రిస్రోతసో వారిణి పావనత్వం త్రయంచనామ్ని త్రిపురామ్బికాయాః। 20

వనితాధరమున మధురత్వము కలదు చంద్రబింబమున ప్రసాదము కలదు. గంగాజలమందు పావనత్వం కలదు. ఈ మూడును దేవీనామ సంకీర్తనమున కలవు

యా మాధురీ ప్రేమభరేణ దష్టే జాగర్తి కాన్తా వరదన్త చేలే।
సాదృశ్యతే భక్తిభరేణగీతే ధరాధరాధీశ సుతాభిధానే। 21

ప్రేమతో చూచినవానికి కాంతాధరమున ఏ మాధుర్యమున్నదో ఆది భక్తితో గానం చేసిన దేవీనామములందు భాసించును

యత్తే జగల్లమ్పట! కేఒపివర్ణా స్తన్మేఒమృతంనామ
నగాత్మజాయాః।
లాలామయో యో మమతం బ్రవీషి సుధామయం
స్త్రీదశనచ్ఛదంత్వమ్। 22

నీవు కేవలము అక్షరాలు అని వేనినను చున్నావో అవి నాకు అమృతమయ దేవీనామములు. నీవు దేనిని (వనితాధరము) అమృతము అని భావిస్తున్నావో ఆది నాకు చొంగ అని తోస్తోంది.

ఉచ్చారయోచ్చాటిత పాతకాని నామాని జిహ్వే!
భువనస్యమాతుః।
తదా వదామో మధుచూతరమ్యా రామాధరాస్తే రుచయే
యదిస్యుః॥ 23

ఓ రసనమా! నీవు సదా దేవీ నామసంకీర్తనము చేయుము. ఆది సమస్త పాపహరము. దాని మాధుర్యము గ్రహించిన తరువాత నీకు లేనె, మామిడి, ఆరటి, వనితాధరము మరి రుచించవు.

ఆక్షేపమిష్టో రధికం విధత్తే పీయూషదోషా నభితోఒభిధత్తే
కాన్తాధరారబ్ధ దురన్తవాదః కపర్దికాన్తావర నామనాదః॥ 24

దేవీనామ సంకీర్తనం చేసి దాని అనుభవానందాన్ని పొందినవాడు చెఱకు రసమును, అమృత రసమును (వాటి) దోషములు చూపి తిరస్కరించును. కాంతాధరమును దీనితో పోటిపెట్టుట అసాహస్సదమగును. కపర్ది కాంతానామ సంకీర్తనము అనన్యమధురము. పాపహరము.

విశ్వాసహీనైస్సుతరామబోధ్యం నామాను భావం
నగకన్యకాయాః।
జయన్తు సిద్ధైరపి గీయమానం గాయన్త్య ఏతా ఉపజాతయోనః।

శ్రద్ధ, భ క్తి, నమ్మకము. ఇవిలేనివానికి తెలుపుట వ్యర్థము. వారికి విష యములు అర్థము కావు. సిద్ధులు, యోగులు దేవీనామ గాన మహత్వము నెరు గుదురు. అట్టి నామ సంకీర్తన ప్రభావమును తెలుపు ఉపఖ్యాతి వృత్తాలు సర్వో త్తమంగాప్రకాశించుగాక!

(నామ సంకీర్తన మహిమ)

ఇతి ఏకత్రింశః స్తబకః

ఇది ముప్పది ఒకటవ స్తబకము.

అష్టమం శతకమ్ : చతుర్థః స్తబకః

ఎనిమిదవ శతకము : నాలుగవ స్తబకము

విదధాతు సమ్పదంమే సకల జగన్నాథ నయనహారి జ్యోత్స్నాః
శీతోఽన్ధకారహారీహాసశశికశ్చి దజ్ఝరహితో మాతుఃll 1

పార్వతీ దరహాస కణంకరహితశశి శంకర నేత్రాలకు వెన్నెల వంటిది చల్లగ అంధకారమును తొలగించునది. ఆ హాస చంద్రుడు మాకు సంపదను చేయవలసినది.

కరుణారసార్ద్రహృదయా హృదయా న్తర నిర్మదచ్ఛవిచిస్మేరా।
ప్రమథేశ్వరప్రియతమా పాదప్రేష్యస్య భవతు కల్యాణాయ। 2

కరుణాంతరంగయు హృదయాంతరమున నిర్మల తరంగాలచే నొప్పు నగవుకల దేవి పాదసేవకుడగు ఈ కవికి కళ్యాణములు చేయుగాక!

కారణకార్యవిభేదాద్రూపద్వితయం తవాంబ యదృషిప్రో క్తమ్!
తత్రైకం భర్తు మిదం విహర్తు మన్యత్తు భూతభర్తుర్లనే। 3

ఓ జగన్మాతా! నీకు కారణరూపము కార్యరూపము, అని రెండు విధా తులు కలవు. అందు కారణరూపమున నీవి జగము నిర్మించి, భరించుదువు. కార్యరూపమున ఇందు విహరింతువు అనుభవించుదువు.

శ్రోతుం స్తోత్ర విశేషం భక్త విశేషంచ బోద్ధుమయ మీదృగితి।
దాతుంచ వాఞ్ఛితార్థం తవ మాత శ్చన్ద్రలోక రూపంభవతి 4

మాతా! స్తోత్రాలను వినుటకు, భక్తులకు బోధించుటకు, ఇష్టములను ఇచ్చుటకు నీకు చంద్రలోక రూపము కార్యరూప మగుచున్నది. చంద్రలోక మనగా సహస్రారమని భావము.

కీశకిశోరన్యాయాత్ కారణరూపం తవామ్బ యోగీదత్తే!
టతుకిశోరన్యాయాత్ భక్తం పరిపాసి కార్యరూపేణ త్వమ్॥ 6

ఆరాధన కీశ కిశోరము, మార్జాల కిశోరము - అని రెండు విధాలు. కోతి పిల్లలే తల్లిని పట్టి ఉంటాయి. తల్లి స్వేచ్ఛగా తిరుగుతుంది. పిల్లి తన పిల్లలను నోటకరచి తానే గమ్యము చేరుస్తుంది. ఇవే వాని భేదాలు. కీశకిశోరన్యాయంగా యోగి తానే జగదంబను పట్టి పీడక గమ్యం చేరుతాడు. ఇక్కడ లక్ష్యము కారణ రూపము. నీవే పిల్లివలె భక్తులకు లక్ష్యము చేరుస్తావు. ఇది కార్యరూపము. భక్తులు ఈ విధంగా తరిస్తారు. భక్తులకు, యోగులకు కల భేదం ఇది.

దృఢధారణానభేత్ త్వ చ్ఛ్యవతే యోగీ మహేశనయన
జ్యోన్నత్నే!।
నాయం మమేతి భావస్తవయది సద్యః సవిత్రి! భక్తం త్యజసి॥

శివుని నేత్రాలకు వెన్నెలవంటిదానా! పైని చెప్పిన రెండు మార్గాలలోను దృఢ ధారణ లేనివిడం పతనముంది. దృఢధారణలేకుండే యోగి పట్టుపీడిన కోతి పిల్లవలెపడి పోవును. భక్తుడు అన్యాసక్తుడైన నీవు వానిని ఉపేక్షించుతువు. అదే వారం పతనము.

శిథిలధృతిర్యోగీస్యా ద్బాహ్యార్థవిషయై నితా న్తమాకృష్టోయః।
స్వీయమతిర్లుప్యతే భక్తేఽహన్తా ప్రసారకలుషే మాతః॥ 7

యోగి బాహ్య విషయాసక్తుడు లేక భోగాసక్తుడు అగుట వాని ధారణ శిథిలమగుటకు కారణము. అహంకారము పెరిగిన యెడల భక్తుని భక్తి కలుషిత మగును. ఆర్పణము, సేవ లోపించును. దానిచే కలుషితుడు నీచే త్యక్తుడగును.

సాహంకృతిర్న భక్తిః స బాహ్యవిషయాధృతిర్న సర్వేశ్వరి!।
అవిజ్ఞానన్తావేతదృక్తో యోగీ చనైవ సిద్ధో స్యాతామ్॥ 8

అహంకారముతో నున్నవాడు భక్తుడు కాలేడు విషయాసక్తుడు యోగి కాజాలడు ఈ రెండు విషయాలను తెలియని భక్తుడు, యోగి సిద్ధులు కాజాలరు. తెలిసినవారు లోపాలను సవరించుకొని సిద్ధులు కాగలరు.

వ్యక్తిత్వాదపి యస్య ప్రియం త్వదీయం సవిత్రి!
పాదామ్భోజమ్।
సోఽద్భుతశక్తిర్భక్తో భగవతి! కిం కిం కరోతినాస్మిన్
జగతి 9

తన వ్యక్తిత్వం కన్నా నీ సేవ ఎవనికి ప్రియమో వాడు నిజమైన భక్తుడు. వాడు అద్భుతశక్తి కలవాడై లోకంలో ఏదైనా సాధించగలడు

వ్యక్తిత్వలోభ వివశే సిద్ధః కామోఽపి భవతి సమవచ్ఛిన్నః।
ప్రాప్తోఽపి సలిలరాశిం సలిలాని ఘటః కియన్తి సఙ్గృహ్ణీయాత్।

దేవీప్రసాదము లభించినా, వ్యక్తి అహంకార వివశుడగుటచే స్వల్పమగు కోరికలనే కోరును. కుండ సముద్రము చేరినా పరిమిత జలాన్నే గ్రహిస్తుంది.

జీవన్నేవ నరోయః సాయుజ్యం లేప్రయాతి శమ్భోః ప్రమదే।
సర్వే కామాస్తస్య ప్రయాన్తి వశమాశు పీతవివిధభ్రాన్తేః। 11

జీవించి యుండగానే ఎవడు నీ సాయుజ్యాన్ని పొందుతాడో వాడు భ్రాంతులను వీడి సంపూర్ణకాముడై శాంతిసందును.

వ్యక్తిత్వం తుభ్యమిదం మనీషయామే ప్రదత్త మధికారిద్యా।
బహుకాల భోగబలతో వివదతి దేహోమదమ్బ! కింకరవాణి?॥

ఓ మాతా! సంస్కార విశేషంచేత సంస్కరింపబడిన నా బుద్ధి నా వ్యక్తిత్వాన్ని నీకు అర్పణ చేస్తోంది. కాని, ఈ దేహము దానిని వ్యతిరేకిస్తూంది. అనేక కాలంగా అనేక భోగాలకు అలవాటుపడి బుద్ధిని అనుసరింపకుండా ఉంది. ఓ మాతా! నేనేం చేస్తాను? కర్తవ్యం నీవు ఆచరింపజేయుము.

స్థూలేన వర్త్మనాసహ సూక్ష్మా కలహం మతిర్నకర్తుం శక్తా।
సుతరాం బలవతి మాతర్బలాద్గృహాణ స్వయం త్వ
మస్మాత్స్వీయమ్। 13

స్థూలదేహము బలమైనది. బుద్ధి సూక్ష్మమైనది. అంచేత, బుద్ధికి శక్తి చాలదు. నీవు సర్వబలాఢ్యవు కాన, నీవే చర్య తీసుకొని స్థూలదేహము కూడ నీ వశమగు మార్గము నాచరింపుము దయచూడుము.

సర్వేషాం హృదియస్మాత్ త్వమసి ప్రాణాత్మికాఽమృ
తేశస్తస్మాత్।
అఖిల ప్రాణ్యారాధన మారాధన నిర్విశేష మగపుత్రి! తవ॥ 14

సర్వప్రాణులలోను ప్రాణరూపముగ నీవే ఉన్నావు. కాన, సకలప్రాణుల ఆరాధనము నిన్ను ఆరాధించుటయే అగును. అందుచేత, సర్వప్రాణి హిత మాచరింతును.

జుహ్వతి కేఽపి కృశానౌ తస్మాత్ప్రాప్తిస్తవేతి సమ్యఙ్నస్తః।
అవరే ప్రాణిషు జుహ్వతి సాఽత్ప్రాణాత్మికాఽసి
తేష్వన్తరితి॥ 15

(ఇది అంతర్యాగము)

కొందరు అగ్నియందు హోమము చేయుదురు ఆది ఉద్దేశించిన దేవతనే దెందునని భావించుదురు. నీవు సర్వప్రాణులందు ఉన్నావు కాన ప్రాణులలో హోమము చేయుట అనగా అర్పణము (ఆహారాదికమును ఈ బుద్ధితో చేస్తారు హోమము) ఇది ప్రాణాగ్నిలో హోమము.)

ప్రాణిష్వపియః ప్రాణం భూతాదిమనాది మాత్మనిస్థిత మనఘమ్।
సతత ముపాస్తేయోగీ తస్మిన్ హోమేన తేఽమృ!
తృప్తిస్సులభా॥ 16

అనాది సర్వభూతాంతరముందైన ప్రాణప్రాణమైన అమరహిత (పవిత్ర) రూపమును ఏ యోగి ఉపాసిస్తాడో ఆ ప్రాణోపాసనరూపహోమంచేత నీవు సులభ ముగ గ్రహింపబడుదువు. (ప్రాణకర్మలను ఆత్మసంయమనాగ్నిలో హోమము చేయుట ఉపాసనము.)

ఆత్మని యోఽమృ! శ్రేష్ఠేప్రాణే ప్రాణాన్జుహోతి
దహరాభిముఖః।
త్వద్రూపే హతపాపే తేనజితం సకల మీశచిత్రారామే॥ 17

ఈశ్వరచిత్రము నీవు విహరించే ఆరామము. అట్టి విహారంచేస్తున్న మారా! (ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి) నీ రూపైన శ్రేష్ఠప్రాణమందు దహరాభిముఖుడై

సకల ప్రాణాలను హోమం ఎవడు చేయునో వాడు సకలమును జయించును నీ ప్రసాదమును పొందును. శ్రేష్ఠప్రాణమందు వాగాదికర్మలను సంకల్పాదికమును లయము చేయుట హోమము. క్రమంగా తొన్ని వివరిస్తున్నాడు.

ఉపసంహృత మఖిలేభ్యో విషయేభ్యో నిర్మిమేషమన్తః కృష్టమ్।
హృది దృఢపదేన చక్షుస్త్వద్రూపే హూయతే మదమ్బ!
ప్రాణే। 18

హృదయమునుండి నివృత్తమయి హృదయాభిముఖమైన రెప్పపాటులేని చూపు హృదయాసక్తమగును శుద్ధమగు నేత్రకర్మ ప్రాణాగ్నియందు హుతమగును. (ఇది అంతర్యాగము.)

అన్తస్సర్వం నిగూఢం శ్రేష్ఠ ప్రాణస్యదేవి! తవ భాగస్య।
శ్రుణ్వాదివ ప్రణవాఖ్యం శ్రవణం తత్రైవ భవతి జగదమ్బ!
హుతమ్॥ 19

ఓ దేవీ! శ్రేష్ఠప్రాణరూపమైన నీయందు నిగూఢముగ నున్న ప్రణవ స్వరాన్ని వింటున్నట్టు ఏ యోగి శ్రవణేంద్రియాన్ని ఉపయోగిస్తాడో వాడు ప్రణవాగ్నిలో జగమును హోమము చేయుచున్నాడు సర్వశబ్దములకు మూలమగు ప్రాణప్రణవాగ్నిలో సర్వశబ్ద హవనము. (జగద్భవనము) (ఇది ఉద్గీథోపాసనా భేదమందురు)

సర్వేషాం మన్త్రాణాం స్తోత్రాణాం చేశచిత్తనాథే ప్రకృతౌ।
గూఢం సదా స్వరన్త్యాం ప్రాణన్త్యాం త్వయి జుహోతి మౌనీ
వాచమ్। 20

సర్వమంత్రములందు స్తోత్రములందు గూఢముగ ధ్వనించు ప్రాణశ్వసన మందు (ఇదే దేవీరూపము) తాను మౌనియై వాక్కులను హోమము చేయును. ఆర్టివాడు ధన్యుడు.

దేహేస్థలతి మనశ్చే ద్విషయేమ హుతం దదాతి విషయాత్మ
త్వమ్।
ఆవృత్తం యది దేహాత్సాక్షాయాం త్వయి హుతం
త్వదాకృతి భవతి॥ 21

మనస్సు బాహ్యదృష్టితో నున్న ఇంద్రియాలు విషయాలను గ్రహించి ద్వంద్వ భావాలను కలిగిస్తాయి. ఇదే బంధము. ద్వంద్వ మోహము. మనస్సు ఇంద్రియాలను విషయముల నుండి మరలించి అంతర్ముఖమైన, సూక్ష్మమైన నీ రూపమందు హోమము చేసినట్లగును. అప్పుడవి నీ రూపమువలె అగును. కాన, అంతర హోమము ప్రశస్తము బాహ్యహోమము సంసారము.

త్వగ్రసనఘ్రాణా నామనుభూతీః ప్రాణశక్తి సాత్కుర్వాణః।
కం నార్పయతే భోగం భగవతి! తే సర్వలోకపార్థివ వనితే।

ఓ సర్వలోక రాజ్ఞీ! జ్ఞానేంద్రియాలను, విషయాసక్తములను కానీయక మరలించి, లోపల ప్రాణశక్తి రూపంలో ఉన్న నీయందు అంతర మననంతో మరల్చిన యెడల అది నీ రూపారాధన మగును. అన్ని అనుభూతులకు ప్రాణశక్తి మూలము. కాన నిది హోమము, అర్పణము, ఆరాధన అగును.

గచ్ఛన్ కుర్వన్ విసృజన్ రమమాణశ్చామ్బ! సకలలోకాధీశే।
యః కేవలాం క్రియామపి చిన్తయతే తేన నిత్యయజ్ఞః
క్రియతే। 23

సకల భువనేశ్వరీ! ఎవడు కాళ్ళతో నడచుచు, చేతులతో చేయుచు వాసన చూచుచు, వినుచు క్రియల నాచరించుచున్నాడో వాడు ఆవ్యాపారము లందగు క్రియా సామాన్యమును మాత్రము గమనించుచు క్రియా విశేష భావమును వీడునో వాడు సర్వ వ్యాపారములను నీయందు హోమము చేసి నిత్యయాగము చేయుచున్నాడు. ఇంద్రియా ఇంద్రియార్థేషు వర్తన్తే ఇతి ధారయన్.

సర్వేషామగ్నీనాం ప్రాణాగ్నిస్తవ విభూతి రుక్తః శ్రేష్ఠః।
తస్మిన్హుతంతు సుహుతం ద్రవ్యాణి, ధియః క్రియాశ్చ మన్త్రాః
ప్రణవః॥ 24

సమస్తాగ్నులలో ప్రాణాగ్ని శ్రేష్ఠమైనది. అది నీ విభూతి. అందు ద్రవ్యము, ఆలోచనలు, క్రియలు, మంత్రం, ప్రణవము అన్నియు అర్పణచేసిన హుతములగును. అదే సుహుతము. ఇది యాగముల సూత్రము. వీటిని గీత సర్వేస్యేతే యజ్ఞవిదః అని వివరించింది. నాయంలో కోస్య యజ్ఞస్యఅని తెలిపింది.

ఆర్యాగీతానామయ మధరీకృత మధుసుధాది మాధుర్యరసః।
వర్గో గణపతి వదనా న్నిష్క్రాన్తో భవతు శర్వసుదృశః
ప్రీత్యై॥ 25

తేనె, అమృతము మొదలగువాని కన్న అతి మధురములు, గణపతి కృతములు అగు ఈ ఆర్యాగీతములు భవకాంతకు ప్రీతిని కలిగించు గాక।

(ఆంతర్యాగ వివరణలు కల భక్తియోగ వివరణము).

ద్వాత్రింశః స్తబకః సమాప్తః
ముప్పది రెండవ స్తబకము సమాప్తము.
ఇతి శ్రీ మహర్షి రమణ భగవత్పాదాన్తే వాసినో
వాసిష్ఠస్య నరసింహసూనోః గణపతి మునేః
కృతా ఉమాసహస్రే అష్టమం శతకమ్
సమాప్తమ్
సర్వతన్త్ర స్వతన్త్ర అయలసోమయాజుల
నరసింహ శర్మచే రచింపబడిన లఘు వ్యాఖ్యయు
సమాప్తము

నవమం శతకమ్ : ప్రథమః స్తబకః
తొమ్మిదవ శతకము : మొదటి స్తబకము

సుధాం కిరన్తోఽఖిలతాప హారిణీమ్
తమోహరన్తో పటలేన రోచిషామ్।
శ్రియం దిశన్తో దిశిదిక్ష్వసఙ్ఖ్యామ్
జయన్తి శీతాద్రి సుతాస్మితాఙ్కురాః। 1

అఖిల తాపహరమగు సుధను ప్రసరించునట్టి కిరణములచే తాపమును హరించునవి, ప్రతిదిక్కులందు శ్రియమును కలిగించునవి అగు మాతామందహాస అంకురములు సర్వోత్తమంగా ఉన్నవి.

కృపాకటాక్ష స్తవకేనవాఽప్యతే
మహేశభద్రాన్తపురన్ధ్రి! కర్మణా।
నిరన్తరం మన్త్రిజపేన వామతేః
విశోధనేనోత మనోర్పణేనవా। 2

సత్కర్మ, సదా మంత్రజపము, మతిశోధనము, మనసు నర్పించుట, వీనిలో ఏ ఒకదానిచేతనైనా నీ కటాక్షమును పొందుట సులభమగును.

విశోధనాద్దేవి! మతేః ప్రగృహ్యసే
మనోర్పణేనేశవధు ప్రసీదసి।
జపేన మంత్రస్య శుభస్య వర్ధసే
జగత్త్రయీదాత్రి! కలేబరాన్తరే। 3

మతిశోధనచే నీవు గ్రహ్యవగుదువు. దానిచే అసద్వృత్తులు నశించి సద్వృత్తులు వృద్ధినందును అప్పుడు బోధ ఏకరూప అగుటచే నీవు గ్రహింప బడుదువు. అర్పణముచే దేవి ప్రీతురాలగును. వ్యక్తిత్వమందు ఏమాత్రము కాసింవరాదు. తాంత్రికమంత్రజపము ప్రాణశక్తి దీపనమునకగును. ఇది మహా మంత్రజపము. అట్టి జపత యొక్క శరీరము లోపం భగవతి స్వయముగ అవి వ్యక్తమగును.

మనః ప్రతాపస్య భవిత్య సంశయమ్
ప్రవర్ధనం వైదిక మన్త్ర చిన్తనమ్।
ప్రశస్యతే ప్రాణమహః ప్రదీపనే।
దయాన్వితే తాన్త్రిక మన్త్ర సేవితా॥ 4

వైదిక శుక్ర జపము భావదీప్తిని కలిగించును. తాంత్రిక జపము ప్రాణ శక్తిని పెంచును.

తవామ్బికే తాన్త్రికమన్త్రముత్తమమ్।
స్తవాతిగం యః కనకాఙ్గి! సేవతే
విచిత్రయన్త్రాదివ వైద్యుతం మహ
స్తతో వినిర్యద్భువనం విగాహతే। 5

ఓ మాతా! తాంత్రిక మంత్రము స్తుతికన్న భిన్నము, ఉత్తమము. కాన, దాని జపముచే ప్రాణశక్తి దీప్తమగును. దాని వలన వైద్యుతశక్తి జలమునుండి పుట్టి జగమును వ్యాపించునట్లు జపముచే ప్రాణశక్తి పెరిగి వైద్యుత తేజమువలె నది శరీరమున, లోకమున కూడ వ్యాపించును

న తస్య చేతో వికృతే ర్వశేభవేత్
న తస్య దృష్టిర్విషయై ర్వికృష్యతే।
న తస్య రోగై రవకృష్య తేవపుః
సవిత్రి! యస్తే భజతే మహామనుమ్ 6

తాంత్రిక మంత్రపరుడు వికారాన్ని చెందడు. దీరుడు అగును. దృశ్యాది విషయములు అతనిని ఆకర్షింపజాలవు. వాని శరీరము రోగాదులకు వశము కాదు. "నతస్యరోగః న జరా న మృత్యుః" అని శ్రుతి చెప్పుచున్నది.

స్మరన్తి మాయాం గగనాగ్ని శాన్తిభిః
సహోచ్చ భాసా సహితాభి రమ్బి కే।
తథా రసజ్ఞాం దృహిణాగ్ని శాన్తిభిః
భణన్తి దోగ్ధ్రీంతు ఖ షష్ఠ బిన్దుభిః॥ 7

సహాచ్ఛ భాసా సహితాభిః = బిందుయుతాలైన, గగనాగ్ని శాన్తిభిః = 'హ' 'ర' 'ఈ' 'హ్రీం' అను మాయాబీజమును చెప్పుదురు. అచ్ఛ భాసా చంద్రేణ = బిందువుతో కూడిన, దృహిణ, అగ్ని శాన్తిభిః = (బ్రహ్మ - అగ్ని - శాంతి) 'క' 'ర' 'ఈ' క్రీం అను రసజ్ఞ బీజమును చెప్పుదురు. 'ఖ' షష్ఠ బిందుభిః = ఆకాశ, షష్ఠస్వర బిందువులచేత 'హ' 'ఊం' 'హూం' అను దానిని దేను బీజమందురు. హ్రీం కారము మాయాబీజముగాను, క్రీం కారమును రసనాబీజముగాను, హూంకారమును ధేను బీజముగాను చెప్పుదురని భావము.

(ఈ మూడును జపార్హమగు దేవీ మన్త్రాలు.)

అథణ్య తాద్యా భువనేశ్వరీ బుధైః
అనన్తరా మాతరగాది కాలికా।
ప్రచణ్డ చణ్డీ పరికీర్తితా పరా
త్రయేఽప్యమీ తే మనవో మహాఫలాః॥ 8

అందు మొదటిది 'హ్రీం' అను భువనేశ్వరీ మంత్రము. రెండవది రసజ్ఞా బీజమగు 'క్రీం' బీజము కాళికామంత్రము. మూడవది 'హూం' అను ప్రచండ చండి మంత్రము. ఇవి కూడాను మూడు బీజాక్షరాలు. మూడు మంత్రాలు. ముగ్గురు దేవతా మూర్తులు - గొప్ప ఫలాల నిచ్చునవి

ఉపాధిభూతం శుచినాభసంరజో
దధాతి సాఽద్భువనేశ్వరీ పదమ్।
తదాశ్రయా వ్యాపకశక్తి రద్భుతా
మనస్వినీ కాచనకాలికేరితా॥ 9

సర్వలోకానికి అధిష్ఠానమై శుద్ధమగు పవిత్రమగు ఆకాశమందలి రజము భువనేశ్వరీ పదబోధ్యము. దాని నాశ్రయించి పరిణామ హేతువగు మహాశక్తి అనిర్వాచ్య ప్రజ్ఞయే కాళికాబ్ద బోధ్యము. చిచ్ఛక్తియే కాళిక.

అమర్త్యసామ్రాజ్య భృతః పురన్ధ్రికా।
విశాలలోకత్రయ రఙ్గనర్తికా।
పరాక్రమాఢ్యా మధినాయికోచ్యతే
ప్రచణ్డ చణ్డీతి కలా సవిత్రితే॥ 10

దేవరాజ్ఞాధివతిని శుద్ధపునది భువనత్రయ రంగనర్తకి. పరాక్రమాంకు అధినాయిక అయిన ఆ దేవీ కళయే ప్రచండచండి అని వ్యవహరింపబడుతూంది. క్రియాశక్తి ప్రధానమైనది ప్రచండ చండి వ్యాపక జ్ఞానశక్తి కాళి, ఉభయ మూలము భువనేశ్వరి - అని భావము ఇవి మూడూ మహామంత్రాధిదేవతా విభూతులు. మహాఫలదాతలు.

స్మరన్మమం రోదితి భక్తిమాంస్తవ
ప్రగృహ్యపాదం మునిరమ్బ! లమ్బతే।
ఫలం చిరాయ ప్రథమః సమాప్నుయాత్
పరో మరన్దం పదవీవ విన్దతి। 11

భక్తి కలవాడు నీ మంత్రజపం చేస్తూ తరిస్తాడు. ముని నీ పాదము పట్టి పీడకుండును. భక్తుడు దీర్ఘకాలమునకు ఫలము పొందును ముని పదము పట్టిన తక్షణము నుండి పాదరస స్ఫూర్తిని పొందును.

పదం తవాన్విష్ట మనేకదా ముదా
హృదన్తరే స్పృష్ట మివేద మమ్బికే!
పలాయతేఽధోఽహ మనన్తరం శుదా
పరాత్పరే రోదిమి మన్త్రశబ్దతః 12

నీ పాదమును పట్టి హృదయాన్తరమున నేను అనేక పర్యాయములు నీ రూపమును గాంచితిని. కాని, స్పష్టముగ అవగతము కాలేదు. కాని, నా అహంకార పతనము జరుగుచున్నది. నీ మంత్రజపము చేసితిని. ఇట్లు ఆత్మ నిష్ఠను మంత్రజపమును చేయుచునే ఉన్నాను.

భణన్తి నన్తో మరుతాం సవిత్రి! తే
మహామనుం త్వత్పదభాస్కరాతపమ్।
తతో హి మూలా త్స్వర ఏష నిర్గత
స్తపత్యమోఘం జరయన్మహోమయః॥ 13

ఓ ప్రచండ చండి! నీ మంత్రము నీ పాదమే అగు సూర్యప్రకాశముగా అంటున్నారు. కాననే, ఆ పాదకాంతులు మంత్రనాదములు పాపములను రూపు లేకుండ చేయుచున్నవి.

సవిత్రి! సాక్షాచ్చరణస్య తే ప్రభామ్।
విదారయం స్తజ్జనిమూల మార్గణే।
ముహుర్ముహుస్సోఽహ మజే! ధృతోద్యమః
పథా మహర్షి రమణో బభాణ యమ్॥ 14

ఏ మార్గమును గురువులు రమణ మహర్షులు తెలిపిరో, ఆ మార్గముననే నేను నీ పాదస్వరమును ఆధారముగ మూలమును అన్వేషించితిని. (మంత్రనాద మూలాన్వేషణమే తపస్స్వరూపమని ఉపదేశము.)

అహమ్పదార్థో యది చిల్లతా తతా।
కిమేష దోగ్ధ్రీమను భావతోఽపరః।
అహం యది ప్రాణనినాద వైఖరీ
నకూర్చ ఆఖ్యాతు మసేతి శక్యతే॥ 15

"అహం" అను పదమునకు అర్థము చిత్స్వరూపము. ధేనుబీజమైన హూంకారరార్థమును చిద్రూపమే. అందుచేత, అహం శబ్దము, ప్రాణనాదము, హూంకారము అనునవి ప్రాణనాదములే. భేదము లేదు. కూర్చ అనునది హూం కారము.

పరేతు యాం చేతనశక్తి మామన
న్త్యభాణి సాకుణ్డలినీతి తాన్త్రికైః।
విలక్షణానామ చమత్కృతిర్జడాన్
ప్రతారయత్యాగ మసార దూరగాన్॥ 16

ఏది చేతన శక్తియని వివరింపబడినదో, దానిని కుండలినీశక్తి అని తాంత్రికులు చెప్పుదురు. ఇది చమత్కార కథనము. కాని, పామరులు మోసపడి విన్నములని తలంతురు.

భవత్య భిజ్ఞానుభవః ప్రబోధినా
మతీవ సూక్ష్మాను భవశ్చ యోగినామ్।
కరంగతాస్సర్వ విదాశ్చ శేరతే
మహేశ్వరీ మన్త్రిపరస్య సిద్ధయః॥ 17

జ్ఞానులకు అపరిచ్ఛిన్నానుభవము కలుగును. దేహము, బయట అను భేదము గోచరము కాదు దేశకాలాదులును అర్థములు కావు. అది షట్చక్ర మార్గగాములగు యోగులకు సూక్ష్మమై అంతరదృష్టి గమ్యమగును మంత్ర వరులకు సిద్ధులన్నీ హస్తగతమగును

సహస్ర సంఖ్యాని జనూంషివా మమ
ప్రియాణి భక్తిస్తవచేదృవే భవే।
తవస్మృతిం చేద్గలయేన్న సమ్మదమ్
కరోతి మోక్షోఽపి మమేశవల్లభే। 18

నాకు ఎన్నైనా జన్మలు కలుగనిమ్ము. కాని, ఏ జన్మ యందైనను నీ స్మరణము విస్మృతము కారాదు అట్లు నీవనుగ్రహించిన నాకు మోక్షము లేదు. నీ స్మృతి లేని మోక్షము నా కానందము నీయదు. ఆనందరూపిణి కాన ఆమె స్మృతియే మోక్షము.

వినైవ దృష్టిం యది సత్ప్రశిష్యతే
న సత్తయాఽర్థః ఫలహీనయా త్వయా।
ఇదంతు సత్కిన్న్వనతో విశిష్యతే
న తాత ముక్తోఫలయోస్తదా భిదా। 19

ప్రజ్ఞ లేకున్న సత్తా మాత్రమే ముక్తి అని అంటే ఉనికి మాత్రమే మోక్ష మగును. అనుభవము లేదు. అట్టి సత్తు ఆసత్తుకన్న భిన్నము కాదు. కాన, నేను ఉన్నాను అను ప్రజ్ఞతో ఉండుట ముక్తి అగును. అట్లు కాకున్న ముక్తునకు, రాతికిని భేదము లేదు.

ఋదాం నివృత్తిర్యతి ముక్తిరిష్యతే
సుఖప్రవృత్తిర్యతినాత్ర విద్యతే।
సదేవ చేత్తత్ర మతిర్న్నభాసతే
జడం విముక్తా ద్వచనైవ భిద్యతే। 20

శోకనివృత్తి మోక్షము అన్న, ఆనంద మందు భానింపదు. అప్పుడు ముక్తునకు బద్ధునకు భేదము లేదు. కాన, ముక్తియందు దుఃఖనివృత్తియే కాదు ఆనంద ప్రవృత్తియు ఉండును. కేవల సత్తామాత్రమేకాక చిత్తు కూడ ఉండును. అదే జ్ఞానము, ఆనందమున్ను.

మతిః పరాచీ వ్యవహార కారణం
భవేత్ప్రతీచీ పరమార్థ సమ్పది।
ఉభే దిశౌ యస్య మతిర్విగాహతే
పదా చ మూర్ధ్నా చ స సిద్ధ ఇష్యతే 21

బాహ్యదృష్టి లోకవ్యవహారము అంతర్ముఖ దృష్టి వరమార్థ సంపదకు కారణము. ఎవడు రెండు స్థితులను అనుభవించునో వానికి శిరసునందలి మనసు చేతను (సహస్రారము చేతను) హృదయమందలి పదాసిద్ధియు అనుభవమగును. జీవన్ముక్తునకు లోక వ్యవహారములు జరుగుచునే ఉండును. కాని, వాని అనుభవంలో సుఖదుఃఖాది ద్వంద్వ మోహము బాధాకరము కాదు. చ్యుతిలేని ఆత్మాను భవము బానించును. కాన అతడు ముక్తుడగును. ముక్తావస్త జడతుల్యము కాదు.

రూఢం పదం యస్యమతేః సదాన్తరే
సనాధియోఽగ్రేణ బహిశ్చరన్నపి।
సవిత్రి మగ్నస్త్వయి సమ్ప్రకీర్త్యతే
నతస్యభీః సఞ్చరతోఽపి సంసృతేః 22

హృదయమున స్థిరస్థితిని పొందిన వ్యక్తి బాహ్య విషయములందు సంచరించుచున్నను అవి వానిని బాధింపవు. ఆత్మనిష్ఠ చెందిన వ్యక్తికి లింగభంగము ధర్మచ్యుతి కలుగవని భావము. నిష్ఠ నిత్యమగును.

విచిన్తనే చిన్తనశక్తి మద్భుతాం
విలోకనే లోకనశక్తి ముజ్జ్వలామ్।
ప్రభాషణే భాషణశక్తి ముత్తమాం
నిధాలయం స్త్వాం విషయై ర్నజీయతే। 23

విషయములను చూచునప్పుడు దర్శనమందగు చిత్రరూపమును, విచిన్తనమున చిన్తనరూప చిత్కళను, మాటాడునప్పుడు వాచకళ శక్తిని చూచుచు ఉండుటచే ముక్తుడు లోకవ్యవహారములందున్నను చ్యుతుడు కాడు. ధర్మచ్యుతి జరుగదు నీ చిచ్ఛక్తియే వ్యాపారవంశమగును. నీ నింకదను వీడదు.

విలోకమానస్య విలోకనం కవేః
విలోక్యమానేషు విహాయసక్తతామ్।

విలోచనే సన్నిహితా నిరన్తరం
విధూతభీతిర్విబుధస్తుతాశివా। 24

చూడబడే ఆకారాదికమందు చూపు ఉండదు చూచేవాడే చూడబడుతాడు లేదా, చూపు చూడబడుతుంది. విషయసంగము లేక ప్రవర్తించువానికి సన్నిహితమై మాతృమూర్తి భయాన్ని నివారించి, సుఖముల నాచరింపచేయును.

అయం భయానాం పరిమార్జక స్సతాం
నమస్త పాపౌఘ నివారణక్షమః।
మనోజ్ఞ వంశస్థగణో గణేశితు
ర్మనో మహేశాబ్జ దృశోధినోత్సలమ్ 25

సజ్జనులకు భయమును తొలగించునది, పాపములను నివర్తింపచేసేది, మనోహరమగు వంశస్థగణము (ఈ వృత్తాలు) పరమేశ్వరి మనస్సును తృప్తి పరచుగాక!

(ఇది మన్త్రములు, జపము, యాగము, అర్పణము, ముక్తి అనువాని వివేచనము సూచించు స్తబకము.)

త్రయస్త్రింశః స్తబకః సమాప్తః
ముప్పదిమూడవ స్తబకము సమాప్తము

నవమమ్ శతకమ్ : ద్వితీయః స్తబకః
తొమ్మిదవ శతకము : రెండవ స్తబకము

విదితమహిమా విశ్వాధానా దనేక విధాద్భుతాత్
ప్రథితచరితః శర్వాలోకప్రతాప వివర్ధనాత్।
ప్రకటితగుణః పాపధ్వాన్త ప్రసార నిరోధనాత్
ప్రదిశతు శివాహాసో భాసాంనిధిః కుశలాని మే। 1

అనేకాద్భుత సన్నివేశాలతో జగమును సృజించుటచే నీ హాసమహిమ విశదమగును ఈశ్వరబలప్రవర్ధకము, పాపములను నశింపచేయుటచే గుణవత్తరము అగు దేవీహాసముల కాన్తినిధి కుశలేమానికి అగుగాక!

హృదయకరుణయా పూర్ణా బాహ్వోర్బలేన మహీయసా
పదకమలయోర్లక్ష్మ్యా భక్తైర్జనైరుపజీవ్యయా।
ముఖనితకరే లావణ్యేన త్రికోణ దృశాంబలమ్
బహువిదధతా కాళీమాతాఽవతాత్ పదసేవినమ్। 2

నీ హృదయము కరుణతో నిండినది. బాహువులందు బల మపారము. భక్తజనులను రక్షించి సంపదనిచ్చు పాదములు,ముఖమున త్రినేత్రునకానందము నిచ్చు లావణ్యము - ఈ విధంగా కర్మం నాచరించు మాతా కాళీదేవి పాదసేవకులను రక్షించుగాక!

జగదధిపయా సిద్ధం దోగ్ధ్ర్యాఽథవోత రసజ్ఞయా
మునిజననుతం దేవీమన్త్రం జపేద్యది మానవః।
అమృతజలదీ భూతః పూతః వియోగవిశేషవిత్
స ఇహ వసుధాలోకే ధారాగిరా మభివర్షతి॥ 3

రసజ్ఞ లేక దేను అను బీజమంత్రములలో నొక్కదానిని జపించి భువనేశ్వరిని, కాళిని, ప్రచండ చండినిగాని సేవించి పవిత్రుడు, ప్రయోగకుశలుడును అగు మానవుడు అమృతధారవంటి వాగ్ప్రవాహము కలవాడగును. (రసజ్ఞ క్రీడి దీమహీం.)

ఇమమభిముఖీ భూతాశాతోదరీ కమలాలయా।
హయగజఘటాపూర్ణాభ్యర్ణం సమేత్య నిషేవతే
స విబుధమిదం విశ్వం తస్య ప్రయాతి పునర్వశమ్
ప్రథితయశసాం సిద్ధీనాం చాప్యముం భజతేఽష్టకమ్ 4

ఈ దేవీ మంత్రవరులను లక్ష్మీదేవి అనుగ్రహించి గజాశ్వమగు నైశ్వర్యమును నిచ్చును. వాని ఆజ్ఞ లోకులు పాలింతురు. దేవతలు వాని వశవర్తులగుదురు అణిమాది సిద్ధులు వానికి వశమగును.

సువిమలధియస్తస్య క్రోధాద్ దృగమ్బుతడిద్యుతీ
రిపు జనవధూగర్భాభోగో భవేదుత పాణ్డురః।
సపది భువనవ్యాప్తం చాపైః ప్రమాణపురస్సరం
భణిత మజరం భద్రం జ్యోతిః పరం హృది భాసతే॥ 5

దేవీ మంత్రపరునకు బుద్ధి నిర్మలమగును వాని శత్రుస్త్రీల ముఖము లందు బాష్పబిందువు లేర్పడి ముఖము ధాయా హీనమగును. వాని ఆజ్ఞను విశ్వాసులు ఆదరింతురు. వాని హృదయమున ఆ వరాత్పరుని జ్యోతిరూప భాసము సంపదకు శత్రునాశనమునకు హేతువగును.

ఆదయ మరిభిః క్రాన్తే రాష్ట్రే త్వమీశ్వరి! రక్షికా।
సుమశరముఖైర్భూతే చిత్తే త్వమీశ్వరి! రక్షికా।
ప్రబలదురితైర్గ్రస్తే వంశే త్వమీశ్వరి! రక్షికా
ప్యస్సృజతిజలం మేఘే మోఘే, త్వమీశ్వరి! రక్షికా॥ 6

నిర్దయులగు శత్రువులు రాష్ట్రము నాక్రమించిన రక్షించుదానవు నీవు. మనసు మన్మథాయత్తమై వికలమైన రక్షించుదానవు నీవు. కులము పాప చేష్ట లతో మలినమైన రక్షించుదానవు నీవు. అనగ్రహమున రక్షించుదానవు నీవు. సర్వావదలను తొలగించి రక్షించుదువు. దాని మూలము నీయందలి భక్తి అగును.

భగవతి! నిజౌ సాక్షాత్పుత్రౌ బృహస్పతి పావకౌ
గణపతి గుహావేతౌ వేషాన్తర వ్యవహారతః।
భరతధరణీ భఙ్గే హేతోః కృత సమ్భవౌ
కలకలయుతే కాలే దేవి! వ్యథాః కథయ ద్రుతమ్। 7

బృహస్పతి, పావకుడు (బ్రహ్మణస్పతి, అగ్ని) నీపుత్రులు వారు భారత దేశము వ్యాకులముగ నున్న ఈ తరుణంలో భూలోకమున జన్మించారు. ఆలసిం వక వారు చేయవలసిన కార్యములను ఆదేశించి చేయించుము.

సమయమయి తే ధృత్వా పాదామ్బుజం రమణః సుతో
గిరివరగుహాస్వన్తః శాన్తోనయేద్యది నాద్భుతమ్।
స్థలవిరహతః స్వీయస్థానే కిమత్ర సమాగతో
నవదసి కుతః కార్యం తస్మై కులాచలకన్యకే। 8

రమణమహర్షి నీ పుత్రుడు. అతడు శోణ నగమున ఆత్మనిష్ఠతో శాంత ముగ నీ ఆజ్ఞలకై వేచియున్నాడు. స్వస్థానము వీడి ఇచ్చట జన్మించుటకు కారణమును వానికి తెలుపకున్నావు.

పరిభణతి చేచ్ఛిష్య వ్యూహే మహాద్భుత సజ్గతీ:
జనని! రమణో యోగీశానస్తతో బహునో ఫలమ్।
అమితతమయా దృష్టేఃశక్త్యాకదాసరణిం నయే
దపథపతితం ధాత్రీలోకం తదేవ వదామ్యికే॥ 9

రమణ మహర్షి శిష్యులకు అనేకాద్భుత విషయాంను తెలుపుచున్నాడు. దానివలన మేము (శిష్యులము) బహు ఫలముల నందితిమి. మేము మార్గమును పిడి ఉన్న యెడల, తగు మార్గమును నీ కరుణాదృష్టితో చూపి రక్షింపుము.

అహమిహకుతో హేతోర్జాతో విషణ్ణతమే స్థలే
చరణకమలచ్ఛాయాం మాయాధిరాజ్ఞి! విహాయ తే।
పరమకరుణో మోరఃశాపః కిమేష నవత్రి! తే
కిమపి భువివా కార్యం కర్తుం నియోజితవత్యసి॥ 10

నీ పాదముల సమీపమున నీలోకమున ఉన్న నేను ఈ మానవలోకమున కేంవచ్చితిని? నీ దయలేని శాపమా? లేక భూమియందు నేను చేయవలసిన కార్యములున్నవా? తెలుపుము.

వ్రజతి విలయం స్నేహో దూర ప్రవాస వశాదితి
ప్రవదతి బుధఃకశ్చిత్సత్యం ప్రభాతి తదమ్యికే!
భగవతి నిజేకుక్షౌ జాతం దివో ధరణీ గతమ్
స్మృతినరణితో దూరే హాహా! కరోషి రుషా యథా॥ 11

దూరముగా ప్రవాసమందున్న యెడల స్నేహము తగ్గిపోవును అను మాట నిజమనిపించుచున్నది. నీ లోకమును వీడి ఈ మనుజ లోకమును పొందిన నాపై నీకు ఆదరాభిమానాలు దూరమగుటచే తగ్గినవి. పుత్రునియందు ఇంత రోషమేల తల్లి?

మమతు విమలాహ్యద్యా విద్యా మహేశ్వరి! యాఽభవ
న్మనసిచ పరాచిత్రా శక్తి శ్చిరన్తని! యాఽభవత్।
వచసిచ మహద్భాగ్యం శ్లాఘ్యం యదీదృశమేఽభవత్
తదయిగలితం మత్తో విత్రత్రయం భవతో భువి॥ 12

నీవద్ద నున్నప్పుడు విమలమగు హృద్యమైన విద్య భాసించెడిది మానస మున విచిత్రమైన శక్తి భాసించెడిది. వాక్కునందు అద్భుత ప్రభావముండెడిది. ఇట్లు హృదయము మనస్సు, వాక్కు మహా ప్రభావముతో విత్త్రతయ మహా భాగ్యమున నుండెడివాడను ఈ లోకమున నామూడును తొలగినవి. దానికి నీనుండి దూరమగుటయే కారణము.

కృతమయి మయా పాపం ఘోరం సుకర్మసు సజ్జినామ్
యదహమదయో విఘ్నం న్యాణాం ముహుర్ముహురాచరమ్।
అతికటుఫలం తస్యాశ్నామి శ్రితో నరవిగ్రహమ్
ప్రమథ నృపతేర్జాయే। మాయే। జనన్యవ మామిమమ్। 13

నేను వినాయకుడను. సజ్జను లాచరించు కర్మలకు అనేకములగు విఘ్నము లను కలిగించి, మహా పాపము చేసి ఉండును దాని ఫలమే ఈ జన్మయు ఈ అనుభవము కావలయును ఓ జనని। జగన్మాతా। మాయాదేవి। నన్నా ఆపద నుండి రక్షింపుము

న భవసి దృశో ర్మార్గే లోకాధిరాజ్ఞి। కుతో గిరో
న చ బహుకృపే స్వప్నేవా త్వం ప్రయచ్ఛ సి దర్శనమ్।
అపనయసి నో సన్దేహం వా పరోక్ష కృపావతా
దపి సురనుతే। లగ్నా కార్యాన్తరే కిముతాదయా। 14

ఓ దేవి। నిన్ను ఆశ్రయించిన వీనికి నీ దర్శనము నేటికి లభింపలేదు. పోని, స్వప్నమున దర్శనమిచ్చి మాటలాడి ఆదరింపలేదు మా సందేహములు తొలగలేదు. మా మొర నీవు ఆలకింపలేదా? లేక, దయ తప్పినదా? తెలుపుము

నిరవధిశివే। మహాత్మం తే భణన్తి మహర్షయో
మనసి కరుణాననూనా తే యథా ప్రథితాః కథాః
తదిదమఖిలం మిథ్యాస్యాదిత్యసాధ్య ముదీరితుం
యదసి విముఖీ పుత్రే కిం వా భవేదిహ కారణమ్। 15

అమ్మా। నీవు కరుణానిధివి। భక్తులపాలిట కల్పతరువువు అని ఋషులు గానం చేసేరు. అనేకంగా కథలు పెద్దలవలన ఆలాగే వింటున్నాము. ఇవన్నీ

అసత్యములనియు త్రోసివేయఁజాలము. కాన, ఈ పుత్రునియందు విముఖురాల వగుటకు కారణము వివరింపుము.

భువన భరణం నాల్పం కార్యం నదేవి! తవక్షణో
గురుచ బహులం కృత్యం తవాస్తినతన్మృషా।
న తవ కఠినం మౌనం నిన్ద్యం తథాఽపి న పార్వతి
స్మర సకృదిమం దీనం పుత్రం తదేవ మమాధికమ్॥ 16

ముల్లోకముల కార్యములను తీర్చిదిద్దు పని నీది. అది అల్పమైనదికాదు. నీకు సమయము చిక్కదు. నీవు దినమూ చేయవలసిన పనులనేకము లుండును. అవన్నీ సత్యమే కాని, నీవు మాటలాడక ఇట్లుండుట తగనివని అని చెప్పక తప్పదు. పోనీ, దీనుడైన ఈ పుత్రుని స్మరింపుము. అది చాలును.

న భవతి సుధాధారా వర్షాదయం ముదితస్తనౌ
మధుమదముషాం వాచాం సర్గాన్న చాప్యయముద్ధతః।
తవ పదయుగే నిష్ఠాలాభాన్నతృప్యతి చాప్యయమ్
భగవతి! చిరాత్సన్దేశం తే సుతః ప్రతిపీక్షతే॥ 17

అమృతధారవంటి కవితాధారచే ఈ నేను తృప్తిపడలేదు. అమృత స్రావముచే సదా ఆనందతాండవముతో నేను తృప్తిపడలేదు. నీ పాదమందు నిష్ఠవలన కూడ తృప్తిపడలేదు. ఈ మూడును ఒక్కొక్కటి తృప్తికి హేతువులే కాని, నాకు తృప్తి నీయలేదు నాకు ఒక్కటే ప్రశ్న. నేనీలోకానికి ఏ పని చేయుటకు వచ్చితిని? అది నీవు తెలుపుము. అందుకే నా ప్రతీక్ష.

కిమిహ భువనే కర్తవ్యం మే కిమర్థ మిహాగతః
అస్మ్యవని జగతాం కం వోపాయం శ్రయే నిజశక్తయే।
కిమపి కిమపి స్వాన్తే ద్వాన్తే యథాపరిదృశ్యతే
స్ఫుటమభయదే! వక్తుం కిఞ్చిచ్ఛ్రమం త్వ ముపీకురు॥ 18

నేనీ లోకమున చేయవలసిన పని ఏమి? ఈ పని చేయుటకు తగు ఉపాయము లేవి? ఏదో నా మనస్సునకు అస్పుటంగా భాసిస్తున్నాయి. కాని, స్ఫుటంగా తగు విధానాన్ని నీవే తెలుపు. నీకు శ్రమ అయినా అంగీకరించి తెలుపు.

న మమ పరమే ముక్తావాశానవావిభవాష్టకే
న చ గజఘటాపూర్ణాయాం వా మహేశ్వరి! సమ్పది।
న చ మధుమధాం వాచాం సర్గే నిరర్గళ వైభవే
ముని భువి కుతో జాతః సోహం తదేవ సమీర్యతామ్। 19

నాకు ముక్తి యందాశ లేదు అష్టైశ్వర్యాలు నన్ను లోభపెట్టలేదు మధుర కవితాధార నాకు తృప్తిని కలిగించలేదు. నాకు ఒక్కటే ప్రశ్న. నేను ఈ లోకానికి ఎందుకు వచ్చాను? ఆదే నీవు తెలిపి నా జీవిత కావలసిన పనులు చేయించుము.

ప్రథమ మనఘం వాఞ్ఛామ్యన్నం సదారసుతాతిథేః
భగవతి! తతః పాదద్వన్ద్వే తవావిచలాం స్థితిమ్।
అథ సురజగద్వార్తా జ్ఞానం సవిత్రి! తతఃపరమ్।
ముని భువి భవే హేతుం జ్ఞాతుం మృగాక్షి! పురద్విషః॥ 20

ఓ జగన్మాతా! నేను మొదట దారాపుత్రులతో అతిథి అభ్యాగతులకు అవసరమగు శుద్ధమైన అన్నమును కోరుచున్నాను రెండవది నీ పాదములయందు అవిచ్ఛిన్నమగు భక్తిని కోరుచున్నాను మూడవది దేవలోకపు వార్తలను తెలియగోరుచున్నాను నాల్గవది నేనీ లోకానికి ఎందుకు వచ్చానో తెలియగోరుచున్నాను. ఇట్లు నన్ను వాంఛల పరంపర బాధిస్తూంది. నీవే రక్షించు.

యది తవ కృపా పుత్రే భక్తే పదామ్బుజ వన్దిని!
వ్రతశతకృతే శీర్షాంభోజామృతం త్వయి జుహ్వతి।
భరతధరణీ సేవాలోలే భవప్రియ భామిని!
స్వయముపదిశాముష్మై యోగ్యం విధానమనా విలమ్॥ 21

ఈ నేను నీ భక్తుడను పుత్రుడను. నా శిరస్సునందైన అమృతధారను నీకే అర్పణము చేసి సదా సేవిస్తున్నాను భరతావనిని తీర్చిదిద్దాలనే కోరిక నాలో కలిగి ఉంది. దానికి తగు ఉపాయాన్ని నాకు తెలుపు.

జనని! జగతాం స్వల్పే కామేఽప్యయం త్వయి లమ్భతే
పురభిద బలేమద్యే కామేఽప్యయం త్వయి లమ్భతే।
బహులకరుణే శ్రేష్ఠే కామేఽప్యయం త్వయి లమ్భతే
భగవతి పరేపీతే కామేఽప్యయం త్వయి లమ్భతే 22

చాల స్వల్పమగు కోరికలను తీర్చుటకు నిన్ను ఆశ్రయిస్తున్నాను.మధ్యమ మగు కోరికలు తీరుటకు నిన్నా శ్రయిస్తున్నాను ఇక శ్రేష్ఠమగు కోరికలు తీరుటకున్ను నిన్ను ఆశ్రయిస్తున్నాను. కోరికలలేని శుద్ధమగు మనసుతో కూడా నిన్నే ఆశ్రయిస్తున్నాను.

తను భువిమయి ప్రీత్యావామ్య! త్రిలోకవిధాయికే!
పదయుగరతే వాత్సల్యాద్వా పురారిపురన్ధ్రికే!
స్వవిమలయశోగానాసక్తే కృపావశతోఽథవా
పరుషమజరే! మౌనం త్యక్త్వా స్ఫుటీకురు మే గతిమ్। 23

నీ పుత్రుడను అను ప్రీతితోనైనా సరే, లేదా నీ భక్తుడను అను కృపతో నైనా సరే, నీ కీర్తిని గానం చేస్తున్న కవిని అను దయతోనైనా సరే, ఏదో ఒకలాగ నీవు ఈ అతిపరుషమైన మౌనాన్ని వీడి, నాయందనుగ్రహించి, నాకు తగు మార్గమును ఉపదేశించు.

జయతు భరతక్షోణీఖణ్డం విషాద వివర్జితమ్
జయతు గణపస్తస్య క్షేమం విధాతు మనోమునిః।
జయతు రమణస్తస్యాదార్యో మహర్షి కులాచలో
జయతు చ తయోర్మాతా పూతా మహేశవిలాసినీ। 24

ఈ భరతావని విషాదము వీడి నిత్య పుష్టము కావాలి. దాని క్షేమం కోరిన నేను తుష్టుడను కావాలి. మహర్షి కులాచలమగు ఆదార్య రమణ మహర్షి సర్వో త్తమంగా ఉండాలి. వారి తల్లి ఉమాదేవి మహేశ్వర విలాసిని సర్వోత్కృష్టంగా ప్రకాశించాలి.

గణపతిమునే రేషా భాషా హృదయఙ్గమా
సుకవి సుహృదః శబ్దైరత్యుజ్వలా హరిణీతతిః।
లలిత చతురైర్భావైర్భాన్తీ సురూప వనాన్తరమ్
మదయతు మనః కామారాతే ర్నిశాన్త మృగీదృశః॥ 25

పండిత హృదయాలను ఆకర్షించేది, భాషా విదులకు ప్రీతినిచ్చేది, అత్యు జ్వలమగు ఈ హరిణీవృత్తతతి సుందర భావయుతమగుటకు కామారిలంనకు మనఃప్రీతికరమగు గాక!

ఇతి చతుస్త్రింశః స్తబకః
ఇది ముప్పది నాలుగవ స్తబకము.

నవమం శతకమ్ : తృతీయఃస్తబకః
తొమ్మిదవ శతకము : మూడవ స్తబకము

అన్తతమసం శశివిభామభిదధానా
కాన్తిమలమాస్య కమలస్య విదధానా।
అన్తక విరోధిదయితా స్మితలవశ్రీ
ర్భాతు భువనస్య సకలస్య కుశలాయ॥ 1

చంద్రకాంతిని తిరస్కరించునది, ముఖపద్మ శోభను పెంచునది అయిన దేవీహసము సకల లోక క్షేమానికిని అగుగాక!

పాహి వివిధాకృతిమతీ ద్విజనమూహే
పాహి గతిహీనమఖిలేశ్వరి! కులం నః।
దేహి బహుకాల భజకాయ వరమేతమ్
యాహి నగనన్దిని! యశః శశివలక్షమ్॥ 2

ఓ నగనందినీ! ద్విజకులంలో మంచి భావాలను కలిగించు. గతిలేని మా భారత కులాన్ని రక్షించు. చిరకాల సేవకుడనగు నాకు ఈ వరములు నిమ్ము. భక్తరక్షకురాలను నీ కీర్తిని నిలుపుకొనుము.

వారయతి ఘోరతరపాతక సమూహమ్
వర్ధయతి ధర్మమపి శర్మకరమన్తే
కిఙ్కర జనస్య న కిమావహతి భవ్యమ్
శఙ్కరపురన్ధ్రి! తవ పాదపరిచర్యా॥ 3

శంకర భామినీ! నీ పాదపరిచర్య ఘోర పాతకములను నివారించును. ధర్మవిజయమును చేయును. భక్తులకు చేయతగనిది లేదు. కాన, నీవీ భారత భూమిని రక్షించు.

యస్య మనుజస్య హృదయేఽస్తి సదయే! తే
నాకచర సేవ్యమయి పాదసరసీజమ్।
తం భజతి పద్ముముఖి! పద్మవనవాసా
లాభభవనే భవతు నామర పురోధాః॥ 4

నీ పాద పద్మము ఎవని హృదయంలో ఉంటుందో వాని ఇంట గజాశ్వ మగు సంపద కలుగును. లక్ష్మి వాని ఇంట తాండవమాడును వానికి బృహస్పతి అనుగ్రహము అవసరము లేదు. అనగా ఏకాదశమందు గురుడు ఉండనవసరము లేదు.

యద్యఖిల మౌనిగణ గీతగుణజాలమ్
కాలభయహారి కరుణా రసమరన్దమ్
అద్రితనయాజ్ఘ్రి జలజన్మ హృదయే స్యా
దష్టమగతోఽపి విదధాతు రవిజః కిమ్। 5

సమస్త మౌనిగణగీతమగు ఏ నీ పాదపద్మాలను చూచి మృత్యువు కూడా భయపడతాడో, ఆ నీ పాదపద్మము ఎవడు హృదయంలో ధరిస్తాడో వానిని అష్టమశని కూడా ఏమి చేయలేడు. (గ్రహదారమందు జన్మాష్టమశని సకల బాధలను కలిగిస్తాడని జ్యోతిషవిదులందురు. వాడుకూడ ఏమీ చేయలేడు.)

లేఖలలనా కచసుమైః కృతబలిం తే
యో భజతి పాదధూళిమాలిన మనన్తే।
నిన్తరతి నూనమయమన్త మిత మోహః
శోకతిమిరం సకల లోక గణమాతః।। 6

దేవకాంతలచే లాలింపబడు నీ పాద రజమును ఎవడు హృదయంలో నిలువుతాడో, వానికి మోహాది రిపులు ఓడి దూరమౌతారు. ఓ లోకమాతా! వానికి దుఃఖము కలుగదు.

శీతకరదర్పహర వక్త్రజలజాతే
శీతగిరినన్దిని! తవాఙ్ఘ్రి జలజాతమ్।
యఃస్మరతి దేవి! హృది విస్మరతి సోఽయమ్
విష్టపమశేషమపి కష్టతతిముక్తః।। 7

ఎవని హృదయంలో నీ పాద కమలములు భాసిస్తాయో వాడు కష్టముల నుండి విముక్తుడై లోకమును మరచి ఆనందమయుడై ఉంటాడు.

సక్తిరయి యస్యతవ పాదసరసీజే
శక్తి ధరమాత రనలాక్షగృహనాథే।
పూర్ణశశి జైత్రముఖి! పుణ్యపురుషోఒసౌ
స్వర్ణ శిఖరీవ బుధలోక శరణం స్యాత్॥ 8

ఓ స్కందమాతా! నిటలాక్షుని పత్నీ! నీ పాదాలను ఎవడు హృదయంతో ధరిస్తాడో వాడు పుణ్య పురుషుడు. మేరువును దేవతలు వలె వానిని విబుధ లాశ్రయించి ఉంటారు.

వైరిగణ నిర్దలన ఖడ్గవరపాణే
వాససి పదోర్దళన వాసనిచ శోణే।
నేత్రమిష పావక విశేషిత లలాటే!
పాప మఖిలం జహి మృగాధిపతి మోటే!॥ 9

శత్రుసంహారకమగు ఖడ్గమును హస్తమున ధరించినదానా! వస్త్రము, పాదము దంతవాసము (పెదవి) ఎఱ్ఱగనున్న ఓ దేవీ! నేత్రమును నగ్ని నుదట ధరించిన దానా! నా పాపములను నీవు దహింపుము.

వేదచయ వేదిజనవాద విషయస్య
ప్రీతియుత లోకతతి శోకశమనస్య।
వేతన వివర్జిత భటోఒయ మహమజ్ఞో ఽః
శీతకరపోతధర పుణ్యవనితే! తే। 10

చంద్రశేఖర కామినీ! వేదవిదులు నీవే వేద వేద్యవని వివరిస్తున్నారు. భక్తులు శోకహన్త్రివని కీర్తిస్తున్నారు. అట్టి నీ పాదాలకు నేను జీతములేని సేవకుడను.

కార్యమయి మే కిమపి కార్యపటుబుద్ధేః
పాదసరసీజ యుగలీ పరిజన స్య।
అమ్మ! వద జమ్మరిపుగీతగుణజాలే!
శుమ్భకులనాశకరి! శమ్భుకులయోషే॥ 11

శుమ్భహన్త్రీ! శమ్భుకాన్తా! నీ పాదాలను విడక సేవించు పనికొక కార్యము చేయ నేర్చుకలదు. కాన, నేను చేయవలసిన పనిని తెలుపుము.

త్వం యది శిలావదయి నో వదసి కృత్యమ్
నా స్తి తవరాజ్యపటుబుద్ధిరితి సత్యమ్।
ఆదిశ యథార్హ కరణీయకృతి నిత్యమ్
రాజ్ఞి! భువనస్య చరణాంబురుహ భృత్యమ్। 12

నీవు రాయివలె మౌనము వహించి కర్తవ్యమును తెలువకున్న నీవు రాజ్ఞి నిర్వహణ పటు బుద్ధివి కావు ఆననగును కాబట్టి, నీ పాదసేవకుడు అగు నీనికి చేయవలసిన కర్తవ్యముల నువదేశింపుము

పశ్చాను విహాయ మనసః కిమపి సజ్గమ్।
పుత్రజన మిత్రజన బాన్ధవ వధూషు।
ఏష భజతే జనని! పాదజలజం తే
పాలయను ముశ్చాను తవోపరి న భారః। 13

పుత్రులు, ధనము, మిత్రులు, భార్య బందువులు అను నైదింటియందు ఆసక్తిని వీడి నీ పాదముల నాశ్రయించి ఉన్న ఈ భక్తుని పాలించు (లేక) విడువుము నీదే భారము.

వజ్రధరముఖ్యసుర సఙ్ఘాయ కిరీట
స్థాపిత మహార్హమణి రఞ్జిత నఖాయ।
జీవితమదాయి జగదీశ్వరి! మదీయమ్
పాదజలజాయ తవ పాలయను మావా। 14

ఇంద్రాది దేవతలచే నుతింపబడు ఓ దేవి! నీ పాదాలకు నా జీవితాన్ని అంకితం చేసేను రక్షించు, మాను. భారము నీది.

దేహి జగదీశ్వరి! నవా మదభిలాషమ్।
పాహి కరుణావతి! నవా కులమిదం నః।
శూలధరకామిని! సురాసురనిషేవ్యమ్
పాదకమలం తవ పరే న విజహామి। 15

ఓ జగదీశ్వరీ! నా కోరిక తీర్చు, మాను. మా కులాన్ని రక్షించు, మాను. దేవాసురసేవ్యమైన నీ పాదాలను నేను వీడను.

పాసికిల పాదయుగకిఙ్కర సమూహమ్
హంసికిల పాపతతి మాపదినుతా త్వమ్।
దన్తివదనప్రసు। వదన్తి మతిమన్తో
నాన్యత మిదం భవతు నాకి జనవర్ణ్యే॥ 16

విఘ్నేశమాతా! నీ పాద సేవకులను నీవు రక్షించితివి, ఆపదలందు త్రము చేయగా రక్షించితివి అని దేవతలు కూడా చెప్పుదురు. అది అబద్ధము కాదు.

శక్రముఖదేవతతి వన్దిత విస్పష్టే।
వక్రఘనకేశి। చరణే తవ లుర న్తమ్
ఆపది నిమగ్న మిమ మాశ్రితమనాథమ్
నన్దిహయసున్దరి। న పాలయసి కేన 17

దేవరాజాదులు నీ పాదాభివందనము చేసి వెడలిరి. అట్టి పాదములను ట్టి నేను వీడక ఉన్నాను. ఆశ్రితుడు, అనాథుడు, ఆపదయందున్నవాడును గు నన్ను ఏల రక్షింపకున్నావు?

మోషమయమమ్బ విదధాతి పదలగ్నో
నావసి పురాణి కిము నారి బధిరాసి।
వన్ది సురబృన్ద నుతి భాషితహృతం వా
కర్ణయుగలం తవ కపాలికులయోషే।। 18

ఓ కపాలికులకాంతా! నీ పాదాలను పట్టి నేను సదా మోష పెడుతున్నాను. ఇకు చెవులు వినిపింపవా? నా మోష వినవేమి? లేక వందిజనుల పొగడ్తల కొదలో నా మోష నీ చెవుల కందలేదా?

అమ్బ। భవ బిమ్బ ఫలకల్పరద చేలే।
శమ్బరసపత్నబలకారి బహులీలే।।
ప్రాగమృత భానుముకుటస్య మదయిత్రీ
తం కురు తతః పరముదీకృత మదర్థమ్ 19

ఓ బింబాధరీ! నీవు మొదట కామారిని ప్రసన్నుని గావింపుము. తరువాత నా విషయమును గూర్చి అతనికి విన్నవింపుము అప్పుడు నాకూ వానికి ప్రియ మగును. నాకు హితమగును.

నిర్మలసుధాకరకలాకవిత మస్తే!
ధర్మరతపాలిని! దయావతి! నమస్తే!
ఏతమవదేవి! చరణాంబురుహ బన్ధుమ్
శీతధరణీధరసుతే! గమయనాన్ధుమ్। 20

నిర్మలచంద్ర చూడాధారిణి! ధర్మరక్షకురాలవగు నీకు నమస్కారము. నీ పాదములంది ఉన్న ఈ కవిని రక్షింపుము. పర్వతరాజకన్యా! నన్ను నూతిలో (సంసారకూపములో) త్రోసివేయకుము

అద్రికుల పాలక కుల ధ్వజపతాకే!
భద్రగజగామిని! దరిద్రమయి మత్యా।
క్షుద్రమివశోచ్యమిమ మబ్ధిజలజాప్తమ్
రుద్రదయితే! జనని! పాహి న జహీహి। 21

ఓ హిమవద్వంశ వైజయంతీ! రుద్రదయితా! భద్రగజగామినీ! నాకు మతిమాంద్యముచే తగు మార్గము గోచరింపలేదు. నీచుని, క్షుద్రుని వీడినట్లు వీని వీడకుము. తల్లీ! నన్ను రక్షింపుము.

అస్తు తవ పాదకమలే స్థితిరజస్రం
నాఽస్తి పరదుఃఖ వివశే హృది శాన్తిః।
అస్తు కరుణోయ మయమస్తు మతిలోపః
కష్టమిదమమ్బ! మమ తూరిపరిశిష్టమ్। 22

ఓ మాతా! నాకు సదా నీ పాదకమలసేవ ఉండనిమ్ము. పరదుఃఖము లను చూచి సహింపలేక నాకు హృదయంలో శాన్తి లేదు. అయినా, దయ అశాన్తి ఉండనిమ్ము. నా మాంద్యమే వీనికి కారణమైన అదియు ఉండనిమ్ము. ఈ కష్టాలన్నీ ఉండనీ నీవు తొలగింపకున్న మానీ కాని, పాదసేవను అనుగ్రహించుటాలు.

దుఃఖ సుఖ భేదరహితానమతి రాసీత్
సాదు ఫల భేదరహితా నమతి రాసీత్।
భాగ్యమతి మాన్యమథవా మమ తదేత
న్మాతరిహ సజ్జనజనే యదవకాశః। 23

సంఘసేవ చేయాలి అందే సజ్జన దుర్జన భేదబుద్ధి సహజమౌతుంది. సుఖ దుఃఖ భేదబుద్ధి స్థిరమౌతుంది లేకున్న, సంఘసేవ సాధ్యం కాదు. ఇవి సర్వ సమత్వ భావాలకు విరుద్ధాలు. అయినా, సంఘసేవయందు భాగ్యము నాకు కలిగింపుము సమతా భావము తొలగినా నష్టము వాటిల్లదు.

అస్తు మమ భేదమతి రస్తు మమ పక్షో
యత్నపరతాఽస్తు మమ మాఽస్తు చ విమోక్షః
మోక్షమయివేద్మి కులకష్టతతి మోక్షం
ప్రేషయ సకృత్ తవ మహేశ్వరి! కటాక్షమ్। 24

నాకు భేదబుద్ధి ఉన్న ఉండనిమ్ము. (సుఖ దుఃఖ సాధ్యసాధ్య వివేకము భేదభావము కదా!) అందుచే మోక్షము లభ్యము కాకున్న పోనిమ్ము. నేను భరత కుల కష్టతతి మోక్షమును తెలిసి ఉన్నాను నీ దయను నాపై ప్రసరింపచేయుము.

(జగన్మాత ఉమాదేవి కటాక్షప్రసారము వల్ల భారతీయుల కష్టనివృత్తి కాగలదని భావము.)

శాక్వరగణేన ముఖరేఽ త్ర గణనాథే
విష్ణు యశసీశవధు! జిష్ణుముఖవన్ద్యే।
అమ్బ! కరుణాంకురు శివజ్ఞ్ఞ! నిరజ్ఞ్ఞ-
స్వచ్ఛకిరణార్చక విభూషిత లలాటే!। 25

ఓ శంకుకాంతా! విష్ణువుచే నుతింపబడినదానా! ఇంద్రాది వంద్యా! నిర్మల చంద్ర విభూషిత లలాటా! ఓ మాతా! ఈ గణనాథుడను కవిశక్వరీ చందముచే నుతించుచున్నాడు. ఓ శివంకరీ! దయచూడము 'విష్ణు యశసే' అను పదము నకు 'శుక్లాంబరధరం విష్ణుం,'' అను పద్యము విష్ణ్వీశ్వర పరముగ ప్రసిద్ధము కాన 'విష్ణో యశః ఇవ యశః యస్యా' అనియు అన్వయము.

ఇతి షష్ఠ్యంశః స్తబకము
ఇది ముప్పదిఐదవ స్తబకము.

నవమమ్ శతకమ్ : చతుర్థః స్తబకః
తొమ్మిదవ శతకము : నాలుగవ స్తబకము

ఉన్నత స్తన స్థలీ విలోలహార మౌక్తిక
వ్రాతదీధితి ప్రతాన బద్ధ సౌహృదా సదా।
అన్ధకారి కామినీ దరస్మిత ద్యుతిర్ధునో
త్వన్ధకారమన్తరఙ్గ వాసినం ఘనం మమ॥ 1

స్తనములం మీది హార కాంతితో స్నేహము చేయుచున్న అంధకాసుర సంహారక త్రయగు ఈశుని కాంతామహసము నా అంతరంగాంధకారాన్ని తొలగించ వలసినది.

అమ్బర స్థలే పురా పురన్దరో దదర్శ యామ్
యాం వదన్తి పర్వతప్రసూతి మైతిహాసికాః।
సాపరా పురామరేః పురన్ధ్రికాఖిలామ్బికా
పుత్రకాయ మజ్జతే దదాతు దక్షిణం కరమ్ 2

అంతరిక్షమున మొదట ప్రకాశించుచున్న ఏ అంబికను దేవేంద్రుడు చూచెనో (కేనోపనిషత్తులో ఇంద్రునకు ఉమాదేవి ప్రత్యక్షమయి బ్రహ్మవిద్యనుపదేశించెనని కలదు.) పౌరాణికులు ఏ దేవిని పర్వత రాజపుత్రి అని చెపుతున్నారో, ఆ దేవి పురారికాంత పుత్రుడనైన నాకు చేయూతనిచ్చి,ఆపదయందు మగ్నమగు నీనిని రక్షింపవలసినది.

పాదపఙ్కజే ధృతా నరైరబాహ్యభక్తిభిః
పాణిపఙ్కజే ధృతా నవేన్దుఖణ్డ ధారిణా।
చారుహేమ హంసకా మనోజ్ఞ రత్నకఙ్కణా
లోకబాలపాలినీ పునాతు మాం విలాసినీ॥ 3

శర్వరామిని, చంద్రశేఖరుడు పట్టిన హస్తము కలది, మంజీరనాదము కలది, మనోహరమైన రత్నకంకణములు కలది లోకాధినాథ విలాసిని - భక్తుడనగు నన్ను పవిత్రుని చేయుగాక!

ఉక్షరాజవాహనస్య జీవితాద్గరీయసీ
పక్షిరాజవాహనాది వర్ణ్యమానవైభవా
కేకిలోక చక్రవర్తి వాహనేన పుత్రిణీ
వారణారిసార్వభౌమవాహనా గతిర్మమ 4

వృషభవాహనునకు జీవితము కంటె మధురమైనది గరుడవాహనాదులచే నుతింప వైభవము కలది మయూరవాహనుని తల్లి ఆ సింహవాహన మాకు గతి యగుగాక!

బాలకున్దకుట్మలాలి కాన్త పఙ్తికా
కుణ్డలానుబింబశోభిభద్రగణ్డమణ్డలా
బిభ్రతీ రతీశవేత్ర విభ్రమం భ్రువోర్యుగమ్
భుభ్రభాను శేఖరస్య సున్దరీ ప్రణమ్యతే 5

మల్లెమొగ్గం వంటి దంతకుట్మలము కలది కుండల కాంతిచే భాసించు గండము కలది, శివహృదయాకర్షకమగు కనుబొమ్మలు కలది ఆయిన చంద్ర శేఖర భామిని మాకు గతి అగుగాక!

ఆజిదక్షవాహవైరి యాతుధాన బాధితమ్
యా రరక్ష దేవబృన్ద మిన్దిరాది వన్దితా
సా కటాక్షపాతధూత భక్తలోక పాతకా
పావకాక్షసున్దరీ పరాత్పరా గతిర్మమ 6

మహిషాసురునిచే బాధింపబడిన దేవతలకు రక్షణ కల్పించినది భక్త లోకరక్షకురాలు అగు నిటలాక్షసుందరి మాకు గతి అగుగాక!

తారకాధినాథచూడ చిత్తరఙ్గనర్తకీ,
మన్దహాససున్దరాస్యపఙ్కజా నగాత్మజా
దీనపోషకృత్య నిత్యబద్ధ బుద్ధి రవ్యయా
గృహ్యతే గణాధిపేన సర్వతోన్యుపాపదే 7

చంద్రశేఖరుని చిత్తరంగ నర్తకి మందహాస సుందరానన, దీనరక్షకు రాలు అయిన నగాత్మజ సర్వవిధముల ఈ గణపతిచే రక్షకై గ్రహింపబడు చున్నది.

అష్టమీశశాంకఖండదర్పభఞ్జనాలికా
విష్టపత్రయాధినాథమానసన్యదోలికా
పాపపుఞ్జనాశకారి పాదకఞ్జ ధూలికా
శ్రేయసే మమాస్తు శైలలోకపాల బాలికా 8

అష్టమి చంద్రుని మించిన లలాటభాగము కంది, విష్టప ప్రభువగు ఈశ్వరుని చిత్తమును రంజింపచేయునది పాపధ్వంసము చేయు పాదద్వందము కల శైలజ మాకు శ్రేయమునకగు గాక!

సానుమత్కులాధినాథ బాలికాలి కున్తలా
జఙ్గమేవకాఽపి తప్తహేమసాలభఞ్జికా
భక్తియుక్త లోకశోక వారణాయ దీక్షితా
శీతశీత వీక్షితా లమస్యతాదఘం మమ 9

పర్వతరాజపుత్రి సువర్ణసాలభంజిక వలె మనోహరయు భక్తలోక శోక హారకమైన చల్లని చూపు గలదియు అగు జగన్మాత మా పాపములను నశింప చేయుగాక!

పుణ్యనామసంహతిః పురారిచిత్త మోహినీ
పుష్పబాణచాపచారు ఝిల్లికాఽళిలామ్బికా
పుణ్యవైరి పుష్టదుష్టదైత్య వంశనాశినీ
పుత్రకస్య రక్షణం పురాతనీ కరోతు మే 10

పుణ్యకీర్తనయు పురారి చిత్తమోహినియు మన్మథ ధనువువంటి కనుబొమలు కల నగకన్య ఆపదయందున్న ఈ పుత్రునకు రక్షకమగు కరము వినియోగించు గాక!

శ్యామమధ్యమస్థలీ సుధాఘటోపమస్తనీ
కృష్ణసారలోచనా కుముద్వతీప్రియాననా
భ్రూవిలాసధూతధైర్యకాఞ్చనాద్రికార్ముకా
కాచిదిహకార్ముకస్య జీవికా జయత్యుమా 11

చంద్రవదన గగనమధ్య, సుధాఘటోపమస్తని, పీడిలోచన, చంద్ర సదృశ ముఖి అయిన ఆ జగన్మాత తన భ్రూ విలాసం చేత కనకాద్రి ధనువు దర్పాన్ని నశింపజేసినది మన్మథుని బ్రతికించిన ఆ దేవి జయించుగాక!

లోహితాచలేశ్వరస్య లోచనత్రయాహితా
లోహితప్రభా నిమజ్జదబ్జ జాండకన్దరా
హాసకాన్తి వర్ద్యమాన సారసారి మణ్డలా
వాసమత్రమే కరోతు మానసే మహేశ్వరీ 12

అరుణాచలేశ్వర చిత్రహారిణియు అరుణప్రభయందు ములిగిన బ్రహ్మాండము కలది, హాసకాంతిచే చంద్రుని పరిహసించు ఆ మహేశ్వరి నా మానస మందు వసించుగాక!

దక్షిణేక్షణప్రభా విజృమ్భి తామ్బునంభవా
కామమిత్ర వామనేత్రధామ తృప్తైరవా
ఏకతః పరః పుమాన్ పరావరాజ్ఞనాఒ న్యతః
శుభ్రకీర్తి రేకమూర్తి రాదధాతు నశ్శివమ్ 13

ఒక నేత్రముచే పద్మాలను ఎడమ నేత్రముచే కలువలను వికసింప చేస్తూ, ఏకదేహమందున్న నిర్మల చరితలగు పార్వతీపరమేశ్వరులు జగమునకు శివము చేయు దంపతులు మాకు శుభములను చేయుదురుగాక!

శుమ్భ దైత్యమారిణీ సుపర్వహర్షకారిణీ
శమ్భు చిత్తహారిణీ ముసీన్ద్రచిత్త చారిణీ
కామితార్థదాయినీ కరిప్రకాణ్డ గామినీ
పీతకల్కమాదధాతు విఘ్నరాజ మమ్బికా 14

శుంభుని గర్వమును, శంభుని చిత్తమును హరించినదాదేవి మునీంద్రుల చిత్తానందాన్ని, భక్తులకు మోదాన్ని కలిగిస్తున్న ఆ దేవి ఈ విఘ్నరాజును పావరహితునిగ చేయుగాక!

దేవతానపత్నవంశ కాననానలచ్ఛటా
వారణారి సార్వభౌమవాహనా ఘనాలకా
నన్దివాహనస్యకాఒ పి నేత్రనన్దినీ సుధా
నేత్రాలాఞ్ఛితాలికాసుతం పునాతు కాలికా 15

రాక్షసవంశనాశనియు సింహవాహనయు, నందివాహన ప్రియయు, చంద్రలాంఛితాలకయు అయిన దేవి పుత్రుని పవిత్రునిగ చేయుగాక!

రాజసున్దరాననా మరాళరాజగామినీ
రాజమౌళివల్లభా మృగాధిరాజ మధ్యమా
రాజమానవిగ్రహా విరాజమాన సద్గుణా
రాజతే మహీధరే మదమ్బికా విరాజతే 16

చంద్రునివంటి మోము హంసలవంటి నడక, సింహమధ్య, సర్వసద్గుణ శోభిత అగు ప్రకాశించు తనువుగల చంద్రశేఖరపత్ని కైలాసమున ఉన్నతముగ నున్నది

పర్వచన్ద్ర మణ్డల ప్రభా విడమ్బ మాననా
పర్వతాధినాథ వంశ పావనీ సనాతనీ
గర్వగన్ధ నాశినీ విభావరీ విచారిణామ్
శర్వచిత్త నాయికా కరోతు మఙ్గలం మమ 17

పూర్ణచంద్రుని పరిహసించు మోము గలది, రక్కసుల గర్వమును అణచునది, హిమవద్వంశపావని శర్వపత్ని యైన ఆ సనాతని మాకు శుభములను చేయుగాక!

ఓజసశ్చ, తేజసశ్చ, జన్మభూమిరచ్యుతా
నీలకణ్ఠ బన్ధుబద్ధమౌళి రాగమస్తుతా
వీతరాగ పాశజాల నాశ బద్ధకఙ్కణా
విశ్వపాలినీ మయా మహేశ్వరీ విచన్త్యతే 18

ఓజము (దీప్తి) తేజము (ప్రతాపము) కలిగించునది. చంద్రశేఖర మౌళియు వీతరాగుల పాశములను తొలగించు విశ్వపాలకయైన మహేశ్వరిని ధ్యానింతును.

ఆణ్డ మణ్డలం యయా నిరన్తరంచ పచ్యతే
సం స్మరత్యశేష భూతహార్ద పీఠికాసు యా
శ్వాస దృష్టి సంవిదూష్మ నాదవారి వర్త్మభి
ర్యాముపాసతే విదో నమామితాం పరాత్పరామ్ 19

జగమున బ్రహ్మాండ పాకము చేయునది అందరి హృదంబుదులలో నుండునది. సంవర్గ విద్యావిదులకు అగ్నిపురుష విద్య, వైశ్వానర విద్య, ముఖ్య

ప్రాణోద్గీథ విద్య, ఉద్గీథవిద్య, రసోపాసన (ఆనగా సహస్రారచంద్రరసామృత పానము) మొదలగు విద్యలు ఉపాసించు వారికి ఆరాధ్యమైన ఆ పరాత్పరురాలను సేవించెదను.

పఞ్చయుగ్మవేష భృత్పరాత్పరా సురార్చితా
పఞ్చవక్త్ర వక్త్రపద్మ చఞ్చరీకలోచనా।
వఞ్చకాన్తరఙ్గ శత్రుసఞ్చయ ప్రణాశినీ
ప్రేతమఞ్చ శాయినీ కులం బిరాయ పాతు మే। 20

దశమహావిద్యాత్మకయు, సురార్చితయు శివముఖపద్మ చంచరీకయు, వంచకులగు అంతరంగ శత్రువులను నశింపచేయునది, ప్రేతమంచశాయిని అయిన మాతాదేవి మా కులాన్ని రక్షించుగాక!

కర్మణా యథావిధి ద్విజాతయో యజన్తి యామ్।
బ్రహ్మణా యథాశ్రుతం స్తువన్తి యా మదీతినః।
చేతశా యథా గురూక్తి చిన్తయన్తి యాం విదః
సా పరా జగత్త్రయీ జనన్యజా జయత్యుమా। 21

వేదవిహిత కర్మల నాచరించి ఏ దేవిని కర్మపరులారాధింతురో, వేదాధ్యయనం చేసి ఏ దేవతను అధ్యయన పరులు స్తుతి చేయుదురో, గురూపదిష్ట మార్గంలో యోగులు ఏ దేవిని ధ్యానం చేయుదురో ఆ సనాతనీదేవి - లోకమాత జయించుచున్నది.

వాసుదేవ జాయయా వినమ్రయా నిషేవితా
వామదేవ చాటుచిత్ర వాక్యబన్ధ లాలితా।
వాసవాది దేవతా జయప్రదాద హర్షితా
వారయత్వ మానిమే వసున్ధరా భృత స్సుతా॥ 22

కృష్ణుని భార్యచే వందితయు, శివుని చాటువాక్య తుష్టయు, ఇంద్రాది దేవతల జయముచే సంతోషించునదియు అగు నగకన్య మా పాపములను హరించు గాక!

పూర్ణిమా సుధామరీచి సున్దరాస్య మణ్డలా
పుల్ల పద్మపత్రదీర్ఘ సమ్ప్రసన్న లోచనా

పుణ్యభూ నిషేవణాయ పుత్రమేత దుద్యతమ్
పూర్ణకామ మాదదాతు పాదలగ్న మమ్బికా। 23

పూర్ణచంద్రుని వంటి మోము, పద్మపత్రముల వంటి నేత్రాలు కల అంబికాదేవి పుణ్యభూమి రక్షణకు ఇష్టపడుచున్న పుత్రునకు పూర్ణసిద్ధిని అనుగ్రహింపపలసినది.

లాలయన్తి బాలకం వతంసశీత దీధితిమ్
శీలయన్తి సూక్ష్మతాం మనాంసి యోగినా మివ।
కాలయన్తు పాపినాం కులాని సంహతీస్స్తామ్
పాలయన్తు చస్మితాని యోషితః పురద్విషఃII 24

శిరోభూషణమైన చంద్రుని లాలించునది, యోగుల మనసువలె సూక్ష్మమైనది అయిన పురారి కాన్తా స్మితము పుణ్యకులాల రక్షణకు పాపుల నాశనానికి అగుగాక!

పాదసేవినః కవేర్మనోహరాతిశక్వరీ
వర్గ ఏష నాట్యకారి నిర్ఋతీగణో యథా।
లోకజాల చక్రవర్తి పుణ్యయోషితోమన
స్సమ్మదాయ సాధుకష్టవారణాయ కల్పతామ్। 25

నిర్ఋతీ గణమువలె (అచ్చరలవలె) నాట్యమాడు ఈ శక్వరీ గణ వృత్తాలు సజ్జనుల కష్టనివారణకు జగన్మాత మనోమోదానికి అగు గాక!

ఇతిశ్రీ మహర్షి రమణ భగవత్పాదాన్తవాసినో
వాసిష్ఠస్య నరసింహ సూనోః గణపతిమునేః
కృతా ఉమాసహస్రే షట్త్రింశః స్తబకః
సమాప్తః.
సమాప్తంచ నవమం శతకమ్.
సర్వతన్త్రై స్వతన్త్రై అయం సోమయాజుల నరసింహ శర్మణే
రచింపబడిన లఘు వ్యాఖ్యయు సమాప్తము.
(తొమ్మిదవ శతకము సమాప్తము)

దశమమ్ శతకమ్ : ప్రథమః స్తబకః
పదియవ శతకము : మొదటి స్తబకము

ఉద్దీపయతు నశ్శక్తి మాదిశక్తేర్దరస్మితమ్
తత్త్వం యస్య మహత్సూక్ష్మ మానందోవేతి సంశయః॥ 1

ఆదిశక్తి హాసము మాకు శక్తి నుద్దీపింప చేయవలసినది. హాసతత్త్వం సూక్ష్మమహస్సనీ, ఆనందమని భావిస్తారు. అంతర మహస్సా లేక ఆనందమా అని సందేహము తెలుపుట ఉపాసకుం ఉపాసనాభేదంచేత నయిన రూపభేదమును తెలుపును వాస్తవానికి రెండూ ఆమె హాసరూపములే అని భావము చీకటిని తొంగించుట, దుఃఖమును నశింపచేయుట - రెండును ఫలములు.

పూర్ణం ప్రజ్ఞాత్మ, సద్బ్రహ్మ, తస్య జ్ఞానం మహేశ్వరీ
మహిమా తేజ ఆహోస్వి చ్ఛక్తిర్వా ప్రాణ ఏవ వా। 2

పూర్ణమయినది. పూర్ణమనగా తనకు భిన్న వస్తువు లేనిది. ప్రజ్ఞాన ధర్మి యైన సద్రూపమే బ్రహ్మము. దాని జ్ఞానము మహేశ్వరి అగును. ధర్మమనగా మహత్త్వ ధర్మము లేక తేజము లేక ప్రాణము అనునవి గ్రహింపబడును. మహిమచే వ్యాపకత్వము, జ్ఞానముచేత ప్రకాశకత్వము, తేజముచే పాచకత్వము, శక్తిచే విశ్వధారణ సామర్థ్యము ప్రాణముచే జీవిత రూపత్వము సూచించబడు చున్నవి. ఈ లక్షణ లక్షితమైన మహేశ్వరి ప్రజ్ఞాత్మయగు బ్రహ్మమునకు ధర్మ రూపమున నున్నది. అతడు ధర్మి. ప్రాణమగుటచే నిత్యానపాయిని అని భావము. విశ్వ మీమాంసలో వివరించిన "మాయాంబా ప్రకృతిః శక్తి" అని వివరించిన ప్రకృతి స్వరూప వివరణము ఇక్కడ గమనించవలసి ఉన్నది.

ప్రచక్షతే చిదాత్మ త్వం జ్ఞాతుర్జ్ఞానస్య బోభయోః।
ప్రదీపస్య ప్రభాయాశ్చ జ్యోతిరాకృతితాం యథా। 3

ధర్మము - ధర్మి అను వ్యవహార భేదమున్నను రెండును ఒకే రూపమున నున్నవి. ఈ రెండింటికి చిదాత్మత్వము కలదు. దీపమునకు దీప ప్రభకు జ్యోతియే ఆకారము. అట్లే, ధర్మం ధర్మి అను వీనికి జ్ఞానమే ఆకారము. జ్ఞాత ధర్మి. జ్ఞానము ధర్మము.

చిత ఏక పదార్థత్వాత్, చిచ్ఛితాన విశిష్యతే
తస్మాద్గుణత్వం జ్ఞానస్య శఙ్కరేణ నిరాకృతమ్। 4

ధర్మము - ధర్మి అను బంధము గుణ-గుణి వంటి బంధము కాదు. రెండింటికి సంవిదమేకరూపము. రెండు చిత్స్వరూపములు. కాననే జ్ఞానము గుణము కాదని శంకరాచార్యులవారు నిరాకరించిరి.

జ్ఞాతుర్జ్ఞానం స్వరూపం స్యాన్నగుణో నాపిచక్రియా।
యది స్వస్వ స్వరూపేణ వైశిష్ట్య మనవస్థితిః। 5

జ్ఞాతకు జ్ఞానము స్వరూపమగును. కాననే, ప్రజ్ఞాతయగు బ్రహ్మము జ్ఞాన స్వరూపమగును. గుణముకాని క్రియగాని కాదు. క్రియ అన్నచో జ్ఞానము కూడ కర్మకాండయందే అంతర్భాగమగును. జ్ఞాతకన్న జ్ఞానము భిన్నమైన అనంత త్వము ఏర్పడును. కాన జ్ఞాతకు జ్ఞానమునకు స్వరూప సంబంధము. ఇది తార్కికమత విరుద్ధము.

వాచైవశక్యతే కర్తుం విభాగ స్స్వస్వరూపయోః।
నానుభూత్యా తతోద్వైతం సచ్చక్త్యోర్వ్యావహారికమ్। 6

వేదాన్తులకు సార్వజనీనమైన అనుభవము వేదము. వేదవిరుద్ధమైన తర్కము ప్రమాణములు జ్ఞాతకు జ్ఞానమునకు భేదము వాక్కుచే మాత్రము ఆనగలముగాని అనుభూతిలో జ్ఞానము జ్ఞాత ఏకరూపులు. ఇది సార్వజనీనమగు అనుభవప్రమాణము ప్రత్యక్ష సిద్ధము. దీనిని "అవరిగ్రహాద్ధ్యాత్యం తమన పేక్షా," అను బ్రహ్మసూత్ర వ్యాఖ్యలో భగవత్పాదులవారు విపులముగ చర్చించిరి. దీనిని చూడనగును ఈ ధర్మ-ధర్మి విభాగము ఔపచారికముగాని వస్తుద్వయ నిరూపకము కాదు.

బ్రహ్మ జ్ఞానస్య పూర్ణస్య విషయో ద్యౌరుదీర్యతే।
సా బ్రహ్మణో వ్యాపకత్వాద్వస్తుతో నాతిరిచ్యతే। 7

పూర్ణమగు బ్రహ్మమునకు దృశ్యము 'ద్యౌ' అని వ్యవహరింపబడును. సైషత అని బ్రహ్మము చూచెను. ఆ చూపు ఎంత వ్యాపకమో అది దివమని భావము. వ్యాపకత్వముచే అది బ్రహ్మము కన్న భిన్నము కాదు. కాగా, జ్ఞాత యగు వానికి విషయమగు చూపు జ్ఞానముకన్న భిన్నము కాదు. అది బ్రహ్మ

జ్ఞానము జ్ఞాతకు జ్ఞానానికి భేదము లేదు. మహత్వముచే నిది లోకధర్మము. తన వ్యాపకత్వ ధర్మము తనకన్న భిన్నము కాదు. కాన, రెండును సత్ అనే వ్యవహారమును పొందును. అభిన్నములు. ఆకాశమే విభవ బ్రహ్మము ఈ ఆకాశము అజము. వికార రహితము.

వికాసాదపి సజ్కోచాత్ సర్గప్రళయయోర్ద్వయోః।
ప్రజ్ఞానస్య బుధైర్యుక్తై జన్మనాశావుభౌ దివః। 8

సృష్టియందు జగదాధారముగ ఆకాశము భాసించును. ప్రళయమందు సృష్టిని తనలో లయింపచేసికొని సంకోచము నందును. ఇదే దాని జన్మలయము అని అందురు.

ధర్మభూతం పరస్యేదం నకార్యం పరమం నభః।
అభణ్డత్వాన్న వికృతి విశ్వస్మిన్ ప్రకృతి త్వ తః। 9

ఈ ఆకాశము పరబ్రహ్మమునకు ధర్మము ఇది కార్యము కాదు. అఖండము కాన వికృతి కాదు. సర్వప్రపంచము లయమైనను వికీయ చెందక ప్రకృతిగ మిగులును కాన ఆకాశము బ్రహ్మముకన్న భిన్నము కాదు ఆకాశమే జగదుపాదాన కారణము "యస్మిన్ తత్త్వం న విహన్యతే, స భావో ధర్మః", (దేనియందు తత్త్వము కొట్టబడినది కాదో ఆ భావము ధర్మము) అని భాష్య కారుల వచనము. 'జనికర్తుః ప్రకృతిః' అను పాణినీయము ఈ విషయాన్ని వివరిస్తుంది వేదము 'ఆకాశ శరీరం బ్రహ్మ' అని తెలుపును. త్రివృత్కర ణాన్నే ఉపనిషత్తులు, సూత్రములు చెపుతున్నాయి. కాన ధర్మి దైవము, ధర్మము ఆకాశము. అదే విభుత్వము.

ఆకాశే పరమే దీప్యత్ ప్రజ్ఞానం పరమాత్మనః
ఏకాగ్రత్వాత్ ప్రవృద్ధోష్మ గభీరమభవన్మహాః॥ 10

శుద్ధాకాశమునందు పరమాత్మ ప్రజ్ఞానము దీప్తమయి ఏకాగ్రమగుటచేత ఊష్మము పెరిగి స్వర రూపమును చెందినది. దీనికే తపస్సని వ్యవహారము. స్వస్వరూపావలోకనమే తపస్సు. దానిచేనైన ఊష్మమే స్వర మయ్యెను అదే తేజము. పాచకత్వ లక్షణము కలది అని భావము.

త్రిధైవం ధర్మభూతస్య జ్ఞానస్య వికృతిం వినా।
శుద్ధత్వ విషయత్వాభ్యాం మహస్త్వాచ్ఛదశాత్రయమ్॥ 11

ధర్మమగు ప్రజ్ఞానమునకు వికారములు లేకుండగనే మూడు అవస్థలు కలుగుచున్నవి ఇవి అవస్థలు కావు. బోధకు ఆగు వ్యవహారము. మొదటిది శుద్ధ ప్రజ్ఞానము, రెండవది వ్యాపకత్వ ధర్మము కల వ్యవహారము, మూడవది తపోవైభవమగు (తైజసము) మహత్వ ధర్మము కల స్థితి - అని మూడు అవస్థలు బ్రహ్మమునకు ఆగుచున్నవి. ఈ మూడును ప్రజ్ఞాత బ్రహ్మకు ధర్మాలు. వాడు ధర్మి. ఈ ధర్మాలకే మహేశ్వరి అను వ్యవహారము. ఆకాశము ఉపాదాన కారణము. నిమిత్త కారణము తపస్సు. ఈ రెండును నిఖిల జగత్కారణమగు 'ఏకాక్షరి' అని ప్రథమ స్తబకమున తెలిపితిమి. ప్రజ్ఞానము స్వస్థితిని వీడకయే భ్రాంతి భాసించినదని భావము. శుద్ధరూపము వ్యాపకత్వముచే ఆకాశ రూపమును, తపముచే తేజోరూపమును సంతరించుకున్నవని భావము. ''ఆనందో బ్రహ్మ'', ''ఆకాశ శరీరం బ్రహ్మ'' ''యదేష ఆకాశ ఆనందో నస్యాత్'' అను మొదలగు శ్రుతులు ఆకాశరూప బ్రహ్మకు విశ్వకారణత్వమును తెలుపు చున్నవి. ''తదైక్షత'' ''స తపో తప్యత'' "సోఽకామయత'' అను శ్రుతులు, అనతః తపతః ద్రవ్యః బ్రహ్మణః జగన్నిమిత్త కారణమని చెప్పుచున్నవి.

విజ్ఞానే భాతి యే భాన్తి భావాద్రవ్యగుణాదయః।
నకిఞ్చి దనుభూయన్తే విజ్ఞానో పరమేతు తే। 12

మనలో కూడ విజ్ఞానము భాసించునపుడు ద్రవ్య గుణాదులు క్రియాదులు భాసించును. విజ్ఞానము విరమించగా నిద్రాదులందు ఏవియు భాసింపలేదు. ద్రవ్యాదుల ప్రకాశకత్వము విజ్ఞానాధీనము. కాని, వానికి స్వతః ప్రకాశకత్వము లేదు.

ఏవంస్వతః ప్రకాశత్వం విషయాణాం నదృశ్యతే।
సిద్ధిశ్చ పరతోనస్యాత్ సమ్బన్ధం కఞ్చి దన్తరా॥ 13

విషయములగు ద్రవ్యగుణాదులకు స్వతఃప్రకాశత్వము లేదు. విజ్ఞాన భాసచే అవి భాసించును. స్వతః వానికి సిద్ధికూడ లేదు. వాని ఉనికి భాసవిజ్ఞానా యత్తము.

దృశ్యతే విషయాకారా గ్రహణే స్మరణేచ ధీః।
ప్రజ్ఞా విషయ తాదాత్మ్యం ఏవం సాక్షాత్ ప్రదృశ్యతే। 14

విషయములు గ్రహణమందును, స్మరణమందును మన బుద్ధియే విషయాకారతనంది మనచే గ్రహింపబడును. ప్రజ్ఞా విషయసంబంధము సాక్షాత్తుగ కూడ ఇట్లు భాసించుచున్నది

నచేత్ సమష్టి విజ్ఞాన విభూతి రఖిలం జగత్।
విషయ వ్యష్టి విజ్ఞాన తాదాత్మ్యం నోప పద్యతే॥ 15

సమష్టి ప్రజ్ఞాన విభూతి జగముకాకున్న వ్యష్టి విజ్ఞానమున దృశ్యమునకు ద్రష్టకు తాదాత్మ్యసంబంధము ఉపపన్నముకాదు. చూచువాడు, చూడబడునది అను భేదమున్నను జ్ఞానమున తదాకారమున భాసించుట తాదాత్మ్యసంబంధము చేతనే అగుచున్నది.

యథాఽ స్మదాది విజ్ఞానే ధ్యేయం బుద్ధిరితి ద్వయమ్।
పూర్ణే సమష్టి విజ్ఞానే వికృతిః ప్రకృతి స్తథా॥ 16

మన జ్ఞానములందు ధ్యేయ విషయము, ధ్యానము చేయు బుద్ధి అని రెండు ఎలాగా ఉన్నవో, అలాగే సమష్టి స్వరూపమున ధ్యానము చేయునది ప్రకృతి, ధ్యేయము వికృతి అని ఉన్నవని భావము.

పరిణామో యథా స్వప్నః సూక్ష్మస్య స్థూలరూపతః।
జాగ్రత్ ప్రపంచ ఏషస్యా త్తథేశ్వర మహాచితః॥ 17

ఎటుల మనలో సూక్ష్మజ్ఞానమునకు స్వప్నరూపముగ పరిణతి కలుగుచున్నదో, అట్లే సమష్టి చిత్స్వరూపమునకు పరిణామమే మన ఈ జాగ్రత్ ప్రపంచమగుచున్నది.

వికృతిస్సర్వభూతాని ప్రకృతిర్దేవతాపరా।
సతః పాద స్తయోరాద్యా త్రిపాదీ గీయతే పరా॥ 18

సర్వభూతములు, నామరూప విశ్వము - వికృతి. పరదేవత మహేశ్వరి అని తెలిపినది ప్రకృతి. వికృతి ¼ భాగము, మిగిలిన 3/4 భాగము శుద్ధప్రకృతి అని చెప్పుచున్నారు "పాదోఽస్య విశ్వాభూతాని। త్రిపాదస్యామృతందివి' అని శ్రుతి.

కబలీకృత్య సఙ్కల్పానేకాఽపి స్యాద్ యథా మతిః।
భూతాని కబలీకృత్య దేవతాపి తథా పరా॥ 19

సంకల్పముల నన్నింటిని వీడి మన బుద్ధి ఏకాకిగా ఉండునట్లు, అట్లే ప్రకృతి వరాదేవత సర్వభూతములను ప్రళయమున ఉపసంహరించి ఏకాకిగా ఉండును. సర్వభూతములు వరాదేవతా వికారాలు. ప్రకృతిలో ఏకాకారాలు.

భూతానా మాత్మన స్సర్గే సంహృతౌ చ తథాత్మని।
ప్రభవేద్దేవతా శ్రేష్ఠా సఙ్కల్పానాం యథా మతిః॥ 20

సంకల్పాలను బుద్ధి ఉపసంహరించి ఉండునట్లే విశ్వమందలి భూతాలను వరదేవత ఉపసంహరించి ఉండుటకు సమర్థురాలు. బుద్ధి ఒక్కటి, సంకల్పాలు అనేకాలు. వరదేవత ఒకటే. భూతాలు అనంతాలు. సంకోచమున శూన్యమైనది వలె ఉండును గాని, వరదేవత ఉనికి తెలియ తగిన అన్యూదక్కడ లేదు. అదే శూన్యత్వము అని అందురు. అంతేగాని, తన ఉనికి శూన్యము కాదు.

అనుభూత్యాత్మికా సేయమీశశ క్తిః - పరాత్పరా।
ఆధారచక్రే, పిణ్డేషు, విరాజతి విభిన్నవత్॥ 21

పరాత్పరుని ఈశ శక్తి అనుభూత్యాత్మకము. అది దేహాలందు మూలాధార మున ఆధారచక్రమున భాసించును. దీనినే కుండలిని అని అందురు. విషయ దర్శనమందు అనుభవము విషయాకారము అనిత్య విషయము. నిత్యానుభూతి నిత్యవస్తు నిష్ఠ. ఆది విషయ విసర్జన చేత ఆత్మావలోకనంచేత కలుగుతుంది.

సూక్ష్మస్థూలే తతః శాఖే విద్యుచ్ఛ క్తి సమీరవత్
తత్రాద్యా జ్ఞానశ క్తి స్స్యాత్ క్రియాశ క్తి రనన్తరా॥ 22

ఆ మూలాధారమందు శక్తికి రెండు శాఖలు గలవు అందు మొదటిది. సూక్ష్మశాఖ. రెండవది- స్థూలశాఖ. అవి- విద్యుత్తు, వాయువువలె నుండును. విద్యుత్తువంటిది జ్ఞానశ క్తి, వాయువువంటిది క్రియాశ క్తి అగును.

జ్ఞానేన్ద్రియాణి ప్రథమా విభూతిర్మనసా సహ।
కర్మేన్ద్రియాణి త్వపరా విభూతి స్సహసా సహ। 23

జ్ఞానేంద్రియాలు మనస్సు మొదటి శాఖకు చెందినవి. కర్మేంద్రియాలు సహస్సు రెండవ శాఖకు చెందినవి. (సహస్సు=ఓజస్సు.)

క్రియా మూల ముత జ్ఞానమూలం కిమితి చిన్తయన్
ఆత్మశక్తిమితో విద్వానమృతత్వాయ కల్పతే 24

క్రియమూలమును గాని జ్ఞానమూలమునుగాని అన్వేషించి తెలిసినవాడు అమృతత్వాన్ని పొందును.

గభీరాస్తరామేతాః కాళికాతత్త్వ కారికాః।
ధియో భాసో గణపతేర్భవన్తు విదుషాం ముదే॥ 25

కాళికాతత్త్వాన్ని తెలిపే ఈ కారికలు అతి గంభీరములు. గణపతియొక్క అనుభవ సిద్ధములైన లీలాసలు. పండితులకు దేవికి సంతోషము నిచ్చుగాక!

(ఈ స్తబకము ఆధ్యాత్మ విద్యారూపము. తత్త్వప్రదర్శనము. అతిగంభీరము. గురుముఖతః తెలియదగినవి.)

సప్తత్రింశః స్తబకః సమాప్తః

ముప్పది ఏడవ స్తబకము సమాప్తము.

దశమమ్ శతకమ్ : ద్వితీయః స్తబకః
పదియవ శతకము : రెండవ స్తబకము

దూరీకురుతా ద్దుఃఖం నిఖిలం దుర్గాయాస్తద్దరహసితం నః।
రచితస్యామ్భో మృద్భ్యాం యదభూల్లేపన మమలం
బ్రహ్మాణ్డస్య॥ 1

తేజోంబన్నాత్మకమైన విశ్వమునకు లేపనమై ఏ దరహాసము జగమున వ్యాప్తమైనదో ఆ దేవీ దరహాసము మా దుఃఖాలను దూరము చేయుగాక!

జన్తౌ జన్తౌ భువిఖేలన్తీ భూతే భూతే సభసి లసన్తీ
దేవే దేవే దివి దీప్యన్తీ పృథగివ పూర్ణా సంవిజ్జయతి। 2

ప్రతి జంతువునందు భూమిమీద ఆడుచున్నది, ప్రతిభూతమందు ఆకాశమున వికసించుచున్నది, స్వర్గమున ప్రతి దేవతయందు ప్రకాశించునది ఆయిన సంపూర్ణమగు సంవిద్జ్ఞానము వేరైనదానివలె భాసించుచున్నది. ఉపాధి వేరగుట ఆభాసకారణమగుచున్నది.

దహర సరోజాద్ ద్విదలసరోజం ద్విదలసరోజాద్ దశశత పత్రమ్।
దశశత ప్రతాద్ దేహం దేహాత్ సకలం విషయం సంవిద్ జయతి॥ 3

చిత్రకాశము హృదయాకాశమునుండి ఆజ్ఞాచక్రమునకు, అచ్చటనుండి సహస్రారమునకు అచ్చటనుండి దేహమున కంతకును ప్రవహించి సకలవిషయాలను ప్రకాశింపచేయుచున్నది. ఆట్టి చిచ్ఛక్తి సర్వోత్తమంగా ఉంది

అగ్నిజ్వాలా సమిధమివైషా సకలం దేహం సంవిత్ వ్యాప్తా।
పృథగివభూతా వ్యపగత వీర్యా భవతి సధూమా సంసారాయ॥ 4

అగ్నిజ్వాల సమిధను చెంది సధూమమగును. అలాగే సంవిజ్వాల సకల దేహాన్ని వ్యాపించి వేరయినదివలె అయి తన బలాన్ని కోల్పోయి సంసార ధూమంలో ఉండును.

అత్రానుభవ స్సుఖదుఃఖానా మత్రాహఙ్కృతిరనృతా భవతి।
అత్రైవేదం సకలం భిన్నం ప్రతిభాసేత ప్రజ్ఞా స్థలనే। 5

ఇక్కడే ద్వంద మోహముతో కూడిన సుఖదుఃఖానుభవము. ఇక్కడ అహంకారము మలినము ఇక్కడ జగము ఖండముగ భిన్నముగ భాసించును. ప్రజ్ఞ స్థలనమగును.

దళశతపత్రాద్విదల సరోజం ద్విదల సరోజాద్దహరసరోజమ్।
అవతర తీళా యేషామేషా తేషామన్తర్నిత్యా నిష్ఠా। 6

సహస్రారము నుండి భ్రూమధ్యమునకు అవతరణమును ఏ యోగి చేయునో, తరవాత అక్కడ నుండి హృదయ కుహరమునకు అవతరణము చేయునో ఆ యోగి సంపూర్ణ నిష్ఠను చెందును

అథవా దేహాదావృత్త స్సన్నన్యతమస్యామాసు స్థల్యామ్
ఆధారస్థే కులకుణ్డే వా స్థితధీర్నిత్యాం నిష్ఠాం లభతే 7

సాధకుడు అంతర్ముఖుడై మూలాధారమందుగల కులకుండమందుగాని మనసు నిలిపిన నిష్ఠను చెందును. ఇక్కడ మూలాధార కులకుండములు విశేషణ విశేష్యములు.

దళశతపత్రే శక్తిర్లలితా వజ్రవతీసా ద్విదళసరోజే।
దహరామ్బురుహే భద్రాకాళీ మూలాధారే భైరవ్యాభ్యా। 8

సహస్రారమున శక్తి లలితాదేవి అగును భ్రూమధ్యమున ఐంద్రీశక్తి అగును. దీనినే 'వజ్రవైరోచనీ' అందురు దహరాంభోజమున భద్రకాళి అందురు. మూలాధారమున భైరవి అని అందురు.

ఖేలతి లలితా ద్రవతి స్థానే చిన్నగ్రన్థిని రాజత్యైస్ది్ధ।
భద్రకవాదే భద్రాకాళీ తపసా జ్వలతే భైరవ్యాభ్యా। 9

లలితాదేవి సహస్రారమున అమృత స్రావమును కలిగించును. గ్రంధి భేదనమున వజ్రవైరోచని ప్రకాశించును. హృదయమున భద్రకాళి నివసించును. ఇది దేహమున ప్రసరించినను శక్తిని పీడదు. కాని, హృదయమున గుప్తముగ నుండును. తపస్సు మూలధారమున భైరవి నివసించును.

యద్యపి కాళీవజ్రేశ్వర్యౌ స్యాతాం భిన్నే ఇవ పిణ్డేషు।
ఓజస్తత్త్వ స్యైక్యా దణ్డే నద్యౌశక్తేర్భేదో భవతః 10

కాళి, వజ్రవైరోచని అనునవి శరీరాలలో భిన్నంగా ఉన్నట్లు భాసించినను బ్రహ్మాండమున వీనికి భేదము లేదు. రెండిటికి ఓజస్సే తత్వరూపము.

గోలాని కాన్యప్యధునోద్భవన్తి
జీర్యన్తి కాన్యప్యఖి లేశకా న్తే!
యా న్త్యమ్బికే కాన్యపి వృద్ధిమత్ర
పాకే భవత్యాః పరితః ప్రవృత్తే। 3

ఓ ఆఖిలేశ్వరుని కాంతామణీ! నీ పరిణామం చేత క్రొత్త గోళాలు ఆవిర్భవిస్తాయి. ఉన్న గోళాలు కొన్ని లయమౌతాయి. కొన్ని పుష్టి నందుతాయి. అట్టి పరిణామ ప్రక్రియ నీ తత్త్వము.

భాసాం వినేత్రా మమతాగ్రహైశ్చ
భూరి ప్రమాణై ర్యుత మీశకా న్తే!
ఏకైక మణ్డం తవలోమ వచ్చేత్
కస్తే మహద్భాగ్య మిహ బ్రవీతు। 4

గ్రహరాజగు సూర్యుడు, కుజాదిగ్రహాలు, భూమికన్న చాల పెద్ద గ్రహాలు ఉన్నది బ్రహ్మాండము అట్టి బ్రహ్మాండాలు నీ దేహరోమాంచలె ఉండి ఆకాశాన్ని నింపలేకున్నాయి. అట్టి నీ మహాభాగ్యాన్ని ఎవరు తెలుపగలరు?

నాథన్యతే రూప మణో రణీయో
మాత స్త్వదీయం మహతో మహీయః।
జానాతి యో దేవి రహస్యమేతత్
వ్యాఖ్యాతుమేష ప్రభవత్య శేషమ్। 5
ఏవమబేదో యద్యపికర్మ ద్వైధా ద్వైధం తత్రాపిస్యాత్।
నైవ పచస్తి భువనం కాళీ నైవదహస్తి శత్రూనైస్థి। 11

ఇట్లు లేకము లేకున్నను క్రియా భేదముచే ఆవి రెండుగ వ్యవహరింప బడును. భువనాలకు పరిణామము కలిగించునది కాళీశక్తి శత్రువులను చంపునది వజ్రవైరోచనీశక్తి.

పిఙ్డే చాణ్డే జంగమసారః శుద్ధా ప్రజ్ఞా సున్దర్యుక్తా।
విషయ దశాయాం దేశీభూతా సేయం భువనేశ్వర్యాఖ్యాతా 12

జంగమభూతములలోనున్న శుద్ధప్రజ్ఞయే సుందరీ అని వ్యవహరింప బడును. సర్వవ్యాపియైన చిదంశయే సుందరి. విషయ దశయందు శుద్ధాకార రూపముగ నుండి భువనేశ్వరీ అను వ్యవహారమందును

శూన్య ప్రఖ్యాయా చిల్లీనా ప్రళయే బ్రహ్మణి జన్మిషు సుప్తౌ।
కబలిత సకల బ్రహ్మాణ్డాం తాం కవయః శ్రేష్ఠాం జ్యేష్ఠా
మామనుః। 13

ప్రళయమందు బ్రహ్మలోను నిద్రయందు ప్రాణులందు చిచ్ఛక్తి ఉప సంహరింపబడును అదే ప్రళయము. అదే ప్రాణులందు నిద్ర ఆ శక్తిని జ్యేష్ఠ అని అందురు.

నిద్రా విస్మృతి మోహాలస్య ప్రవిభేదైస్సా భవమగ్నేషు
ఏషైవస్యాద్యుష్ణాసేషు ధ్వస్త వికల్పః కోఽపి సమాధిః। 14

నిద్ర, ఆలస్యము (మందత), విస్మృతి (మరపు) మోహము అను నామములతో సంసారులందా శక్తి ఉండును. ఆత్మావలోకనము చేయువారలలో ఆది ఏకాకారమై సమాధిరూపములో నుండును

ఐంద్రీ శక్తిర్వ్యక్త బలాచేద్ భిన్నేస్యాతాం శీర్ష కపాలే।
తస్మాదేతాం చతురవచస్కాఃపరిభాషన్తే ఛిన్న
శిరస్కామ్। 15

ఐంద్రీశక్తి వ్యక్తమైన కపాలభేదము అగును. అందుచే దీనిని 'ఛిన్న మస్తా' అని అందురు.

భవతి పరావా గ్భైరవ్యాఖ్యా పశ్యన్తీ సా కథితా తారా
రసనిధి మాప్తా జిహ్వారజ్జం మాతఙ్గీతి ప్రథితాసేయమ్। 16

పరావాక్ భైరవి. పరావాక్ అనగా గాయత్రి వాక్కు. పశ్యన్తీవాక్ తార అగును. భైరవి మూలాధార మందగును. పశ్యన్తీవాక్కు మణిపూర

నిలయా కారణావస్థావాక్ అని అందురు. ఆది నాలుక యందు భాసించి సర్వ రస స్వరూపము నందును. అదే వైఖరీ వాక్కు. దీనినే మాతంగీ అని అందురు. ఆకాశ దాటిది మధ్యమా వాక్కు.

పిణ్డే చాణ్డే స్తమ్భనశ క్తి ర్భగళామాత స్తవమహిమైకః।
సర్వే వ్యక్తాః కిరణాః కమలా బాహ్యోమహిమా భువనామ్భ।
తవ। 17

స్తంభనశ క్తియే బగళాముఖి అని అందురు. స్పష్టముగ భాసించునది కమలాత్మిక అగును. స్పష్టేతర కమలాత్మిక స్తంభనశ క్తి బగళ అని భావము.

బోధే బోధే బోద్ధుశ క్తిం సఙ్కల్పానాం పశ్చా ద్భాస్తీమ్।
అవిఞ్చన్యో మనుతే ధీరో యత్కిఞ్చిద్వా లలితా వతితమ్ 18

ప్రతి బోధయందును, సంకల్పమందును విషయితయా భాసించు శ క్తిని (విషయాశ క్తిని పీది) ఎవడు మననము చేయునో వానిని లలితాదేవి రక్షించును. సంకల్పములందు సంకల్పముచేయు శ క్తిని (సంకల్ప విషయమును పీది) మన నము చేయవలయును,

దృష్టౌ దృష్టౌ ద్రష్టృశ క్తిం లోచనమణ్డలమధ్యే భాస్తీమ్।
అవిముఞ్చన్యః పశ్యతి ధీరో యత్కిఞ్చి ద్వా తమవత్యేస్తీ।

ప్రతి దృష్టియందును ద్రష్టయొక్క శ క్తిని దర్శన శ క్తిని (దృశ్యమును పీది) భ్రూమధ్యను భాసించు దానిని సదా ఎవడు మననము చేస్తాడో వాడు వజ్ర వైరోచని అనుగ్రహాన్ని పొందుతాడు.

ప్రాణసమీరం విదధానమిమం నిత్యాం యాత్రామత్ర శరీరే।
చరణే చరణే పరిశీలయతి స్థిరదృష్టిర్యస్తమవతి కాళీ। 20

శ్వాసక్రియయందు ప్రాణవాయు సందారమును శ్వాస నిశ్వాస వ్యాపార మును ప్రమాద వడక ధ్యానించు వానిని, వాని మూల్యాన్వేషణము చేయు వానిని కాళీదేవి అనుగ్రహించును. జ్ఞావకముతో శ్వాసక్రియ జరిపినను సిద్ధి నందును.

స్థూలవికారాన్ పరిముఞ్చన్త్యా నిర్మల నభసి స్థితయా దృష్ట్యా,
మజ్జన్త్యావా దహరాకాశే లోకేశ్వర్యాః కరుణాం లభతే। 21

బాహ్యమున రూపాదులను వీడి నిర్మలమగు కాశమునందే చూపును నిలుపువాడు నీ దయను పొందును. లేదా దహరాకాశమునందు మునిగి సదా ఆ మూలరూపము నన్వేషించువాడు గాని భువనేశ్వరి అనుగ్రహమును పొందును

సర్వవికల్పాన్పరిభూయా న్త ర్విమలం మౌనం మహదవలమ్బ్యా,
కేవలమేక స్థితియోఽన్తస్తం సాజ్యేష్ఠా కురుతే ముక్తమ్ 22

అన్ని సంకల్ప వికల్పాలను వీడి మహా మౌనియై అంతరమున ఏకాకిగ ఎవడుండునో వానిని జ్యేష్ఠాదేవి ముక్తిని చేయును.

మూలేస్థిత్యా భైరవ్యాభ్యాం తారాం దేవీ ముద్గీథేన,
సేవేతార్యో విదిత రహస్యో మాతఙ్గీం తాం గుణగానేన। 23

మూలాధారనిష్ఠచే భైరవి అనుగ్రహము పొందును. ఉద్గీథోపాసనచే తారానుగ్రహము సాధ్యము. స్తోత్రముచేత వైఖరీవాక్ ఆనగా మాతంగి అనుగ్రహించును.

ఆసనబన్ధా దచలో భూత్వా రుద్ధప్రాణో బగలాం భజతే,
అభితో వ్యాప్తం వ్యక్తం తేజః కలయన్ కమలాకరుణాం
లభతే। 24

ఆసన బంధమునుండి చలింపక ప్రాణరోధము చేసిన బగళాముఖి అనుగ్రహము పొందును. అంతటను వ్యాపించిన తేజమును ధ్యానించుచో కమలానుగ్రహము పొందును.

ఏకవిధాదౌ బహుభేదాఽథో శక్తిరనన్తా పరమేశస్య,
సభజనమార్గం గణపతిమునినా పాదాకులకై రేవం వివృతా। 25

మొదట ఆదిశక్తి అని ఒకేరూపమున నున్నది. ఆది పరమేశ్వరుని కన్న అభిన్నమగువాని అనంతశక్తి. ఆ దేవీ భజనమార్గములను కవియైన గణపతిముని పాదాకుంక వృత్తాలలో వివరించేడు.

ఇతి అష్టాత్రింశః స్తబకః

ఇది దశమహా విద్యలు, ఉపాసనలుగల 38వ స్తబకము.

దశమమ్ శతకమ్ : తృతీయః స్తబకః
పదియవ శతకము : మూడవ స్తబకము

వ్యాప్యేదమిన్దోర్భువనం య ఏవ
ప్రాయేణ తస్యామల చన్ద్రికాఽభూత్।
మన్దస్తవార్తిం సదునోతు హాసో
నిశ్శేష లోకేశ్వర వల్లభాయాః 1

సమస్తలోకాధిరాజ్ఞి మందహాసము చంద్రునందు ప్రవేశించి చంద్రిక యైనది. ఆ మందహాసము బాధలను తొలగించుగాక!

పూర్ణే వియత్యేక తటిజ్జ్వలన్తీ
లోకానశేషాననిశం పచన్తీ।
మేఘే కదాచిన్మహసా స్ఫురన్తీ
చణ్డీప్రచణ్డా హరతాదఘం నః 2

ఆంతట, భూమ్యాకాశ మధ్యను అతిసూక్ష్మంగా ఆంతరదృష్టికి గోచర మగు అఖండ విద్యుద్రూపయై అంబిక వినిపిల్లుతూంది. అది విశ్వ పరిణామాన్ని కలిగిస్తూంది. ఒకప్పుడు మేఘంలో మెరుపు రూపంగా క్షణికవిర్భావాన్ని పొందుతూంది. ఆ ఐంద్రీశక్తి - ప్రచండ చండీదేవి మా పాపాలను హరించుగాక!

నీ శక్తి యొక్క రూపము అణువు కన్న అణీయము (అతి సూక్ష్మము) నీ రూపము మహత్తు కన్న మహీయము (చాలా పెద్దది). ఈ తత్త్వం తెలిసినవాడు నీ తత్త్వం సరిగా చెప్పగలడు.

యద్గర్జితం వారిదమర్షణేషు
శబ్దస్తవాయం సుగభీర మోషః।
యల్లోకరాజ్ఞి! స్ఫురితం తదేత
దుజ్జృమ్భితం కిఞ్చన కా న్తివీచేః॥ 6

మేఘ గర్జన మందైన శబ్దము నీ గంభీర శబ్ద తరంగము. విద్యుత్తు నీ కాంతి లేశము అంతటి నీ వైభవము.

ఇన్ద్రస్య వజ్రం జ్వలితం కృశానో
ర్జ్యోతిస్సహస్రచ్ఛద భాస్వతస్య।
పీయూష భానోర్వసితం విసారి
జీవస్య చక్షుర్మమ తాత! దైవమ్ 7

ఇంద్రునకు వజ్రము, అగ్నికి జ్వాల, సూర్యునకు కాంతి, చంద్రునకు వెన్నెల జీవునకు నేత్రము - ఇవన్నీ నీ జ్యోతిర్విశేష వైభవాలు. ఉపాధి భేదంచే అన్నవిభూతులుగ ఉన్నాయి. నీ భాగ్యాన్ని ఎవడు చెప్పగలడు. ఆ జ్యోతి మాకు ఉపాస్యము.

యస్యైవ తేజః ప్రవిభక్త మర్క-
విద్యుచ్ఛశాంకానల లోచనేషు।
గూఢం తదాకాశగృహే సమన్తా
దన్తానభిజ్ఞం ప్రణమామి దైవమ్ 8

ఏ నీ తేజము విభక్తమై సూర్యచంద్రాగ్ని నేత్రములందు భాసిస్తూందో, విద్యుత్తుగ క్షణావిర్భావము చెందుతూందో, ఆకాశంలో గుప్తమైన ఆ నీ జ్యోతికి మా దైవానికి నమస్సులు.

జాగ్రత్సు బుద్ధి ర్నిమిషత్సు నిద్రా
శుష్కేషు పక్తిస్తరుణేషు వృద్ధిః।
ధీరేషు నిష్ఠా చపలేషు చేష్టా
దేవీ మమాపత్తి మపాకరోతు। 9

జాగరూకతలో బుద్ధిగను, నిద్రితులలో సుప్తిరూపంలోను, వృద్ధులలో శుష్కరూపంలోను, తరుణులలో వృద్ధిరూపంగాను, ధీరులందు నిష్ఠగాను, చపలులందు చేష్టగాను ఉన్న ఆ దేవీ విభూతులు మా ఆపదలను తొలగించుగాక!

విద్యావతో వాదవిధాన శక్తి
ర్వీర్యస్య సఙ్గ్రామ విధాన శక్తిః।
నారీమణేర్మోహ విధాన శక్తి
ర్లోకత్రయం కిఞ్చిదపార శక్తేః। 10

ఆపారశక్తిగల దేవి కళ వండితునిలో వాద నైపుణ్యంగాను, వీరులలో సంగ్రామ కౌశలంగాను, స్త్రీలలో ఆకర్షక శక్తిగను ఉన్నది. అట్టి మహాశక్తికి నమస్సులు.

ఉత్సాహయన్తీ తపసాం మనాంసి
సఞ్చోదయన్తీచ మహా క్రియాసు।
సఞ్జోభయన్తీ హృదయం ఖలానామ్
సమ్మోహయన్తీచ పరావతాన్నః॥ 11

తపము చేయువారికి ఉత్సాహముగను, ఉన్నత క్రియావరులకు ప్రేరణ గను, ఖలులకు క్షోభము సమ్మోహము కలిగించు దేవీ శక్తి మమ్ములను రక్షించుగాక! ఆ మహాశక్తికి నమస్సులు.

సఞ్చాలయన్తీ సకలస్య దేహం
వ్యానస్య శక్త్యా పరితో లసన్త్యా।
జేతుః ప్రతాపేఽన్తి పలాయనేఽన్తి
భీతస్యచేయం నిఖిలేశ శక్తిః॥ 12

శరీరమున వ్యానరూపముగ చేష్టను చేయించుచున్నది, జయించినవానిలో ప్రతాపరూపంగానూ, పీగి పలాయనముచేయు వీరులలో పలాయన శక్తిగను నిఖిలేశ శక్తి భాసిస్తూంది.

ఏకం స్వరూపం బహుచిత్రయోగాత్
సన్దర్శయన్తి వివిధం జనేభ్యః।
సమ్యగ్దృశే స్వం విభు మర్చయన్తీ
సర్వాది మాయైవ మహేశజాయా। 13

ఓ దేవీ! నీది ఒకేరూపుగాని, చిత్రయోగంచేత అనేకంగా భాసిస్తున్నావు. తత్త్వవిచారం చేసిన వ్యక్తికి ఈశ్వర దర్శనం చేయిస్తున్నావు. ఆది మాయ యగు ఆశక్తియే మహేశ్వరి మా ఉపాస్యదైవము.

యస్సంస్మరేత్తాఖిల సద్గతి స్త్వామ్
ధ్యానేన మన్త్రేణ గుణ స్తవైర్వా
త్రైలోక్య సామ్రాజ్య ధరన్ధరస్య
భద్రాన్తకా న్తే! సకృతీ మనుష్యః। 14

ముల్లోకప్రభువునకు భద్రాంత కాంతవగు దేవీ! ఎవడు సర్వలోక వ్యవహారాసక్తుడైనా, నిన్ను ధ్యానము మంత్రజపము, స్తవము, నామసంకీర్తనము మొదలగువానిచే సేవించువాడు ఈ లోకమున ధన్యుడు.

మూలాగ్ని ముద్దీప్య శిరశ్శాజ్ఞామ్
సన్దార్శ్య యస్తర్పయతే కతీ త్వామ్।
తస్మిన్ నగాధీశ్వర కన్యకే! త్వమ్
ప్రాదుర్భవన్తీ న కి మాదదాసి। 15

మూలాధారాగ్నిని ఉద్దీపింపచేసి శిరశ్చంద్రస్రావచే నెవడు నిన్ను తర్పణ చేస్తాడో వానికి నీవు సర్వకామములను తీర్చగలవు.

యస్త్వాం సహస్రార సరోజమధ్యే
సోమస్వరూపాం భజతేఽమ్బ! యోగీ
తస్యాన్తరః శాన్తిముపైతి తాపో
బాహ్యస్య కానామ కథాల్పకస్య। 16

శిరసునందు చంద్రకళారూపముగనున్న నిన్ను ఎవడు సదా ఆరాధించునో వానికి ఆంతర తాపములు నశించును. బాహ్యతాప విషయంలో చెప్పవలసిన దేమున్నది? అన్నీ శమించును

దణ్డేన యోఽన్తర్దహరేఽ వతీర్ణః
ప్రాణేన వాచా మహసాధియా వా
ప్రాప్నోతి సోఽయం పురమద్వితీయమ్
యత్ర త్వమీశాసహ చిత్రలీలా। 17

హృదయమున బ్రహ్మపురము కలదు - అక్కడ మీ దంపతులుందురు. వచ్చాన్నాడిగగాని, పురోనాడిగగాని మానవుడు అందుకు పీఠాదండము ద్వారా (వెన్నుపూస ద్వారా) హృదయాకాశమునకు అవతరణము జరుపాలి. అందుకు వాయురోధనము, మంత్రము, తేజము, చింతనము అనునవి సాధనములు. అట్టి అవతీర్ణుడు నిన్ను పొందును

తన్త్రోదితం విశ్వవినేత్రి మన్త్రమ్
యస్తేనరః సంయమవానుపాస్తే
రుద్రాణి సాన్ద్రోమ్ముద కేశపాశే
పాశై ర్విముక్తః సజయత్యశేషమ్। 18

తంత్ర ప్రసిద్ధమగు నీ మంత్రమును జపించు వ్యక్తి నీ అనుగ్రహమును పొందును సర్వపాశముక్తుడగును.

పద్మాసనో ద్వాదశవర్ణశాన్తి
దంభోలిపాణిః భువనాధినాథా।
గీర్వాణమార్గో భృగరబ్జయోని
రన్తే తథాఽగ్రే చ హలాం విరాజే 19

జమ్భస్యహన్తాఽ నలశాన్తి చన్ద్రైః
సంయుక్త ఉష్మాగల దేశజన్మా
దన్తస్థలీ సంభవ ఉష్మవర్ణో
వాణీపతిర్వ్రజధరశ్చ లజ్జా। 20

పద్మాసనః (క) ద్వాదశవర్ణః (ఏ) శాన్తి (ఈ) దంభోలిపాణిః (ల) భువనాధినాథా (హ్రీం) కఏఈలహ్రీం - ఇది మొదటి ఖండము.

గీర్వాణమార్గః (హ) భృగు (స) అబ్జయోనిః (క) అన్తేవిరాజీ (హ) జంభస్య హన్తా (ల) గల దశజన్మ; అనల శాన్తి చన్ద్రైః సంయుక్తః (హ్రీం) 'హసక హలహ్రీం' అనునది రెండవ ఖండము.

దన్తస్థలీ సంభవ ఉష్మవర్ణః (స) వాణీపతిః (క) వ్రజధరః (ల) లజ్జా (హ్రీం) - ఇది మూడవ ఖండము కాగా 'కఏఈలహ్రీం హసక హలహ్రీం సకల హ్రీం' అను మంత్రము పంచదశి. ఇదే శ్రీవిద్య.

విద్యాత్వియం పఞ్చదశాక్షరాఢ్యా
నోషన్మహామౌన గురూపదిష్టా।
గోప్యాసు గోప్యా సుకృ తైరవాప్యా
శ్రేష్ఠా వినుత్యా పరమేష్ఠినాఽపి। 21

ఇది పంచదశాక్షరీ మహామంత్రము. దక్షిణామూ ర్తి దీనిని ఉపదేశించెను. ఇది అతి రహస్యము పూర్వపుణ్య పరిపాక లభ్యము. బ్రహ్మయు దీనిని సుతిం చెను.

దేహేష్వియం కుణ్డలినీన్యగాది
భూతేషు విద్యుద్భువనేషు చాభ్రమ్।
దేవాఙ్గనా మస్తక లాలితాఙ్ఘ్రి
ర్దేవీ భవానీతి దేవతాసు। 22

దేహములందు కుండలిని అని, భూతములందు మెఱుపు అని, భువనము లలో మేఘమని, దేవతలందు పూజ్య అగు భవాని అని ప్రసిద్ధములు.

చక్షుర్విదాయాచలమన్తరేణ
ప్రాణం ప్రపశ్యన్ మనువర్ణరూపమ్।
సంసేవతేచేత్ సకలస్య దాత్రీం
సర్వేష్టలాభో విదుషః కరస్థః 23

నేత్రములను స్థిరముగ నుంచి, అంతరమగు మనస్సుచే మంత్రాక్షరము లను ప్రాణరూపముగ తలచుచు సేవించువాడు ఈ విద్యాఫలముల నందును. మంత్రమును ప్రాణముగా భావించిన వానికి యాతాయాతరూప ప్రాణమే మంత్ర వర్ణ రూపము చెందును ఆ ప్రాణ నాదము గ్రహింపబడును. పంచదశాక్షరీ మంత్రాక్షరాలు దేవీ అవయవ భాగాలుగా నుండును. సౌందర్యలహరి అట్లే చెప్పినది. ("భజన్తేవర్ణాః తే తవ జనని! నామావయవతామ్" అని.) రమణ గీతయు మంత్రయోగమున "మానసేన తదా మంత్ర ప్రాణయోరేకతా భవేత్। మంత్రాక్షరాణాం ప్రాణేన సాయుజ్యం ధ్యానముచ్యతే॥" అని రహస్యముగ స్పష్టముగ చెప్పుచున్నాను. శ్రద్ధాదులు లేనివారికి అవగాహనము కానిది అని భావము. కాగా, శ్రద్ధాదులతో గ్రహింపవలసినదని సూచన.

ఏకాక్షరీః పంచదశాక్షరీం వా
విద్యాః ప్రకృష్టాః సజలేశ శక్తేః।
యో భ క్తియు క్తః ప్రజపేదముష్య
ప్రాణో వశే నిస్తుల సిద్ధి యోనిః 24

పూర్వము తెలిపిన ఏకాక్షరీ మంత్రాలలో ఒకదానినిగాని, లేక పంచ దశాక్షరీ మన్త్రమునైనను దేవీ విద్య అని ప్రసిద్ధములు. భక్తిశ్రద్ధలతో ఏవాడు జపించునో వాడు సిద్ధిని పొందును.

ఏతాః కవినాం పదకిఙ్కరస్య
పూతాః ప్రమోదం పరమా వహన్తు
గీతా స్స భ క్తిద్రవ మిన్ద్రివజ్రాః
శ్వేతాచలాధీశ్వర వల్లభాయాః। 25

భక్తిపూర్ణములై కవిలోకకింకరుడైన గణపతి రచితములైన ఇంద్రవజ్రా వృత్తములు గిరీశవల్లభకు సంతోషము నిచ్చుగాక!

ఇతి ఏకోన చత్వారింశః స్తబకః
ఇది ముప్పదితొమ్మిదవ స్తబకము.

దశమమ్ శతకమ్ : చతుర్థః స్తబకః
పదియవ శతకము : నాలుగవ స్తబకము

అవ : ఇది నలుబదియగు ఉపసంహార స్తబకము. ఇందు - పరదేవతకు-విశ్వము లోపల, వెలుపల గలవి; శ్రీమంతములు, ఉర్జితములు అగు స్థానము లందు, విభూతులందు సముపాస్యత్వాన్ని తెలియజేసేవి; వేద, వేదాంగ, తాంత్రిక, యోగ, సారభూతములైన తత్వాన్ని తెలిపేవి; రమణీయ గాన రీతులతో భగవద్గీతలోని "విభూతి విస్తరయోగాన్ని" పోలి పరవళ్లు తొక్కిన పద్యాలు. ఇవి. అద్వైతభావనాహృద్యాలు. ఇవి పండిత, పామర సులభగ్రాహ్యాలు.

శమయతు పాపం దమయతు దుఃఖం,
హరతు విమోహం, స్ఫుటయతు బోధమ్।
ప్రథయతు శక్తిం మన్దం హసితమ్
మనసిజశాసనకుల సుదృశో నః 1

మదనారి కులకన్యా! నీ మందహాసము పాపశాంతిని, దుఃఖవారణమును, మోహనాశనమును, బోధావైశిద్యమును, శక్తి దీప్తిని చేయును గాక!

ఆర్ద్రా దయయా పూర్ణశక్త్యా
దృష్టివశంవదవిష్టపరాజ్ఞా।
అఖిలపురన్ధ్రిపూజ్యానారీ
మమ నిశ్శేషాం విపదం హరతు। 2

దయతో నిండిన, శక్తిచే పూర్ణమైన, చూపుతో వశము చేయబడిన పరమేశుడు కల ఓ దేవీ! పూజ్యమాతా! నా ఆపదలను పూర్తిగ హరింపుము.

శుద్ధబ్రహ్మణిమోదోదైవమ్
తత్రసిసృక్షతి కామోదైవమ్।
సృజతి పదార్థాన్ దృష్టిర్దైవమ్
తాన్ బిభ్రాణో మహిమా దైవమ్। 3

నిరస్త సమస్త భేదము కల పరమాత్మయందు నీవు మోదరూపముగ నుందువు. సృష్టి చేయుటకు సంకల్పించినపుడు కామమే దైవము (సో కామయత బహుస్యాం ప్రజాయేయ). పదార్థ సృష్టి యందు, భావ సృష్టియందు చూపే దైవము. 'తదైక్షత' అని వివరింపబడింది. పదార్థధారణయందు మహిమ దైవము. ఇట్లు సర్వత్ర ఉపాస్యము దైవమని తెలుపబడును. అది దైవీ సంపద.

వికృతౌ వికృతౌ ప్రకృతిర్దైవమ్
విషయే విషయే సత్తా దైవమ్।

దృష్టౌ దృష్టౌ ప్రమితిర్దైవమ్
ధ్యానే ధ్యానే నిష్ఠా దైవమ్ 4

ప్రతి వికృతియందు మూలమగు ప్రకృతియే దైవము. (వికృతిః సర్వ భూతాని ప్రకృతిః దేవతా పరా.) ఇంద్రియ గోచరమగునది విషయము. ప్రతి విషయమునందును 'అస్తి' అను భావము (కలది, ఉన్నది) దైవరూపము. 'అస్తి భాతి - ప్రియం' అనునవి దైవరూపములని ప్రసిద్ధి. ప్రతి చూపునందును ప్రమితి అనగా ప్రమ దైవరూపము. ధ్యానమునందు ధ్యానింపగా ధ్యానింపగా భాసించు నిష్ఠయే దైవము.

స్ఫూర్తౌ స్ఫూర్తౌ మాయా దైవమ్
చలనే చలనే శక్తి ర్దైవమ్।
తేజసి తేజసి చక్షు ర్దైవమ్
శబ్దే శబ్దే వాణి దైవమ్। 5

వస్తు స్ఫూర్తియందు (కంపనమందు) మాయయే దైవము. "ఖీషాస్మాత్ వాతః పవతి" అని వేదమున కంపనము చూపబడినది.కంపనాత్ అను సూత్రము, భాష్యము ఇక్కడ చూడనగును. ప్రతి చలనమందు శక్తియే దైవము ప్రతి తేజమునందు లక్ష్మియే దైవము. తేజమనగా - కాంతి, శోభ సమార్థకాలు. ప్రతి శబ్దమందు వాణియే దైవము.

హృదయే హృదయే జీవ ర్దైవమ్
శీర్షే శీర్షే ధ్యాయ ర్దైవమ్।
చక్షుషి చక్షుషి రాజ ర్దైవమ్
మూలే మూలే ప్రతప ర్దైవమ్। 6

ప్రతి హృదయమున జీవనము (తెలివి) దైవము. ప్రతి శీర్షమందు ధ్యానము దైవము (చింతనకరణము.)ప్రతి చూపునందు ప్రకాశము దైవము. మూలా ధారమున ప్రజ్వలనము దైవము.

అభితో గగనే ప్రసరో ద్దైవమ్
పృథివీలోకే రోహద్దైవమ్।
దినకరబిమ్బే దీప్య ద్దైవమ్
సితకరబిమ్బే సిఞ్చ ద్దైవమ్। 7

ఆకాశమున నంతరప్రసారియగు వ్యాప్తి దైవము. భూమియందు రోహ ణము దైవము (రోహంతుసర్వబీజాని అని తెలుపుదురు). సూర్యబింబమున భాసు రత్వము దైవము. చంద్రబింబమున సుధా సేచకము దైవము.

శ్రావం శ్రావం వేద్యం దైవమ్
నామం నామం రాద్య ద్దైవమ్।
స్మారం స్మారం ధార్యం దైవమ్
వారం వారం స్తుత్యం దైవమ్। 8

వినగ వినగ తెలియునది దైవము. నమస్కరింపగ, నమస్కరింపగ ఆరా ధనమే దైవము. స్మరింపగా, స్మరింపగా ధరింపబడునది దైవము. మాటిమాటికి స్తుత్యమగునది దైవము.

శ్రుతిమ వటూనాం గ్రాహ్యం దైవమ్
గృహిణామగ్నౌ తర్ప్యం దైవమ్
తపతాం శీర్షే పుష్టం దైవమ్
యతినాం హృదయే శిష్టం దైవమ్। 9

బ్రహ్మచారులచే వేదాధ్యయనమున బోధ్యమగునది, గ్రహింప తగినది దైవము. గృహస్థులచే అగ్ని యందు హోమాదికముచేసగు తర్పణమే దైవము. తపముచేయు వానప్రస్థులకు శిరస్సునందు బ్రహ్మనాడి పథమున వృద్ధిచెందునది దైవము. సన్యాసులకు హృదయమున భాసించు రూపమే దైవము. నాలుగు ఆశ్రమవాసులకు స్వకర్మాచరణమున ఫలమగు దైవము చూపబడినది. అదే లక్ష్య మని భావము,

నమతాం పుష్పైః పూజ్యం దైవమ్
కవినా పద్యారాధ్యం దైవమ్।
మునినా మనసా ధ్యేయం దైవమ్
యతినా స్వాత్మని శోధ్యం దైవమ్ 10

నమ్రుడగువాడు పుష్పములచే పూజించును. ఆ పూజ్యతయే దైవము కవి కావ్యాదులచే నుతించును. నుతి లక్ష్యము దైవము. మౌని మనసము చేయును. మనన విషయమే దైవము. ధ్యానం చేసిన ధ్యేయము దైవము. యతిచే చేయబడు ఆత్మశోధనమున శోధ్యము దైవము.

స్తువతాం వాచో విదధద్దైవమ్
స్మరతాం చేతః స్ఫుటయద్దైవమ్।
జపతాం శక్తిం ప్రథయ ద్దైవమ్
నమతాం దురితం దమయ ద్దైవమ్ 11

స్తుతి చేయువారల వాక్కులకు సామర్థ్యము నిచ్చునది దైవము. స్మరణ చేయు వారలకు స్మరణయోగ్యముగ చేయునది దైవము. జపముచేయువారలకు శక్తిని కలిగించునది దైవము. నతులకు పావనాశము కలిగించునది దైవము.

వాచో వినయ ద్వహ్నౌ దైవమ్
ప్రాణాన్వియ ద్విద్యుతి దైవమ్।
కామాన్వియచ్చన్ద్రే దైవమ్
బుద్ధీర్వినయత్సూర్యే దైవమ్। 12

అగ్నియందుండి వాక్కులను శిక్షించునది (ఉపదేశించునది) దైవము ("అగ్నిః వై వాక్ భూత్వా ముఖం ప్రావిశత్" (ఐతరేయము). "తైజసానాం సారః వాక్" ఇతి ధాన్దోగాః ఆమనన్తి. అంతరిక్షమున తడిద్రూపమున నుండి ప్రాణశిక్షణము చేయునది దైవము. చంద్రునందుండి కామములను (కోరికలు)

శిక్షించునది దైవము. సూర్యునందుండి బుద్ధిని శిక్షించునది దైవము. కాననే, 'ధియోయోనః ప్రచోదయాత్' అని జపము. 'తత్ సవితుః వరేణ్యం భర్గః దీమహి' అని మన్త్రము.

హృదయే నివస దృష్టా దైవమ్
వస్తౌ నివస ద్విస్మ జద్దైవమ్।
కణ్ఠే నివసద్రవదద్దైవమ్
కుక్షే నివసత్రపప చ ద్దైవమ్। 13

హృదయమున నుండి సర్వసాక్షిగ విషయగ్రహణము చేయునది దైవము వస్తి (నాభికి క్రింద భాగము=పొత్తికడుపు) విసర్జన వ్యాపారము చేయునది దైవము. (అందుచే పాయూపస్థలు అధ్యాత్మములని అందురు) కంఠమందుండి మాటలాడించునది దైవము. కుక్షియందుండి చతుర్విధాన్నాలను పచింప చేయునది దైవము "అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః। ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్" అని గీత.

దేహే నివస ద్విచల దైవమ్।
పఞ్చప్రాణాకారం దైవమ్।
భాగి సమన్తస్యాన్నే దైవమ్।
స్వాహాకారే తృప్య ద్దైవమ్। 14

దేహమున నుండి చలనము చేయునది దైవము. (కేన వినా నకిమపి చలతి) ప్రాణులందు ప్రాణనశక్తి దైవము ప్రాణ, అపాన, ఉదాన, సమాన, వ్యాన - అనునవి పంచప్రాణ వాయువులు. వాని రూపమున దేహ వ్యాపారము జరుపునది దైవము. తుజించిన అన్నమందు భాగము కలది దైవము. స్వాహా కారముచే (దైవార్పణచే) తృప్తమగునది దైవము.

బిభ్రన్నారీ వేషం దైవమ్
శుభ్ర దరస్మిత విభ్రాడ్ దైవమ్
అభ్రమ దాపహ చికురం దైవమ్
విభ్రమవాస స్థానం దైవమ్। 15

నారీ వేషమును ధరించినది, నిర్మల దరస్మితము కలది, నీలమేఘ చికురయు (నీలమేఘముల దర్పము నడంచు కేశపాశము కలది) విభ్రమ నివాస మైనది - దైవము.

శీత జ్యోతిర్వదనం దైవమ్
రుచి బిన్దూపమ రదనం దైవమ్।
లావణ్యామృత సదనం దైవమ్
స్మర రిపులోచన మదనం దైవమ్। 16

చంద్రునివంటి మోము కలది, కాంతిబిందువులవంటి దన్తపంక్తి కలది, సకల లావణ్యామృత నివాసమైనది, శివలోచన మాదకమైనది - దైవము.

లక్ష్మీపీచిమదలికం దైవమ్
ప్రజ్ఞాపీచిమదీక్షం దైవమ్।
తేజోపీచిమదధరం దైవమ్
సమ్మద పీచిమదాస్యం దైవమ్ 17

శోభాకెరటములు గల ఫాలభాగము కలది, చిద్రూప దృష్టివిలాస కలది, తేజో పీచికల అధరము కలది. ఆనందపీచికల మోము కలది - దైవము.

కరుణో ల్లోలిత నేత్రం దైవమ్
శ్రీకారాభ్రశ్రోత్రం దైవమ్
కుసుమ సుకోమల గాత్రం దైవమ్
కవి వాగ్వైభవ పాత్రం దైవమ్। 18

కరుణతో నిండిన నేత్రములు కలది, శ్రీకారాభగర్భోత్రము (శ్రీకారము వంటి ఆకారము గల కర్ణములు) కలది, పుష్పకోమల గాత్రము కలది. కవి స్తోత్రపాత్రమైన గాత్రము కలది అయిన స్త్రీమూర్తిగనున్నది - దైవము.

హిమవతిశైలే వ్యక్తం దైవమ్
శితగిరి శిఖరే క్రీడద్దైవమ్।
తుమ్బురు నారదగీతం దైవమ్
సురముని సిద్ధ ధ్యాతం దైవమ్॥ 19

హిమవంతమున పార్వతి - ఉమ - అపర్ణ - అని ప్రసిద్ధి వహించినది - దైవము. తుంబుర నారదాదులచే గానం చేయబడినది దైవము. సురులు, మునులు, సిద్ధులు - వీరిచే ధ్యాతమైనది దైవము (సురమునులు సప్తర్షులు.)

క్వచిదపి రతిశత లలితం దైవమ్
క్వచిదపి సుతరాం చణ్డం దైవమ్।
భక్త మనోను గవేషం దైవమ్
యోగి మనోనుగ విభవం దైవమ్॥ 20

ఒకచో క్రీడావిశేషములచే లలితమైనది, ఒకచో మిక్కిలి చండరూపము దాల్చినది, భక్తుల హృదయమందగు భావానుకూలముగ వేషము ధరించునది, యోగుల మనసు ననుసరించి వైభవమును చూపునదియు దైవము.

చరితే మధురం స్తువతాం దైవమ్
చరణే మధురం నమతాం దైవమ్।
అధరే మధురం శంభోర్దైవమ్
మమతు స్తన్యే మధురం దైవమ్॥ 21

స్తవముచేయువారలకు చరితమునందు మధురము, నతులగువారికి చరణమందు మధురము, శంభునకు అధరమందు మధురము, నాకు స్తన్యమందు మధురము అగునది దైవము.

భుజ భృత విష్టపభారం దైవమ్
పదధృత సమ్పత్సారం దైవమ్।
లాలిత నిర్జర వీరం దైవమ్
రక్షిత సాత్విక ధీరం దైవమ్॥ 22

సమస్తలోక భారాన్ని తన బాహువులందు ధరించునది, పదములందు ధరించిన సకల సంపదలు కలది, నిర్జర వీరులను లాలించునది. వారికి బలము ధైర్యము ఇచ్చునది, సాత్విక ధీరులు సత్సోపాసకులకు రక్షణ కల్పించునది దైవము.

చిచ్ఛక్త్యాత్మక మధితను దైవమ్
తటిదాకృత్యధి భూతం దైవమ్।
శ్రుతిషు శివేతి ప్రథితం దైవమ్
జయతి జగత్రయ వినుతం దైవమ్॥ 23

శరీరములందు చిచ్ఛక్తి రూపముగ నుండునది దైవము. భూతములందు మెఱుపుగ భాసించునది దైవము, వేదములంతు 'శివా' అని ప్రసిద్ధి చెందినది ఆధిదైవిక రూపము. ఆ దైవము ముల్లోకముల వారిచే నుతింపబడి కీర్తింపబడుచున్నది.

రమణమహర్షే రన్తేవాసీ
మధ్యమపుత్రో నరసింహస్య।
వాసిష్ఠోఽయం మరుతాం మాతు
ర్గణపతి రజ్రిం శరణముపైతి॥ 24

శ్రీ భగవాన్ రమణ మహర్షుల అంతేవాసి, శిష్యుడు వాసిష్ఠ నరసింహుని రెండవ కుమారుడు వాసిష్ఠుడు - గణపతి అను నీ కవి మరుత్తులకు మాత యగు జగన్మాతయొక్క పాదములను శరణ పొందుచున్నాడు.

త్రిభువన భర్తుః పరమా శక్తిః
సకల సవిత్రీ గౌరీ జయతి।
తన్నుతిరేఖా గణపతి రచితా
పాదాకులకప్రాన్తా జయతి॥ 25

ముల్లోక ప్రభువునకు ఏది పరమ శక్తియో ఆ సకల జగములను సృజించునది - గౌరీ - ఉమా - పార్వతి - అవర్ణ - శ్రీమాతా - లలితా అని నుతింప బడునది అయిన దైవము సర్వోత్కృష్టముగ నున్నది.

ఈ పాదాకులక వృత్తాలు సర్వోత్తమంగా ఉండుగాక! ఉమాస్తవరూప సహస్రము జయమందుగాక!

ఇది దైవీస్వరూప విభూతి భావము
ఇతి శ్రీ మహర్షి - రమణ భగవత్ పాదాస్తే వాసినో
వాసిష్ఠస్య నరసింహసూనోః గణపతిమునేః
కృత ఉమాసహస్రే చత్వారింశః స్తబకః
సమాప్తః
సమాప్తంచ దశమం శతకమ్.
ఉమాసహస్రం సమాప్తమ్.
సర్వతంత్ర స్వతంత్ర వేదాన్తదేశిక అయల సోమయాజుల
నరసింహశర్మచే రచింపబడిన లఘువ్యాఖ్యయు
సమాప్తము.
ఉమాసహస్రము సమాప్తము.
ఓం తత్ సత్.

45929